ఈ బ ౧౧ సో ప్రా బుధ గురు గ్రహద్వయవక్రం. బ 30 శ ప్రా శుక్రాగ్ర శనియు పురోబుధుడును మాత్రమే అనావృష్టియోగములు. మాసమంతట సూర్యమార్గకుజుడును బ 30 శు ప్రా పురస్సరుడును శుక్రాగ్రబుధుడుమ గలరు. శు ౧౦ ఆ ప్రా బుధ శుక్రుల కేకరాశ్యంశయుతి. బ ౨ శ న శుక్రోదయము. బ ౧౧ సో ప్రా బుధశుక్రులలో బుధమాత్రవక్రము. బ 30 శు న బుధ శుక్రయోగము. బ 30 [illegible]ప్రా బుధాగ్రశుక్రుడును వృష్టియోగములు. ఏప్రె 29, మే 6 నుండి [illegible] 24, 25 లందును చాంద్రయోగములు. ఈ మాసమంతట

శనీతరగ్రహములకు శుభనాడీసంచారము. ఏప్రె 30, మే 1,2,3,6, 10,11,13,14,18,25,27 నాడీయోగములు. ఈ మాసమున వర్షయోగములు విశేషముగ నుండుటచే మొత్తమునకు మంచివర్షములు బాగుగ గురియునట్లు తోచుచున్నది. సామాన్యనదులు బాగుగ ప్రవహించును. తటాకాదులు కొన్ని నిండవచ్చును. పైతారీఖులును గమనింపదగినవి. మన్యప్రాంతమున బాగుగ వర్షించును.

జ్యేష్ఠమాసము:—శు ౧౧ మం (జూన్ 7) మృగశిర కార్తె. బ ౧౦ మం (జూన్ 21) ఆర్ద్రకార్తె.

శు ౭ శు ప పురోబుధుడు. బ౫ బు ప బుధగురుగ్రహద్వయావక్రం మాసమంతట శుక్రాగ్రశని. శు ౭ శు ప్రా॥ పురశ్శుక్రరవి మధ్యమము. బ ౪ మం ప్రా॥ రోహిణ్యంగారకుడు. బ ౩౦ ఆ ప్రా॥ గురుశుక్ర సమసప్తకము ఇవి అనావృష్టియోగములు. శు ౫ బు ప బుధశుక్రుల కేక రాశ్యంశయుతి. శు ౭ శు ప బుధాగ్రశుక్రుడు, బ ౫ బు ప బుధవక్రము శు ౪ మం వృషభమునకు కుజచలనం శు ౭ శు ప్రా॥ పురశ్శుక్రుడును వర్షయోగములు. జూన్ 5, నుండి 17 వరకును 21,22 లందును చాంద్రయోగములు. మే 28,29,30, జూన్ 2,3,10,11,12,14,24,25,26 లందు నాడీయోగములు గలవు. ఇందు వర్షయోగములును ప్రతిబంధకయోగములు నుండుటచే నచటచట మంచివర్షములు గలుగవచ్చును. పైతేదులును గమనింపదగినవి. పర్వతప్రాంతములందు బాగుగ వర్షించును.

ఆషాఢమాసము:—శు ౧౦ మం (జూలై 5) పునర్వసు కార్తె. బ ౯ మం (జూలై 19) పుష్యకార్తె.

మాసమంతట శుక్రాగ్రశని, పురశ్శుక్ర రవి మధ్యమమున్ను గలవు. బ ౧౦ బు ప గురు శుక్ర సమసప్తకం. శు ౬ ఆ ప రోహిణ్యంగారకుడు. బ ౬ శ ప్రా॥ రవిగురు సమసప్తకం. బ ౧౦ బు ప్రా॥ శుక్రశనియోగము పశ్చిమ మఘాదిపంచకశుక్రుడున్ను బ ౧౧ గు ప్రా॥ బుధగురు సమసప్తకము బ ౧౨ శు ప్రా॥ ఆర్ద్రాంగారకుడును ప్రతిబంధకములు. మాసమంతట పురశ్శుక్రుడు, శు ౬ ఆ ప్రా॥ బ ౧౨ శు ప మృగశిరాంగారకుడు. బ ౩ బు న మిథునమునకు కుజచలనం—ఇవి మాత్రమే వర్షయోగములు. జూలై 2 నుండి 21 వరకు చాంద్రయోగములు కాని మాసమంతటను శనీతరులకు శుభనాడి. శుక్లపక్షమున అమృతాదిత్రయమున బహుగ్రహములు జూన్ 28, 29,30 జూలై 9,10,12,21,22,23, 24,25 నాడీయోగములు గావున నిందు సామాన్యముగ నపుడపు డచటచట అనుకూల వర్షములు గలుగవచ్చును. పర్వతప్రాంతములందు మంచి వర్షములు గలుగుటచే గోదావర్యాదినదులు ప్రవహింపవచ్చును. మొత్తము వర్షము తక్కువగ నుండగలదు.

శ్రావణమాసము —శు ౯ మం (ఆగ 2) ఆశ్లేషకార్తె. బ ౭ మం (ఆగ 16) మఘ కార్తె.

ఈ మాసమంతయు పశ్చిమ మఘాది పంచకశుక్రుడు. బ ౫ ఆ ప శుక్ర శనియోగము. శు ౫ శ శుక్రశనిసంయుతి. బ ౨ గు ప ఆర్ద్రాకుజుడు. బ ౭ మం ప రవిగురు సమసప్తకము. శు ౧౨ శు ప బుధగురు సమసప్తకం. శు ౫ శ ప శుక్రాగ్రశని. శు ౨ బు ప పురశ్శుక్రరవి మధ్యమము. శు ౨ బు ప్రా॥ బ ౫ శ ప పురోబుధుడు. శు ౪ శు ప్రా॥ బ ౫ శ ప బుధాగ్రశని. శు ౧౨ శు ప్రా॥ బ ౧౪ మం ప బుధశని యోగము. బ ౫ శ బుధశని సంయుతి. బ ౫ శ ప్రా॥ రవ్యగ్రశని. ఇవి అనావృష్టియోగములు. శు ౫ శ ప పురశ్శుక్రుడు. శు ౨ బు ప్రా॥ శు ౪ శు ప, బుధాగ్రశుక్రుడు. శు ౨ బు ప్రా॥ సూర్యమార్గకుజుడు. శు ౧ [illegible] ప్రా॥ బ ౫ ఆ ప ఒకరాశియందు బుధశుక్రులు. బ ౫ శ ప్రా॥ [illegible] శుక్రుడు. బ ౭ మం శన్యస్తము. బ ౧౪ మం ప్రా॥ ఒక రాశియందు బుధశుక్రులు. జూలై 31 నుండి ఆగ 18 వరకు చాంద్రయోగములు. జూలై 26 ఆగ 5,6,8,11,23 నాడీయోగములు. కావున నిందు కృష్ణపక్షార్ధమువరకును అనావృష్టియోగప్రాబల్యముచే నచటచట సామాన్యముగ వర్షించును. కృష్ణపక్షోత్తరార్ధమందు మంచివర్షములు గలుగవచ్చును.

భాద్రపదమాసము:—శు ౭ మం (ఆగ 30) పుబ్బ కార్తె. బ ౫ సో (సెప్టెం 12) ఉత్తర కార్తె.

ఇందు బ ౭ బు ప పశ్చిమ మఘాదిపంచకశుక్రుడు. శు ౧౧ శ ప రవ్యగ్రశని. శు ౪ శ ప బ ౬ సో ప కుజగురు సమసప్తకము. శు ౧౧ శ ప్రా॥ కుజాగ్రశని. పురోబుధుడును గలరు. కాని బ ౯ శు. ప్రా॥ రవిబుధ మధ్య కేతువ్యవధానము గలదు. బ ౩౦ గు ప్రా॥ ఆశ్లేషాంగారకుడు. ఇవి ప్రతిబంధకములు. శు ౧౧ శ ప సూర్యమార్గకుజుడు. బ ౧ గు ప ఒకరాశియందు బుధశుక్రులు. శు ౧౧ శ ప బుధాగ్రశుక్రుడు పిమ్మట బ ౯ శు ప కేతువ్యవహితబుధాగ్రశుక్రుడు. శు ౪ శ కర్కాటకమునకు కుజచలనము. బ ౭ బు ప్రా॥ పశ్చిమస్వాతీత్రయశుక్రుడు. బ ౯ శు ప్రా॥ బుధాగ్రశుక్రుడు. బ ౧౧ ఆ శన్యుదయము. బ ౧౩ మం ప్రా॥ బుధవక్రము. ఇవి వర్షయోగములు. ఆగష్టు 30 నుండి సెప్టెం 13 వరకును 16,17 లందును చాంద్రయోగములు. ఆగ 25,28 సెప్టెం 5, 6, 7, 12, 13 నాడీయోగములు. ఇందు మధ్యయందు పూర్ణిమాప్రాంతమున సామాన్యముగ నున్నను ఆద్యంతములందు మంచివర్షములు గలుగవచ్చును. అందును కృష్ణపక్షోత్తరార్ధమున వాయుపీడయుగలుగవచ్చును.

ఆశ్వయుజమాసము:—శు ౫ సో (సెప్టెం 26) హస్తకార్తె. బ ౩ సో (అక్టో 10) చిత్రకార్తె.

మాసమంతట కుజాగ్రశని. శు ౧౩ మం ప పురోబుధుడు. (శు ౪ సో ప కేతువ్యవధానం) బ ౬ శ ప ఆశ్లేషాంగారకుడు. శు ౧౩ మం ప్రా॥ పురశ్శుక్ర రవిమధ్యమము. (శు ౧౩ మం ప్రా॥ బ ౩ సో ప రవిశుక్ర మధ్యకేతువు, బ ౩ సో ప్రా॥ రవి బుధ మధ్యకేతువు) బ ౬ శ ప్రా॥ సింహరాశి కుజసంచారము. సింహమున కుజశనియోగము. ఇవి అనావృష్టియోగములు. బ ౧౦ మం ప పశ్చిమస్వాతీత్రయశుక్రుడు. బ ౫ బు ప బుధశుక్రులలో బుధమాత్రవక్రము. శు ౪ సో ప బుధాగ్రశుక్రుడు. శు ౪ సో ప్రా॥ శు ౧౩ మం ప బుధాగ్రకేతువ్యవహితశుక్రుడు. శు ౧౩ మం ప్రా॥ పురశ్శుక్రుడు (శుక్రాగ్రగురుడు—ఇది దుర్భిక్షయోగము) (శు ౧౩మం ప్రా॥ బ ౩సో ప రవిశుక్ర మధ్యకేతువు) బ ౬ శ సింహమునకు కుజచలనం—ఇవి వృష్టియోగములు. సెప్టెం 25 నుండి అక్టో 13 వరకును 15,16,17 లందును చాంద్రయోగములు. సెప్టెం 24 అక్టో 2,4,7,9,10, 17,18,21 లందు నాడీయోగములు. ఈ మాసమునం దారంభమునుండి బహుళములో సగమువరకు మధ్యమధ్య మంచిమంచి వర్షములు గలుగుచుండును. పూర్ణిమాప్రాంతము [illegible] కొక్కచో తుపానుభయమున్ను గలదు.

కార్తికమాసము [illegible] కార్తె. శు ౧౫ [illegible] శ (నవం 5) విశాఖ [illegible]

మా[illegible] [illegible] ప రవి బుధ

మఘ[illegible] [illegible] కరాశ్యంశయోగము,

[illegible] మాసమంతట పుర

[illegible] 10,

[illegible] 20

ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము

ప్రథమ ద్వితీయ సంపుటములు

ప్రథమ సంపుటమునందు డిమ్మీ ౮-వ ఆకృతియందు ౬౦౦ పుటలు గలవు. ఇందు 'అ' నుండి "అధ్వర్య" వరకును గల విషయము గలదు. త్రివర్ణ పటములు ౮, యితరపటములు ౧౨౪, వివిధవిషయములు ౮౦౦ కలవు.

రెండవ సంపుటమునందు డిమ్మీ ౮-వ ఆకృతియందు ౬౦౦ లకు మించిన పుటలు కలవు. "అర్క" మొదలుకొని "అశ్విని" వరకు గల విషయము గలదు. త్రివర్ణపటములు ౧౦. వానిలో ౨ అమరావతీస్తూపమునకును ౨ అనాహతమునకును చెందినవియు, ౬ దేశచిత్రపటములును గలవు. ఇవిగాక మరి ౫ సాదా దేశపటములు కలవు. ప్రాచీనాంధ్రుల కళాసంపదను వ్యక్తముచేయు అమరావతీ స్తూపమును గురించిన గొప్ప వ్యాసమునందు అమరావతీ శిల్పమునకు సంబంధించిన హాఫ్‌టోన్ బొమ్మలు రమారమి ౧౦౦ ను, వేషభూషాదుల వెల్లడించు బొమ్మలు ౫౦ వఱకును గలవు. మరియు అభినయమను వ్యాసమున భరతశాస్త్రమునందలి వేఱువేఱు హస్తములను సూచించు బొమ్మలు ౫౭ ను, 'అనాహతము' నందు షట్చక్రాదుల చిత్రములును గలవు. ఇట్లు ఆ యా వ్యాసములకు చెందిన చిత్రములు మొత్తముమీద ౨౫౦ కి పైగా నున్నవి. వివిధవిషయముల సంఖ్య ౮౦౦ వరకు నుండును. సంపుటము చక్కని స్వదేశీచర్మముతోడను బంగారు రేఖలతోడను సంపుటీకృతము. ప్రతిసంపుటమున ౬౦౦ పుటలుండును.

సంపుటము 1-కి వెల రూ. ౧౦.

ప్యాకింగు, పోస్టేజి వగైరా ప్రత్యేకము.

మేనేజరు,

ఆంధ్రవిజ్ఞానసర్వస్వ కార్యాలయము,

నెం. 7, తంబుశెట్టివీధి, మదరాసు.

నాడీయోగములు. ఇందపుడపుడు చిత్రవృష్టిగ సామాన్యమైన వర్షములు అచటచట గలుగవచ్చును.

మార్గశిరమాసము:— ఇందు శు ౧౧ గు ప కుజాగ్రశని. బ ౫ శ ప సింహమున కుజుడు. కుజశనియోగమున్న. శు ౨ మం ప పురశ్శుక్ర రవిమధ్యమము శు ౨ మం ప్రా|| పురోబుధుడును, అనావృష్టియోగములు. శు ౨ మం ప పురశ్శుక్రుడు, శు ౨ మం ప్రా|| శు ౧౩ శ ప బుధాగ్రశుక్రుడు, శుక్రాగ్రగురుడు. శు ౭ సో ప్రా|| గురుశుక్రుల కేకరాశ్యంశయుతి. శు ౧౩ శ గురుశుక్రసంయుతి. మార్గశిర శు ౧౩ శ ప్ర బుధాగ్రగురుడును సూర్యాగ్రశుక్రుడును గలరు. బ ౫ శ కన్యారాశికి కుజ చలనము. ఇవి వర్షయోగములు. ఇందు శుక్లములో ఉత్తరార్ధము నుండి అచటచట సాధారణవర్షములు గలుగవచ్చును. కాని దక్షిణదేశమున వర్షములు బాగుగ గలుగును.

పౌషమాసము:—శు ౧౪ మం ప ఉత్తరఫల్గునీ కుజుడు, బ ౧౪ మం ప పురోబుధుడు, బ ౪ ఆ ప్రా|| బ ౬ మం ప బుధ శనిగ్రహద్వయ వక్రం. బ ౬ మం ప్రా|| బుధశుక్రశనిగ్రహత్రయవక్రం. బ ౧౪ మం ప్రా|| పురోగురుడును అనావృష్టియోగములు. మాసమంతటను గురు శుక్రుల కేకరాశ్యంశయుతి, సూర్యాగ్రశుక్రుడును గలరు. బ ౧౪ మం ప బుధాగ్రగురుడు. శు ౮ సో ప్రా|| బుధగురుశుక్రుల కేకరాశ్యంశయుతి. బ ౪ ఆ ప్రా|| శు బ ౬ మం ప బుధశుక్రులలో బుధమాత్రవక్రము. శు ౧౧ శు శని వక్రారంభం బ ౧౪ మం బుధగాఢాస్తం, ఇవి వర్షయోగములు. ఇందును దక్షిణదేశమున మంచివర్షములు గలుగును. మనదేశమున అచటచట సాధారణవర్షములు గలుగవచ్చును.

మాఘమాసము:—శు ౧౦ శ ప పురోగురుడు. శు ౧౧ ఆ ప బుధ శుక్ర శనిగ్రహత్రయవక్రము. శు ౧౦ శ ప్ర శు ౧౩ మం ప పురశ్శుక్ర రవిమధ్యము. శు౧౧ఆ ప్రా|| బ౧౦ఆ ప శుక్రశనిగ్రహద్వయవక్రం. శు ౧౩ మం ప్రా|| శు ౧౫ గు ప పురోగురుడు. బ ౧౨ ఆ ప్రా|| కుజశుక్ర శనిగ్రహత్రయవక్రము. రవి శని సమసప్తకము. ఇవి అనావృష్టియోగములు. మాసమంతటను గురుశుక్రుల కేకరాశ్యంశయుతి. శు౧౦ శ గురు శుక్రసంయుతి. శు ౨ గు ప బుధగురు శుక్రసమాగమము. శు ౧౦ శ ప సూర్యాగ్రశుక్రుడు. శు ౫ సో సూర్యాస్తము శు ౭ గు శుక్రాస్తము. శు ౧౦ శ ప్రా|| శు ౧౩ మం ప పురశ్శుక్రుడు, శుక్రాగ్రగురుడు. శు ౧౩ మం ప్రా|| బ ౩౦ గు ప బుధాగ్రశుక్రుడు, శు ౧౫ గు శుక్రోదయము. శు ౧౧ ఆ ప్రా|| బుధశుక్రులలో శుక్రవక్రము. బ ౬ బు ప్రా|| బుధ గురు శుక్రుల కేకరాశ్యంశయుతి. శు ౧౫ గు ప్రా|| బ ౩౦ గు ప శుక్రాగ్రగురుడు. బ ౩౦ గు బుధశుక్రయుతి, బ ౩౦ గు ప్రా|| బుధాగ్రగురుడును, శుక్రాగ్రబుధుడును గలరు. బ ౧౦ ఆ కుజవక్రారంభము. ఇవి వర్షయోగములు. ఇందు మధ్యమధ్య వర్షయోగాధిక్యతచే నచటచట మంచి వర్షములు. గలుగును.

ఫాల్గునమాసము:—శు ౩సో ప కుజశుక్రశనిగ్రహత్రయవక్రము. బ ౧౧ మం ప రవి శని సమసప్తకము. శు ౩ సో ప్రా|| కుజ శని గ్రహద్వయవక్రము, బ ౧౧ మం ప్రా|| రవికుజ సమసప్తకము. ఇవి అనావృష్టియోగములు. శు౩ సో ప శుక్రమాత్రవక్రము. శు ౧౨ బు ప బుధాగ్రగురుడు, శుక్రాగ్రబుధుడు. శు ౩ ఆ గురూదయము. శు ౧౪ శు ప బుధగురుశుక్రుల కేకరాశ్యంశయుతి, బ ౧౦ సో ప గురుశుక్రుల కేకరాశ్యంశయుతి. శు ౧౨ బు బుధగురుయుతి. శు ౧౨బు ప్రా|| ఆ వత్సరము శుక్రాగ్రగురుడు, సూర్యాగ్రబుధుడు ఇవి వర్షయోగములు. ఇందును అచటచట సామాన్యవర్షములు గలుగవచ్చును.

వర్షసారాంశము:—చైత్రవైశాఖములలో నచటచట మంచి వర్షములు గలుగును. అందు చైత్రముకంటె వైశాఖమున అధికము. జ్యేష్ఠమున తొలకరి సస్యానుకూలముగ నుండును. ఆషాఢ శ్రావణములలో నదీప్రవాహములు గలిగినను వ్యవసాయభూములందు వర్షములు తక్కువయినదనదగినట్లు సామాన్యవర్షములే గలుగును. శ్రావణమాసాంతమున కొంచెము మంచివర్షములు గలుగవచ్చును. భాద్రపదాశ్వయుజములందు ఒక్కొక్కచో మంచివర్షములు గలుగును. కార్తికము సాధారణము. మార్గశిరపౌషములలో దక్షిణదేశమందు బాగుగ వర్షములు గలుగును. ఉత్తరాంధ్రమునందును అచటచట మంచివర్షములు గలుగవచ్చును. తిరుగ మాఘఫాల్గునములందును మధ్యకాలమున వర్షపీడ గలుగునట్లు తోచెడిని.

N. B. ఇందు పురోంగారకుడు, పురోబుధుడు ఇత్యాదిపదములందు ముందు వెనుకలు రవినిబట్టి యని గ్రహింపవలయును.

అర్ఘ (ధరల) విచారణము

ఈ సంవత్సరమునను దుర్భిక్షయోగములు విశేషముగ నుండుటచే అన్నివస్తువులును ధరగలిగియే యుండును. కాని బెల్లం మొదలగు రసవస్తువులు బాగుగ ధరగలిగియుండును. వెండిబంగారములును కొంత వరకు బాగా ధరగలిగి తరువాత కొంచెము మందమైనట్లు గనుపట్టును. ధాన్యాదులు కొంచెం సులభములగును. పప్పుజాతులు గోధుమలును బాగా ధరగలిగియుండును. ఆయాపదార్థములయొక్క ధరలయొక్క వృద్ధిక్షయములు మాసక్రమముగ నీదిగువ చూపబడును.

చైత్రమాసము:—ఇందు బంగారమునకు శుక్లముకంటె బహుళములో ధర తగ్గును. వెండికిని శుక్లములో అదివరకుకంటె ప్రారంభం నుండియు క్రమముగ ధర పెరిగి బహుళంలో కొంచెము తగ్గును. కాని ఏప్రెల్ 20 నుండి 26 వరకు ధర చురుకగును. బెల్లం మొదలగు మద్రసవస్తువులకు ధర బహుళములో కొంచెము పెరుగును. గోధూమాదులకు పప్పుజాతులకును ధర బహుళములో తక్కువ యగును.

వైశాఖమాసము:—బంగారమునకు ధర క్రమముగ హెచ్చును. అందును మే 8 నుండి బంగారం ధర చురుకగును. వెండిధర కొంచెము మందముగ నుండును. తిరుగ అమాప్రాంతమునకు ధర గలుగును. ధాన్యమువస్త్రములు చైత్రముకంటె నిందు కొంచెము ధరగలిగి యుండును. గోధుమలు పప్పుజాతులు బెల్లంవగైరా మద్రసవస్తువులును మే 8 నుండి ధరగలవియగును.

జ్యేష్ఠమాసము:—జూన్ 2 నుండి బంగారంధర తగ్గుట, వెండిధర మే 31 నుండి కొంచెం పెరుగుట, గలుగవచ్చును గాని వెండికి శుక్లంకంటె బహుళంలో ధర మందం అని తోచుచున్నది. ధాన్యమునకు వస్త్రములకు జూన్ 1 నుండి ధర మందమగును. గోధుమలు పప్పుజాతులు బెల్లంవగైరా మద్రసవస్తువులు ధర గలిగియుండును. ఇం దినుము కొంచెం ధర తగ్గ[illegible]

ఆషాఢమాసము:—ఇ[illegible] మందమగును.
వెండిధర జూలై 5 ను[illegible] ధరకు హెచ్చు
గాన్పించుచున్నది. ధా[illegible]ధ్య కొంచెం
మందమగును [illegible] మందముగ
నుండ[illegible] కొబ్బరికి
[illegible] 6 21 [illegible] వర
[illegible]

యుండును. గోధుమలు పప్పుజాతులు బెల్లం ఇనుము వగైరాలకు ధర మందమని తోచుచున్నది. కొబ్బరికి బహుళంలో ధర చురుకు.

భాద్రపదమాసము:—ఇందు బంగారం ధరగ నుండును. వెండికి ధర మందమగును. ధాన్యం వస్త్రములు బెల్లం మొదలగు మద్రాసువస్తువులు, కొబ్బరి వీటికి ధర పెరగవచ్చును. గోధుమలు పప్పుజాతులు వీటిధర శుక్లంకంటె బహుళంలో అల్పమగును. ఇందు తుదను ఇనుము కొంచెము ధర గలిగియుండును.

ఆశ్వయుజమాసము:—ఇందు పూర్ణిమప్రాంతమున బంగారము నకు ధర గలుగును. వెండికి సెప్టెం 27 నుండి కొంచెం ధర చురుకగును. పూర్ణిమాప్రాంతమున వెండిధర మందమగును. ధాన్యము వస్త్రములు గోధుమలు పప్పుజాతులు ధర మందమై యుండును. కొబ్బరికి బహుళంలో ధర తగ్గుదల. బెల్లమునకు అమాప్రాంతంలో ధర గలుగును. ఇనుమునకు ధర యుండును.

కార్తికమాసము:—బంగారమునకు ధర మొదట చురుకుగ నున్నను తిరువాత మందమగును. వెండికి శుక్లపక్షోత్తరార్ధమునుండియు ధరయుండును. అమాప్రాంతమున తీవ్రము గావచ్చును. ధాన్యము, వస్త్రములు కొబ్బరి ధర మందమగును. గోధుమలు పప్పుజాతులు బెల్లం వగైరా ధర పెరుగును.

మార్గశిరమాసము:—ఇందు బంగారమునకు వెండికిని గోధుమలు పప్పుపదార్థములు బెల్లం వగైరా పదార్థములకును ధర పెరుగును. ధాన్యములును వస్త్రములును మందమగును. ఇందు ఇనుము కొంచెము సులభము గావచ్చును.

పౌషమాసము:—బంగారము ధరగనే యుండును. వెండి కొంచెం మందమగును. కాని అమాప్రాంతమున ధరగలుగును. ధాన్యము వస్త్రములు గోధుమలు పప్పుపదార్థములు బెల్లం వగైరా మద్రాసువస్తువు లును ధర గలిగియుండును. కొబ్బరి మందముగ నుండును.

మాఘమాసము:—బంగారముకు ధరవృద్ధి. వెండికి ధర మందం. తక్కిన ధాన్యాదులు ధర కలిగియే యుండును. బెల్లం వగైరాలకు అమాప్రాంతంలో ధర చురుకగును.

ఫాల్గునమాసము:—బంగారం ధరగనే యుండును. వెండికి బహుళంలో ధర పెరుగును. ధాన్యం వస్త్రములు ధర నిలబడి యుండును. గోధుమలు పప్పుజాతులు బెల్లంవగైరా మద్రాసువస్తువులు ఇవి ధర గలిగియుండును. కొబ్బరి మందముగ నుండును. ఇనుముకు మాఘ ఫాల్గునములలో ధర పెరుగునట్లు తోచుచున్నది.

N. B. ధరలు శాస్త్రప్రకారము వ్రాయబడినవి. అనుభవ మునుబట్టి చూచి ముందుముందు విస్తరించి వ్రాయగలము.

శుభకర్మలయందు మహాదోషములు

దుష్టతిథి ... క్షత్ర ... కరణములు (విష్కంభ, అతిగం,
శూల, గండ, ... దుష్టయోగములు. విష్టి,
శకుని, చతు, ... సంక్రాంతి. అయనదిన
ములు, పా ... ము. శుజుడు మహ
క్రుడు, ... అష్టమ
లగ్నము, ... వేధ
క్రాంతి ...

మృతివిషయమై చెడునక్షత్రములు మొదలగునవి

౧-౨-౬-౭-౧౧-౧౨-౧౩-౧౪ ఈ తిథులు; ఆది మంగళ శుక్ర శనివారములు; కృత్తిక రోహిణి మృగశిర్ష పున మఘ ఉఫ చిత్ర విశా ఉషా ధని శత పూభా ఉభా రేవతి ఈ నక్షత్రములును దోషములు. వీటియందు మృతి సంభవించినచో గృహమునకు దోషము. నక్షత్రము చెడుగయినచో అధికదోషము. నక్షత్రము మంచిదై మిగిలినవి చెడుగైనచో స్వల్పదోషము.

రాహు, గుళిక కాలములు

సూర్యోదయము 6 ఘంటలకు అయ్యే దినములకు

వారములు	రాహుకాలము		గుళికకాలము	
	మొదలు	వరకు	మొదలు	వరకు
ఆదివారము	4-30	6	3	4-30
సోమవారము	7-30	9	1-30	3
మంగళవారము	3	4-30	12	1-30
బుధవారము	12	1-30	10-30	12
గురువారము	1-30	3	9	10-30
శుక్రవారము	10-30	12	7-30	9
శనివారము	9	10-30	6	7 30

వార దుర్ముహూర్తములు

వారములు	దిన ౩౦-౦ కు	దిన ౩౨-౪౨ కు	దిన ౨౭-౩౬ కు
ఆది	పదు ౨౬-౦ త్యా ౨-౦	పదు ౨౮-౨౦ త్యా ౨-౧౧	పదు ౨౩-౫౪ త్యా ౧-౫౧
సోమ	ప. దు ౧౬-౦ పుదు ౨౨-౦	పదు ౧౭-౨౬ పుదు ౨౩-౫౯	పదు ౧౪-౪౪ పుదు ౨౦-౧౬
మంగళ	పదు ౬-౦ త్యా ౨-౦ రాదు ౧౨-౦ త్యా ౨-౦	పదు ౬-౩౨ రాదు ౧౦-౫౫ రాత్యా ౧-౪౯	పుదు ౫-౩౨ రాదు ౧౨-౫౪ రాత్యా ౨-౯
బుధ	పదు ౧౪-౦	పదు ౧౫-౧౬	పదు ౧౨-౪౫
గురు	పదు ౧౦-౦ పుదు ౨౨-౦	పదు ౧౦-౫౪ పుదు ౨౩-౫౯	పదు ౯-౧౩ పుదు ౨౦-౧౬
శుక్ర	పదు ౬-౦ పుదు ౧౬-౦	పదు ౬-౩౨ పుదు ౧౭-౨౬	పదు ౫-౩౨ పుదు ౧౪-౪౪
శని	దు ౦-౧ త్యా ౪-౦	దు ౦-౧ త్యా ౪-౨౨	దు ౦-౧ త్యా ౩-౪౧

విషయము	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
గృహారంభం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సో-బు-గు శు	అశ్వి రో మృ పున ఉ త్తరాత్రయం హ చి స్వా అనూ శ్ర ధ శత రే	వృ.మి. కన్య.ధ.కుం మీ. (సిం. వృశ్చి)	అష్టమశుద్ధి. కర్కరిమీనమిథున ధనుర్మాసములు నింద్యములు
గృహప్రవేశం	౨-౩-౫-౭-౧౦-౧౧-౧౩-౧౫	సో-బు-గు శు	రో మృ ఉ త్తరాత్రయం చి అనూ ధ శత రే (పుష్య)	వృ.మి. సిం. క. వృ ధ.కుం.మీ.	అష్టమశుద్ధి, కలశ చక్రశుద్ధి (చతుర్థశుద్ధి)
నిషేకము	౨-౩-౫-౧౦	సో-బు-గు శు (శ)	అశ్వి రో మృ పున పు ఉ త్తరాత్రయ హ చి స్వా అనూ మూ శ్ర ధ శత రే	శుభయుతదృష్టములు.	సంధ్యాపర్వప్రదోష వ్రతశ్రాద్ధదినములు నింద్యములు
గర్భాధానము	౨-౩-౫-౭-౧౦ ౧౩	ఆ-సో-బు గు-శు	రోమృపునపు ఉ త్తరాత్రయ హచి స్వా అనూశ్రధశ ఆర్ద్రా పూర్వాత్రయంవిశా	,,	సంధ్యాపర్వ వ్రత శ్రాద్ధదినములు నింద్యములు
పుంసవన సీమంతములు	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩-౧౫	ఆ-మం-బు గు-శు	మృ పున పు హ అనూ శ్ర ధ శత రే (అశ్వి రో చి స్వా ఉ త్తరాత్రయం)	మే.వృష.మి.తు. ధ.కుం.మీ	పుంసవనమునకు 3 మాసం. సమంతం ౪,౬,౮మాసములు
జాతకర్మ నామకరణములు	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	ఆ-సో-బు గు-శు	అశ్వి రో మృ పున పు హ చి స్వా అనూ ఉ త్తరాత్రయం శ్ర ధ శత రే	శుభలగ్నములు ,,	అష్టమశుద్ధి. ,,
డోలారోహణము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩-౧౫	ఆ-సో-బు గు-శు	అశ్వి రో మృ పున పు ఉ త్తరాత్రయం హ చి అనూ రే స్వా శ్ర	,,	,,
నిష్క్రమణం	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	సో-బు-గు శు	అశ్వి రో మృ పున పు ఉ త్తరాత్రయం హ చి స్వా అనూ శ్ర ధ రే	మే. వృష. కర్క. తు. ధ. మీ.	౪ మాసం శుభం 3 మాసమున్ను శుభము
అన్నప్రాశనం	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు శు-ఆ	అశ్వి రో మృ పున పు ఉ త్తరాత్రయం హ చి స్వా అనూ శ్ర ధ శత రే	మీన. మే. వృశ్చి. వినా	దశమశుద్ధిపూర్వాహ్ణము పురుషులకు సరినెలలు, స్త్రీలకు బేసి.
కర్ణవేధ	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	సో-బు-గు శు-ఆ	అశ్వి రో మృ పున పు ఉ త్తరాత్రయం హ చి శ్ర ధ అనూ రే (ఆర్ద్ర)	వృ.మి. క. క. తు.ధ మీ. (మే.మ)	౬-౭-౮ మాసములు అష్టమశుద్ధి
కేశఖండనం	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు శు	అశ్వి మృ పున పు హ చి స్వా శ్ర ధ శత రే (జ్యే)	శుభలగ్నములు	ఉ త్తరాయణం పూర్వాహ్ణం విషమవర్షములు అష్టమశుద్ధి
అక్షరాభ్యాసము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౨-౧౩	సో-బు-గు శు	అశ్వి పున పు హ చి స్వా అనూ శ్ర రే (ఆర్ద్ర మృ ధ శ)	మి. కన్యా. ధ. మీ.	అష్టమశుద్ధిఉ త్తరాయణం ౫-వ సంవత్సరము
విద్యారంభం	౨-౩-౫-౧౦-౧౧ ౧౨	బు-గు-శు	అశ్విమృఆర్ద్రపున పు ఆశ్రేపూర్వాత్రయం హ చి స్వామూశ్ర(ధశతఅనూ)	మే. మి. క.క.తు.ధ. మ. మీ.	దివాభాగము శుభము
ఉపనయనం	౨-౩-౫-౧౦-౧౧ (౬-౧౨)	బు-గు-సో శు	అశ్విరోమృపున పు ఉ త్తరాత్రయం హ చి స్వా అనూ శ్ర ధ శ రే	శుభలగ్నములు	అష్టమశుద్ధి మీనచైత్రము శుభం
వివాహం	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౨-౧౩-౧౫	బు-గు-శు	రో మృ మ ఉ త్తరాత్రయం హ స్వా అనూ మూ రే (అశ్వి శ్ర చి ధ)	శుభలగ్నములు	జామిత్రశుద్ధి. మీనచైత్రము నింద్యము
నవవధూప్రవేశము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	సో-బు-గు శు	అశ్విరో మృపున పు మ ఉ త్తరాత్రయం హ చి స్వా అనూ మూ శ్ర ధ శత రే	,,	ద్వాదశశుద్ధి విషమవర్షమాసములు
నవవస్త్రాభరణధారణం	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩-౧౫	బు-గు-శు	అశ్వి హ చి స్వా వి అనూ ధ రే (నరస్త్రైవ,రో పున పు ఉ త్తరాత్రయం)	వృ. మి. క.క. తు.ధ. మీ.	తృతీయశుద్ధి
వాపీకూపాదికము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩-౧౫	సో-బు-గు శు	అశ్విరోమృపుష్య మ ఉ త్తరాత్రయం హ అనూ మూ శ.ధ శ రే (జ్యే)	కర్క. మ.కుం.మీ.	అగ్ని,దక్షిణ, నిరృతి, వాయు, దిక్కులు గృహమధ్యంకూడదు
బీజావాపనం	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩-౧౫	సో-బు-గు శు	రో పుష్య మ ఉ త్తరాత్రయం హ స్వా అనూ మూ శ్ర శ రే అశ్వి మృ పున ధని	వృ. కర్క. సిం.మ. (తు. మి. క.)	అష్టమశుద్ధి. 3-౬లలో శుభులు కూడదు
వృక్షలతాదిస్థాపనం	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩-౧౫	సో-బు-గు శు	అశ్విరోమృ పుష్య మ ఉ త్తరాత్రయం హ చి వి అనూ మూ శ్ర శత రే	శుభలగ్నములు	చతుర [illegible] శుభదృష్టి
దేవతాప్రతిష్ఠ	౨-౩-౫-౭-౮ ౧౦-౧౧-౧౨-౧౩	ఆ-సో-బు గు-శు	అశ్విరో మృ పున పు ఉ త్తరాత్రయహ చి స్వా అనూ శ్ర ధ శ రే (దేవనక్షత్ర)	వృష. క-	త్తరాయణం ణాయనం
యాత్ర	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	బు-గు-శు	అశ్వి మృ పున పు హ అనూ ధ (రో ఉ త్తరాత్రయం		నం
హలకర్మ	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩-౧౫	ఆ-మం-బు గు-శు	అశ్వి రో మృ పున పు హ చి స్వా వి అను		

ఆనందాది యోగములు

ఆ	సో	మం	బు	గు	శు	శ	
అ	మృ	ఆ	హ	అనూ	ఉషా	శ	ఆనందయోగము ౧౫ దినములలో కార్యసిద్ధి
భ	ఆ	మ	చి	జ్యే	అ	పూ	కాలదండయో. ౨౮ దినములలో కార్యసిద్ధి అపశకునం
కృ	పు	పు	స్వా	మూ	శ్ర	ఉ	ధూమ్రయో. ౧౫ ది. వరకు పని కాగ సొమ్మునష్టం
రో	పు	ఉ	వి	పూ	ధ	రే	ధాత్రీయో. ౧౫ ది. లో కార్యమగును నీళ్లకుండలు కనబడును
మృ	ఆ	హ	అనూ	ఉషా	శ	అ	సౌమ్యయో. ౧౬ ది. లో కార్యమగును. సర్వసౌఖ్యము
ఆ	మ	చి	జ్యే	అ	పూ	భ	ధ్వాంక్షయోగము కార్యహాని దుఃఖప్రాప్తి
పు	పు	స్వా	మూ	శ్ర	ఉ	కృ	ధ్వజయోగము ౨౮ ది లో కార్యసిద్ధి వేశ్యాగమనము
పు	ఉ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సయోగము లాభము
ఆ	హ	అనూ	ఉషా	శ	అ	మృ	వజ్రయో. కార్యనాశనం చచ్చిన జంతువులు కనిపించును
మ	చి	జ్యే	అ	పూ	భ	ఆ	ముద్గరయోగము కలహము దుష్టశకునము
పు	స్వా	మూ	శ్ర	ఉ	కృ	పు	ఛత్రయో. ౨౮ ది. లో స్త్రీలాభము కమలదర్శనము
ఉ	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రయో. ౨౮ ది. లో తీర్థదర్శనము సన్మిత్రలాభము
హ	అనూ	ఉషా	శ	అ	మృ	ఆ	మానసయోగము కార్యలాభము
చి	జ్యే	అ	పూ	భ	ఆ	మ	పద్మయోగము ౧౫ దినములలో ఐశ్వర్యప్రదము
స్వా	మూ	శ్ర	ఉ	కృ	పు	పు	లంబయోగము కార్యవిలంబము అపశకునము
వి	పూ	ధ	రే	రో	పు	ఉ	ఉత్పాతయోగము ద్రవ్యనాశనం అవమానం
అనూ	ఉషా	శ	అ	మృ	ఆ	హ	మృత్యుయోగము హాని సర్పదర్శనము
జ్యే	అ	పూ	భ	ఆ	మ	చి	కాలయోగము అవమానము వృద్ధబ్రాహ్మణదర్శనము
మూ	శ్ర	ఉ	కృ	పు	పు	స్వా	సిద్ధయో. ౧౪ ది. లో. పని యగును సువాసినీదర్శనము
పూషా	ధ	రే	రో	పు	ఉ	వి	శుభయోగము ౧౪ దినములలో పనియగును
ఉషా	శ	అ	మృ	ఆ	హ	అనూ	అమృతయోగము కార్యసిద్ధి వస్త్రలాభము
అ	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలయోగము దుఃఖము
శ్ర	ఉ	కృ	పు	పు	స్వా	మూ	గదాయోగము చెరుపు కలుగును
ధ	రే	రో	పు	ఉ	వి	పూ	మాతంగయోగము అశ్వలాభము బ్రాహ్మణదర్శనము
శ	అ	మృ	ఆ	హ	అనూ	ఉషా	రాక్షసయోగము చెడ్డది మిత్రకలహము
పూ	భ	ఆ	మ	చి	జ్యే	అ	చరయోగము దుర్వాక్యశ్రవణము
ఉ	కృ	పు	పు	స్వా	మూ	శ్ర	స్థిరయోగము శుభాశుభమిశ్రమము కత్తి కనుపించును
రే	రో	పు	ఉ	వి	పూ	ధ	వర్ధమానయోగము శివాదర్శనము ఉత్తమము

వివాహమునకు ముందు చూడవలసిన పొంతనములు

౧ నాడీకూటము

ఏకనాడీనక్షత్రములు:—జ్యేష్ఠ, మూల, ఉ-ఫ, హస్త, ఆర్ద్ర, పున, శత, పూభా, అశ్విని.

మధ్య నాడీ నక్షత్రములు—పుష్య, మృగ, చిత్ర, అనూ, భరణి, ధనిష్ఠా, పూఫ, ఉభా.

అంత్యనాడీ నక్షత్రములు

స్వాతి, కృత్తిక, ఆశ్లే, ఉషా, విశా, రోహి, మఘ, శ్రవ, రేవతి—ఇందు వధూవరుల నక్షత్రములు రెండును ఒకేనాడియందున్నచో అనిష్టము గలుగును. భిన్న నాడీగత నక్షత్రము లైనచో శుభప్రదములు.

౨ గణకూటము

దేవగణ నక్షత్రములు:—అనూ, పున, మృగ, శ్రవ, రేవ, స్వాతి, అశ్వ, హస్త, పుష్య.

రాక్షసగణ నక్షత్రములు

మఘ, ఆశ్లే, ధని, జ్యేష్ఠ, మూల, శత, కృత్తి, చిత్ర, విశాఖ.

మనుష్యగణ నక్షత్రములు

పూ-ఫ, ఉ-ఫ, పూషా, ఉషా, పూభా, ఉభా, రోహి, భర, ఆర్ద్ర.

3 యోనికూటము

అశ్వినీశతతార లశ్వములు, భరణీరేవతులు గజములు, కృత్తికా పుష్యలు మేకలు, రోహిణీ మృగశీర్షలు సర్పములు, ఆర్ద్రామూలలు శునకములు, పునర్వసూ ఆశ్లేషలు మార్జాలములు, మఘ పుబ్బ లెలుకలు, ఉత్తరఉత్తరాభాద్రలు గోవులు, హస్తస్వాతు లెనుబోతులు, చిత్రావిశాఖలు పెద్దపులులు, అనూజ్యేష్ఠలు లేళ్ళు, పూషాశ్రవణములు కోతులు, ధనిష్ఠాపూర్వాభాద్రలు సింహములు, ఉషాభిజిత్తులు ముంగిసలు. ఇట్లు యోచించి విరోధిజంతునక్షత్రములు లేని స్త్రీ పురుషులకు వివాహము చేయ [illegible] ను. విరోధిజంతువులు: కుక్కలు లేళ్లు, పాము [illegible] ములు, గుర్రము లెనుబోతులు గోవ్యాఘ్ర [illegible] వులు.

ఇ [illegible] న ఒకేగణమం దున్నచో అంత్యతా [illegible] నిది, రెండవది మనుష్య [illegible] గములగల వా [illegible] ము

ఉపయుక్తవిషయములు

1. రజస్వలవిషయమై దుష్టతిథివారనక్షత్రములు

శుక్లపక్షమందును, కృష్ణపక్షమందును పాడ్యమి, చవితి, నవమి ద్వాదశి, చతుర్దశులును, అమావాస్య, ఆది, మంగళ, శనివారములును, భరణి, కృత్తిక, ఆర్ద్ర, ఆశ్రేష, మఘ, పూఫ, పున, జ్యేష్ఠ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర ఈనక్షత్రములును దుష్టములు. వీటియందు ప్రథమరజస్వలయినచో శాస్త్రోక్తశాంతిజేసి తిరుగ మంచికాలమందు రజస్వలయగువరకు గర్భాధానము సేయింపజనదు. నక్షత్రము దుష్టమయినచో హోమవిధానముగ శాంతి చేయవలయును. నక్షత్రము మంచిదై తక్కినవి చెడుగైనచో సామాన్యశాంతి చేయవలయును. మరియు వ్యతీపాత, వైధృతి, పరిఘాపూర్వార్ధము, సంక్రాంతి, గ్రహణకాలము, నిద్రాసమయము ఇవియును శుభమయినవి కావు. మరియు ప్రాతఃకాలమున సౌభాగ్యవతి, పూర్వాహ్ణమందు యాత్రలు సేయునది, మధ్యాహ్నమున పుత్రవతియు ధనవతియు, సాయంకాలమున జారిణి, సంధ్యలయందు దుశ్చేష్టురాలును, అర్ధరాత్రియందు విధవయును, ఉషఃకాలమున సౌభాగ్యరహితయు నగును.

2. జననవిషయమై దుష్టతిథివారనక్షత్రాదులు

అశ్విని ౧ పాదము, మఘ ౧ పాదము, రేవతి ౪ పాదము ఇవి శిశుగండము. భరణి ౩ పాదము, కృత్తిక ౩ పాదము, పుష్య ౨-౩ పాదములు, మఘ ౩ పాదము, ఉత్తర ౧ పాదము(కొందరుత్తరాషాఢ యందురు) హస్త ౩ పాదము, చిత్ర ౧,౨ పాదములు, పూర్వాషాఢ ౩ పాదము, ఇవి పురుషుడైన పితృగండము, స్త్రీశిశు వైనచో మాతృ గండము.

రోహిణి ౧,౨ పాదములు తల్లికిని, మేనమామకును, ౩-౪ పాదములు కేవలం మేనమామకును గండములు. ఆశ్రేష ౨పా॥ధనహాని. ౩పా॥తల్లిగండము. ౪ పా॥ తండ్రిగండము. ౧పా॥ దోషముకాదు. మూల ౧పా॥ తండ్రిగండము. ౨పా॥ తల్లిగండము. ౪పా॥దోషము గాదు. ౩పా॥ ధనహాని. అందును మూల ౧ పాదములో మొదటిసగము మిక్కిలి దోషమయినది. జ్యేష్ఠయొక్క నక్షత్రాద్యంతమును ౧౦ చే భాగింపవలెను. అందే భాగమైనచో ఆ భాగముయొక్క ఫలమును తెలుసుకొనవలయును. ౧భా॥ మాతామహిగం॥ ౨॥భా మాతా మహ గం॥ ౩భా॥ మేనమామ గం॥ ౪భా॥ తల్లిగం॥ ౫భా॥ శిశుగం॥ ౬భా॥ గోత్రనాశనం. ౭భా॥ ఉభయకులనాశనం. ౮భా॥ సోదరగం॥ ౯భా॥ శ్వశుర గం॥ ౧౦భా॥ సర్వనాశనమును చేయును. ౧౧భా॥ మిక్కిలి దుష్టమయినది. విశాఖ పురుషుడైన భార్యానుజ గం॥ స్త్రీశిశువైనచో భర్తయొక్క సోదరునకు గండము.

మీన మేషములకును, కర్కాట సింహములకును, వృశ్చిక ధనుస్సులకును సంధి అరఘడియ ప్రబల శిశుగండము.

పంచమిషష్ఠులకును, దశమ్యేకాదశులకును, పూర్ణిమా ప్రతిపత్తులకును, అమావాస్యా ప్రతిపత్తులకును సంధి ౨ గడియలును, బహుళ ౧౪ శిలో మొదటి ౬వ వంతుగాక తక్కిన భాగములును దుష్టములైనవి. వ్యతీపాత, వైధృతి, పరిఘ, వ్యాఘ్ర, వైశ్రులను మహాపాతలును, సంధ్యాకాలము, అమావాస్య, తల్లి తండ్రి సోదరుడు వీరి నక్షత్రములునైనను గ్రహణకాలమయిననుగూడ శాంతి జేయవలయును.

పైన జెప్పబడిన నక్షత్రములయందు ఆయా పాదములయందు జననమయినచో మహాదోషము గాన హోమములు, సమారాధనము మొదలగు సంపూర్ణశాంతి చేయవలయును. చెప్పబడిన పాదములుగాక తక్కినపాదములయినను సామాన్యశాంతి చేసికొనుట యుక్తము. నక్షత్రము మంచిదై తక్కిన తిథి మొదలగునవి చెడుదైనను సామాన్య శాంతి చేసికొనవలయును.

మరియు మృగశిర ౧పా॥ విశాఖ ౪పా॥ అనూరాధ ౩పా॥ ధనిష్ఠ ౨పా॥ శతతార ౧పా॥ ఉత్తరాభాద్ర ౪పా॥ ఇవైనను సామాన్యశాంతి చేసికొనుట యుక్తము.

అమృతాది యోగములు

	అశ్వి	భ	కృ	రో	మృ	ఆర్ద్ర	పున	పు	ఆశ్రే	మ	పుబ్బ	ఉఫ	హ	చి	స్వా	విశా	అనూ	జ్యే	మూ	పూషా	ఉషా	శ్ర	ధ	శత	పూభా	ఉభా	రే
ఆది	సి	ప్ర	అసి	సి	సి	సి	సి	సి	సి	మ	సి	అ	అసి	సి	సి	ఉ	మ	మ	అ	సి	అ	అ	మ	సి	సి	అ	అ
సోమ	సి	సి	మ	అ	అసి	సి	సి	అ	సి	మ	సి	సి	సి	ప్రఅ	అ	మ	సి	సి	సి	ఉ	మ	అ	సి	సి	మ	సి	సి
మంగళ	అసి	సి	సి	అ	సి	మ	సి	సి	సి	సి	సి	అ	సి	సి	సి	మ	అసి	ఉ	అ	సి	ప్రఅ	అ	సి	మ	మ	అ	సి
బుధ	మ	సి	అ	సి	సి	సి	సి	సి	సి	సి	అ	అ	మ	సి	సి	సి	అసి	సి	మ	అ	అ	సి	ప్రఅ	సి	అ	సి	ఉ
గురు	అ	సి	మ	ఉ	వ:	మ	అ	అసి	సి	అ	సి	మ	సి	సి	అ	సి	సి	ప్రఅ	సి	సి	సి	సి	సి	మ	సి	సి	సి
శుక్ర	అ	సి	సి	మ	సీ	మ	సి	సి	మ	మ	సి	సి	అ	సి	సి	సి	సి	మ	అ	ప్రఅ	సి	మ	సి	సి	సి	సి	ఉ
శని	సి	సి	అ	అ	సి	సి	సి	సి	మ	అ	సి	ఉ	మ	మ	అ	సి	సి	సి	సి	సి	సి	సి	సి	అ	మ	మ	ప్రఅ

అ=అమృతయోగము, సి=సిద్ధయోగము, అసి=అమృతసిద్ధయోగము, ఉ=ఉత్పాతయోగము, మ=మరణయోగము, ప్రఅ=ప్రబలారిష్టయోగము

కుష్ఠు ★ బొల్లి

గ్యారంటీ చికిత్స!

ఆఫ్రికా నుండి ఫిజీ వరకూ వాడబడుచున్నవి

★ మా ఔషధ రాజములే! ★

సిమ్లా నుండి సిలోన్ వరకూ వాడబడుచున్నవి

శ్రీ కృష్ణాశ్రమము

మా ఆశ్రమమునకు వచ్చువారికి సకల సదుపాయములు చేయబడును. గుణము నిరూపించువరకు చికిత్స

ఉచితము!

ట్రేడ్ మార్క్



క్యాటలాగ్ ఉచితము

రెడ్డి & కో.,

(రిజిస్టర్డ్.)

H. O.

గోపాలపురం

తణుకు - తూ. గోదావరి

విదేశీయుల యభిప్రాయములు

ద. ఆఫ్రికా

ఎమ్. ఏంతోని ప్రిటోరియా

ప్రఖ్యాతిచెందిన మీ ఔషధముల గురించి వినియున్నాను కాంతా మదహరి లేహ్యం తక్షణం పంపగోరుచున్నాను.

తూ. ఆఫ్రికా

ఎన్ మేస్క్విటా ఉగాండా. కెన్యా 26-6-29

మీరు వ్రాసిన 604 నెం. గల ఉత్తరమున్నూ, మందుల పార్శెలున్నూ అందినవి. ఈ పూరి నుండి నాకు బదిలీ అయినది నేను నా కొత్త విలాసము తెలిపేవరకు నాకు మీరు ఉత్తరము వ్రాయవద్దు.

తూ. ఆఫ్రికా

ఎన్. ఎ. హెచ్.

ట్రాంగనీకా టెర్రిటరీ. 6-5-39

మీరు దయతో పంపిన 120 బొల్లి మాత్రలు చేరినవి. సంతోషముతో తెలుపుచున్నాను.

న్యూజీలండ్

బి. సింగ్

చాలామంది ఇంగ్లీషు డాక్టర్లవద్ద మందు పుచ్చుకున్నాను. ఏమియు లాభములేదు. మీ క్యాటలాగులు దయచేసి తక్షణం పంపుడు.

ఫిజి

ఎం. ఎస్. శామ్యూల్ 26 8 45 బా-ఫిజీ

..........మాకొగాయ్ వైద్యశాలనుంచి నేను డిస్‌చార్జి చేయబడినప్పుడు, నాకు స్వస్థత చేకూర లేదు........పరమేశ్వరుడు మిమ్ము అనుగ్రహించుగాక.

స్వదేశీయుల యభిప్రాయములు

పంజాబ్, డీహైడ్రేషన్ ఫ్యాక్టరీ

ప్ర. చ. శర్మ అంబాలా 25-9-44

బొల్లి మొదటి తరగతి మాత్రలు రోగికి ఇచ్చినాను. తెల్లమచ్చలు మామూలు రంగులోనికి మారినవి.

బొంబాయి

ఎం. ఎ. ఇరానీ మాల్యాన్, 4-1-44

...........ఎరుపుమచ్చలు మామూలు రంగులోకి వచ్చుచున్నవి. నరముల నొప్పి మటుమాయమైనది....

కలకత్తా

పి. యస్. యన్. మూర్తి, కలకత్తా.

.... నూటికి 75 పాళ్లు కదిరినది. కుష్ఠునకు మీచికిత్సకు మించిన వేరొక చికిత్స లేదని నానమ్మిక....

హైదరాబాద్

జె. ఆర్. మూర్తి, విటల్‌వాడి. 1-4-45

..........చాలాకాలము ఇంజక్షనులు పుచ్చుకొని విసిగి, ఏమియు గుణములేక మానివేసితిని ....మీ చికిత్స ప్రారంభించిన మొదటి నెలలోనే మచ్చలయందు స్పష్టమైనమార్పు కనబడెను. పాదముయొక్క వాపు తీసెను. అన్ని విధములా రోగములో మార్పు కల్గుచున్నది.

సిలోన్

ఎం. వి. వేల్ కెన... 9-2-46

....రెండు ఫస్ట్ ... పంప

బ్రాంచ్ ఆఫీసులు:

నెల్లూరు ● కాపువీధి ● విజయవాడ ● గాంధినగరం ● సికింద్రాబాద్ ● 3560. కింగ్సువే ● వాల్తేరు ● ఖర... ● కర్...



గోపాల్.



చిత్రకారు

ఓం

ప్రస్తావన

యుగయుగమ్ములకెప్పుడో ఒక్కొక్కమారే ఏదేశముననైనను సంప్రాప్తము కాగల సంపద్విపద్విశేషమహత్తరఘట్టములను, ప్రకృతిశక్తుల మహాకంపనములకు మాత్రమే సాధ్యము కాగల హఠాద్గమనముతో, తన కొలదిమాత్రపు కాలపరిధిలోనే పండించుకొని, మహోత్కృష్టశుభాశుభసర్వస్వమునకు కాణాచియై, స్వార్థపరత్వముతో వెనుకవారికేమియు విడువక గడచి చన్నట్లు గడచినది సర్వజిన్నామసంవత్సరము. భారతమాతృస్వాతంత్ర్యప్రాప్తి, భారతదేశఖండనము, భారతపితహఠాన్మరణము—మూడింటిని తన సొత్తుగానే చేసికొని, విపదాభీలస్థితిని సర్వధారినామసంవత్సరమునకు వదలి "సర్వధారిని" అసమర్థుని చూచి వెక్కిరించుచు వెడలినట్లు వెడలినది సర్వజిన్నామసంవత్సరము.

అంతటి అసహాయస్థితితో ప్రారంభించియు, ఆత్మాభిమానమే ప్రాపుగ తన సమర్థతను నిరూపించుకొన్నదా యన్నట్లు, భారతదేశమునకు, భారతప్రజకు, భారతప్రభుత్వమునకు కాలూదుకొన స్థాయి నిచ్చినది సర్వధారి. దేశమును దావానలమట్లు చుట్టి రక్తజిహ్వలను వెలార్చుకొనుచున్న మతకలహజ్వాలలు, మహాత్ముని మూర్తిరూపము నోరు తెరచి మ్రింగిన తప్ప సమసిపోవన్న భయానకస్థితిలో, మహాత్ముని పాంచభౌతిక శరీరము నేల వ్రాలినది. చి దావానలము సమసిపోయినది. ఆ దావానలమును, దాహము వెచికొనినవి. సర్వధారి ర

వారి మిడిసిపాటులను సర్వజిత్తే వదల్చినది. పెద్దపాములగు, హైదరాబాదు, కాశ్మీరుల రెంటి బెడదను సర్వధారికి వదలి సవాలు చేసినది. కాశ్మీర్, అంతరంగకలహమాత్రముగా గాక, భారతదేశముతో చీలి, అగస్త్యభ్రాతృత్వవిశేషమువల్లనే స్వతంత్రతార్హమై భూదాహముతో అంగలార్చుచున్న పాకిస్థానుతో, అవాంఛితమైన కలహముగా మారు రూపందుకొన్నది. తమ, ఆశయములతో ఉత్తేజితులు, తమవలెనే నేటివరకు అస్వతంత్రతాపీడితులు, తమతో పాటు మతవిచక్షణావిహీనులు, తమ సంస్కృతికి ప్రాచీనకాలమునుండి భాగస్థులు, అయిన ప్రజ, పాకిస్థాను ప్రత్యక్షప్రేరణమున దురాక్రమణకు బూనిన కొండజాతుల దురాగతములకు బలియై, తమ అండ గోరి, తమ సహాయమును వాంఛించి, శరణాగతస్థితిలో భారతప్రభుత్వమును అభ్యర్థించిరి. సంప్రదాయసిద్ధమైన రాజధర్మమును బట్టియైనను, ఆధునికప్రభుత్వనీతులను పురస్కరించుకొని చూచినను, భారతదేశభద్రతకొరకైనను కాశ్మీరునకు తోడ్పడుట భారతప్రభుత్వమున కవసరమైనది. ఆ సహాయ మొనర్చుటలో తన ధర్మమును ఈగ కాలంతయు నతిక్రమింపక ప్రపంచదృష్టిలో కూడ తన ఋజుత్వమును, మధ్యవర్తిత్వమును, భారతదేశము ఋజువుపరచుకొన్నది. ధర్మరక్షలో భారతసైన్య మెంత ప్రబలమో, పాకిస్థానుకు తెలిసివచ్చి, జ్ఞానము మజ్జాగతమైనది. భారతదేశ మచట జయభేరి మ్రోగించలేదు. ధర్మబద్ధమై, భద్రతామండలిఆధిపత్యమున "నిమిట్జ్" మధ్యవర్తిత్వమునకు తల ఒగ్గి సగౌరవముగ నిలిచినది. ప్రజల ఆశయముల నిష్కల్మషత్వము, కాశ్మీర్ ప్రపంచమున కెరుకకు వచ్చినది.

దరాబాదు కాశ్మీరువలె కాదు. భారత ము; హైందవజనాకీర్ణము. నిజాంప్రభుత్వ

సహాయవర్గ అల్పవికటాట్టహాస తాండవములకు నిలయమై సంక్షోభించినది. బ్రిటిష్ ప్రభువుల తుది రాజనీతిరక్షగా భారతప్రభుత్వజోక్యమును విలంబన మొనర్చినది. కాని సంస్థానములో ఘోష మితిమీరినది. సంస్థానపు అంచుల భారతభూమిని కాల్చసాగినది. ఇచట బలయుతమగు సైనికచర్య అనపేక్షణీయము. కారణము, నష్టము ప్రజలు భరించవలసి వచ్చు ఆపద కలదు. అతిసున్నితమగు వ్యవహారము. ఒకే ఒక్క సంరంభములో, అతిశీఘ్రకాలములో, స్వల్పాతిస్వల్ప రక్తపాతముతో, బహునిశిత ప్రజ్ఞతో, ఈ చికిత్సను పూనుకొనుట అత్యవసరమైనది. అనుకొన్నంతకన్న కూడ తక్కువ రక్తపాతముతో, ఎక్కువ చాకచక్యముతో, భారతసైన్య మా రక్షకభటవ్యవహారము పూర్తిచేసినది. హైదరాబాద్ నేటివరకు లాంఛనమునకు భారత ప్రభుత్వముతో కలవకపోయినను, ప్రజాసత్తాకప్రభుత్వము సంస్థానములో ఒనగూడువరకు, నిజాంనామము లోనే, భారతసైనికప్రభుత్వము హైదరాబాదుభద్రతను కాపాడుచున్నది. ఇది భారతప్రభుత్వ మొనరించిన దురాగతముగ ప్రపంచప్రజలముందు ప్రదర్శించుటకు పాకిస్థాన్ మొదలుగా గల పరప్రభుత్వములు విఫల యత్నము లొనర్చినవి. హైదరాబాద్ నేటి పరిస్థితిని ప్రత్యక్షముగ గమనించుటకు ప్రభుత్వము, పరదేశస్థు లెవ్వరిని అభ్యంతరపెట్టలేదు. నిజాంప్రభువే, భారత ప్రభుత్వచర్యల విశిష్టతను ప్రపంచమున కెరుకపరచెను. హైదరాబాద్ భారతప్రభుత్వసమస్యగా తీరిపోయినది. ప్రజాసత్తాకరాజ్యమును స్థాపించుకొనుట సంస్థానప్రజలకే సమస్యగా మిగిలినది.

సర్వధారిసంవత్సరములో భారతప్రభుత్వము సాధించిన మహత్తరవిశేషములలో సంస్థానముల ఏకీకరణ మొకటి. చిన్న చిన్న సంస్థానము లన్నియు భారతప్రభుత్వములో చేరిపోయినంత మాత్ర ప్రభుత్వసమస్య తీరలేదు. వీటిని సమిష్టికూ చేర్చి, ఏకీకరణ మొనర్చిన తప్ప, ప్రజాస లతో సంస్థానప్రజలను భారతరాష్ట్ర శ్రేణిని నిల్పుట దుర్ఘటము. సర్దార్ పటేలు ఆధిపత్యమున, భారతప్రభుత్వసంస్థానశాఖ సమర్థనీయమగు కృషితో, సంస్థానకూటములు, రాష్ట్రములతోపాటు సమమైన రాజ్యాంగభాగములుగా మారిపోయినవి. ఈ కృషి సంపూర్ణ మగునంతవరకు భారతరాజ్యాంగ స్వరూపమును సంపూర్ణముగ నిర్ణయించుటకు రాజ్యాంగ పరిషత్తుకు సులభము కాలేదు. పరిషత్తు రాజ్యాంగ ప్రణాళికాస్వరూపమును చాలవరకు నిర్ణయించినది. భారత దేశము స్వతంత్రముగ నిర్మించుకొను రాజ్యాంగము అమలులోనికి రాగల శుభముహూర్తము విరోధి నామసంవత్సరమునకే దక్కగలదు.

సర్వధారినామసంవత్సరమున ప్రభుత్వము నెదుర్కొన్న బెడదలలో, ఇన్‌ఫ్లేషన్, హెచ్చుధరలు, కాందిశీకపునరావాసము, ఆహారధాన్యములు, వస్త్రముల కొరత, ఉత్పత్తిమాంద్యగతి, పారిశ్రామికులలో కార్మికులూ, యజమానులూ, ఇరుపక్షములుకూడ అవలంబించిన అసహాకారవిధానము, దేశములో హింసా విధానములలో వ్యవహరించు పార్టీల ప్రకోపము, కాందిశీకుల ఎద్దడి లేకుండగనే, ఇరకాటకమైపోయి, అంతతో మరింత విషమించిన నివాససౌకర్యముల కొరత — మొదలగు సమస్యలన్నియు దేశవిస్తృతముగ వ్యాపించి, ప్రభుత్వనిర్వహణమున కింకను సరిగా పాతబడని తొలిపొద్దులలోనే కాంగ్రెస్ప్రభుత్వమును అలయించినవి. దీనికి తోడు ప్రజలలో అవినీతికి తార్కాణముగ బ్లాక్‌మార్కెట్టులు, ప్రభుత్వఉద్యోగులలో అవినీతికి తార్కాణముగ లంచగొండితనము, అసమర్థతయు చట్టములన పెంచుకొన్నకొలదియు పెరుగుచు ప్రభుత

కూడ అమిత

ముగ నలజడి పెట్టి

ముతా రాజ

కీయముల

మచున్న

పజలలో

అవ

నను, నెహ్రూ పటేలులకు ప్రజలో ఉన్న గౌరవము కారణముగను, ఈనాటికిని కాంగ్రెస్ ప్రజాహృదయములలో అగ్రస్థానమే వహించి ఉన్నది. ఎదుటివారి నీరసగుణము, తన పూర్వచరిత్రము కాక, తన ప్రస్తుతవ్యవహారములవల్లనే కాంగ్రెస్ ప్రజాగౌరవమును సంపాదించవలసియున్నది. విరోధిసంవత్సర ప్రారంభకాలమునాటికి, ఈ పరిస్థితులు సంపూర్ణముగ సరిదిద్దుకోబడలేదు గాని, అంతకన్న అధ్వాన్నము కాకుండ, బాగుపడగల సూచనలే కన్పించుచుండుట శుభసూచకము. వస్తువుల ధరలు తగ్గుట విస్పష్టముగ గోచరించకపోయినను, అదే స్థితిలో ఆగి తిరుగుమొగములోనే ఉన్నవి. ఆహారధాన్యముల కొరత కొంత తగ్గినది. కాని పరదేశములనుండి రాగల సహాయము సన్నగించుట కారణముగా నేమి, దేశము స్వయంపోషకముగా చేసికొను కృషిలో కొంత బాధయనుభవించవలసివచ్చినను, పరదేశములపై ఇక నంతగా ఆధారపడ మను ప్రభుత్వప్రకటితనిర్ణయమువల్ల నేమి, స్వార్థపరుల వికృతవర్తనలచే కల్పితమైనంత మట్టుకు ఆహారపదార్థముల కొరత తగ్గిపోగలదు. అధికాహారోత్పత్తిప్రణాళికలుకూడ దేశమును కొంత పరిపుష్ట మొనర్చుటకు మునుపటికన్న ఎక్కువగా దోహద మొనగగలవు.

పారిశ్రామికులు, కార్మికులును కూడ కూడి రాగల పారిశ్రామికవిధానములకై నెహ్రూప్రభుత్వము అనవరతము కృషి చేయుచునే ఉన్నది. సమ్మెల వలన తమకును దేశమునకును నష్టమే తప్ప, ఫలితము గాని, ప్రజలో తమపట్ల సానుభూతి గాని కలగ దని, ప్రభుత్వము కారి … పూర్వకముగ నివేదించినది. భా … ్మల కంత సుముఖులుగ … ధనవ … పెట్టుబడు … టకు … అ …

… త్వములుకూడ వ్యవహరించలేవు. యజమాను లీ సమయమున ప్రభుత్వముతో సహకరించలేకపోయిన, లోపము పారిశ్రామికులదిగానే మిగులగలదు.

సంఘసంస్కరణవిషయములుగ రాష్ట్రములలో మద్యనిషేధచట్టములును, కేంద్రమున హిందూధర్మ సవరణచట్టములును ప్రఖ్యాతవిషయములు. హిందూధర్మచట్టసవరణమున, హైందవవివాహస్వరూపము, హిందూగృహస్వరూపమును, సరిక్రొత్తగ మారిపోగలవిగను ఉన్నవి. హైందవసంప్రదాయములలో సహగమననిషేధమును, శారదాబిల్లునుకూడ తేలేనంత మార్పులను ఈ చట్టము తేగల్గునదిగా ఉన్నది.

ఇవీ, గతసంవత్సరకాలములో భారతదేశము విషయమున స్థూలముగా కనపడు విశేషములు.

ప్రపంచరాజకీయములలోకూడ, ఇదమిత్థమని తేలక స్తంభించినట్లున్న సమస్యలు చాలమటుకు, సునిశ్చితములగు త్రోవలను పట్టినట్లే కన్పించుచున్నవి. పాలస్తీనా అరబ్బు యూదు వివాదము తుదిఘట్టముల సమీపించినది. ఇండోనేషియాలో డచ్చివారి నిరంకుశ చర్యల బాహాటస్వరూపము అంతరించినది. భద్రతామండలిమధ్యవర్తిత్వమునకు కొంత అధికారము చిక్కినట్లే కన్పించుచున్నది. ఆసియారాజ్యాల ఢిల్లీసభకూడ, రిపబ్లికన్లపట్ల జాగరూకతతో సంచరించవలసిన అవసరమును డచ్చివారికి సుబోధక మొనర్చినది.

చైనాలో కూమింగ్‌టాంగ్ ప్రభావము తగ్గిపోయినది. కమ్యూనిస్టులదే నేడు చైనాలో పైచేయి. అమెరికా చైనాకూమింగ్‌టాంగ్ పక్షమునకు సహాయము చేయుట సమయమునకు విరమించుకొన్నది. ముఖ్యముగా మధ్యఆసియా, ఆసియా, ప్రాచ్యఖండవ్యవహారములలో, ఆంగ్లో అమెరికన్ రాజ్యములు, తమ జోక్యము … ను, వ్యవహారములను, సర్వమును సంక్షేప మొన … యూరప్‌పై కేంద్రీకరించుకొనుటకే సత్వర … ప్రపంచవ్యవహారములు గోచరింపచేయు … మెరికాదృష్టియంతయు యూరప్‌లోని … నే కేంద్రీకరింపబడియున్నది. యూరప్

పునరావాస పునరుద్ధరణ ప్రణాళికగా బయలుదేరి, మార్షల్ ప్రణాళికగా ధనసహాయములలోనికి తేలిన అమెరికా పథకము అట్లాంటిక్ పాక్టుగా రూపొంది, పరస్పరఆర్థికసహాయమే కాక, సైనికసహాయము, తదనుగతమైన రాజకీయజోక్యములు మొదలైనవాటి కన్నిటికి పునాది వేసినది. అంతే కాకుండా, రష్యా కొమిన్ఫారంల తూర్పుయూరప్ రాజ్యాల యూరప్ ప్రాచ్యఖండమునకు, పశ్చిమఖండమునకును, మధ్య ధూమమాత్రముగ రాజుచున్న అస్పష్టవైరమునకు ఈ పాక్టుతో స్పష్టమైన రూపమును సమకూర్చినది. కాని యూరప్ దేశములు సునిశ్చితముగ ప్రవర్తించుకో గలుగుటకు కొంత స్థైర్యమును కూడ సమకూర్చి పెట్టినది.

భారతదేశము కామన్వెల్తులో చేరు సమస్యను కూడ విరోధినామసంవత్సరమే తీర్పగలుగున ట్లున్నది. అగ్రరాజ్యముల ముతాలలో చేర మని నెహ్రూ పదే పదే వివరించెను. భారతవిదేశాంగవిధానములో, ఏ విదూరస్థబంధములకు తొందరపడి కట్టుబడిపోయి అస్వతంత్రముగ వ్యవహరించవలసిన అగత్యము రానీయరా దని నెహ్రూఆకాంక్ష. నేటి భారతదేశనిజ బలముకన్న పరిస్థితిబలమున కాశించి, కామన్వెల్తు రాజ్యములు, భారతదేశమును కామన్వెల్తులో చేర్చుకొనుటకు అమితోత్సాహమును, ఆకాంక్షను వెలువర్చుచున్నవి. కామన్వెల్తులో చేరినందువల్ల స్వప్రయోజనము క్షీణించి, ఇతరులకు బలము చేకూర్చు టకే యైనచో, భారతదేశము కామన్వెల్తులో చేర నవసరమే ఉండదు. కాని ఆ రాజ్యములు చూపెద మని ఆశ పెట్టుచున్న సుహృద్భావము, వస్తురూపమునను, వాస్తవికరూపమునను పరిణతి నొందగల్గుచో, భారత దేశసోదరభావమునకు కేవలము దురభిమానములు అడ్డు రావు.

మొత్తముమీద సర్వధారినామసంవత్సరము ప్రపంచసమస్యలలోని అస్పష్టతలను తొలగించి, నిశితమార్గములలో స్పష్టరూపములలో సమస్యలు పరిష్కారము కానున్న విధానములకు మార్గము తీసినది. విరోధినామసంవత్సరము ప్రపంచప్రజలు, ప్రభుత్వములును సునిశ్చితవిధానముల నవలంబించు ధోరణిలో ప్రారంభమయినది. దేశము లొకరి నొకరు విస్పష్టముగ, ఖండితముగ, తప్పు, ఇతరముగ అపార్థము చేసికొంటి మనుటకు అవకాశములు సన్నగిల్లినవి. శాంతి సౌహార్దముల సందేశములే ప్రపంచప్రజను ప్రోత్సహించినచో, అగ్రరాజ్యము లవలంబించిన ఈ ఖండిత విధానముల రాజనీతి, ప్రపంచక్షేమమునకే, శాంతి భద్రతలకే త్రోవ తీయగలదు.

విరోధినామసంవత్సరము, శుభాశుభ సూచకముల ఘోషలతో కాక, నూతనప్రపంచనిర్మాణ కృషిలో సోపానదృఢత్వముతో నిలచి ప్రారంభించినది. ఫలోన్ముఖమైయున్న ఆంధ్రరాష్ట్రవాంఛాసిద్ధికూడ, విరోధిసంవత్సరఫలితముగనే ఆంధ్రుల కనుగృహీతమగు గాక!

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః !

విరోధికి స్వాగతము

శ్రీ పెనుమర్తి కామేశ్వరరావు

శత్రువుల ప్రేమతో జూచు జాతి మాది
బుద్ధదేవుడు బుట్టిన భూమి మాది
ఓ విరోధి ! వేపపువ్వుల నుండు చేదు
నీవు తినిపింప తినమొకో నిశ్చలముగ !

ప్రతియుగాదికి షడ్రసప్రతతి దినెడు
సంప్రదాయము మా కుండ, శత్రుభావ
మూర్తి వగు నీదు గౌరవమునకుగాను
మరల తిందుము నీప్రేమ నరయుకొఱకు !

నీవు విరోధివై జనుల నెమ్మిని జూడుము, పేరుమాత్రమే
గావలె, ఏ కతమ్మననో కాంచిన నామ మబద్ధ మౌనటుల్
తావుల జిమ్మ ఆమని సుధామధురార్ద్రపికాంగనాగళా
రావమునై ముదమ్ము రగులన్ సొగయింపు జగమ్ము మెచ్చగా !

అన్నార్తులకు బట్టె డన్నము గలిగించి పేదల బ్రోవుము పెన్నిధివయి
యుద్ధభీతిని బాపి యుర్వి శాంతిని నిల్పి ప్రాపువై మా స్వతంత్రతను గాచి
మా రాష్ట్రము నొసంగ మావిరోధుల మది సవరింపు ముచితమా సామయుక్తి
వర్షించి పంటల పండించి తిండికి దండిగా నింటింట ధాన్య ముంచి

కళలు కవితలు విలసిల్ల గరుణ జూప
ని న్నొక విరోధిగా గమనింపబోము !
తెనుగుపిల్లలు నిన్ను నుతింతు రెంతో
సంతసంబున నీ కిదె స్వాగతంబు !

ప్రే[illegible]మయాత్ములౌ బడుగుపేదలు నీ కిడు పూజనమ్ము, భూ
[illegible] పెద్దపెద్ద ధనవంతులు నీ కిడు గౌరవమ్ము, భా
వుకులౌ కవులు నర్మిలి నీ కిడు స్వాగతమ్ము ! శో
త్యధికభాగ్య మొసంగు మనుంగుమిత్రమై !

జాతీయభాష-కొన్నిసమస్యలు

శ్రీ బుర్రా వెంకటసుబ్రహ్మణ్యం

"హిందీ యనుడు, హిందూస్తానీ యనుడు ప్రజాబాహుళ్యము వాడుకచేయుచున్న భాష జాతీయభాష, రాజభాష కాగలదు" అని భారత ప్రధాని పండిత జవహరలాల్ నెహ్రూ ఇటీవల ఒక వ్యాసములో వ్రాసియున్నారు. ఇందువలన ఇండియన్ యూనియనులో హిందీసమస్య మరింత క్లిష్టమయినది. పండిత నెహ్రూ జాతీయభాషను, ప్రాంతీయభాషను వేరుచేసి చెప్పిరి. యూనిటరీ ప్రభుత్వములో జాతీయభాష, ప్రాంతీయ భాష అను విచక్షణ ఉండజాలదు. ఈ విచక్షణ బహుభాషలతో కూడిన ఫెడరల్ రాజ్యములో ఉండిన ఉండవచ్చును. ఈ విభేదములను సర్దుబాటు చేయని యెడల కష్టములు వృద్ధియగును.

అధికసంఖ్యాకులచే మాట్లాడబడుచున్నందున హిందీ జాతీయభాష కావలె నను వాదము ప్రచారములో ఉన్నది. కాని, హిందీని తెచ్చిపెట్టకొనుటకు ఇది ఒక వాదము కాజాలదు. నిజమునకు దేశములో హెచ్చుమంది హిందీ మాట్లాడెదరు. అయితే హిందీ మాతృభాష కానివారిని ఇప్పుడు హిందీ నేర్చుకొనమనుట సహించరాని విషయము.

ఈ విషయములో హిందీప్రచారసభ తగు కృషి చేయుచున్నది. ఇండియన్ యూనియనులో హిందీ తెలిసినవారికే పౌరసత్వము లుండునని భావి నాయకులు నిర్ణయించగలరను భావముతో గాంధీగారి నాయకత్వమున హిందీప్రచారసభ హిందీని నేర్చుకొనవలసినదిగా ప్రచారము చేయసాగెను.

కాని, బాల్యావస్థలోఉన్న ఇండియన్ యూనియను ఈ భాషాసమస్యపై నిలబడగలదా?

నాయకత్వమునకే మోసము

నాయకత్వము విషయములో ద
ఉత్తరాదివారిని చూచిన కొరకొరగా ఉన

దిన నాయకులు లేకపోలేరు. ఉత్తరాదినాయకులు అంగీకరించుటవల్ల రాజాజీ, డాక్టరు పట్టాభి సీతారామయ్యగార్లు ఉత్తరాదిని నాయకులుగా పరిగణించబడుచున్నారు. స్వతస్సిద్ధమైన హక్కుగా పండిత నెహ్రూ, సర్దార్ పటేలుగార్లు దక్షిణాదికి నాయకులనిపించుకుంటున్నారు. దీనికి, హిందీవాదమునకు ఆట్టే తేడా లేదు. ఈ పరిస్థితిలో మనము హిందీవైపు మ్రొగ్గినయెడల ఏమగు ననగా, కనీసము యూనియను వ్యవహారములకు సంబంధించినంతవరకు దక్షిణాది నాయకత్వము నశించును.

ఈ సంగతి దక్షిణాదివారు చాల ముఖ్యముగ గమనించవలసియున్నది. కారణము దక్షిణాదివారు హిందీని సరిగా మాట్లాడలేరు. పండిత నెహ్రూ, సర్దార్ పటేలుగార్లు దక్షిణాదికి వచ్చినప్పుడు ఇంగ్లీషులో మాట్లాడెదరు. మాట్లాడుటకు అంగీకరించెదరు. కారణము—దక్షిణాదివారికి ఇంగ్లీషులో మాట్లాడినచో అర్థమవును. అందువలన ఈ నాయకులు దక్షిణాదిన ఇంగ్లీషులోగాని, హిందీలోగాని మాట్లాడెదరు. ఒక్కొక్కప్పుడు వారి ఉపన్యాసములు ప్రాంతీయ భాషలలోనికి సమర్థులైనవారిచే తర్జుమా చేయించబడుచుండును. ఉత్తరాదివారు ఇంగ్లీషుఉపన్యాసములు వినుటకు అంతగా అలవాటుపడలేదు. ఇంగ్లీషు ఉపన్యాసములంటె వారికి అ ... ఆసక్తి కూడ లేదు. దక్షిణాది నాయకులు ఉత ... వారి ఉపన్యాసములను తర్జుమాచే ... ను ఆసక్తి ... వారికి ... నాయ ... స్వనిసరి ... లోనే

ములలోను, కొన్ని సందర్భములలో చిన్నచిన్న కమిటీ సమావేశములలోకూడ హిందీ రానందువలన దక్షిణాదివారు చర్చలలో పాల్గొని ముఖ్యమైన విషయములలోగూడ వాదప్రతివాదలు చేసి ఒప్పించుట గాని, ఒప్పించబడుట గాని చేయలేకుండ ఉండిరి. హిందీ వ్యామోహమునకు లోనైనచో అన్నిటికంటె ముఖ్యమైన నాయకత్వమునకే భంగము కల్గును. ఇది ముఖ్యముగ విచారించవలసిన అంశము.

రానున్న చిక్కులు

హిందీకి ప్రాధాన్యమిచ్చినచో భవిష్యత్ వ్యవహారములలో కలుగబోవు చిక్కులు కొన్ని ఇప్పుడే ద్యోతమగుచున్నవి. విశ్వవిద్యాలయవిద్యనుండి ఇంగ్లీషును తప్పించి హిందీని ప్రారంభించుటకు ఇది మంచి తరుణమని అనేకులు ప్రముఖులు తలచుచున్నారు. కొంతమంది ప్రాంతీయశాసనసభ నిర్వహణ, ప్రాంతీయ పరిపాలన హిందీలో జరుగవలె ననికూడ చెప్పుచున్నారు. అనగా, దేశములో హిందీభాష ఇంగ్లీషుభాషస్థానము వహించవలె నని వారి సంకల్పము. వారి కోరిక అమలు జరిగినయెడల హిందీ జాతీయభాష యగుటయే కాక ప్రాంతీయభాషగాగూడ ఉండును. ఈ పరిస్థితులలో ప్రాంతీయస్వపరిపాలనయొక్కయు, దేశములో శాస్త్రీయపద్ధతులమీద విద్యాభివృద్ధియొక్కయు భవిష్యత్తుగురించి ప్రతివారి మనస్సులో అనుమానము కలుగకమానదు. ఇదంతయు చూడగా గాంధీనాయకత్వమున మూఢవిశ్వాసముకొరకు మరొక త్యాగముగా ఇది కనిపించుచున్నది.

హిందీ దేశమునకు రాజభాష అయినచో ప్రాంతీయపరిపాలన, ఉన్నతవిద్య మొదలగునవి హిందీలో జరుగవలె నను వాదమును పరిశీలించవలసియున్నది. జాతి సరియైన [illegible] రములో అభివృద్ధి యగుటకు ఇది [illegible] ుగ ఉండు నను విషయము [illegible] ది.

విజ్ఞానసంస్క [illegible]

ఉ [illegible]

వ [illegible]

ప్రత్యేకప్రాంతపౌరునికి రెండు రాజభాషలు ఉండును. ఒకటి ప్రాంతీయభాష, రెండవది యూనియనులో అంగీకరించిన భాషగాని, భాషలుగాని ఉండును. హిందీ ఒక్కటే యూనియనుభాషగ ఉన్నను ప్రాంతీయపౌరునకు రెండు రాజభాషలు ఉండును. యూనియనులో హిందీ, ప్రాంతీయభాష తప్పవు. హిందీ మాట్లాడు ప్రాంతములవారికి జాతీయభాష, ప్రాంతీయభాష ఒక్కటిగాన వారికి రాజభాష ఒకటిగా కనబడవచ్చును. కాని ఇతరప్రాంతములవారికి, అనగా, హిందీ మాతృభాష కానివారికి రెండు రాజభాషలు తప్పనిసరియగును. ఫెడరేషన్‌లో ఒకటికంటె హెచ్చు రాజభాష, లేక ప్రభుత్వభాషలు ఉండుటవల్ల కేంద్రమునకు అనేకలాభము లున్నవి. హిందీ ఇంగ్లీషులు రెండును రాజభాషలుగా ఉండవచ్చును. లేనియెడల దక్షిణాదివారికి వచ్చిన రాష్ట్రీయస్వపరిపాలన ఉత్తరాదివారి చేతులలోనికి పోవును. దక్షిణాదివారు ప్రాంతీయభాషగను, రాజభాషగను హిందీని స్వీకరించినయెడల వారి విజ్ఞానసంస్కృతులు నాశన మయిపోవును.

దక్షిణము దురదృష్టవశాత్తు భాషాప్రాంతములుగా విభజింపబడియున్నది. ఇందువలన రాజకీయవేత్తలు ఈ పరిస్థితిని అదనుగా తీసికొని బహుభాషల దాస్యమునుండి తప్పించి దక్షిణాదిచే హిందీదాస్యము చేయించవలె నని ప్రయత్నించుచున్నారు. హిందీ సమస్య దక్షిణాదికి సంబంధించినంతవరకు భాషాప్రయుక్తరాష్ట్రవిభజనసమస్యతో ముడిపడి ఉండక తప్పదు. శాసనములద్వారా భాషను ప్రజలనెత్తిపై రుద్దుటకు ప్రయత్నించినచో అది దుష్టప్రయత్నమగును. ఇది భాషాప్రయుక్తరాష్ట్రసమస్యకు సరియైన పరిష్కారము కాజాలదు.

మూఢనమ్మకము


ఇక ఉన్నతవిద్యాసమస్య ఇంకొక టున్నది. ప్రజల విజ్ఞానము శాస్త్రీయపద్ధతుల మీద వృద్ధియగుట [illegible] ండు సమస్య అయినది. ప్రపంచవ్యవహార [illegible] కు సంబంధము లుండవలె నన్న సర్వ [illegible] అములునం దున్న భాషను మనము ప్రపంచవ్యవహారములకు మధ్యమభాష విడనాడి హిందీని స్వీకరించుట మూఢ

సమ్మకముగా పరిణమించును. హిందీభాషకు ప్రపంచ వ్యవహారములలో ఇంగ్లీషుస్థానమునువహించు అవకాశ మున్నయెడల ఆ సంగతి ముందు హిందీ మాట్లాడు ప్రాంతములలో రుజువుచేయబడవలెను. అంతే కాని విద్యావిషయములో మూఢవిశ్వాసములు, త్యాగములు పనికిరావు. విద్యావిషయములలో కోట్లకొలది జనముల మీద ప్రయోగములు, పరిశోధనలు చేయుట అవాంఛ నీయము.

పరిష్కారము

ఇందువలన మనము ఒక నిర్ణయమునకు వచ్చి నాము. రాష్ట్రములోను, కేంద్రములోను భిన్నరాజ భాషలు ఉండినయెడల హిందీకి కేంద్రవ్యవహారములలో తప్ప తతిమావిషయములలో అప్రాధాన్య మగును. ప్రాంతములలో ప్రాంతీయభాష ఉండును. రెండవది— హిందీ ప్రాంతీయభాషగను, కేంద్రభాషగనుకూడ విశ్వవిద్యాలయములలో ప్రాంతీయభాష, ఇంగ్లీషు భాషల ప్రాధాన్యమును తొలగించజాలదు. మూడవ విషయము-కేంద్రములో ఉండు దక్షిణాదివారికి హిందీ అక్కడి నాయకులతో సమానముగా రానంతకాలము దక్షిణాదివారికి ప్రావీణ్యము కలిగిన ఇంగ్లీషు కేంద్ర ములో నొక రాజభాషగా అంగీకరించబడవలెను.

రాష్ట్రములకు సంబంధించినంతవరకు ఇది జాతికి, జాతికి సంబంధించిన సమస్య. విద్యావిషయ మునకు సంబంధించినంతవరకు అజ్ఞానాంధకార, జ్ఞానజ్యోతులమధ్య ఏర్పడిన సమస్య.





దక్షిణాది వనిత

తన కొప్పులో కొన్ని పుష్పములను చమత్కారముతో అలంకరించి సౌందర్యమును పెంపొందించును. ఈమెయొక్క తళతళ మెరయు, మరియు ఆరోగ్యకరమైన వెంట్రుకలకు కారణము టాంకో కొబ్బెరనూనె మరియు షాంపూను క్రమతప్పకుండ పట్టించుటే.

టాంకో కొబ్బెరనూనె
మరియు షాంపూ



టాటా ఆయిల్ మిల్సు కంపెని లిమిటెడ్

ది భారత లక్ష్మీ బ్యాంకు లిమిటెడ్,

(స్థాపితము :-1929) (షెడ్యూల్డు 1946)

రిజిస్టర్డు ఆఫీసు : మచిలీపట్నం సెంట్రల్ ఆఫీసు :15-ఏ, ఆర్మీనియన్‌వీధి, మద్రాసు.

సంస్థాపకులు : **శ్రీయుత భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులు గారు**

బ్రాంచీలు :-మచిలీపట్టణం, మద్రాసు, కాకినాడ, గుడివాడ, గూడూరు, గవర్నరుపేట (బెజవాడ), బొబ్బిలి, బెజవాడ,నర్సాపురం, రామారావుపేట (కాకినాడ), నూజివీడు, రాజోలు, కావలి, విశాఖపట్టణం.

అధికారము పొందబడిన మూలధనము	రు.	25,00,000
జారీచేయబడిన మూలధనము	రు.	10,00,000
చందావేయబడిన మూలధనము (1-3-49 వరకు)	రు.	9,10,600
పిలువబడి చెల్లించబడిన మూలధనము, క్షేమనిధి వగైరా	రు.	7,12,300
మొత్త వ్యాపారం. (31-12-48)	రు.	75,00,000/- పైగా

డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు :

శ్రీయుత బొబ్బిలి రాజావారు

అన్నివిధములయిన బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

కరెంటు, సేవింగ్సు, ఫిక్సెడు డిపాజిట్లు మొదలగు అన్ని డిపాజిట్లు ఆకర్షణీయమైన వడ్డీరేట్లతో అంగీకరించబడును.

మా మూడు సంవత్సరముల క్యాష్ సర్టిఫికేట్లు ఒక ప్రత్యేకత. వివరములకు వ్రాయప్రార్థన.

భో॥ వేంకటరత్నం,

మేనేజింగ్ డైరెక్టరు.

మెట్రోపాలిటన్ ఇన్సూరెన్సు కంపెనీ,

లిమిటెడ్.

(హెడ్ ఆఫీసు : కలకత్తా)

1948 లో పూర్తిచేసిన వ్యాపారము రు. 5 కోట్ల 31 లక్షలకు పైగా.

బోనస్ రు. 10/-

అన్ని [illegible]లలోను, పలుకుబడి సమర్థతగల ప్రతినిధులు కావలెను.

మద్రాసు బ్రాంచి :

No. 52-53, తంబుశెట్టి వీధి,

జి. టి. మద్రాసు.

నూతన రాజ్యాంగము: ఆర్థిక పరిస్థితులు

శ్రీ కె. పి. విశ్వనాథ అయ్యర్

రాజ్యాంగపరిషత్తువారు ఆమోదించిన రీతిని ఇండియన్ యూనియన్ రాజ్యాంగచట్టములో గల ఆర్థిక అవకాశాలు రాష్ట్రీయప్రభుత్వముల యొక్కయు, శాసనసభలయొక్కయు విమర్శనలకు కొంతమట్టుకు ఆస్పదమైనవి. అందులో కొందరు క్రొత్త ఆదాయపు పద్దులు కల్పించవలె ననియు, మరికొంత ధారాళమైన పరిష్కారము చూపవలె ననియు కోరుచు తీర్మానములుగూడ చేసినారు.

ఇందులో ఆశ్చర్య మేమియు లేదు. ఏలనగా— అంత బ్రహ్మాండముగ కాకపోయినను, కనీసము గుడ్డిలో మెల్లగానైనను ఆర్థికపరిస్థితులు గట్టిగా నున్నటువంటి రాష్ట్రము ప్రస్తుతము భారతదేశములో ఏదియు లేదాయె మరి!

రాష్ట్రముల వర్తమాన దుస్థితి

రాష్ట్రముల ఇటీవలి ఆదాయవ్యయపట్టికలను (బడ్జెట్టులు) కొంచెము సావధానముగా పరిశీలించి చూచినచో రాష్ట్రములు చేసిన కోరికలు, కాంక్షల పద్దులయందలి ఊతము మనకు వెల్లడి కాగలదు. మూడునాలుగేండ్ల క్రితము, ప్రమాదకరమైన లోటుల పాలు గాకుండ, రాష్ట్రముల ... పరిస్థితి ఉన్నంతలో ఊర్జితముగానే యు...డెన... నేడు స్థితిగతులు పూర్తిగా వ... ...క్రితమువరకు వారి బడ్జె... ...ం డె ౧౯౪౫-౪... యుండెను. ...దల, ...వ

...ముగా వచ్చిపడిన ఆటవికఆదాయములు, కృత్రిమముగా తగ్గులోనే ఉంచబడిన ఖర్చుపద్దులు ఇవి యన్నియు ఆ మిగులుకు హేతుభూతమైనవి. ఆ మొత్తము రివిన్యూ తాలూకు అవసరనిధులలో చేర్చబడియుండి, ఇటీవలి కష్టసందర్భములలో ఎంతో అక్కరకు వచ్చినది. అటువంటి రాష్ట్రముల ప్రస్తుతఆర్థికపరిస్థితి ఎటువంటిదో ఈ క్రింది పట్టిక తెలుపగలదు.

	భూమిపన్ను	అబ్కారీ	మిగులు (+) లేక తరుగు (—)
సం. రా.	౫౫.౮౩	౫౫.౫౭	+ ౦.౧౫
మద్రాసు	౫౧.౮౫	౫౫.౬౬	— ౩.౯౧
బొంబాయి	౪౭.౭౧	౫౨.౪౧	— ౩.౬౦
ప. బెంగాలు	౩౧.౭౩	౩౨.౯౪	— ౧.౧౧
బీహారు	౨౪.౪౦	౨౧.౫౨	+ ౨.౭౭
మ. రా. & బీరారు	౧౭.౯౬	౧౭.౮౯	+ ౦.౨౦
తూ. పంజాబు	౧౪.౩౮	౨౨.౯౨	— ౭.౫౫
అస్సాము	౭.౯౧	౯.౫౨	— ౦.౬౧
ఒరిస్సా	౭.౯౦	౭.౮౭	+ ౦.౧౪

ఏహో నాలుగురాష్ట్రములు తప్ప మిగిలిన రాష్ట్రము లన్నియు తరుగురాష్ట్రములే అని ఈ పట్టిక వల్ల వ్యక్తమగుచున్నది. ఆ నాలుగు మిగులురాష్ట్రముల విషయములోకూడ, వాని స్థితిగతులను సావధానముగా పరీక్షించి చూచినచో ఆ మిగుళ్లు కేవలము కన్నీటితుడుపులుగామాత్రముండి వాస్తవస్థితిని కప్పిపెట్టు... ద్యోతకము కాగలదు. అవి క్రమక్రమ... ఆదాయమార్గములమీద ఆధారపడి... ...న్న పద్ధతులనే గనుక అవి అక్ష... పెట్టినట్లయితే అవికూడ దోలాం... తప్పదు. ఈ క్రింది పట్టిక రాష్ట్ర...

ములలో ముఖ్యమైన ఆదాయమార్గములను, ఆ ఆదాయముల పరిస్థితిని విశదీకరింపగలదు.

	భూమిశిస్తు.	అబ్కారీ.	విక్రయపన్ను.
సం. రా.	౭.౧౦	౫.౯౦	౬.౦౦
మద్రాసు	౮.౨౨	.౪౦	౧౨.౨౫
బొంబాయి	౩.౯౭	౪.౯౫	౬.౮౩
ప. బెంగాలు	౧.౭౯	౫.౯౭	౪ ౦౦
బీహారు	౧.౩౭	౪.౦౦	౨.౬౫
మ. రా. & బీరారు	౩.౪౭	౧.౭౮	౧.౭౫
తూ. పంజాబు	౧.౬౮	౨.౦౯	౦.౭౫
అస్సాము	౧.౬౨	౦.౬౩	౦.౨౦
ఒరిస్సా	౦.౫౪	౧.౨౫	౦.౫౭

రాష్ట్రములన్నియుకూడ ఇప్పటి కింకను శేషనలైజింగుకు, అనగా తగ్గుదలకు తాము పూటబడియున్నట్టి భూమిశిస్తుఆదాయముమీాదను, మద్యనిషేధముపాలై చావుకు కాలు చాచుకొనియున్న అబ్కారీ ఆదాయముమీాదను ఆధారపడియున్నవని ఇందువల్ల స్పష్టమగుచున్నది. ఇక తమకు మిగిలిన క్రొత్తమార్గములలో ఒకటైన విక్రయపుపన్నుమీాద ఇప్పటికే అవియన్నియు కుత్తుకబంటిగా వసూలుచేసిన వనికూడ ఈపట్ల గుర్తింపదగియున్నది.

ప్రమాదకరమైన ఆదాయపరిస్థితి

రాష్ట్రముల తాలూకు పన్నుల ఆదాయముల ధోరణినిబట్టి చూచినచో ప్రతి ఆదాయమార్గము దిగతీతకే ప్రారంభించినట్లు వ్యక్తము కాగలదు. ఆ ఆదాయమార్గములలో ముఖ్యమైనవి భూమిశిస్తుఆదాయము, అబ్కారీఆదాయము. వీని ప్రస్తావన ఇదివరకే చేయబడినది. ఇక పోతే మిగిలిన మార్గములు స్టాంపులు, విక్రయపుపన్ను, వినోదాలపన్ను, జూదపుపన్ను, వృత్తివాణిజ్యములమీాదను, స్థిరాస్తులమీాదను గల పన్నులు. అబ్కారీనుండియు, స్టాంపులనుండియు వచ్చు ఆదాయములు—౧౯౪౫-౪౬ నాటికి రూ. ౫౭.౬౨ కోట్లు, రూ. ౧౬.౫౭ కోట్లు ఉండినట్టివి—౧౯౪౮-౪౯ నాటికి వరుసగా రూ. ౩౨.౨౨ కోట్లు, రూ. ౧౫.౩౮ కోట్లకు దిగినవి. ఉన్న ఆదా
లన్నియు చూచిలయినది. వానిలోక
భరించదగినంత' మేరవరకుగూడ
ఇప్పటిమట్టు కిప్పుడున్న ఆర్థికసం
ఆ మార్గములందు ఇంతకన్న

కాశము కనబడదు. యుద్ధమునకు పూర్వవత్సరమైన ౧౯౩౮-౩౯ లో యూనియనులోని తొమ్మిది రాష్ట్రములకును కలిపి వచ్చిన ఆదాయము మొత్తము రూ. ౭౯.౨౨ కోట్లనుండి ౧౯౪౮-౪౯ నాటికి రూ. ౨౪౨.౭౭ కోట్లకు, అనగా రూ. ౧౬౩.౫౫ కోట్లు అదనముగా పెరిగినప్పటికిని ఆ రూ. ౧౬౩.౫౫ పెరుగుదలలోను చాలభాగము పన్నులకన్న ఇతరమైన మార్గములగుండానే వచ్చినట్లు ఈ సందర్భమున ముఖ్యముగా పేర్కొనదగియున్నది. భూమిశిస్తుఆదాయములో కలిగిన పెరుగుదల రూ. ౧౦౦ కోట్లకు లోపుగానే. అనగా ౬౦.౮ శాతమో, ఆ దరిదాపులో మాత్రమే. నిజానికి, పన్నుల ఆదాయములు ౧౯౪౮-౪౯ తో అంతమైన దశాబ్దిలో ఆ దశాబ్దిఆదిని ఉండిన ౭౪.౫ శాతమునుండి చివరకు ౬౫.౨ అన్నంత తక్కువ శాతమునకు క్రుంగిపోయినవి.

తేలిన పర్యవసాన మేమనగా—దినదినాభివృద్ధి గాంచుచున్న తప్పనిసరి నిధివిధాయకములను నెరవేర్చగలందులకై రాష్ట్రములు ఇతోధికమైన ఆదాయమార్గముల నయినను విధిగా సంపాదింపవలెను, లేదా కేంద్రమునుండి ఇతోధికాభివృద్ధిగల గ్రాంటులయినను వానికి తప్పనిసరిగా లభించవలెను.

రాష్ట్రముల కోరికలు, కాంక్షలు

ఇతోధికమైన ఆదాయమార్గములను తమకు చూపెట్టవలసినదిగాను, ఇప్పటికన్న హెచ్చుగ్రాంటుల నివ్వవలసినదిగాను చాల రాష్ట్రములు కేంద్రమునకు ప్రతిపాదనలు పంపియున్నవి. పశ్చిమబెంగాలు శాసనసభ అయిదు నివారణలను కోరినది: (౧) రాష్ట్రములో వసూలుచేసిన ఆదాయపుపన్నులో ౬౦ శాతమునకు తక్కువకానటువంటిభాగము, (౨) పొగాకుమీాది అబ్కారీపన్నులో ౫౦ శాతమునకు తక్కువకానిభాగము, (3) సతి సుంకములవల్ల వచ్చు
మొత్తమునుండి కొంతభాగమును నిర్ణ
యించియిచ్చుట ధికారమును
కేం రూపమున
ని, లేదా
వాదేవీల
ము

విధిగా కాకపోయినప్పటికిని మద్రాసు, బీహారు బొంబాయి, ఇంచుమించు ప్రతి తదితరరాష్ట్రముకూడ ఆర్థికమంత్రులమహాసభలలో మూజువాణీగా ఇటువంటి కోరికలనే కోరిన సంగతికూడ ఇక్కడ గుర్తింపదగును.

కేంద్రమునకు, రాష్ట్రములకును గల ఆర్థికసంబంధములను విచారించి రాజ్యాంగప్రణాళికలోని ఆర్థికావకాశాలకు రూపురేఖలు దిద్దువిషయములో పరిషత్తుకు తోడ్పడురీతిని రాజ్యాంగపరిషత్తుసౌకర్యమునకై సిఫార్సులు చేయుటకని నియమింపబడిన ప్రత్యేకసంఘమువారి నివేదికమీదనే ఈ కోరికలన్నియు ఇంచుమించుగా ఆధారపడియున్నవి. ఆదాయపుపన్నువలని నికరాదాయములో రాష్ట్రములకు గల భాగమును ౫౦ నుండి ౬౦ శాతమునకు పెంచవలెననియు, కార్పొరేషను పన్ను మూలముగాను, ఫెడరల్ ఎమాల్యుమెంట్సు పన్ను మూలముగాను వచ్చు నికరాదాయములో కూడ ఇదే రీతిగానే కొంతభాగము రాష్ట్రములకు చెందవలసి యుండుననియు సదరుసంఘము సిఫార్సు చేసినది. రాష్ట్రీయ భాగములను వివిధరాష్ట్రముల మధ్య పంపిణీచేయు విధివిధానపద్ధతులనుగూడ మార్చవలెననియు, సేకరణమార్గమునకు ఇంతకన్న ఎక్కువ ప్రాముఖ్యమివ్వవలెననియు కూడ ఆ సంఘమువారు సిఫార్సు చేసిరి. రాష్ట్రములకు జనాభానుబట్టి ౨౦ శాతముల భాగము, సేకరణమార్గమునుబట్టి ౩౫ శాతముల భాగము, సర్దుబాటుకుగానని ౫ శాతముల భాగమును ప్రత్యేకింపబడినవి. ఆ సంఘమువారు మరికొన్ని చిన్న సిఫార్సులనుగూడ చేసినారుగాని పైవాని దృష్ట్యా అవి అప్రధానములైనవి. ఈ సిఫార్సులనే గనుక అంగీకరించియున్నట్లయితే ఆదాయపు పన్నుతో రాష్ట్రీయ భాగము ఇప్పుడు వచ్చు రూ. ౩౬.౪ కోట్లకు బదులుగా పులకు అందుకొని యుండును

వచ్చు

ము

స

రాసు ఇంత మొత్తము ఖర్చు పెట్టుచున్నది.) కాని అభివృద్ధికార్యములకు స్థూలముగా రూ. ౩౭ మాత్రమే. బొంబాయి, పశ్చిమబెంగాలు రాష్ట్రములలో వరుసను రూ. ౮, రూ. ౬ అయితే మద్రాసులోమాత్రము ఖర్చు రూ. ౪.౫ లే. తక్కిన అన్నిచోట్లను అది రూ. ౪, లేక రూ. ౪ కన్న తక్కువ. బీహారులో రూ. ౨ లే.

కేంద్రముయొక్క బాధ్యత

పైన చెప్పిన ప్రత్యేకసంఘమువారి సిఫార్సులను తా నంగీకరింప సాధ్యములేదని రాజ్యాంగపరిషత్తు గ్రహించెను. ఏలన? అది వానిని అంగీకరించియే యున్నట్లయితే కేంద్రమునకు తన బాధ్యతా విధాయకములను యథావిధిగా నిర్వహించుట దుస్సాధ్యమయిపోయియుండును. కేంద్రముమీదనుండు బాధ్యతలేవో కాస్త గుర్తించినచో దాని యీ నిర్ణయము ఏరీతిని న్యాయబద్ధమైనదో తేలిపోగలదు. రక్షణ, నౌకాసైనికవైమానికదళములు, వైదేశికవ్యవహారములు, యుద్ధము–శాంతి, విదేశములతో వర్తకవాణిజ్యాలు, వలసలు తంతితపాలాలు, నౌకావ్యాపారము, యూనియన్ రైల్వేలు, కరెన్సీ, ఫారిన్ ఎక్స్ఛేంజి, జనాభా, ప్రజాక్షేమదృష్ట్యా, యూనియన్ చెప్పుచేతల ప్రకారము అభివృద్ధి అవసరమని పార్లమెంటు ప్రకటించినచోట పరిశ్రమల అభివృద్ధి, అంతర్రాష్ట్రవలస, కొన్ని అపవాదాలతో అంతర్రాష్ట్ర వాణిజ్యము మొదలైన అన్నిటి బాధ్యత కేంద్రముదై యున్నది. ఈ విషయములన్నియు కేంద్రమునకు ప్రత్యేకము అంకితమైనవి. ఇక రాష్ట్రములకు ౬౬ విషయములున్నవి. అందులో ప్రజాశాంతిభద్రతలు, (సుప్రీంకోర్టుతప్పనిచ్చి) న్యాయపరిపాలన పోలీసు, జైళ్లు, లైబ్రరీలు, స్థానికప్రభుత్వము, ప్రజారోగ్యము, పారిశుద్ధ్యము, విద్య, కొన్ని అపవాదాలతో రవాణాలు, వ్యవసాయము, అడవులు, రాష్ట్రములోని వర్తకవాణిజ్యాలు, కొన్ని అపవాదాలతో పరిశ్రమల అభివృద్ధి,
ాయణసహాయము, భూమిశిస్తు మొద
౧. క్రిమినల్ లా అండ్ ప్రొసీజర్, సివిల్
డ్లి-విడాకులు, వార్తాపత్రికలు, కర్మా
ార్మికక్షేమలాభాలు, ట్రేడ్ యూని
్రామికకార్మికతగాదాలు, ఆర్థిక

సాంఘిక ప్రణాళికలతోసహా ౩౭ విషయములు అనుబద్ధమై యున్నవి.

అన్నిటికంటె ముఖ్యము : పరిశేషాధికారము కేంద్రమున కంటగట్టబడినది. అధికారముల విభజనను పరిశీలించినట్లయితే కేంద్రము ఏ అవసరసందర్భములోనైనను సరే, ఎప్పుడైనను సరే ఉత్తమాధికారము కలిగియుండు నని తెలియగలదు. ౯౧ + ౩౭ లేక ౧౨౮ విషయములమీద యూనియన్ చట్టములుచేసి ఆమోదించవచ్చును. దానికి పరిశేషాధికార మున్నది. రాష్ట్రములయొక్క నిర్వహణాధికారము పార్లమెంటు చేయునటువంటి చట్టములతో సాహచర్యము నెరపు రీతిగా చలాయింపబడునట్లును, యూనియన్ నిర్వహణాధికారమునకు భంగకరము కాకుండ ఉండునట్లును చూచుటకై రాష్ట్రప్రభుత్వములకు సూచన లిచ్చు హక్కు గూడ కేంద్రమున కున్నది. యూనిట్లు ఈ రీతిని దుర్బలమైనవి ; ఇది సహజమే. ఏమన, ప్రపంచమందంతట శాస్త్రీయాభివృద్ధివల్లనయితేనేమి, సాంకేతిక పురోగమనమువల్లనయితేనేమి, దేశీయపద్ధతులమీద విదేశీవ్యవహారాల సంబంధములు పెరుగుటవల్లనయితేనేమి కేంద్రప్రభుత్వమునకు వెనుకటి పాతఫెడరేషనులలోకన్న విస్తారమైన రంగములు కల్పింపబడినవి. ఉత్తమోత్తమాధికారముగల ఇండియన్ యూనియనులో ప్రశ్న కవకాశముగూడ లేదు.

ఇంతేకాక, రాజ్యాంగప్రణాళికలక్ష్యమునుగనుక చదివినట్లయితే ఎవనికైననుసరే కేంద్రముయొక్క బాధ్యతల ఆవరణ ఇట్టే తెలియగలదు. దేశములోని పౌరులందరికిని సాంఘిక, ఆర్థిక, రాజకీయన్యాయమును కల్పించుట, ఇండియాను ఉత్తమాధికారముగల ప్రజాస్వామికరిపబ్లిక్కుగా చేయుట——ఇదియే ఆ లక్ష్యము.

ఇంతమాత్రముచేత రాష్ట్రములకు ఆలన, పాలన బొత్తిగా లేవని చెప్పుటకాదు. వారికి నిర్ణీతమైన విషయముల విషయమునను వారి శాసన, పరిపాలన విధుల సాధారణనిర్వహణలోను కేంద్రము జోక్యమును పుచ్చుకోదు. ఏవిషయమునుగ [illegible] నరే అది జాతీయప్రాముఖ్యమును స్వీ [illegible] యూనియను శాసననిర్మాణము చే [illegible] రాజ్యాంగము అవకాశ మిచ్చినట్లయి [illegible] అనబడు యూనిట్ల అధికారపీఠములోని మూడింట రెండువంతుల మెజారిటీతో ఆమోదింపబడినప్పుడే అట్లు చేయ వీలగు ననికూడ అవకాశ మిచ్చును. ఇక, రాజ్యాంగప్రణాళికప్రకారము వానికి పూచీపడియున్న స్టేట్ల హక్కులను అమలుజరుపుటకు సుప్రీంకోర్టు ఉండనే యున్నది.

మధ్యస్థపు ఏర్పాటు

రాష్ట్రముల అవసరములకును, కేంద్రము యొక్క వాంఛితములకును మధ్య గల ఈ చిక్కు లెదురై రాజ్యాంగపరిషత్తు చివరకు చేసిన దేమనగా—— ఉన్న పరిస్థితులను ఉన్నట్లుగానే ఉండనిచ్చి, అనుభవము చెప్పుచేతలప్రకారము అప్పుడప్పుడు అందులో మార్పులు చేయుటకు అది సంకల్పించుకొన్నది. ఇప్పుడున్న యేర్పాట్లే మరి అయిదేండ్లు కొనసాగు నని అది నిర్వచించుచున్నది. అటుపిమ్మట ఒక ఆర్థికవిచారణ సంఘము పరిస్థితుల నన్నిటిని పరిశీలించును. ఏతావతా, ప్రస్తుతమునకు, రాజ్యాంగప్రణాళిక వివిధములయిన పన్నులను వేయుట, వసూలుచేయుట, కేంద్రమునకు యూనిట్లకు మధ్య వాని పంపిణీ అనువానికి సంబంధించిన అవకాశాలను, రాజ్యాంగస్వరూపమును, ఆర్థికవిచారణసంఘవిధులను, యూనిట్లకు ఇచ్చు ఫెడరల్ గ్రాంట్లను నిర్వచించుచున్నది. స్టాంపుసుంకములు, యూనియన్ పట్టికలో పేర్కొన్న ఔషధ అంగరాగద్రవ్యములమీది ఆబ్కారీసుంకములు భారతప్రభుత్వమే విధించును. కాని, వసూలు వినియోగముమాత్రము రాష్ట్రప్రభుత్వములు చేయును. వ్యవసాయభూమికాక మిగిలిన ఆస్తిమీది సక్సెషన్ ఎస్టేటు సుంకములు, రైలు—విమానరవాణాలమీది (ప్రయాణికులు, సరకులు రెంటిమీద) టర్మినల్ పన్నులు, రైలుఛార్జీల [illegible] పన్నులు కేంద్రమే విధించి కేంద్రమే వసూలు [illegible] కాని పార్లమెంటు నిశ్చయించిన పంపిణీసూ [illegible] విని స్టేట్లకే [illegible] ంకితము చే [illegible] క తక్కిన [illegible] దా [illegible] ర్చించి [illegible] ద్ధతి [illegible]

గ్రాంటు లిచ్చు అవకాశము కల్పించుచున్నది. గ్రాంట్లకై కేంద్రము అంకితముచేసిన మొత్తముల నుండి రాష్ట్రములకు చేరదగిన భాగపరిమితిని పార్లమెంటు వానివాని అవసరములనుబట్టి నిర్ణయించును. ఒక్కొక్క యూనిటుకు దాని అవసరముల ప్రకారము ఒక్కొక్క మొత్తము ఏర్పాటగును. రాజ్యాంగప్రణాళిక అమలులోకి వచ్చు తేదీ నుండి అయిదేండ్లవరకు ఒక ఆర్థికవిచారణసంఘమును నియమింపవలెనని ౨౬౦ సెక్షను నిర్వచించుచున్నది. నికరాదాయములోనుండి ఎంత మొత్తము కేంద్రమునకు, యూనిట్లకు పంపిణీచేయవలెనో, యూనిట్లలో ఆ ఆదాయమును ఎట్లు వినియోగించవలెనో సదరు సంఘమువారు సిఫారసు చేయుదురు. యూనిట్లకు ఫెడరల్ గ్రాంటుల సంబంధమైన సూత్రములనుగూడ అది నిర్వచించుచున్నది.

కనడా సామ్యము

సర్కారు కమిటీ నివేదికపట్ల భారతప్రభుత్వము వారు చూపిన ఆదరణ ౧౯౪౦ లో రోవెల్-సిరోయిస్ నివేదికపట్ల కనడా అధినివేశప్రభుత్వమువారు చూపిన ఆదరణను పోలియున్నది. కనడాలోని రాష్ట్రములందుండు పరిస్థితులు రాజ్యాంగములోని రెండు పొరలకు గల ఆధారములకు సంబంధించినంత వరకు భారతదేశములోని రాష్ట్రముల పరిస్థితులతో సరిసమానమైయున్నవి. కనడాలోని తొమ్మిదిరాష్ట్రములలోకి రెండుమాత్రమే సుభిక్షముగా నుండెను. మిగిలినవన్నియు అధినివేశసహాయము నపేక్షించుచుండెను. అందులోను ముఖ్యముగా యుద్ధకాలములో ఆదాయపు పన్ను, సక్సెషన్ సుంకముల రంగములలో రాష్ట్రముల పన్నులు వేయు అధికారమును అధినివేశము తీసికొన్నతర్వాత సిరోయిస్‌నివేదిక నమలుపరుచు విషయమై సమాలోచన సె[…]టకు కూడిన ప్రధానుల సభ [...]టి నిర్ణ[...] రాలేకపోయెను. కేంద్రమున[...] [...]లో అభిప్రాయ భేదము ల[...] [...], తరుగు రాష్ట్ర[...] [...]ల మధ[...] [...] వ[...] [...]


ఇప్పుడు యుద్ధమైపోయినది కాబట్టి కనడాలోని కేంద్రము, రాష్ట్రములు కూడ ఆర్థికసంబంధాల విషయమును తిరిగి చర్చకు ఎత్తుకొన్నవి. దేశము మొత్తముమీద కేంద్రము చలాయించు శాసనాధికారమునకు ఫలముగా పన్నుల రంగములో కేంద్రమునకు దానికి గల బాధ్యతలకు అనుగుణముగా హెచ్చు మొత్తములు చేరవలసియుండు ననియు, ఆధునిక ఫెడరేషనులో కేంద్రమునకు అవసరమైన నిధికంటె ఎక్కువనిధి ఉండవలెననియు సమ్మతింపబడినది. కేంద్రమునకు పోగా మిగులు హెచ్చు మొత్తములు రాష్ట్రములకు పంపిణీచేయుటకు ఏదో ఒక నిర్ణీతమైన సూత్రముప్రకారము పంపిణీచేయుట ఒక్కటే పద్ధతిగా కనిపించుచున్నది. పన్నుల నిర్వహణసంస్థలను పెంచక పోవుటలోను, పన్నుల విధానమును, వసూలును, పంపిణీని కేంద్రీకరించుటలోను, ముఖ్యముగా పన్నుల నిర్వహణపద్ధతిని ఏకీకరింపజేయుటలోను సౌకర్యములు గూడ ఉన్నవి. ఒక పన్నుసంస్థకును ఇంకొక్క పన్ను సంస్థకును, పన్ను అధికారులకును, పన్ను చెల్లించు వారికిని మధ్య అనవసరమైన ఘర్షణలు రాకుండ ఇది తోడ్పడును.

జాతీయ సర్దుబాటు నిధి

కేంద్రమునకు, రాష్ట్రములకు గల ఆర్థికసంబంధాల ఈ సమస్యను శాశ్వతముగా పరిష్కరించుటకు కనడావారు చేసిన సూచన ఒక జాతీయసర్దుబాటు నిధిని ఏర్పాటుచేయుట. కేంద్రములోని హెచ్చు మొత్తము లన్నియు ఈ నిధికి పోవును. రాష్ట్రములతో సంప్రతించి వారి సహకారము తీసికొని కేంద్రము ఒక సెంట్రల్ సెక్రెటేరియటును నిర్మాణము చేయును. అది దేశములోని ఆదాయములను, పరపతిమార్గములను దేశక్షేమమున కెట్లవసరమో అట్లు వినియోగించును. అటువంటి సంస్థవల్ల, అనవసరముగాగాని, వ్యర్థముగాగాని రాష్ట్రముల ఖర్చుతో దేశీయఆదాయములను [...] న అవసరమే లేక, ఈ నిధిమూలముగానే [...]ను తాను సరిగా నిర్వర్తింపగలుగు [...]కలదు. రాష్ట్రములకు గూడ ఇందు

వల్ల శ్రమ లేకుండ తమ భాగము తమకు వసూలయి వచ్చుచుండును. పౌరులుకూడ చాలమంది పన్ను వసూలుదార్లను తృప్తిపరచవలసిన అవసరము లేకుండు ననియు, ఒకేఒక సంస్థతో తమపని తీరిపోవు ననియు, ఒకటికి రెండింతల పన్ను తగులు అవకాశము లే దనియు ఈ పద్ధతిమూలమున తృప్తిచెందు సావకాశ మున్నది. పన్నుల భారము సరిసమానముగా, ప్రజ లందరిమీాద, ఆరితేరిన నిపుణుల సంస్థ నిర్ణయించు చక్కని సూత్రముల ప్రకారము మోపబడుచుండును.

భారత దేశములోకూడ, ప్రస్తుతక్లిష్టసమస్యలలో ఈ పద్ధతిప్రకారము ఒక పరిష్కార మేర్పడినను ఏర్పడవచ్చును.



ములలో తాను పండించిన నానావిధఫలప్రసూనముల మచ్చుతున కలుగా 'భారతి' యీసంచిక ప్రకటించింది. పాలవెల్లిలాగున కల కలలాడింది. కృతకృత్యురా లయింది.

ప్రత్యేకసంచిక లటుంచి, వార, పక్ష, మాసపత్రికలలో రచనలు పరామర్శచేద్దాం. సీరియలురూపంగా వెలువడిన నవలల్లో ఎక్కువ భాగం యింకా అనువాదాలే కావడం శోచనీయం. ఒక పెద్ద నవల వ్రాయడానికి పెద్ద కృషి అవసరమే. కాని ఆ కృషికి తగిన ప్రతిఫలం ద్విగుణీకృతంగా లభ్య మగుచున్నపుడు రచయితలు సందేహింప నవసరం లేదేమో! అనువాదాలలోకూడ, మన దేశకాల పాత్రలకు, ఆచారవ్యవహారాలకు సరిపడే లక్షణాలు గల మాతృకలు ఎన్నుకొని, వాటిని అనువదిస్తేనే సర్వజనఆదరం పొందగలుగు తాయి. టర్జినావ్‌వంటి రచయితనవల ఎంత గొప్పదైనా తెనుగులో అనువాదం పొందేటప్పటికి రక్తికట్టలేదు. ఇంగ్లీషు తెలిసినవారికీ నచ్చలేదు; కేవలం తెనుగువచ్చినవారికీ నచ్చలేదు. స్వతంత్రరచన లలోసైతం కొన్ని గాథలు, విశేషాలు నవలగా ప్రదర్శించడానికి వీలు కావు; పాత్రచిత్రణ, భావసంఘర్షణ, మనస్తత్వవిచారణ ఇటు వంటి లక్షణాలు కలిగి చకచక నడిచే సంఘటనలు ఉంటేతప్ప ఆధు నికనవల అనిపించుకోదు. ఇవేమీ లేకుండా, ప్రస్తుతసమ స్యలమీద, సంఘటనలమీద రచయిత తన అభిప్రాయాలు చర్చించే ధోరణిలో తర్కం మొదలుపెడితే అది రుచించదు. 'వేయిపడగలు' 'చెలియలికట్ట' 'జేబుదొంగలు' 'ఏకవీర' వంటి చక్కని నవలలు రచించిన రచయిత 'సత్యాగ్రహి' 'మహబుల్లా ఖాన్' వంటి తాత్కాలికవిషయవ్యాఖ్యానాలవంటి నవలలు రచించబూనుకోవడం ఎవ్వరికీ ఆనందదాయకం కాలేదు. ఇలాం టివి సీరియల్సుగా వస్తే, వాటి ఆకర్షణకూడా క్రమక్రమంగా అంత రించవచ్చును. తెనుగుదేశపు సాంఘికజీవనం మధ్యమతరగతి కుటుంబాలలో యథాతథంగా చిత్రించుటలో ప్రసిద్ధిచెందిన మరొక రచయిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. వీరు ప్రకటించిన సీరియల్సు పాఠకజనామోదమును చూరగొన్నవి.

ఈ సంవత్సరపు సీరియల్సులో ప్రత్యేకంగా పేర్కొనవలసిన నవలలు రెండు: ఒకటి 'బుచ్చిబాబు'గారి 'చివరికి మిగిలేది'; రెండోది బుజ్జా సుబ్రహ్మణ్యంగారి 'విజయ'. ఈ రెండు నవలలు ఆధునికసాహిత్యానికి చక్కని ఉదాహరణలు. విద్యావంతులయినవారి నాగరిక జీవనంలోని సమస్యలు ఇందులో ప్రతిబింబితం అయ్యాయి. ఇదివరకు మన నవలల్లో స్త్రీని ఒక పతితగా తీసుకొని, పురుషులూ, సంఘం ఆమెకు చేసిన అపచారాలు అభివర్ణించడం, 'స్త్రీ' తరఫున జాలిగా రచయిత వకాలతు తీసుకుని వాదించడం జరిగింది. అందుకే కులహీనలు, పతితలు, విధవలు, అవివాహితమాతలు తరచు మన నవ లల్లో నాయికలవుతూ వచ్చారు. ఒకవేళ వివాహిత లయితే, వారి ప్రేమ విఫలం అవడం, జీవితం విషాదభరితం కావడం, లేక ఆమె భర్త, బంధువులూ ఆమెను నిర్దయగా చూడటం—ఇవి కథావస్తువులు.

'బుచ్చిబాబు' గారి నవలలోని స్త్రీపాత్రలూ, 'విజయలోని' స్త్రీ పాత్రలూ చూస్తే—మనం జాలిచూపవలసిన మనుషులు పురుషులు అవుతారుకాని స్త్రీలు కారు. నిర్దయ, అనిశ్చలత, నిష్ఠూరం, నిర్వేదం స్త్రీలలో గోచరిస్తాయి. 'అయ్యో! పాపం యీ మగవాళ్లు!' అని మనం నిట్టూర్పుపుచ్చుతాం. అదీగాక ఈ రెండునవలల్లోను విద్యావంతులయిన యువకులు ప్రేమజీవితంలో పొందే తబ్బిబ్బులు సుస్పష్టంగా వ్యక్తమయ్యాయి.

'విజయ' యీనాటి విద్యావతులయిన స్త్రీలకి ఒక మచ్చు. అలాగే 'దయానిధి' యీనాటి విద్యావంతులయిన యువకులకు మచ్చు. ఇటువంటి స్త్రీపురుషులను మనం తరచు కలుసు కొంటున్నాం. వారితో పరిచయం చేసుకుంటాం. 'ఓహో'అంటే 'ఓహో' అని వెళ్లిపోతాం. కాని వారి మనస్సులో రేగిన తుపా నులు మనం ఎరుగం. వారిని మథనపెట్టూవున్న విచిత్రసమస్యలు మనం తెలుసుకోం. పెద్దమనుషు లనే జనం తమ ఈర్ష్యచేత, దురభి ప్రాయాలచేత, నీలాపనిందలచేత వారిని పెట్టూవున్న బాధలు మనం ఎరగం. ఈ నవలల్లో యీ రకం మనుషుల మనోగతఅభిప్రాయాలతో పరిచయం కలిగింది. అవి చదువుతూఉంటే ఒకోసారి అవి మన అభిప్రాయాలు కావుగదా అని భ్రమపడతాం. ఒక్కొకసారి మన భావాలకే ఇందులో రచయిత చక్కని వర్ణాలు కల్పించి మనోహర రూపచిత్రణ చేశాడా అనుకొంటాం. ముఖ్యంగా 'బుచ్చిబాబు' జీవితంమీద, వ్యక్తులమీద, ప్రకృతిమీద తన పాత్రలచేత చేయిం చిన ప్రత్యక్షవ్యాఖ్యానం అపూర్వంగా ఉన్నది. 'చివరికి మిగి లేది' మరొక కొత్త శిల్పం చూపింది; అది గభీరజీవితగాథలతో పాటు, సున్నితమైన సహజహాస్యం జతపరచడం. ఇందులో ఎంత మాత్రం కృతకంగా కనిపించదు. నేటి ఆంధ్రులను ఎదుర్కొంటూ ఉన్న ఆర్థికసమస్యలు, రాజకీయసమస్యలు సుకుమారంగా ప్రద ర్శిత మైనాయి. ఆంధ్రజీవితానికి పట్టిన ముఖ్యదోషమైన అసూయ, అనైక్యత తెచ్చిన విపరీతఫలితాలుకూడా కన్నులకు కట్టినట్టు రచయిత చిత్రించినాడు.

మొత్తంమీద యీ రెండు నవలలూ మన సాహిత్యసంపుటా లలో విశిష్టగౌరవస్థానాన్ని స్థాపించుకొన్నవి.

నవలలతరవాత, పత్రికలమూలాన ప్రాచుర్యములోనికి వచ్చిన మరొక సాహిత్యవిభాగం పెద్ద కథ. దీనినే 'నవలిక' అనవచ్చు. ప్రత్యేకసంచికలలో యీ'నవలిక'లు ప్రముఖస్థానము నాక్రమించు కొనుచున్నవి. ఈరకంరచనలలో సిద్ధహస్తుడు కొడవటిగంటి కుటుంబ రావుగారు. కథానికా రచనలోనూ, నవలారచనలోనూ యీయన మంచి ప్రఖ్యాతి సంపాదించారు. నవ[illegible], శైలిని నిలుపు కొనే రచనలే ప్రకటించారు. ఈవ[illegible] మున వ్రాసిన నవలికలలో ముఖ్యమైనవి 'సీతా[illegible] 'ఆడజన్మ' 'లేచిపోయిన మనిషి' మున్నగునవి [illegible] నాక

చక్యంతో వ్రాసిన కళాఖండం. 'కొమమ్ముమగడు' అని లోకంలో ప్రచారంలో ఉన్న కథకే, అంతంలో కథకుడు కొత్తరూపం ఇచ్చి, మంచి కథకు అవసరమైన సంభ్రమాశ్చర్యాలతో ముగించాడు. ఇందు వచ్చే పాత్రలు మన సంఘంలో సంప్రదాయం, అభిజాత్యం, మర్యాద అనేవి ఆర్థికసంపత్తికి తగినట్లు మారుతూ ఉంటా యని చమత్కారంగా ప్రదర్శించాయి. ఇటువంటి కథలు వ్రాయా లని చాలామంది ప్రయత్నం చేస్తున్నారు. కాని కొద్దిమంది మాత్రం కృతకృత్యులు కాగల్గుతున్నారు.

'బుచ్చిబాబు' వ్రాసిన 'మేడమెట్లు' నవలికఅంత పెద్దదైనా గాని, నిజానికి అదొక కథానిక. ఒకే వ్యక్తి, ఒకే సన్నివేశం యీ కథకి మూలసూత్రాలు. విషాదాంతమైన యీ కథ 'మేడమెట్లు' మీద జరగడంచేత యీ శీర్షిక ఎంతో చక్కగా ఒప్పినది. 'మేడ మెట్లు'వెనుక ఒక మనోహారిని చూచి ముగ్ధుడై ఆ పిచ్చికలలతో వృద్ధుడైన ఒక పాదస్తపుమనిషి తన అనుభవాలు మరొక పాదస్తపు మనిషితో సరదగా వెళ్లబోసుకుంటాడు. ఆ రెండో పెద్దమనిషి వట్టి అబద్ధాలకోరు; ఈయనకూతురును చూచి, మొదటిమనిషి తన స్వప్నదేవత అనుకొని, తొలిఅనుభవం ఊహించుకొని మేడమెట్ల మీంచి తూలిపడతాడు. కాలగర్భంలో కలిసిపోతాడు. మనకి తెలియకుండా, మారుమూల పాములవలె దాగియున్న మన అభీప్సితాలు కట్టు తప్పి పడగ విప్పినపుడు ఏం పని చేస్తాయో ఈ కథ చూపింది. మన స్తత్వశాస్త్రానికి సంబంధించిన కొత్త వాదాలతో సాహిత్యం మారిపోతోంది. సైకోఅనాలిసిస్ తెచ్చిన కొత్తభావాలతో నేటి ప్రపంచసాహిత్యం చదరంగం ఆడుతోంది. తెనుగు సాహిత్యంలోకూడ యీభావాల ప్రభావం ప్రస్ఫుటంగా ఉన్నది. ముఖ్యంగా మన కథానికలలోను, నాటకాలలోను ఇది సువ్యక్త మవుచున్నది. అందుకే, మిగతా సాహిత్యశాఖలలోకంటె మన కల్పనా సాహిత్యం అభ్యుదయపథాన్ని అనుసరించింది. ఇతరదేశభాషా సాహిత్యాలకు ఎందునూ తీసిపోకుండా ఉన్నది. ఈ సాహిత్య విభాగంలో కథలు, నవలలు, నాటికలు వాస్తవికంగా ఉండాలి. నేల విడిచిన సాములు పనికిరావు. భావనాజగత్తులో స్వప్నాలరెక్కలు కట్టుకొని విహరించడానికి వీలు లేదు. జీవిత యథార్థాన్ని తీసుకొని కళారూపాలలో మనకీ రకంసాహిత్యం అందజేస్తుంది. మన దేశస్థితిగతులు ఈసాహిత్యంలో చిత్రింపబడ్డాయి. ఆంధ్రదేశానికి సన్నిహితమైన తెలంగాణాసమస్యలు అనేకకథలకు వస్తువు లయినవి. కొన్ని నవలలుకూడా వెలువడినవేమో! ఈవిషయంలోకూడా, పెక్కురచనలు, పురమాయించుకొని వ్రాసిన కథ లవడంచేత అంతగా ఎవరినీ ఆకర్షించలేకపోయినవి. తెలంగాణాగ[illegible] సాహిత్యం ఇంకా మునుముందు రావలసియుం[illegible]

క[illegible] స్వంగా చెప్పుకొనవలసియున్నది

ప[illegible] రిషత్తు వార్షికసభలు పెట్టి,

కొత్త నాటకాలకు బహుమతు లిచ్చినప్పటికీ, ఆ సమయంలో ప్రదర్శితమైన నాటికలు, నాటకములు స్వల్పముగానే యున్నవి. వానిలోకూడ బహుమతులుపొందినవి సైతం సాహిత్యరీత్యాగాని, నాటక రూపంగాగాని ఒక ఉన్నతశ్రేణిని అందుకోలేక పోతున్నవి. ఈ యేడాది నాటికలూ, నాటకాలూ ప్రస్తుతసమస్యలను తీసుకొన్నవి. రాజకీయాలు, మతసమస్యలు ప్రదర్శించాయి. కాని అవి కేవలం ప్రచారమార్గంలోనే ఉన్నవికాని ఉత్తమకళ అనిపించలేదు. బహుమతిపొందిన '*N. G. O*' లేక 'అద్దెకొంప' అనే నాటకం మంచి అభినయంవల్లా, నిశితసంభాషణలవల్లా రక్తి కట్టింది. కాని రచనలో సౌష్ఠవం లేదు. కళ లేదు. నాటకనిర్మాణంలో మాత్రం కొత్తనైపుణ్యం యీరచయిత ప్రదర్శించారు. ఈయన మూడుసంవత్సరాలనించి వరుసగా ప్రథమబహుమానం పొందే నాటకం వ్రాస్తున్నారు. నవీనరంగస్థలికి అనువైన రంగనిర్దేశం, పాత్రచిత్రణ, సంభాషణలు కల్పించడంలో ఈరచయిత (ఆచార్య ఆత్రేయ) సిద్ధహస్తుడు. మునుముందు యీయనలేఖినినుండి మంచి నాటకం రావచ్చునేమో! సీమ టపాకాయలలాగ పలుకరించే సంభాషణలు వ్రాయడంలో చతురుడైన బెర్నార్డ్‌షా నాటకాల ననువదించి ప్రదర్శిస్తే, రక్తికట్టాయా అనేది అనుమానమే. కాని, పరిషత్తులో ప్రదర్శించిన 'విశ్వంపెళ్లి' యీ అనుమానాన్ని తొలగించింది. సోమంచి యజ్ఞన్నశాస్త్రిగారు *Man & Superman* అనే నాటకానికి చేసిన యీ అనువాదం మన తెనుగురంగస్థలికి చక్కగా నచ్చింది. ఆంగ్లంనించి చేసిన అనువాదనాటకాలు మరికొన్ని వచ్చాయి. అవి ప్రదర్శించేవరకు వాటి జయాపజయాలనుగురించి జోస్యం చెప్పలేము. జె. బి. ప్రీస్ట్లీ వ్రాసిన '*Citadel*' కి అవసరాల వెంకటనరసుగారి అనువాదం 'జ్యోతిర్మయి' ప్రదర్శనయోగ్యమైన నాటకం. నాటికలలో సోమంచి యజ్ఞన్నశాస్త్రిగారి 'పెద్దమనుష్యులు' హాస్యగర్భితమై, ప్రవాసాంధ్రుల చిత్తవృత్తులను చక్కగా చిత్రించింది. రంగస్థలిమీద ఎటువంటివారు ప్రదర్శించినా గాని, యీ నాటిక జయప్రద మవుతుంది. 'బుచ్చిబాబు' వ్రాసిన 'ఆత్మవంచన' పేరొక్కనవలసిన మరొక మంచి నాటకం. దీని శీర్షిక 'ఆత్మవంచన' అనేకంటె 'వారాలబ్బాయి' అంటేనే బాగా ఉంటుందేమో!

ధనవతులు, విద్యావతులు అయిన నేటికాలపు యువతీహృదయం యిందులో ఇతివృత్తం. శక్తిస్వరూపిణి అయిన స్త్రీ తన అహంకారంతో, అత్యాశతో, అసూయతో ఎలాంటి హాలాహలజ్వాల జీవితంలో ప్రజ్వలింపజేస్తుందో యీనాటకం చూపింది. ఇంచుమించు ఇలాంటి స్త్రీప్రవృత్తినే కథావస్తువుగా చేసుకొని *Eugene O 'Neil* వ్రాసిన ప్రసిద్ధనాటకం '*Mourning Becomes Electra*' నోబెల్ బహుమతి పొందినది. 'బుచ్చిబాబు' నాటకం రేడియోలో ప్రదర్శితమైనదానికంటె విస్తృతి పొందినది. ఇది రంగం మీద ప్రదర్శన చేస్తే, ఆంధ్రప్రేక్షకుల మన్ననలు పొందుతుందా

అనేది ప్రశ్న. చదవడానికీ, చదివినతర్వాత మన మెదడులో కదలిక తీసుకొనిరావడానికీ యీనాటకం ఉపయోగిస్తుంది.

ఈ సందర్భంలో ఒక్కసంగతి చెప్పాలి: రేడియోనాటికలు అనేకం వెలువడుచున్నవి. కాని యివి ప్రదర్శనకు, ప్రకటనకు అర్హాము లనే సంగతి చూడకుండా పలువురు ప్రకటిస్తున్నారు. ఇటువంటివి కొన్ని గ్రంథరూపంలోకూడా వెలువడుతున్నాయి. మచ్చుకి, బుద్ధవరపు నాగరాజామాత్యుని 'పిచ్చివాళ్ల పంచాయతీ'. రేడియోనాటికలనుగూర్చి ప్రసిద్ధరచయిత *Louis Macuiece* చెప్పినట్టు, అవి తాత్కాలికంగా శ్రవ్యనాటికలుగా వ్రాసినవి. అవి ముద్రణ పొంది, చక్షురక్షురసంయోగమున గోచరించేటప్పటికి వినేటప్పుడు స్ఫురించని ఎన్నో వికటలోపాలు కనిపిస్తాయి. రేడియోనాటికల లక్షణాలు వేరు; అవి రంగస్థలికి నచ్చవు. వాటిని వ్రాయడం ఒక ప్రత్యేకశాస్త్రం. అది అలవడినవారి సంఖ్య ఇంకా అల్పంగానే ఉంది. అయినా కొంత ప్రోత్సాహం కల్పించడానికి రేడియోవారు పోటీలు ఏర్పరుస్తున్నారు. ఇతరసాహిత్య కక్షులకు పట్టినగతే రేడియోనాటికలపోటీకీ పట్టింది. సమర్థులయినవారు వ్రాయరు. వచ్చిన చెడ్డవానిలో గుడ్డిలో మెల్లకు బహుమతి లభిస్తోంది. నేడు రెండు రేడియోకేంద్రాలు తెలుగునాటకాలు ప్రదర్శిస్తున్నవి; ముందుముందు వీటి సంఖ్య ఎక్కువ కావచ్చు. మన రచయితలు యీ శాస్త్రంమీద శ్రద్ధతీసుకొని యీ 'టెక్నిక్' అలవరచుకోవలసి ఉంది. ఫిల్ముకళలాగే, రేడియోరచన ఒక కొత్త టెక్నిక్ అని యిప్పటికైనా తెనుగురచయితలు గుర్తించవలసియున్నది.

పోటీల మాట యెలాగ ఉన్నాగాని, మంచిరచనలు వాటంతట అవే వెలువడుతూ ఉంటాయి. వాటికి ప్రత్యేక ఆకర్షణ, లంచం చూపనక్కరలేదు. మచ్చుకి, చలంగారి కొత్తరచన 'పురూరవ' తీసుకోండి. ఇది నాటకం—ప్రదర్శనయోగ్యం కాకపోవచ్చు. కాని యిందులో ప్రతి అక్షరం ఒక మహాశిల్పి అత్యంతనిగ్రహంతో, అనంతకౌశలంతో ప్రయోగించినట్టు కనిపిస్తుంది. సరళపదాలతో కూడిన సంభాషణలు చిరత్నరత్నకాంతులవలె కనులు మిరుమిట్లు గొల్పుతాయి. సామాన్య మానవుని కోసం అమరత్వం త్యజించి వచ్చిన "ఊర్వశి" మానవుని కృతజ్ఞత తెలుసుకొని మాయమై పోతుంది. మర్త్యామర్త్యుల మధ్య తారతమ్యాలను స్వర్గభూలోకాల అంతరాలను రచయిత అద్భుతంగా ప్రదర్శించాడు. కవిజనప్రియవస్తువైన 'ఊర్వశి' యితివృత్తానికి 'చలం'గారి లేఖిని యొసంగిన కొత్తరూపం సుమనోజ్ఞంగా ఉన్నది. ఈ సంవత్సరం వెలువడిన మహాకావ్యాలలో 'పురూరవ' ఒకటి. 'చలం'గారి రచనలలో నేడు కొత్తవిగ్రహం కనిపిస్తోంది. 'వివాహం' 'మైదానం' 'శశిరేఖ' 'పాపం' 'కన్నీటికాలువ' 'దైవ మిచ్చిన భార్య' యీరచనల్లో 'చలం' మన కీనాడు కనిపించడు. 'సావిత్రి' 'హరిశ్చంద్ర' యీనాటకాల 'చలం' కూడా మనకు లభ్యం కాడు. 'చిత్రాంగి'లో 'శశాంక'లో 'హంపీకన్యలు'లో ప్రకృతితో తన్మయత చెందిన సౌందర్యపిపాసి, ఆనందయోగి కొత్త చలం మన కీనాటి రచనల్లో కనిపిస్తాడు. 'ఓపువ్వు పూసింది' వ్రాసిన కలంలోని బలం వెనుక ఎంత సౌకుమార్యం, ఎంత భావనైశాల్యం దాగి ఉన్నవో పరిశీలించండి. ఎప్పటికైనా మన గద్యవాఙ్మయంలో విశ్వవిఖ్యాతి పొందదగిన ఉత్తమరచన యీయనలేఖనినించే రావాలేమో అనిపిస్తుంది. అనుభవపరిపక్వమైన యీకవిహృదయంలో అమృతమథనం జరుగుచున్నది. ఫలితాలకు మునుముందు ఎదురుచూద్దాం.

ఎంతసేపు చెప్పినా పాతపేరులేనా కొత్తరచయితలు, యువకరచయితలు లేరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వారందరికీ ఒకే సమాధానం. ఈనాడు, మన సాహిత్యంలో కొత్త ప్రయోగాలు (*Experiments*) జరుగుతున్నాయి. ఇవి ఫలించేవరకూ, ఏరూపం దాల్చేదీ చెప్పలేము. చైతన్యమూ స్తబ్ధతాకూడా కనిపిస్తున్నాయి.

ఇవి ఒక వైఖరికి వచ్చేవరకూ రచయితల భవిష్యత్తు నిర్ణయించలేము. కథారచనలో పాలగుమ్మిపద్మరాజు, మునిమాణిక్యం నరసింహారావు, ధనికొండ హనుమంతరావు, 'జమదగ్ని' 'అనిశెట్టి' 'కరుణకుమార' మున్నగువారు తమ ప్రత్యేకతలను నిలుపుకొని కథారచన చేస్తూనే వున్నారు.

నవ్యసాహిత్యం, జాతీయసాహిత్యం, అభ్యుదయసాహిత్యం, ప్రజాసాహిత్యం అని రకరకాల పేరులతో సమావేశాలు జరగడం, పత్రికలు వెలువడటం, సంచికలు ప్రకటించడం తప్ప, నిజానికి రచయితలలోగాని, రచనలలోగాని మార్పు కనిపించడం లేదు. ఎక్కడ చూచినా, ఆ రచయితలే ఆధ్వర్యం వహించి నిర్వహిస్తున్నారు. కళ నీతి, ప్రచారం ప్రయోజనం అనే తర్క వితర్కాలు జరిగినవి. ఏ నిర్ధారణలోకీ రాలేదు.

ఈ సంవత్సరంలో మరొక శుభసూచన బాలసాహిత్యంలో అభివృద్ధి. దానికి ముఖ్యకారణం పిల్లలపత్రికల ప్రచారమే. ఈ పత్రికలు పొందిన అఖండప్రచారం మునుముందు యీ సాహిత్యవికాసానికి గొప్పదోహదం చేస్తున్నవి. ఈ సాహిత్యంలో మేలుబంతి చింతా దీక్షితులుగారి రచన 'లీలాసుందరి' గ్రంథరూపాన వెలువడటం ముదావహం. కొడవటిగంటి కుటుంబరావుగారి 'తండ్రికొడుకులు'కథ చక్కని గ్రంథప్రచురణ. ఆంగ్లసాహిత్యంలో ప్రసిద్ధమైన 'పినాకియో' 'ఆలిస్ ఇన్ వండర్‌లాండ్' అనువాదములుగా వెలువడి అనేక బాలలకు ఆనందం సమకూర్చాయి. బాలసాహిత్యంలో యీ శుభప్రారంభంతో మునుముందు అనేక రచనలు వచ్చి అందరి యిండ్లను అలంకరించాలనీ, బాలల్లో మరింత అభిరుచి పురికొల్పుతాయనీ కాంక్షి

స్వాతంత్ర్యం పొందిన దేశ

ఉన్నది. మాతృభాషలో విద్య

కావలసి

ఉన్నది. కాని మన భాష, పాఠ్యగ్రంథాలూ దారీ తెన్నూ లేక అయోమయంగానే ఉన్నవి. వ్యావహారికభాషకు నేటికీ విద్యార్థి కోటుల అంగీకారముద్ర పడలేదు. మన వచనరచన—సరళశైలిలో లేక అయోమయమైన ఆంగ్లవాక్యకారకాలతో సాగుతూనే ఉన్నది. మన పాఠ్యగ్రంథాలు మార్పు లేకుండా పిల్లి, కుక్క గూర్చిన అర్థంలేని పాఠాలతో, ప్రకాశకుల పరపతివల్ల బాల బాలికల నిర్బంధపఠనయోగ్యములై, వ్యాప్తిచెందుతూనే ఉన్నవి.


ఇన్నిమార్పులు వస్తూవున్న యీసమయంలో జాతి, భాష అభివృద్ధిచెందడానికి మూలకారణములైన పాఠ్యపుస్తకాలగూర్చి ఎవ్వరూ శ్రద్ధవహించకపోవడం శోచనీయమే. ఈ యేడాది విద్యార్థులకోసం వెలువడిన పుస్తకాలలో ప్రసిద్ధచరిత్రకారులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి ఆంధ్రదేశచరిత్ర పేర్కొనవలసియున్నది. రేడియోప్రసంగవ్యాసాలు సంపుటీకరించిన యీగ్రంథం సరళభాషలో విద్యార్థులకు సంగ్రహచరిత్ర వివరణ యిచ్చినది.


ఇటువంటిరూపంలోనే శాస్త్రవిషయాల గురించిన చక్కని గ్రంథాలు రావలసియున్నది. మన జాతి లక్ష్యాలు, ఆశయాలు, ఆదర్శాలు మారినతర్వాత ఉన్నతమైన, ఉజ్జ్వలమైన భావాలతో దేశభక్తి, ఆత్మశక్తి పురికొల్పి, స్వతంత్రబుద్ధితో సునిశితాలోచనలు చేసే ఛాత్రలోకాన్ని తయారుచేసే ఉత్తమసాహిత్యం రావలసి ఉన్నది.

ఇటువంటి సాహిత్యం ఒక్క ఛాత్రలోకానికే కాదు, సమస్త పాఠకలోకానికీ అవసరమేమో!

"కదిలేదీ కగలించేదీ
కావాలోయ్ నవకవనానికి."

మొత్తంమీద 'సర్వధారి'లో మన సాహిత్యం మంచి అలంకారాలనే చక్కదిద్దుకొన్నది. సర్వసన్నివేశాలను ధరించినది; ఆకళించుకొన్నది. మనం ప్రారంభిస్తూవున్న వత్సరం 'విరోధి.' పేరుతో భయపెట్టూఉన్నది. కాని, అంతమాత్రంచేత భయపడక మన సాహిత్యవాహిని నిరంతర కలకలనాదంతో ప్రవహిస్తూ ఉంటుందని ఆశిద్దాం.





సత్యాన్వేషణ

మానవలోకంలో ధర్మానికి చోటులేకుండా పోయిందని లోకం గగ్గోలు పెడుతూ వుంది. ఇంచుమించు అన్ని దేశాల లోని మేధావులూ ఈవిషయం నొక్కి చెపుతున్నారు. పరిస్థితులు ఈవిధంగానే సాగిపోతే, కొద్దికాలంలోనే మానవుడు, యుగయుగాల నుంచీ తను సంపాదించిన జ్ఞానం, సంస్కారం కోల్పోయి జంతు జాలంలోకి దొర్లుతాడని భయపడవలసిన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఇటీవల పెచ్చుపెరిగిపోయిన దోపిడీవిధానం, దారిద్ర్యం దీనికి కారణం. మనిషికి ఏదోఒక విధంగా బ్రతకటమే ముఖ్య సమస్య అయింది. బ్రతుకు దినదినగండం అయింది. అన్నమే 'పర బ్రహ్మస్వరూపం' అయింది. మనిషి 'ఆర్థికజీవి' అయ్యాడు. అన్నం సంపాదించటానికి అవసరమైన విషయాలుకాక, మిగిలినవన్నీ తమ విరోధివర్గం తమను మోసంచేసి, తమను అజ్ఞానంలో, దారిద్ర్యంలో, బానిసత్వంలో అట్టిపెట్టటానికి లోకంమీద రుద్దిన 'విలువలు'గా పరిగణింపబడినై. అన్నంకోసం మానవుడు తన 'ఆత్మ'ను చంపు కున్నాడు. సహజపరిణామాన్ని అరికట్టుకున్నాడు. బ్రతుకే దుర్ఘటం అయినప్పుడు ఇది అవసరమే అయింది. సంఘంలో నైతికవిలువలకు చోటు లేకుండా పోయింది.

మానవపరిణామం ప్రాణం నిలుపుకోవటంతో ఆగదు. షడ్రసో పేతంగా భోజనం లభించినంతమాత్రాన మానవుడు తృప్తిపడడు. నిజమే. కాని జనసామాన్యానికి తిండే కరువు అయినప్పుడు, ఏదో ఒకవిధంగా తిండి సంపాదించటమే ఆదర్శం అవుతుంది. తమకు తిండిని సంపాదించిపెట్టే ప్రతిసాధనం ఉత్తమసాధనమే అవు తుంది. నైతికవిలువలు నశిస్తయి. సంఘం ఉడికిపోతుంది. ప్రజా బాహుళ్యాన్ని దారిద్ర్యంలో ఉంచటంవల్ల వొచ్చిన పాపం, మొత్తంసంఘానికి కొడుతుంది. మానవజాతి జాతే నశించే స్థితికి వొస్తుంది. దారిద్ర్యనిర్మూలనమే దీనికి మందు. పైపూతవల్ల ప్రయోజనం ఉండదు. మానవుణ్ణి మిగిలిన విలువలను కోరగలిగిన స్థితిలో పెట్టాలి. ముందు అన్నం...

శ్రీ గోపీచంద్

"అన్నమే పరబ్రహ్మం" అన్నాడు సత్యాన్వేషకుడైన శిష్యుడు.

"నాయనా, అన్నాన్ని మరిగించు" అన్నాడు గురువు.

శిష్యుడు మరిగించాడు. సత్యాన్ని కనిపెట్టాను అనుకున్నాడు.

"ప్రాణమే పరబ్రహ్మం" అన్నాడు.

"నాయనా, ప్రాణాన్ని మరిగించు" అన్నాడు గురువు తొణకకుండా.

శిష్యుడు మరిగించాడు. ఈసారి తప్పకుండా సత్యాన్ని కనిపెట్టాను అనుకున్నాడు. ఉప్పొంగిపోయాడు.

"జ్ఞానమే పరబ్రహ్మం" అని చెప్పాడు.

దీనికికూడా గురువు తొణకలేదు. "నాయనా, జ్ఞానాన్ని మరిగించు" అని చెప్పాడు.

శిష్యుడు జ్ఞానాన్ని మరిగించాడు. "ఆనందమే పరబ్రహ్మం" అని చెప్పాడు. ఆధ్యాత్మికవాదులకు 'సుఖప్రాప్తి, దుఃఖనివృత్తి' పరమార్థం.

ఆధ్యాత్మికవాదులు మానవునిలో అన్నమయ, ప్రాణమయ, జ్ఞానమయ, ఆనందమయ కోశాలున్నాయని చెపుతారు. ఇది జీవ కోటిపరిణామాన్ని నిరూపిస్తుంది. కాని ఒక కోశం వృద్ధిచెందినంత మాత్రాన పూర్వకోశం రూపరహితం కాదు. ఉంటూనే ఉంటుంది. దానికి అవసరం అయిన పనులు జరుగుతూనే వుండాలి. కాని మాన వుణి పరిణామాన్ని బట్టి ఒక్కొక్క దశలో ఒక్కొక్క కోశం ప్రాధాన్యము వహిస్తుంది.

పరిణామం ప్రవాహం లాంటిది. అంటే ఎప్పటికప్పుడు కొత్తనీరు కల [illegible] న్నా పాతనీరు ఉండనే వుంటుంది. పరి [illegible] ట్టి కదలని స్థితినుంచి, [illegible] నుంచి కదలని స్థితికీ [illegible]

నడిచే స్థితికీ, ఆ స్థితినుంచి రెండుకాళ్లమీద నడిచే మానవునిస్థితికీ ప్రకృతి పరిణామం చెందినదని తెలుస్తుంది. ఈ బాహ్యలక్షణాలన్నీ మానవునిలో కనిపిస్తూనే వున్నయి. ఈ ప్రపంచం స్థూలదృష్టికి కనిపిస్తున్నట్టు, ముక్కలు ముక్కలుగా, ఏ ముక్కకి ఆ ముక్కగా పరిణామం చెందటం లేదు. ఒకే పునాదినుంచి, ఒకేవిధంగా పెరుగుతున్నది.

* * *

ఆధ్యాత్మికవాదులు భావానికి ప్రాధాన్యత ఇచ్చారు. పదార్థం చైతన్యం వేరనీ, చేతనశక్తి అనేకరూపాలు ధరిస్తూవుందనీ అనుకోవటం దీనికి కారణం. శక్తికి గుణం వుండదు: రూపం వుండదు. జీవకోటిలో కనపడే కామక్రోధలోభమోహమదమాత్సర్యాలు పదార్థానికి సంబంధించినవి. వీటిని జయించాలి: మానవుడు మోక్షాన్ని సాధించాలంటే త్రిగుణాతీతుడు కావాలి. తత్త్వమసి, 'అహం బ్రహ్మాస్మి' అనే సంస్కారాన్ని పొందాలి అన్నారు.

పదార్థం చైతన్యం వేరు అనుకోవటం వల్లా, చేతనశక్తి అనేక రూపాలు పొందుతూ వుంది అని అనుకోవటంవల్లా, తనకూ మోక్షానికీ మధ్య పదార్థం నిలబడి తనను తప్పుదారులను తొక్కిస్తూ వుంది అని అనుకోవటంవల్లా అనేక చిక్కులు తటస్థించినయి. శరీరంమీద ఏహ్యభావం కలగటం, భౌతికసమస్యలనుంచి వైదొలగటం, ప్రపంచాన్ని రోయటం, ఎవరికి వారే తమ ముక్తికోసం కృషి చెయ్యటం, మానవ ప్రయత్నంమీదకంటే భగవంతుని మీద భారం వెయ్యటం మొదలయినవి. ఈ దృష్టివల్ల ప్రజాబాహుళ్యానికి తీరని అపకారం జరిగింది. అజ్ఞానంలో, దారిద్ర్యంలో మగ్గటమే వారి జీవితం అయింది. తాము ముక్తిని పొంది, నిరంతరం ప్రజల సేవలో మునిగి తేలినటువంటి బుద్ధునిలాంటి మహాపురుషులు మన దేశంలో లేకపోలేదు. తమకు విముక్తి లభించింది. తమ మనస్సులు అతినిర్మలంగా వుంటాయి. వారు నిరంతరం కర్మలు చేస్తుంటారు: కాని ఆ కర్మలు బంధాలు అవవు: వారిని అంటవు. ఈ స్థితికంటే పైస్థితి ఏదైనా వున్నా వారు కోరరు. బుద్ధుడు ఈవిధంగానే ప్రవర్తించాడని చరిత్ర చెప్పుతుంది. లోకంకోసం పైస్థితిని అతను నిరసించాడు.

కాని ఇటువంటి దివ్యపురుషుల్ని కూడా ఆధ్యాత్మికవాదులు 'నాస్తికులు' అని నిందించారు. దీనివల్ల ఆధ్యాత్మికవాదుల మనః ప్రవృత్తి అర్థం అవుతుంది. ఏదైనా భగవంతుని వాసయోగ్యమైన ఈ శరీరం, వివిధరూపాలు, ఈ ప్రపంచం వారికి పాపభూయిష్ఠంగా కనబడటం చాలా ఆశ్చర్యం.

మన వేదాంతంలో జ్ఞాని కర్మ చెయ్యాలా, అక్కర్లేదా అనే సమస్య చాలా తీ[illegible] సమస్య. ఈ సమస్యమీద అనేక వాదోపవాదాలు చెల[illegible] సామాన్యమానవుల మాట అటువుంచి, జ్ఞానము, [illegible] వేరు అయినట్లు అర్జునుడు శ్రీకృష్ణుని '[illegible]'అని అడిగాడు. ఇది ఉత్తమమా, అది ఉత్తమమా అని అడగటానికి ఈ రెండూ ఒకదానికి ఒకటి సంబంధం లేని విషయాలు కావు. ఒకదానిమీద ఒకటి ఆధారపడిన విషయాలు. ఒకే వస్తువుయొక్క రెండురూపాలు. ఎవరికీ అకర్మస్థితిగాని, పూర్ణకర్మస్థితిగాని సాధ్యం కాదు.

ఆలోచనకూడా ప్రకృతిచేష్టే! సంకల్పంకూడా కర్మే!

భగవంతునిమీద ఆధారపడటంవల్లగానీ, ఎవరి విముక్తికోసం వారు పాటుపడుతూ, భౌతికసమస్యలను సామాన్యుల చేతుల్లో ఉంచటంవల్లగానీ ప్రజల స్థితి దుర్భరం అయింది. దీనికి తోడు అధికారంలో వున్నవారు ఆధ్యాత్మికవాదాన్ని తమ అధికారాన్ని నిలబెట్టుకోటానికీ, ప్రజలను దోచుకోటానికి తమ సుఖాలకూ ఉపయోగించుకోవటం మొదలుపెట్టారు. ప్రజలు నానాటికీ దుర్భర పరిస్థితుల్లో చిక్కుకుపోయారు. వారిని రక్షించటానికి మరొక సిద్ధాంతం అవసరమయింది. ఆ పరిస్థితులు మరొక సిద్ధాంతానికి దారితీసింది.

భగవంతుడు లేడు. సంఘంలోని ఈ హెచ్చుతగ్గులు భగవంతుడు సృష్టించాడని చెప్పటం మోసం. ప్రజాబాహుళ్యాన్ని దారిద్ర్యంలో ఉంచి, వారి సహజ శక్తుల్ని చంపి, నిరపాయంగా దోపిడీ చెయ్యటానికి స్వార్థపరులు, ధనికవాదులు సృష్టించిన సిద్ధాంతం ఇది. వర్గసామరస్యం అబద్ధం. దోచుకునే వాళ్లకీ దోపిడీ చెయ్యబడేవాళ్లకీ సామరస్యం ఏమిటి? వర్గకలహమే యథార్థం. వర్గకలహంవల్లే సంఘం అభివృద్ధి చెందుతూ వుంది.

పదార్థమే అనాదిపదార్థం. పదార్థానికి విడిగా దానిని నడిపించే మరేశక్తీ లేదు. పదార్థం తనకు తానే పరిణామం చెందుతూ వుంది. అది దాని స్వభావం. పరిణామం చెందుతూ తనలో వున్న శక్తులను బహిర్గతం చేసుకుంటూ వుంది. ఈ పరిణామాన్ని ఎవ్వరూ పైనుంచి నిర్దేశించలేదు. ఎవ్వరూ పైనుంచి ఈ పరిణామానికి సహాయం చెయ్యటం లేదు. అనుభవంవల్ల ప్రకృతిచేష్టలను అర్థం చేసుకొని, ప్రకృతినుంచి రక్షించుకోటానికి అవసరమైన గుణాలను తనలో తాను వృద్ధిచేసుకుంటూ జీవకోటి వృద్ధిచేసుకుంటూ వుంది.

మానవుడు ఆర్థికజీవి. ఆర్థికపరిస్థితులే అతని దృష్టిని నిర్ణయిస్తున్నయి. అతని దృష్టి మారాలంటే ఆర్థికపరిస్థితులు మారాలి. సంఘం రెండు వర్గాలుగా చీలి వుంది—ధనవంతులు, బీదవాళ్లు. వాళ్ల దృష్టిని వాళ్ల పరిస్థితిని నిర్ణయించింది. వీళ్ల దృష్టిని వీళ్ల పరిస్థితిని నిర్ణయించింది. ఈ ఇద్దరికీ ఈ భిన్నపరిస్థితులు సంఘంలో వున్నంతకాలం సరిపడదు. ధనవంతులకు 'హృదయపరివర్తనం' కలిగి బీదవాళ్లకు సహాయం చేస్తారనుకోవటం హాస్యాస్పదం. వాళ్ల ఆర్థిక పరిస్థితిని నిర్ణయించినప్పుడు, ఆర్థికపరిస్థితిని బట్టి భావాలు కలిగేటప్పుడు, ఆ పరిస్థితి యథాతథంగా వుండగా వాళ్ల దృష్టి ఎలా మారుతుంది? ఇవన్నీ అబద్ధాలు. బీదప్రజలను మోసం చెయ్యటానికి చెప్పే మాటలు. ఈ మాటలు నమ్మగూడదు. బీదప్రజలు బాగుపడ

టానికి విప్లవమే మార్గం. అందుకు వర్గకలహమే సాధనం. "ప్రపంచ కార్మికులారా, ఏకము గండు." "ఈ పోరాటంలో సంకెళ్లు తప్ప మనకు పోయేది ఏమీ లేదు."

ఈ సిద్ధాంతంలో భావానికి ప్రాధాన్యత లేదు. భావం ఆర్థిక పరిస్థితుల చేతుల్లో కీలుబొమ్మ అయింది. భావంతోపాటు మానవుని పనీ అంతే అయింది. భగవంతుడు వొక డున్నాడని అంగీకరించే ఆధ్యాత్మికవాదులు 'పురుషప్రయత్నం అవసరం' అని చెప్పినట్లే, వీరూ 'మానవప్రయత్నం అవుసరం' అంటారు. అనటమేగాని మానవుడు వొకప్పుడు భగవంతుని చేతుల్లోనూ, మరొకప్పుడు ఆర్థిక పరిస్థితుల చేతుల్లోనూ కీలుబొమ్మ అయినప్పుడు ఎట్లా వీలు? అవసరం ఎక్కడ? అంతేకాదు. నైతికవిలువలకూడా సంఘంలో స్థానం లేకుండా పోయింది.

అన్నం కావాలి. ధనికవర్గం అధికారంలో వున్నంతకాలం బీదప్రజలకు అన్నం దొరకటం అనేది పేరాశ: జరిగేపని కాదు. కాబట్టి బీదప్రజలు అధికారాన్ని చేపట్టాలి. అందుకు ఏ పని చెయ్యటం అవసరమైతే అదే ధర్మం. ఏ సాధనం ఈ ఆదర్శాన్ని నెరవేర్చగలుగుతుందో, అదే ఉత్తమసాధన. మిగిలినవన్నీ బూటకపుమాటలు. సంఘంలో మార్పు రాకుండా ఉండటానికి ధనికవర్గం తయారు చేసిన తియ్యని మాత్రలు.

ఈవిధంగా సిద్ధాంతం నిర్మించబడింది. ఉద్యమం ప్రచారంలోకి వొచ్చింది. బీదప్రజలు నడుం కట్టారు. విప్లవాలు చెలరేగినై. దయాసత్యశౌచాలు లేవు. మానవుడికీ మానవుడికీ వున్న సంబంధం తెగిపోయింది. ధనార్జన పరమార్థం అయింది. ఏవిధంగానైనా సరే డబ్బు సంపాదించటమే ప్రయోజకత్వంగా భావింపబడింది. మిగిలిన విలువలన్నీ దద్దమ్మల ఊహలక్రింద జమకట్టబడినై. ఒకరి నొకరు మోసం చేసుకోవటం, అబద్ధం ఆడో, అవినీతిగా ప్రవర్తించో తన పనిని నెరవేర్చుకోవటం పురుషలక్షణం అయింది. మానవసంఘం దద్దరిల్లింది. ఉత్తమపురుషులు మానవులను ఆవహించిన ఈ పైశాచిక దృష్టికి ఆహుతి అయ్యారు. మానవులు, ఏళ్లతరబడి మూటకట్టిన తమ సంస్కారాన్ని తుడిచిపెట్టి ఎకాఎకిని జంతుజాలంలోకి దిగజారటానికి సిద్ధపడుతున్నారు. తమ సమాధిని తాము తవ్వుకుంటు న్నారు. ఎవరికి వారు ఏదో ఘనకార్యం చేస్తున్నట్లు, ఏదో ఒక లోకోత్తరవిషయాన్ని సాధిస్తున్నట్లు భావిస్తూ తమ శక్తినంతా ఉపయోగించి వృథా కాలయాపన అవుతుందేమో అనే భయంతో, రేపు మనది కాదు అనే ఆతురతతో, తమ సమాధిని తాము తవ్వుకుంటున్నారు.

ఇక గత్యంతరం ఏమిటి ?


ప్రపంచానికి ఈ విషమపరిస్థితి 'మానవుడు ఆర్థికజీవి' అనుకోవటంవల్ల వొచ్చింది. ఈ సిద్ధాంతం సామాన్యప్రజలను గర్భదారిద్ర్యంలో వుంచి, ఉత్తమసిద్ధాంతాలను, తాము ఆచరించకుండా, ఇతరులను తమ సొంతబలుపుకి ఉపయోగించుకోటానికీ గాను వాడే ధనికవర్గంవల్ల అవసరం అయింది. బ్రతుకే అనిత్యంగా కనపడేటప్పుడు మిగిలిన మాటలు ఎవరి చెవులకి ఎక్కుతై. కాబట్టి, ఈ సిద్ధాంతం గాలిదుమారానికి మల్లే ప్రజల్లో వ్యాపించటానికి ముఖ్యకారకులు ప్రజలు కాదు; ఈ సిద్ధాంతాన్ని నమ్మి ప్రజలను రెచ్చగొట్టే నాయకులు కాదు...ఈ సిద్ధాంతంఅవసరాన్ని సంఘానికి 'తప్పనిసరి' చేసిన స్వార్థపరులు...

***

జీవకోటిపరిణామం ఎక్కడో ఒకచోట ఆగదు. మానవుడు బ్రతకటానికి చేసే ప్రయత్నాన్నుంచి స్వతంత్రేచ్ఛకూ, స్వతంత్రేచ్ఛనుంచి సత్యాన్వేషణకూ పరిణామం చెందాడు. కాని, మానవుని జ్ఞానం సంకుచితం అవటంవల్ల, ఒక దశలో వున్న మానవుడు ఆ దశే సత్యమనీ, నిత్యమనీ అనుకొని ఆ దశను పట్టుకొని కూర్చోవటంవల్ల అనేకచిక్కులూ, వ్యర్థపోరాటాలూ వొస్తున్నయి. ఎప్పటికప్పుడు పరిణామం చెందటానికీ, ఆ పరిణామానికి తగిన సంస్కారాన్ని సృష్టించుకోటానికీ, మానవుడు వెనుకంజ వెయ్యటానికి అజ్ఞానం, అజ్ఞానజనితమైన భయం, రెండూ కారణాలు. కోతులు మానవదశకు రావటానికి చాలా ఎదురుతిరిగి వుంటై. ఈ పరిణామాన్ని సూచించే చిహ్నాలను నిరుపయోగమైన, తమ బ్రతుకుని అంతంచేసే చిహ్నాలుగా భావించి వాటిని నిర్మూలించటానికి ఎంతో ప్రయత్నించివుంటై. ఎందుకంటే తాము వున్న స్థితికి ముఖ్యావసరంగా కనపడే అనేకలక్షణాలు వొచ్చే స్థితిలో వుండవు. అవి లేకుండా తా మెలా బ్రతకటం ? రెండు కాళ్లమీద నడవటానికి ప్రయత్నించిన మొదటి కోతిని మిగిలిన వన్నీ ఎంత ఎగతాళి చేసివుంటయ్యో ! 'దాని కేమి పోయే రోగం !' అని బుగ్గమీద వేలు వేసుకొని వుంటై.


మానవునిలోనూ ఈ లక్షణాలే కనిపిస్తున్నయి. ఎప్పటికప్పుడు పైస్థితికి వెళ్లటానికి భయం. అదేదో అగాధంగా కనిపిస్తుంది. ఈ స్థితికి అవసరం అయినవాటిని వొదులుకుంటే ఏమవుతామో అనిపిస్తుంది. దీనినే '*fear of freedom*' అంటారు. ఈ భయంవల్ల ఎదురు తిరిగి తన ప్రాణాలను కూడా లెక్కచెయ్యక పోరాడుతాడు. ఉన్నచోట ఉండటమే వాంఛిస్తాడు. తెలియని మిత్రుని కంటే తెలిసిన విరోధే నయం అనుకుంటాడు.

ఒక దశలో వున్న మానవుడు పైదశలో వున్న మానవుణ్ణి అర్థం చేసుకోవటం కూడా కష్టమే. ఎందుకంటే అతని చిత్తప్రవృత్తి వేరు. అతని సమస్యలు వేరు. అతని పరిష్కారమార్గాలు వేరు. ఎవరికి వారు తమతమ చిత్తప్రవృత్తులను బట్టే ఇతరులను అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తారు గనుక, అ[illegible] చేసుకోటానికే ఎక్కువ వీలుంది. ఈ విషయం మన నిత్యజీ[illegible] అనుభవానికి వస్తూనే వుంటుంది. కాని పై[illegible] [illegible]స్థితిలో వున్నవారి సమస్యలు అర్థంచే[illegible] [illegible]ర్గం



వ్యథితహృదయము

చిత్రకారుడు : (శ్రీ) దశిక రామలింగేశ్వరరావు



సాంచీస్తూపము తాలూకు పశ్చిమద్వారముమీది శిల్పవిశేషములు

చూపి, అంటే వారి సమస్యలను పరిష్కరించటానికి సహాయపడి, వారి అభివృద్ధికి ఆటంకం తొలగించటం వారి ధర్మం. ఈ దృష్టి వల్లనే, 'వేదాంతం ఆకలితో మాడేవారికి గాదు', 'నా దేశంలో ఒక కుక్క ఆకలితో మాడుతున్నా, దాని ఆకలి తీర్చటమే నా ధర్మం' అనే సూక్తులు వేదాంతుల నోటినుంచి వెలువడ్డవి.

కాబట్టి ఆర్థికపరిస్థితులే మానవుని దృష్టిని నిర్ణయిస్తాయి అనుకోవటం పొరపాటు. అది వొక బలమైన శక్తి. కాని మానవుని దృష్టిని నిర్ణయించే శక్తి మరొకటికూడా వుంది. అది జ్ఞానం. దీనిని సంస్కారం అనండి, భావం అనండి, మరింకేమన్నా అనండి— ఆర్థికపరిస్థితికాక మరొక శక్తికూడా మానవుని దృష్టిని నిర్ణయించటానికి తోడవుతూ వుందని మాత్రం అంగీకరించాలి. ఇది అంగీకరించకపోతే, మానవుడు పరిష్కరించలేని విషమపరిస్థితులు కలుగుతాయి. భావాన్నికూడా ఒక శక్తిగా అంగీకరించినంతమాత్రాన, భావవాదుల సిద్ధాంతాన్నంతా అంగీకరించవలసిన అవసరం లేదు. పదార్థం వేరు, శక్తివేరు అని వొప్పుకోవలసిన అవసరం లేదు. ఈ శక్తే వివిధరూపాలను ధరిస్తూవుందని వొప్పుకోవలసిన అవసరం లేదు. ఈ శక్తికూడా పదార్థంలోనుంచి పుట్టినదే. కాని తన ప్రభావం వల్ల తాను వృద్ధి చెందగలదు. తానొక శక్తిగా వృద్ధిచెంది, మానవుణ్ణి మార్చగలదు. పుట్టటం పదార్థపరిణామంవల్ల పుట్టినా, పుట్టిన తరువాత తన కాళ్లమీద తను నిలవగలదు.

"మీరు అన్నట్లు జ్ఞానం అంత శక్తిగలదైతే ఇతరవర్గాలకు చెందిన మేధావులు, మధ్యలో మోసంచేసి ధనికవాదుల్లో చేరతారు ఎందుకు ?" అని అడిగాడు శిష్యుడు.

శిష్యుని మనస్సులో చెలరేగుతున్న ఊహలు గురువు గమనించాడు. 'మానవుని దృష్టి అచ్చగా ఆర్థికపరిస్థితినిబట్టే ఉంటుంది' అని చెప్పేవారి వాదన ఇది. ఆర్థికపరిస్థితే కారణం అయినప్పుడు, ఇతరవర్గాలకు చెందిన మేధావులు బీదప్రజలకు సహాయం చెయ్యటానికి పూనుకోవటంగానీ , బీదవాళ్ల అభివృద్ధికోసం పాటుపడే పార్టీలో చేరటంగానీ ఎలా తటస్థిస్తుంది ?' అనే ప్రశ్నకు 'కీర్తికోసం' అంటున్నారు. ఎవ్వరైనా సరిపడక మానుకుంటే, 'అదుగో చూడు' అని వేలుపెట్టిచూపుతున్నారు. ఇటువంటి మేధావులు ఎవ్వరైనా అగ్రగాములుగా వుండి విప్లవాన్ని నడిపితే ఏమీ చెప్పలేక, '*declassed individuals*' అని చెపుతున్నారు. ఆర్థికపరిస్థితికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి, భావాల బలాన్ని అంగీకరించక పోవటంవల్ల వొచ్చిన చిక్కులు ఇవి. ఈ సమస్యలన్నీ శిష్యుణ్ని కలవరపరుస్తున్నాయని గురువు గ్రహించాడు.

"నాయనా, అటువంటి వాళ్లు భావాల బలంవల్ల చేరినవాళ్లు గాని ఆర్థికస్థితివల్ల చే[illegible] కాదు. కష్టాలను తట్టుకునే జ్ఞానం వాళ్లకు లే[illegible]నుంచి విరమిస్తారు. ఇది వొక్క మేధా[illegible]డా వర్తిస్తుంది. దీనజనోద్ధరణకు కంకణంకట్టుకున్న పార్టీలకు ఎంతమంది బీదప్రజలు వ్యతిరేకంగా నిలవటం లేదు ! వారికి తగిన చైతన్యం లేదని నీవు సరిపుచ్చుకుంటావు. వీరినిగురించికూడా 'కష్టాలను ఎదుర్కొనే 'భావబలం' వీళ్లకు లేకపోయింది' అని ఎందుకు అనుకోవు ? అది కాకుండా మరొక విషయంకూడా నీవు ఆలోచించాలి. ఇతరవర్గాలకు చెందిన మేధావులు అపేక్షించేది అన్నం కాదు. వారిని నడిపే శక్తి స్వతంత్రేచ్ఛ, సత్యాన్వేషణ. వ్యక్తిగతంగా వారి అభిలాష ఏదైనా, దారిద్ర్యం నిర్మూలించటం ప్రథమకర్తవ్యంగనక, బీదప్రజలకోసం, అన్నంకోసం పోరాడే ఉద్యమాలలో పాల్గొంటారు. వొళ్లు దాచుకోకుండా పాటుపడతారు. స్వార్థరహితంగా పాటుపడతారు. కాని వారి వ్యక్తిగత అభిలాషలైన 'స్వతంత్రేచ్ఛ'కు 'సత్యాన్వేషణ'కు ఈ ఉద్యమాలు అడ్డుతగిలినప్పుడు ఆ ఉద్యమాలనుంచి విరమిస్తారు. అంతకంటే గత్యంతరం ఏముంది ?"అన్నాడు గురువు.

***

మానవపరిణామానికి దోహదం ఇచ్చే శక్తుల్లో భావానికి ప్రాధాన్యత ఇచ్చితీరాలి. జీవకోటికి తెలివితేటలు వొచ్చినప్పటినుంచీ, ఆలోచించగలిగిన శక్తి వృద్ధిపొందినప్పటినుంచీ, భావప్రభావం మానవునిమీద ఎక్కువగా కనిపిస్తూవుంది. ఆలోచనాపరుల సంబంధాల్లో ఆర్థికదృష్టి ఎంత తక్కువగా కనిపిస్తుందో మనకు తెలిసిన విషయమే ! భావానికున్న ఈ శక్తిని మనం అంగీకరించకపోతే, స్వాతంత్ర్యంకోసం ఆస్తులను అమ్ముకున్నవారినీ, ఒక భావాన్ని వొదులుకోలేక ప్రాణాలను వొదులుకున్నవారినీ, ఇతర వర్గాలకు చెంది బీదవాళ్లకోసం సమస్తం త్యాగంచేసినవారినీ మనం అర్థంచేసుకోలేము.

ప్రకృతి నియమబద్ధమైంది. మానవుడు ప్రకృతిలో భాగమే. అందువల్ల ఈ 'నియమబద్ధత' ఎప్పుడూ ఉంటూనే వుంది. ఈ నియమబద్ధతే లేకపోతే జీవకోటి ఎప్పుడో నశించిఉండేది. ఇన్ని అవాంతరాలు దాటి ఎవరో ముందుండి దారిచూపుతున్నట్లు ఒక స్థితినుంచి ఒక స్థితికి పరిణామం చెందగలిగేది కాదు. స్వభావసిద్ధంగా వున్న ఈ నియమబద్ధతే నీతికి దారి తీసింది.

మానవజీవితంలో నీతినియమాలు ఎక్కడనుంచో వొచ్చిపడినవి కావు. ప్రకృతిలో వున్న నియమబద్ధతకు సంబంధించిందే. ఒకరి కొకరు సహాయం చేసుకోవటంవల్లా, అందరూ కలిసి బ్రతకవలసిన అవసరం వుండటంవల్లా వొచ్చినవే. వొరిపిడివల్ల పుట్టి, అవసరంకొద్దీ నిలిచినవే. కాకపోతే పరిణామక్రమంలో జీవకోటికి ఆలోచనాశక్తి వొచ్చినతర్వాత, సాంఘికపరిస్థితులకు దూరంగా వాటంతట అవి నిలబడగలుగుతున్నై. మానవకోటిని మృగదశకు జారకుండా కాపాడుతున్నై. నీతినియమాలు సంఘానికి ద్వారపాలకుల్లాగా ఎల్లప్పుడూ ఉండవలసిందే. వీటిని కాపాడి ఆచరించవలసిన బాధ్యతమాత్రం ముందు అన్నంకోసం తాపత్రయపడవలసిన

అవసరం లేని వర్గాలది. వారే వీటిని విస్మరించి నిర్దాక్షిణ్యంగా ధనార్జనే పరమార్థంగా పెట్టుకుంటే, అన్నాతురులు తమ పొట్టకోసం వాటినీ తిరస్కరించి విజృంభించటంలో ఆశ్చర్యం లేదు. 'నీవు రేపిన సుడిగాలి ఫలితం నీవే అనుభవిస్తావు.' ధర్మంగా బ్రతుకుతూ, దారిద్ర్యంలో అజ్ఞానంలో 'దినదినగండంగా' జీవితం వెళ్లబోసుకునేవాళ్ల సమస్యల పరిష్కారానికి సహాయపడి, వాళ్లుకూడా నీతినియమాలు పాటించటానికి వీలైన పరిస్థితులను సృష్టించటం పై వర్గాలవారి విధి. అది జరగనప్పుడు ప్రళయమే.

***

మానవుడు పరిణామంలోని రాబోయే దశకు వెళ్లటానికి భయపడుతున్నాడు. ఈనాడు మానవజీవితానికి ఏవి ముఖ్యావసరం అనుకుంటున్నాడో, వాటికి రాబోయే దశలో విలువ ఉండదు. 'అవి ఊతంగా లేని స్థితిలో తను ఎలా బ్రతికేటట్టు? తను ఏమైపోతాడో?' అని విపరీతమైన భయంతో వొణికిపోతున్నాడు. ఇప్పటి లక్షణాలను బట్టి ఆ స్థితిలో ఇప్పుడున్న ఆర్థికసంబంధాలు, ఇప్పుడున్న సెక్సుసంబంధాలు, ఇప్పుడున్న విలువలు అన్నీ తారుమారు అయ్యేటట్లు కనిపిస్తున్నాయి. ఇప్పుడున్న మానవుని చిత్తప్రవృత్తికి ఆ స్థితి ఏమీ ఆకర్షవంతంగా కనుపించటం లేదు. పర్వతశిఖరాగ్రంనుంచి లోయలోకి దూకవలసిన మనిషికిమల్లే భయపడుతున్నాడు. కాని పరిణామశక్తి అతన్ని ముందుకు నెడుతూవుంది. అతను ఉక్కిరిబిక్కిరై ఎదురుతిరిగి పోరాడుతున్నాడు. రావలసిన స్థితికి దోహదం ఇచ్చే గుణాలను నిర్మూలించుకుంటున్నాడు. ఏ సంస్కారం, ఏ విజ్ఞానం, ఏ నైతికదృష్టి తనను, "ముందుకు వెళ్లు, ముందుకువెళ్లు" అని ప్రోత్సహిస్తూవుందో, బలవంతపెడుతూవుందో దాని గొంతు నులమటానికి పూనుకున్నాడు. అది నశిస్తేగాని తనకు రక్షణ లేదు అనుకుంటున్నాడు. మృగదశకు తరలిపోవటానికి ఉవ్విళ్లూరుతున్నాడు. ఆత్మహత్య చేసుకుంటున్నాడు.

ఇదీ నేటి విషమావస్థ. ఒక్క సంఘమే కాదు, ఏ మానవుడికి ఆ మానవుడే విషమావస్థలో పడి కొట్టుకుంటున్నాడు. అధోగతికి పోతున్న ప్రస్తుతపరిస్థితులలో బ్రతకడానికి అవసరం అయిన దృష్టీ, ఈదృష్టికి వ్యతిరేకంగా ముందుస్థితికి వెళ్లమని ప్రోత్సహిస్తున్న పరిణామశక్తీ—ఈ రెంటికీ సమన్వయం కుదరక గగ్గోలు పడుతున్నాడు. తనలో రేగిన ఈ ద్వంద్వసంరంభంవల్ల నిర్వీర్యుడై దిగాలుపడి కూర్చున్నాడు.

మానవుడు రక్షింపబడాలి. పరిణామం అవిఘ్నంగా ముందుకు సాగిపోవాలి. మానవుని పతనానికి కారణం అయిన దారిద్ర్యాన్ని నిర్మూలించి, పురోగమనానికి అవకాశం కలిగించే పరిస్థితులు సృష్టించాలి. మానవునిలో వున్న, వొచ్చే దశను సూచించే లక్షణాలకు ప్రోత్సాహం ఇచ్చి విజృంభింపజెయ్యాలి. ఆ శక్తులను సంఘటితపరచి ముందుకు నడవాలి. మానవునికి 'చిన్నచూపు' అలవాటైంది. స్వభావమైంది. ప్రతివస్తువునీ విభజించిగాని చూడలేకపోతున్నాడు. ఏముక్కకి ఆముక్కే పరిపూర్ణం అనుకుంటున్నాడు. వీటిని అన్నిటినీ కలిపి చూడగల శక్తి అతనికి కావాలి. భిన్నత్వంలో ఏకత్వం చూడగలగాలి. మానవుడు ముఖ్యం. మానవుని శ్రేయస్సు మనం కాంక్షించేది. మానవుని సహజశక్తులు అభివృద్ధి చెందటానికి అవకాశం కలిగించటం లక్ష్యం. ఏరూపంలో, ఏ పేరుతో మానవుని స్వతంత్రపిపాసను అరికట్టటానికి ప్రయత్నించినా అది మానవుని పతనానికీ, సంఘవినాశనానికీ దారి తీస్తుంది.

ప్రపంచపురోగమనాన్ని నిర్ణయించటానికి కొలబద్ద మానవుడే. అతన్ని వొదిలి సంఘశ్రేయస్సు అనేది ప్రత్యేకం లేదు. దేశం, సంఘం, వర్గం, పార్టీ—ఈ భిన్నదృక్పథాలకు ఆదర్శం మానవుని సహజశక్తులు విజృంభించే అవకాశం కలుగజెయ్యటమేగాని, తమకు మానవునికి భిన్నంగా వ్యక్తిత్వం ఆపాదించుకొని, ఏదో వొక వంకతో అరికట్టటం కాదు. ఏదృక్పథమైనా, అతని పరిణామానికి దోహదం ఇచ్చేదిగా వుండాలి. కాని, అతనిమీద పెత్తనం చలాయించేదిగా వుండగూడదు.

"Man is the measure of things!"

ఏమి సంబంధము?

[కథ]

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

అప్పటికి నాకు పదహారేండ్లో, పదిహేడేండ్లో. నాకు సరిగా జ్ఞాపకం లేదు. ఏదో బంధువుల యింట్లో పెళ్ళికి వెళ్లాం. ఒక ఊరు. మేము మగపెళ్ళివారము. ఒక యిల్లు విడిదికి యిచ్చారు. ఆ యింటివాళ్లు వాళ్ల యింట్లో కొంతమేర సర్దుకొని తక్కినభాగం విడిదికి వదలిపెట్టారు. కాని అది పల్లెటూరు. అయిదురోజుల పెండ్లి. పెళ్ళివారింటికి ఆయింటివాళ్లుకూడ రెండు పూటలు భోజనానికి. రెండురోజులు గడిచేటప్పటికి వాళ్లూ వీళ్లూ కలిసి చనువుగా ఉంటున్నారు. మూడవ రోజున మధ్యాహ్నం అనుకొంటాను - నే నా చావట్లో పడుకొన్నాను. ఆయింటాయన చనిపోయాడు. ఆయన భార్య, కూతురు ఆయింట్లో ఉంటున్నారు. మగపిల్ల లున్నారు. వాళ్లు చదువుకోటానికి వెళ్లారో యేమో? ఊళ్ళో లేరు. ఈ రెండురోజులమట్టి నే నెవ్వరో వాళ్లకు తెలుసు. నేను చదువుకొంటున్నానని, మాది అన్నోదకాలకు లోపం లేని సంసారమని ఆవిడకి తెలిసింది. నేను కొంచెం తెలుగులతో పరిచయం చేయడం, కంఠమెత్తి పద్యం శ్రావ్యంగా చదవటం అప్పటికే ఉంది. సామాన్యంగా మనయిళ్లల్లో ఆడవాళ్లు భర్తలు పోయిన తర్వాత భారతమో, భాగవతమో, భక్తవిజయమో ఇల్లాంటి గ్రంథాలు చదువుకుంటూ కాలక్షేపం చెయ్యటం సహజనే ఆవిడకూడా అటువంటిదే. అందుచేత నేను ... లతో పరిచయం కలవాణ్ణి అని తెలి... నంటే ఆ రెండురోజుల్లో కా... ి.

ఆవిడకూతురు అప్పటికి పదేండ్ల పిల్ల. కాలిపోడుగరి. చిదిపి దీపంపెట్టవచ్చు. తల్లి చాలా భారీమనిషి. ఆ అమ్మాయికూడా పెద్దదైతే తల్లియంతది ఔతుంది లాగా ఉంది. పుష్టిగల పిల్ల. చేతులు పొట్లాలల్లే ఉన్నవి. ఆ మొగములోని అందము చెప్పటానికి వీలు లేదు. పెద్ద కళ్లు, గుబురుగా పెరిగిన నల్లని కనుబొమలు: భగవంతుడు సౌందర్యం అంటే ఇట్లా ఉండాలి అని చేసి చూపినట్లుగా ఉంది ఆమె మొగం. ఆ పిల్ల నవ్వుతుంటే ఇప్పుడు తలుచుకుంటే అప్పుడు నే నెంత ఉవ్విళ్లూరానో తెలుస్తోంది. కాని ఆ పిల్లను చూచి నే నెంత సంతోషించానో మనస్సులో అంత దిగులూ పడ్డాను. ఎందుచేత నంటే? అప్పటికే నాకు వివాహమైంది. మా నాయనగారు నాకు పదియవయేటనే పెండ్లిచేశారు.

ఆమధ్యాహ్నం సావిట్లో పండుకొనిఉండగా ఆ తల్లి, కూతురు ఇద్దరూ వచ్చారు. ఆతల్లి న న్నేవైనా పద్యాలు చదవమన్నది. నేను చదివాను. ఆవిడ చాలా సంతోషించింద.

ఆ కూతురు ఎంత అందకత్తెయో అంత చిలిపి పిల్ల. ఆ పిల్ల నాతో సరాగాలాడటం మొదలుపెట్టింది. అప్పటి చిన్నతనం విప్పృతంకాని జీవితంలో ఉన్న మోహమంతా సుందరంగా భాసించే రోజులు. ఆ పిల్ల దగ్గరకు వస్తే, నాతో మాట్లాడితే, నవ్వితే, పరాచికాలాడితే అప్పుడు నా శరీరమంతా పులకితమైంది. నా మనస్సంతా ఆనందధామమైంది. ఆ పిల్ల శరీరచ్ఛాయ

మేలిమిబంగారం. ఆ కాంతి వ్యాపించి నా శరీరంలో చొచ్చి నే నేదో ఒక తేజోమూర్తి నైనా ననిపించింది.

ఆరోజున సదస్యమవటంమూలంగా పెళ్లివా రందరూ పెళ్లియింట్లోనే యున్నారు. మేము ముగ్గురమే విడిదిలో ఉన్నాము. ఆ పిల్ల చేసిన కొంటెపనులన్నీ నాకు జ్ఞాపకం లేవు. లీలగా ఈ ఒక్కవిషయమే జ్ఞాపకముంది.

నేను చిన్నప్పటినుండి బస్తీలల్లో చదవటం మూలంగా పల్లెటూరి విషయాలు నాకు తెలి యనివి కొన్ని మిగిలిపోయినయ్. అన్ని చెట్లు ఎరుగు దును. అన్ని మొక్కలు ఎరుగుదును. సీమమెరపకాయ మాత్ర మెరగను. సరిగా అది గండుచీమంత ఉంటుంది. ఆ ప్రమాణంలోనే పండుతుంది. ఆ పిల్ల వాళ్ల దొడ్లోకి పోయి పండిన యీ సీమమెరపకాయ తెచ్చి నాకిచ్చి ఇది తియ్యగా ఉంటుంది తిన మన్నది. అందులో తెలివిగా ఏమి చేసిం దంటే ? తొడిమి లేకుండా తెచ్చింది. కామించిపళ్లు మొదలైనవి యెరుగుదును. ఇదీ అట్లాంటి దేమో ననుకున్నాను. అని నోట్లో వేసుకొని నమిలి తిని. ఇంక చూడు. నోరు మండిపోయింది. ఆ మంటని పట్టుకోటం కష్టమైంది. అటు పరుగెత్తి ఇటు పరుగెత్తి నీళ్లు పుక్కిలించి ఉమిసి ఎంత చేసినా కారము తగ్గదు. కళ్ల వెంట నీళ్లు, ఆపసోపాలుపడటం చెవులల్లోంచి పొగ రావటం, నే నింత బాధపడుతుంటే ఆ పిల్ల నవ్వటం, తల్లి చిరునవ్వుతో తూష్ణీంభావం వహించటం. ఇద్దరి లోనూ నాయందు ద్వేషం లేదు. ఇద్దరికీ నేనంటే అభిమానం ఉన్నది. నేను తెలివితక్కువగా ఆ కాయ నమలట మేమిటి ? నామనస్సులో కొంత సిగ్గూ ఉన్నది. ఆ పిల్లమీద నాకు గల ప్రేమని నా చిన్ని తనపు తెలివితక్కువవలన వచ్చిన సిగ్గు వెక్కిరించింది. ఆ పిల్ల నేను బాధపడుతుంటే సంతోషించటానికి కోపం వచ్చింది. కాని ఆ సిగ్గునూ కోపాన్నీ అణిచిపెట్టి నేను కూడా అదంతా ఒక సరదాలాగా నటించక తప్పక వచ్చింది.

నాకు వివాహ మైం దని ప్రసంగంలో మా అమ్మగారివల్ల ఆవిడకి తెలిసింది. ఆవిడ నవ్వుతూ "అయ్యో ! అల్లాగా, మా అమ్మాయిని మీరు చేసు కొంటా రనుకొన్నా నే!" అంది. పెళ్లి అయిదవరోజున మాదారిని మేము వచ్చేశాం. తరువాత యేడాదికో, రెండేండ్లకో నాభార్య కాపురానికి వచ్చింది. ఆపిల్లను గురించి ఐదారేండ్లు తలచుకొంటూ ఉండేవాడిని. వాళ్లకూ మాకూ బాంధవ్యమూ లేదు. ఆ యూరికీ, మాకూ సంబంధమూ లేదు. పూర్తిగా మరచిపోయి నాను.

౨

మంచి నడివేసంగి. ప్రొద్దుటిమట్టి భోజనం లేదు. బెజవాడలో ప్రొద్దున్నే ఆరుగంటల కెక్కితే సాయంత్రం అయిదున్నరకి గుంటకల్లులో దిగింది బండి. నేను అనంతపురం వెళ్లుతున్నాను. ఆరోజున శుద్ధసప్తమి అనుకొంటాను. సంజవెన్నెల కాస్తున్నది. అనంతపురం బండి బయల్దేరింది. నాలుక పిడుచగట్టుతోంది. ఈ చెవిలోగాలి ఆ చెవిలో దూసుకొంటోంది. ఆ గాలిలో మొగంమీద, చేతులకు తగిలినంతమేర విరవిరలాడి పోతున్నది. ఆ రైలుబండి యెందుకు వచ్చిందిరా బాబూ అన్నట్టు నడుస్తున్నది. దూరాన చిన్నిచిన్ని గుట్టలు చీకటిముద్దలు పడ్డట్టు కూర్చున్నవి. ఎటు చూచినా రాళ్లే. రైలు వాగులమీదుగా పోతున్నది. వాగుల లోని యిసుక వెన్నెలలో నీళ్లులేక నాలుక చాచిన ట్లున్నది. రైలుపెట్టెలలో నీళ్లు లేవు. స్టేషను వస్తుంది గదా, అక్కడ మంచినీళ్లు దొరకుత వని ఎదురు చూచాను. ఒక స్టేషను, రెండు స్టేషనులు. ఏ స్టేషను లోనూ నీళ్లు లేవు. త్రాగేనీళ్లని డబ్బాలలో పెట్టారు; వాటిల్లో నీళ్లు లేవు. నాప్రాణం తహతహలాడి పోతోంది. అప్పటికే తొమ్మిది కావస్తోంది. ప్రతిస్టేష నులో దిగటం, ఆ పగుచుకోపోయిన వెన్నెల్లో రాతి ప్లాటుఫారములమీద నీళ్లకోసం దేవులాడటం.

ఒక స్టేషనులో నేను రైలుపెట్టెలోనుండి దిగి నీళ్లు దొరుకునేమో యని వెళ్లుతుంటే ఆడవాళ్ల పెట్టెలో ఒక స్త్రీ నన్ను పిలిచి "అయ్యా, మాపిల్లల నాలుకలు ఎండిపోతున్నవి. కొంచెం మంచినీళ్ళు తెచ్చి పెట్టారా ?" అంది. నేను కూర్చున్న పెట్టెలో దీపం గుడ్డిది. ఆ ఆడవాళ్లపెట్టెలో దీ[illegible] మంచి ప్రకాశంగా ఉంది. అయినా ఆవిడ కిటికీ[illegible] నాతో మాట్లాడటంమూలంగా [illegible] ాద పడటం లేదు. ఆవిడముఖ[illegible] గా

కన్పించటం లేదు. స్థూలంగా చూస్తే చాలా అందకత్తెవలె కన్పించింది.

"సరే, నేను మంచినీళ్లకోసమే వెళ్లుతున్నాను. దొరికితే తెస్తా"నన్నాను. "ఇదిగో, ఈచెంబు తీసుకొవెళ్లండీ" అని ఆమె మరచెంబు, మర తీసి నాచేతి కందిచ్చింది. ఆ దప్పికస్థితిలో స్త్రీపురుషవిభేదం లేదు. పరపురుషవిభేదం లేదు. ఆవిడచేయి నాకు తగిలింది. ఇంకోగంటసేపటివరకు మంచినీళ్లే దొరకకపోతే వడకు చచ్చిపోవటమే. మృత్యువునకు గంటదూరంలో ఉన్న ఆ సమయంలో ఆవిడచేయి నాకు తగిలి నేను సంతోషించటం అధర్మలక్షణమా? జంతులక్షణమా?

ఆ స్టేషనులో నీళ్లు దొరకినవి. నేను కడుపునిండ త్రాగాను. ఆ చెంబునిండ పట్టుకొన్నాను. నేను బ్రతికానన్న సంతోషంకంటె ఆవిడకి చెంబెడునీళ్లూ తీసికొవచ్చి యివ్వటానికి వీలైం దన్న సంతోష మెక్కువైంది. నేనావిడకి మహోపకారం చేస్తున్నా ననా? ఈ ఉపకారానికి ప్రత్యుపకారంగా ఆమె నాయందు స్నిగ్ధురాలౌతుం దనా? నీళ్లు తీసికొని వెళ్లి యిచ్చాను. ఆవిడ చెంబు పుచ్చుకొనటంలో ఈసారి తన చేయి నాచేతికి తాకకుండానే పుచ్చుకొన్నది. పిల్లల కిచ్చింది; తాను కొంచెం త్రాగింది. నే నాపాటున వెళ్లిపోవచ్చునా, వెళ్లిపోలేదు. "చాలునా? ఇంకొక చెంబెడు తీసికొనిరానా?" అని అడుగుతూ అక్కడే నిలుచున్నాను. ఆమె "అక్కరలేదండీ" అంది. నేను నీళ్లు తెచ్చిపెట్టా నన్న కృతజ్ఞత ఆమె మొగంలో ఉన్నది. కాని "నేను కృతజ్ఞురాలను. నమస్కారములు" మొదలైన నాగరపు మాటలు ఇంగ్లీషుభాష నేర్వనివాళ్లకు తెలియవుగనుక ఆమె నాతో ననలేదు కాని, మొగములో నా కృతజ్ఞతమాటలన్నీ మొగములోకంటె రెట్టింపు కనిపించుచున్నవి.

ఈ పిల్లలకు మంచినీళ్లిచ్చుటలో ఆమె అటునిటు మసలుటలో ఆ చక్కని వెలుగులో నామె మొగము చక్కగా నాకు కనుపించింది. మొదట ఆమెసౌందర్యమే నను [illegible] కొట్టింది. తరువాత ఆమె మొగ మెక [illegible] నుపించింది. నన్నదివర కామె చూ [illegible] ములో లేదు. నే నిదివర కా [illegible] చూచియుండాలికదా?

ఇది కాకుండా కొందరిని చూచినప్పుడు వాళ్లని మనం చూడకపోయినా చూచిన ట్లుంటుంది. అటువంటి ముఖలక్షణములు కల వ్యక్తి నింకెవరినో చూచియుంటాము. ఆ లక్షణసామ్యంచేత వాళ్లనూ చూచిన ట్లుంటుంది మీ దే ఊరు? మీ రెక్కడికి వెళ్లుతున్నారు? మొదలైన ప్రశ్నలు వేస్తే బాగుండదేమో? కాని ఆమె మొగము చూస్తే కృష్ణాగోదావరిజిల్లాల స్త్రీవలె ఉన్నదిగాని దత్తమండలపు స్త్రీవలె లేదు. అడుగుదా మనుకొని అడగకుండానే నాపెట్టెలోకి నేను వెళ్లిపోయాను. కాని ఆమె ఆ సుందరమైన ముఖం నామనస్సులో ముద్రితమయ్యే ఉన్నది.

3

తర్వాత రెండేండ్లకు ఆఊళ్లో నా కుద్యోగమైంది. అక్కడికి వెళ్లాను. అద్దెయింటికోసం తిరిగాను. చివర కొక యింట్లో ఒక భాగం కుదిరింది. కుదిరిన రోజున సాయంత్రమే మావాళ్లు వచ్చారు. అప్రక్క భాగం ఎప్పుడూ తాళంవేసే ఉన్నది నాలుగురోజులు. ఆయింటాయన వేరే కాపుర మున్నాడు. ఆ భాగంలో ఎవరుంటున్నా రని అడిగాను. ఆ ఉంటున్నాయన కలెక్టరాఫీసులో గుమాస్తా అనీ, ఆయన భార్య ప్రసవించటానికి పుట్టింటికి వెళ్లిం దనీ, ఆయన ఒక్కడే ఉంటున్నాడనీ, నాలుగురోజులు సెలవుమీద యింటికి వెళ్లాడనీ చెప్పారు. అయిదవరోజున ఆయన వచ్చాడు. ఆయన సబ్ మేజిస్ట్రేటుచేసి మళ్లీ కలెక్టరు ఆఫీసుకి ఒక పెద్దగుమాస్తాగా వచ్చాడు. ఆయన రాత్రి యెప్పుడో పదింటికి వచ్చేవాడు. ప్రొద్దున్నే తొమ్మిదింటికి వెళ్లేవాడు. నేను రోజూ ప్రొద్దున్నే లేచేటప్పటికే వెడున్న రౌతుంది. మే మిద్దరము కలుసుకొని మాట్లాడటమే పడలేదు. పైగా ఆయన కొంచెం మేజిస్ట్రేటుచేసివచ్చినవాడుగనుక కొంచెం టెక్కుగూడా కలవాడు. నాలుగైదు నెలలు ఆయింట్లో కలసి ఉన్నా ఆయనా, నేనూ కలసి మాట్లాడలేదు. ఆయ నెవ్వరో? నే నెవ్వరో? ఇట్లా ఇంకొక నెల గడిచింది.

ఒకరోజున సాయంత్రముపూట వాకిట్లో వచ్చి గుఱ్ఱపుబండి నిలిచింది. అందులోనుండి ముగ్గురు పిల్లలు, పసిపిల్లతల్లి దిగారు. నేను వాకిట్లో కూర్చొని యేదో వ్రాసుకుంటున్నాను. తల యెత్తి చూస్తే ఆవిడ కని

పించింది. చప్పున పోల్చుకోలేకపోయాను. రెండేండ్ల క్రిందట రాత్రిపూట రైలుపెట్టెలో ఉన్న వెలుగులో చూచిన మొగ మాయెను. కాని ఆ కనులు, కనుబొమ్మలు 'నేనే' అన్నవి. ఆవిడ బండి దిగుతూనే తల యెత్తకుండానే యింట్లోకి వెళ్లిపోయింది. ప్రక్కభాగంలో ఎవరో ఉన్నారు, మన కెందుకులే అనుకొన్నదో, ఎవరో ప్రక్కభాగంలోకి వచ్చారని భర్త చెప్పాడో! యెంత అనుకొన్నా ప్రక్కగా ఒక మనిషి ఉంటే తలయెత్తిచూడటం మానవసహజం. తాను మేజస్ట్రేటుభార్య; రేపు ప్రొద్దున మగడు తహశీల్దారౌతాడు. మనసులో ఆ అహంకారం ఉండియుండవచ్చు.

కాని ఆవిడ బండి దిగి యింట్లోకి వెళ్లేవరకూ నేనావిడవంకనే చూస్తున్నాను. భర్తకూడ వెంటనే ఉన్నాడు. నేను తన భార్యవంక చూస్తున్నానని ఆయనకు తెలుసు. నన్ను మర్యాద తెలియనివాడనుకోవలసిందేకాని గద్దించటానికి వీలులేదు. అభియోగం తీసుకోరావటానికీ వీలులేదు. ఆయన నడకలో, చూపులో ఒక తిరస్కృతి, నిరాదరణ కనిపించి నా పైకి పొక్కలేదు. అయినా నే నిట్లు వ్రాయుట యెందులకు? చూస్తే తప్పా? ఇది మనుష్యసహజం. ఊరికే చూచారో, దురూహతో చూచారో? ఎట్లా తెలుస్తుంది?

ఇంతకూ ఆవిడ ఆనాడు ఎండదెబ్బ తగిలినా మనిషియొక్క శరీరము, మొగము పుష్టిగా కనుపించినవి. ఇప్పుడు బక్కచిక్కియున్నది. ఆనాటి శరీర సౌష్ఠవం లేదు. బుగ్గలు లోపలికి పోయినవి. కనులు కొంచెము గుంటలుపడ్డవి. కానుపు చాలా కష్టపు కాను పైందేమో? పాప యింకా తేరుకోలే దనుకొన్నాను.

పదిరోజు లైంది. మా అమ్మ అంది—"అబ్బో! వాళ్లకు చాలా టెక్కు. పలుకరించినా మాట్లాడర్రా" అని. "పోనీలే" అన్నాను.

ఆ ఊళ్లో నూతులు పాతాళగంగలు. ఒకరోజున వాళ్ల పనిమనిషి రాలేదు. స్నానానికి, పానానికి అన్నిటికీ ఆవిడే తోడుకోవాలి. మనిషి, పాపం, నీరసస్థితిలో ఉంది. తొమ్మిదిన్నరకు అన్నం పెట్టకపోతే ఆమగడు ఆవిడమీదగూడా మేజస్ట్రేటుగిరీ చెలాయిస్తాడు. రాత్రికి పెందరాడే వంట కావాలి. భోజనం చేసి ఆఫీసుకు వెళ్లాలని చెప్పాడట. సాయంత్రం నే నైదింటికి యింటికి వస్తే నూతిలో నీళ్లు తోడుతోంది. ఒక బొక్కెన బయటకు వచ్చేటప్పటికి ఆవిడప్రాణాలు కడబట్టుతున్నవి. అక్కడ రెండు బిందెలు పెట్టింది. రెండుబిందెలనిండా నీళ్లు కావాలి, నాలుగుబొక్కెనలైతేనే గాని బిందె నిండదు. "నేను కొంచెం కాళ్లు కడుక్కుంటాను, బొక్కెన యిస్తారా?" అన్నాను. బొక్కెన వదలిపెట్టి యింట్లోకి వెళ్లింది. నేను కాళ్లు కడుక్కొని ఆ రెండు బిందెలనిండా నీళ్లు తోడి యింట్లోకి వెళ్లాను.

తర్వాత మూన్నాళ్లకు ఒకరోజున సాయంత్రం నేను ఇంట్లోకి పోతుంటే ఆవిడ యింట్లోకి యెదురుగా వస్తోంది. నామీద కనులు నిలిపి చూచింది. ఆకన్నులలోకి ఏదో గుర్తు తగిలినట్లుగా తోచింది.

ఆ నీళ్లు తోడిపెట్టటంవల్ల ప్రసన్నురా లైందో, ఆ రైలుబండిలో నీళ్లు తెచ్చిననాటి గుర్తు తగిలిందో మా అమ్మతో, మావాళ్లతో పరిచయంగా మాట్లాడటం ప్రారంభించిం దట.

చిన్నప్పుడు రాగచ్ఛాయగా పద్యం చదవటమనే గుణం నాతో పెరుగుతూ వచ్చింది. అప్పుడు కంఠమెత్తి పదిపదిహేను రాగాలు పద్యాలమీద జోడించి పాడటం, పర్వా లేదు బాగానే ఉం దని వినేవాళ్లనుకోటం జరుగుతుండేది. వారానికో, పదిరోజులకో ఒకసారి రాత్రిపూట భోజనం చేసి పడుకొని సంగీతాలు తీస్తుండటం నా కలవాటు. ఒకరోజున రాత్రి అల్లా సంగీతాలు తీశాను. మరునాడు "మీ అబ్బాయి సంగీతం పాడుతారండీ!"అని మాఅమ్మతో అన్నదట.

తరువాత వారంరోజులకు పగలు నేను భోజనం చేస్తుంటే మాఅమ్మ చెప్పింది. "ఒరేయి, ఈ అమ్మాయి యెవరో యెరుగుదువా? నీ చిన్నప్పుడు మన మాఊరు పెళ్లికి వెళ్లితే నీచేత సీమ చెరపకాయ కొరికించిందే ఆ అమ్మాయి. మొన్న [illegible] మాం[illegible]ని కూర్చోబెట్టి పుట్టుపూర్వోత్తరా[illegible] [illegible] అమ్మాయి తమ్ముడు ఇప్పుడు మన [illegible]న్నా

డట. మనయింటిప్రక్కనే రెండిండ్లఅవతల ఉన్నదే రామారావుగారి యిల్లు - ఆ యింట్లో అద్దెకున్నారట. వాళ్లఅమ్మ నాకు మల్లేనే చాలా ముసలిదైన దట. నిన్నెక్కడ చూచామా అని ఆ అమ్మాయి అనుకొన్నది. నీవు సంగీతం పాడినతర్వాత ఆ అమ్మాయికి సరిగా తెలిసిందట. ఆ చిన్నప్పుడు నీవు పాడిన పద్యమే సరిగ్గా అల్లాగే పాడావట. అప్పుడు చప్పున ఆ అమ్మాయికి జ్ఞాపకం వచ్చిందట." అని చెప్పింది.

అదివరకే అనుకొంటున్నారు. వాళ్లాయనకు తహశీల్దారైంది. మాఅమ్మ యీమాట చెప్పిన మరునాడే వాళ్లు ఇల్లు ఖాళీచేసి వెళ్లిపోయినారు. ఆరోజున నేను ఊళ్లో లేను.

౪

తర్వాత మూడేండ్లకు నేనా వూళ్లో ఉద్యోగం మానేసి మాఊళ్లోనే చేరాను. ఆవిడతమ్ముడు, అతని సంసారం ఆరామారావుగారింట్లోనే అద్దెకుంటున్నారు. వాళ్ల కబుర్లు రోజూ చెప్పకొంటూనే ఉంటాం. తెలిసిందేమిటంటే, ఆ అమ్మాయి మళ్లీ కడుపుతో ఉందనీ, తమ్ముడు అక్కగారిని పురిటికి తీసికొనివస్తాడనీ, అయిదవ నెల పడలేదు - ఏడవ నెల పడలేదు - తొమ్మిదవ నెల వచ్చింది - తల్లిపోరు పడలేక తీసుకొచ్చాడనీ, ఆ అమ్మాయి ప్రసవించేరోజు లనీ.


మూడవరోజు రాత్రి ఆ అమ్మాయికి నొప్పులు వచ్చినవనీ, డాక్టరును తీసికోవచ్చారనీ, ఆరోజు రాత్రికి యెల్లాగో అల్లాగ గడిచిందనీ.

తర్వాత రెండురోజులు ఆవిడపని కిందెట్టుమీదెట్టుగా ఉన్నది. ప్రసవసంబంధమైన వ్యాధి కాదు. వేరే వ్యాధి యేదో వచ్చింది. చుట్టుపట్ల యిళ్లవాళ్లందరూ చూడటానికి వెళ్లారు. నేనూ వెళ్లాను. వెళ్లిన నిముషంలోనే ఆ అమ్మాయికి ప్రాణనిష్క్రమణవేళ అయింది. క్రిందకు దింపటానికి యెవ్వరూ లేరు. భర్తకు టెలిగ్రామిచ్చారు. రాలేదు. నేనూ, వాళ్ల తమ్ముడూ పట్టుకొని క్రిందకు దింపాం.

మరునాడు మోసేందుకెవ్వరూ రాలేదు. రెండు ప్రాణాలు. అందరకూ అశుభమే. నేనుకూడా వాహకులలో నొకడనైనాను. ప్రొద్దుగ్రుంకిన తర్వాత నక్షత్రదర్శనం చేసి భోజనం చేశాను.

౫

ఆరాత్రి ఒక రాత్రివేళ కల వచ్చింది. ఆ అమ్మాయి పదేండ్ల పిల్ల. నేను పదహారేండ్ల కుఱ్ఱవాడిని. వాళ్ల యింట్లో నేను పద్యాలు చదివాను. ఆ అమ్మాయి సీమమెరపకాయ తీసికొనివచ్చి తినమన్నది, తిన్నాను. నోరు మండింది. ఏడుస్తూ నిద్రలేచాను. నిద్రలో గుఱ్ఱుకొడుతూ నోరు తెరిచి నిద్రపోయినానేమో? అగ్నిమండలపు పురుగు నాలుకచివర వ్రాలింది. భగ్గున మండింది. నిద్ర మెలకువ రావటంతోటే తెలిసిన దిది. అది నాలుక చివరే కాకుండా పెదవిమీదకూడా పుండైంది. ఆ పుండు సరిగ్గా పది పన్నెండురోజులవరకూ మానలేదు. అన్నం తినసీయలేదు.





తమాలవృక్షచ్ఛాయలో రాధ

చిత్రకారుడు : శ్రీ పిలకా నరసింహమూర్తి.

గార్లపాటి లక్ష్మయ్యగారి పదాలు

శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్య

స్వచ్ఛందగతితో జాలువాఱుచున్న పదకవితాస్రోతస్విని శివకవులు తమ కృతిక్షేత్రముల బాఱించుకొని భక్తిసస్యముల నిండార బండించినారు. పదకవిత శృంగారరసవాహిని యగుట మాత్రమే కాదు. వేదాంతామృతసింధువు నైనది. వేదాంతప్రచారమునకు, భక్తి ప్రచురణమునకు పదకవితావాహిక చాలగా సహకరింపగల దని తొలుత గుఱుతించినవారు శివకవులు. అందువలననే శివకవుల కవిత చాలవఱకు పదకవితలోనే, పదకవితాప్రభేదములలోనే పరగినది; ప్రచురమైనది. వస్తువు, కవిత, భాష, ఛందము— ఇన్నిటను వారు వేఱుతెఱగువా రయిరి. ఈ వేఱుపాటు వారిని, వారి కృతులను జనసామాన్యము చేరువకు గొనిపోయినవి. ఆ పదములు, అందలి వస్తువు, గతి, భాష అన్నియు వారి చిత్తముల హత్తుకొనిపోయినవి. వారి జీవితమార్గములనే మార్చి ముక్తిత్రోవ పట్టించినవి. ఇంతకన్న గవులు తమ కృతులవలన కోరదగిన యుత్తమఫల మేమున్నది?

పాలకురికి సోమనాథకవీశ్వరునికి బూర్వమునుండియే యీ పదకవిత ప్రచారములో నున్నట్లు తెలియవచ్చుచున్నది. పండితారాధ్యచరిత్రములో నాయాయి పదరచన లెల్ల పేర్కొనబడినవి. చూడుడు:

> "పదములు దుమ్మెదపదముల్ ప్రభాత
> పదములు పర్వతపదము లానంద
> పదములు శంకరపదముల్ నివాళి
> పదములు వాలేసుపదములు గొబ్బి
> పదములు వెన్నెలపదములు సెజ్జ
> ర్ణం నుతిగణవర్ణన పదము
> లర్ణవఘోషణ ఘూర్ణిల్లుచుండ
> బాడుచు నాడుచు బరమహర్షమున."
>
> (పండితారాధ్య చరిత్రము)

నాడు బహుళప్రచారమున నుండిన యీ పదరచన లెల్ల గాలగర్భమున గలసి యుండబోలును. నేడవి దుర్లభములుగా నున్నవి. పై ద్విపదలు నాటి పదకవితాప్రాచుర్యమును వెల్లడిచేయునవై యున్నవి.

శ్రీ ... నీ పదకవితకు బహుళప్రచారము

కలదు. ...తడు చెప్పిన యీ పద్యము జూడుడు:

> "ముదిపిట్టలు విధవ లంజెలు
> పదకవితలు మాఱు బాస బాపనవారల్
> చదువని పండితవర్యులు
> కదనాస్థిరవీరవరులు కడిదిపురమునన్."

ఇందు పేర్కొనబడిన 'పదకవితలు' శృంగారరసపరములు.

భక్తిప్రతిపాదకములై, శైవమతదీక్షాశిక్షాప్రవణములైన 'ఏగంటివారి పదములు' శివదీక్షాపరులకు సుపరిచితములు. ఏగంటి నంజేశుడను శివయోగి పేర దదంకితములుగా నీ పదములు కలవు. ఇతడు 'ఏగల్లు' పురవరాధీశ్వరు డట! ఈ పదము చూడుడు:

> "చలమునను సంసారసాగరంబున మునిగి
> బలునైన లంపటముపాలైతిని
> పలుమాఱు ఏగంటి పట్టణేశ్వర, నన్ను
> ఎలమితోడుత జన్మ మెత్తజేయకుమీ!"

ఈ పదములను రచియించిన కవీశ్వరున కితడు ఆచార్యుడు. తన యాచార్యునకు, దనకు గల గురుశిష్యసంబంధమును గవియే యిట్లు చెప్పినాడు:

> "అంజనేటికి శివా యని శంభు నేగంటి
> నంజయ్యదేవుకృప నాకు గలుగగనూ — అంజ॥
>
> సవిశేష త్రివిధప్రసాదమార్గమె చూపి
> చెవిలోన మంత్రరహస్యము చెప్పినాడూ
> భవరోగములు మాన్ప బాలుపడి నమ్మించి
> తవిలి నా తలను హస్తము వెట్టినాడూ. — అంజ॥
>
> చ(చె?) రలింగమై వెలుగు శివయోగి యేగంటి
> గురుమూర్తి నాదు దుర్గుణములు వాపినాడూ
> స్థిరముగా నంజయ్యదేవుకృప నామీద
> గరుణ జీవన్ముక్తి గావించినాడూ" — అంజ॥

ఏగంటి నంజయ్య శివయోగిమాత్రమే కాక సుకవికూడ నట! కాని యతని కవిత—పదకవిత కాబోలును—మన కెఱుగరాదు. ఇది చూడుడు:

> "నిజము శాంతము యోగ నిల్కడ స్ఫూర్తి
> కుజనజనసంఘంబు కూడు డపకీర్తి

సుజను డేకంటి గురుసుకవియె మూర్తి
భజభజ యనుట సద్భక్తులకు గీర్తి."

ఈ పదములలో చంద్రగిరి, చంద్రగుండము నని కొన్ని యెడల పేర్కొనబడినది. ఈ పదముల రచయిత యా చోటున నుండి శివజ్ఞానము పడసె నట! ఏగంటి నంజయగురువర్యుని నివాసమో, కాక యతడు జ్ఞానసిద్ధి నందిన స్థలమో యది యయియుండును. ఈ పదము జూడుడు:

"సూర్యచంద్రవహ్నినడుమ శౌర్య మాసె చిలుకగంటి
సూర్యదీప్తి గాయుచుండగా." పల్లవి॥
యేగంటిలింగ—చూడ జూ డాశ్చర్య మాయెరా యేగంటి॥
గండికోటనుండి చూడ దండి ఉదయగిరి గంటి
దండి ఉదయగిరిమీదను ఏగంటిలింగ
ఉండ గంటి 'చంద్రగిరి'ని 1
పాము పేరు చెప్ప విషము ఆడకాడ కెక్కగదరా
చీమ యెనుపోతు కదుపును ఏగంటిలింగా
ధీమసాన మ్రింగె గదరా. 3

* * * *

బలిమితోడుత చంద్రగుండముప్రాంతమున నొక దొడ్డిగుండెడు
తెలిసి నాదనుచేత నక్కడి ధేనువుల బిదికి
తెలిసి యనుతాపమున గాంచిన క్షీరముల గురువాక్యతక్రము
కలయబోసుక తోడుపెట్టిన ఘుట్టి పేరు గిదిగో."

* * * *

"పరగ షడ్దళకమలభావంబు కీ లెఱిగి
అరసి బింబోద్భవం బమరజేసి
శిరమునను వెలిగెడి చంద్రమండలసోన
కర మర్థి నర్పించు ఘనులకే గాక."

* * * *

ఏగంటినంజయగుర్వంకితముగా నున్న పదము లివి సుమారు నూటికి పైపడి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున గలవు. అందు గొన్నిమాత్రమే ముద్రితము లయినవి. అవియు సరిగా, సమగ్రము లుగా ముద్రితములు కాలేదు.

గార్లపాటి లక్ష్మయ్య యను శివకవి యీ పదములకు గర్త. ఈ పదముల వ్రాతప్రతులయందు 'లక్ష్మయ్యగారి రచనాలు' అని కలదు. 'ఏగంటివారి మంగళారతి' యను ప్రతిలో మంగళహారతిపద ములో గవి తన పేరు చెప్పుకొన్నాడు.

"స్రష్టంబు విశ్వతత్త్వచతురుతముగ ననుచు
నిష్టించి పలుకగా నేర్పు మీఱ
అష్టవిధార్చనల హరినేత్ర మర్పించి
యిష్టార్థఫల మిచ్చె నీశానుకూ
జయమంగళం నిత్యశుభమంగళం
అరు దొందు వృషభవాహనుడు ఏగంటీశు
డరయ లక్ష్మాభక్తవరగు డగుచు
పరికింప నేలిన ప్రమథగణములకు
సరస సాయుజ్యశివసమూహమునకు
జయమంగళం నిత్య శుభమంగళం."

* * * *

తన పదములలోనే మఱియొకచోట నితడు దన పేరు చెప్పు కొన్నాడు.

"చూడంగ జూడంగ సూక్ష్మరూపంబైన
జోడుగా దనయందు జ్యోతి వెలుగు
కూడి లక్ష్మణ! యోగి కృప యెఱిగి యున్న పుకు
వీడ నొడిన మనసు కేమి భయమూ."

ఈ పదముల రచియించిన లక్ష్మణకవీశ్వరుని యింటిపేరు గార్లపాటి వారు. ఆయా విషయము పాలిసెట్టి లింగకవి రచించిన నవచోళచరిత్రమునుండి తెలియవచ్చుచున్నది. తత్కవీశ్వరు డీ లక్ష్మణుని స్తుతించినాడు. చూడుడు:

"వీరభద్రేశ్వరు విజయసాహసము
వీర రసంబున విరచించి తాను
దాతయై కవులకు ధాత్రిలో నుతవి
ధాతయై మతి నెఱజాణ యై మిగుల.
పాటలు సద్భక్తిపరులు నుతింప
పాటి కెక్కిన గార్లపాటి లక్ష్మణుని
వెలయగా వినుతించి విజ్ఞానమున నను
గలుగు నాదిమ శివకవుల భజించి."

లక్ష్మయ్య రచితముగానే తెలియవచ్చుచున్న 'శివజీవైక్య విధానము' అను గ్రంథమున 'ఇతి శ్రీ గార్లపాటి లక్ష్మార్యకృతౌ' అని కలదు. ఇందుచే నీ పదముల రచియించిన లక్ష్మణ కవీశ్వరుని యింటిపేరు గార్లపాటివా రని తేలినది.

ఈ కవీశ్వరుని కాలము తెలిసికొనుటకు గ్రంథస్థాధారములు లభించుట లేదు. ఇతని పదములలో పిడుపర్తిగురువర్యుని ప్రశంస యుండుటబట్టి యా పిడుపర్తిగురువర్యుడు ప్రసిద్ధుడగు పిడుపర్తి బసవయ్యయే యయియుండు నని, యందుచే నితనికాలము ౧౬౩౦ ప్రాంతము కావచ్చు నని శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు వ్రాసిరి (చూడుడు: భారతి రజతోత్సవసంచిక). కాని ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున 'పిడుపర్తి వారి వచనములు' అను పేర కొన్ని పదములు కలవు. అవి పిడుపర్తి మల్లికార్జునగుర్వంకితములు. ఏగంటి వారి పదములలో గానవచ్చు పిడుపర్తి గురుప్రశంసాపదములు పై పిడుపర్తివారి వచనములలో [illegible] నవి లేఖకుని యజ్ఞానముచే ఏగంటివారి [illegible] బడి యుండ

వచ్చునని యూహించుచున్నాను. ఏగంటివారి పదముల రచయిత పోలిసెట్టి లింగనకవి పూర్వుడో, సమకాలికుడో అని మాత్రము చెప్ప దగును. లింగనకవికాలము నిశ్చయముగా దెలియదు. అందుచే నీ కవికాలమును ఇదమిత్థ మని తెలియరాకున్నది.

ఈ కవీశ్వరుని పదరచనము సూటిగా, సుకరముగా నుండును. వేదాంతబోధ జనరంజకముగా జేయుట సామాన్యులకు జేతకాని పని. వేదాంతపరిభాషాపదములతో రచనము క్లిష్టతరము గాకుండ దాను ప్రతిపాదింపదలచిన విషయమును ఉపమానపూర్వకముగా, నవియు జనసామాన్యమున కందుబాటులో నున్నవిగా నితడు కూర్చును.

ఈ కవి ప్రతిపాద్యవిషయము నెంత సులభముగా, సూటిగా మనసు కెక్క రచించునో చూడుడు :

"ఓపితే పుణ్యము సేయు ఓపకుంటె యూరకుండు
పాపము సేవకు మంతె పదివేలు జీవుడా ॥ఓపితే॥

ఒరులతో చాడిచెప్పి యుదుగర లందుకంటె
గరిమతో గోచైన గట్టేది మేలు
వరుసతో కల్లలాడి వాచాలు డగుకంటె
అరయంగ మూగవా డయ్యేది మేలు. ॥ఓపితే॥

పరులచే నప్పు చేసి పప్పుగూడు దినుకంటె
దొరకు నంబలి యొక్క దోసెడే చాలు
పరదైవముల గొలిచి పడయు సిద్ధులకంటె
ఒరిమెతో నేగంటియొద్ద నుంటే చాలు" ॥ఓపితే॥

పాలకుఱికి సోమనాథకవీశ్వరుడు పేర్కొనిన తుమ్మెద పదములవంటి రచన మిది మధురమై హృదయంగమముగ నున్నది—చూడుడు :

"శ్రీకంఠుడను పువ్వు తుమ్మెదా మూడు
లోకము లాయెను తుమ్మెదా
సాకారమై యుండు తుమ్మెదా పర
మేకాంతమున జూడు తుమ్మెదా
శివ శివ యనవే తుమ్మెదా
శివు డనగ విన మేలు తుమ్మెదా
శివుని భక్తులాకు తుమ్మెదా
శివశేర ణన మేలె తుమ్మెదా. ॥శివశివ॥

ముట్టిముట్టని పూవు తుమ్మెదా
ముట్టింది జగమెల్ల తుమ్మెదా
ముట్టి చూడగావె తుమ్మెదా అది
ముట్టి [illegible] మ్మెదా. ॥శివశివ॥
యవ [illegible] బహు

కొవ్వి నీ వెఱుగవె తుమ్మెదా నీకు
నెవ్వి నేరము లేదు తుమ్మెదా. ॥శివశివ॥

ఆఱు రేకుల పూవు తుమ్మెదా అది
మీఱిన వాసనె తుమ్మెదా
వేఱుసేయక నీవు తుమ్మెదా శివు
జేరి భజించవె తుమ్మెదా. ॥శివశివ॥

యీళపింగళాలు తుమ్మెదా సుషుమ్న
నాళిమధ్యమున తుమ్మెదా
మేలి మెఱిగె నీవు తుమ్మెదా శివ
కేళి జరించవె తుమ్మెదా. ॥శివశివ॥

ఏడుగురు రాజులు తుమ్మెదా నీకు
చూడ బంట్లు జోడు తుమ్మెదా
చూడు పాడు జంపె తుమ్మెదా భక్తి
రూఢి కెక్కుమంటి తుమ్మెదా. ॥శివశివ॥

ఆశ పాపజాతి తుమ్మెదా వట్టి
ఆశ గోసివేసి తుమ్మెదా
మోసపోకు మంటి తుమ్మెదా భక్తి
రాశి కెక్కు మంటి తుమ్మెదా. ॥శివశివ॥

అష్టదళజలజమున తుమ్మెదా నీవు
ఇష్టమున దిరుగవె తుమ్మెదా
కష్టము లెరుగవె తుమ్మెదా నీవు
స్రష్టవై యుండవె తుమ్మెదా. ॥శివశివ॥

తొమ్మిది వాకిళ్లు తుమ్మెదా నీవు
నమ్మి చరించవె తుమ్మెదా
ముమ్మూర్తుల కోణాల తుమ్మెదా నీవు
నెమ్మది నుండవె తుమ్మెదా. ॥శివశివ॥

పదిపాదే నింట తుమ్మెదా వెండి
పదినొండు తావుల తుమ్మెదా
మెదలక నిల్చిన తుమ్మెదా నిన్ను
కదలించ గలరటె తుమ్మెదా ॥శివశివ॥

ఎనసి తోట పువ్వు తుమ్మెదా నీ
వానక మానలేవె తుమ్మెదా నిన్ను
వానిచే జిక్కిన తుమ్మెదా తోట
వానిచే బడుదువె తుమ్మెదా ॥శివశివ॥

నింగి నేలవేయు తుమ్మెదా
గంగ గవురు లేని (నాడు) తుమ్మెదా
పొంగుచును నెరబోడు తుమ్మెదా వేయి
భంగుల నటియించు తుమ్మెదా ॥శివశివ॥

వేయుఱేకుల పువ్వు తుమ్మెదా అది
వెలుగును జగమెల్ల తుమ్మెదా
సద్గురు నడుగవె తుమ్మెదా పువ్వు
సద్యచూపు నీకు తుమ్మెదా ॥శివశివ॥

గురునకు హరునకు తుమ్మెదా. అం
తరువు ఏమి లేదు తుమ్మెదా
గురుపాదపద్మాలు తుమ్మెదా నిన్ను
దరిసించు మంటిని తుమ్మెదా ॥శివశివ॥

గురుడు నీ శిరమున తుమ్మెదా మా
గురుడు నీ శిరసున తుమ్మెదా
కరపద్మములు మోపి తుమ్మెదా
అరయ నేగంటీశు డుండునె తుమ్మెదా. ॥శివశివ॥"

శివకవుల పదము లిట్టివి తుమ్మెదసంబోధనముతో నుండుట వింతగానే యున్నది. ఇందు 'తుమ్మెద' యాత్మార్థమున నాత్మసంబోధనముగా వెలయుచున్నది. శివకవుల కృతులలోని యాశ్వాసాంతగద్యలలో 'శ్రీపాద పంకజభ్రమరాయమాణ' యని గ్రంథకర్తపరముగా బ్రయోగింపబడు విశేషణమునకును, వారి పదరచనములలో జూపట్టు నీ తుమ్మెదపదములకును నేదో సన్నిహితసంబంధ ముండునట్లు గోచరించుచున్నది. తమ్ము శివపాదపంకజములలో భ్రమరములుగా దలపోసికొనుట శివకవులకు కడు నిష్టము. శివకవుల యాశ్వాసాంత గద్యలం దెల్ల 'శ్రీపాదపంకజభ్రమరాయమాణ' యనియో, లేక తత్పర్యాయసమాసపదమో యుండును. వారి గద్యలు నేటికిని వారికి, వారి మతమునకు, వారి కవితకు తుమ్మెదపదములతో గల సంబంధమును వ్యక్తము చేయుచున్నవి.

తుమ్మెదసంబోధనముల తోడివే కాక చిలుకసంబుద్ధితోడను పదములు కలవు. ఇచ్చటను 'చిలుక' యనగా భౌతికశరీర మనెడి పంజరమున నున్న యాత్మపదార్థము. 'గూటిలో చిల కేదిరా, గూడు చిన్నబోయెరా' యన్నరీతి పదము లీ తెగకు జెందినవే. ఏగంటివారి పదములలోని చిలుకపద మిది చూడుడు :

"చింత లన్నియు మాని యా శివ
చింతమీద నుండు చిలుకా
పంతగాళ్లను గూడి ప్రతియాసలకు బోయి
పట్టువీడి రాకుమీ చిలుకా
మంతనంబున నుండి మతిచెడి యిల బుద్ధి
మరులుకొని రాకుమీ చిలుకా
వింతచదువులు చదివి విడువ కామీద
వేదాంతములు పలుకుమీ చిలుకా ॥పల్లవి॥

చెలగి చెప్పెద బుద్ధి చేకొని విని నీదు
చలన ముడిగింపవె చిలుకా
కులముతో వైరంబు కొఱగాదు మిక్కిలి
కూడు వెళ్లక యుండు చిలుకా
మెట్టు మెట్టున నుండి మీదులకు మీదైన
మీది కొమ్మ నుండు చిలుకా
పట్ట బసలేని యాపదలకై కెమ్మోవి
పండ్లకే రాకుమీ చిలుకా
పట్ట ముట్టగ రాని బట్టబైటను తేనె
పండు ఉన్నది చూడు చిలుకా
గుట్టుతో నామీద కుదురుకొని యీ దిగువ
కొమ్మలకు రాకుమీ చిలుకా
గురువైన యేగంటి గురుపాదములు చేరి
గుఱి గడచి యామీద చిలుకా
సిరులు మా యని తెలిసి జీవగుణ మని యెఱిగి
చిగురుమేతల బోకుమీ చిలుకా
పరికించి పంచశరపాటులను బోక యా
గుఱితోడ నేప్రొద్దు చిలుకా
భరితమై వెన్నెల బైటిపంజరములో
ప్రాణప్రదమై యుండు చిలుకా."

*   *   *   *

ఇందలి పదములు కొన్ని పైకి సులభముగా, సువ్యక్తముగా దెలియవచ్చుచున్నను నిగూఢార్థబోధకములై యుండును. ఆయాయి వేదాంతార్థములు, నిగూఢార్థములు జనసామాన్యమునకును నందుబాటులో నుండుటకై యీ పదములపై నొక భాష్యముకూడ వెలసినది. 'ఏగంటిభాష్యము' అను పేర ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున నొక ప్రతి కలదు. అందు ఏగంటివారి పదములలో నొక్కదానికిమాత్రము భాష్యము విరచింపబడినది. నిగూఢార్థబోధకముగా నున్న యీ క్రింది పదమును చూడుడు. పైకి ఇది సర్వసామాన్యముగా సుపరిచితపదములతో గూడినది. భావముమాత్రము ఉన్నరీతినిబట్టి యర్థము చేసికొన్నయెడల సుసంబద్ధముగా దోపదు.

"కొంతాల పాలెములోన
చింతామాను పుట్టెగదరా
చింత అనలుకొనలు సాగగా యేగంటిలింగా
చింతపూసి పండు పండెరా.

ఆకసాన కోడి కూసె
చీకటింట బ్రొద్దు పొడిచె
మూకచిత్తమధ్యమునను యేగంటిలింగా
యేకమై వెన్నెల గాసెరా
కానరాని యడవిలోన
వానలేని మడుగు నిండె
వావలేని మడుగుమీదనూ యేగంటి
మానరాని యగ్ని పొడమెరా

ఆకులేని యడవిలోన
తోకలేని మృగము పుట్టె
తోకలేని మృగముకడుపునా యేగంటిలింగా,
యీకెలేని పక్షి బుట్టెరా"

*　　*　　*　　*

అలభ్యము, అచింత్యము నయిన బ్రహ్మపదార్థమును నిత్యా వశ్యకమయిన, సర్వత్ర సాధారణమయిన వస్తువుగా సులభముగా దదర్థులకు గవి యందజేయుచున్నాడు—చిత్తగింపుడు:

"పొందుగా తను వసెడి యడవిని
పొగడ త్రికూటంపుగిరి గల
దందు యిరువై యేను ఆవు లవియు మేయగనూ
ముందు గాంచిన పసుపరికి దా మొదలయిన పరమాత్మనాథుని
మందలోపల నుంచి తెచ్చిన ఘట్టి పెరు గిదిగో ॥పల్లవి॥

పెరుగు గొనరే అమ్మలారా, పెరుగు కొనరే వాడవారా
మెఱసి శివయోగీసులు గోరెడి మిసిమి గల పెరుగూ ॥పె॥

బలిమితోడుత చంద్రగుండముప్రాంతమున నొక దొడ్డినుండెడు
తెలిసి నాదముచేత నక్కడి ధేనువుల బిదికి
తెలిసి యనుతాపమున గాంచిన క్షీరముల గురువాక్యతక్రము

కలయబోసుక తోడుపెట్టిన ఘట్టి పెరు గిదిగో
కోరికలు విడనాడి యీ దధి గుఱుతుగా గొని యనుభవించిన
శూరునకు సంసారరోగము సులభమున బాయుఁ
ధీరుడగు శ్రీశైలనాథుని దివ్యతేజమునందు గలసిన
జేరి యైక్యపదంబు నొందెదు సిద్ధ మటుగాన."

కవి వాడవాడకు, ఇంటింటికి బోయి అమ్మలక్కల బిలిచి పిలిచి పెరు గమ్ముచున్నాడు. ఆ పెరుగు గురువాక్యతక్రము కలయ బోసుక తోడుపెట్టినది. ఈ దధిని గొనుటకు గోరికలు విడనాడ వలయును. దీని గొన్నవారు శూరులు! వారికి సంసారరోగము సులభముగా బాయును. ఇట్టి 'మహిమ' గల పెరుగును గవి మనకు సులభముగా నందజేయుచున్నాడు. ఈ పెరుగును గొనవలయు నని, యనుభవింపవలయు నని యెవరికి గోరిక పుట్టదు?

ఈ పదము 'రామజోగిమందు గొనరే' యన్న రామదాసు కీర్తనమును జ్ఞప్తి కెలయించుచున్నది.

కవి పాడిన 'శివలాలి' యిది వేదాంతవిద్యాపరముగా, విజ్ఞానబోధకముగా నున్నది, చూడుడు:

" లా లనుచు ఊచేరు లలన లందఱునూ
ఫాలలోచన నిన్ను బాన్పుపై నునిచి ॥లాలి॥

శ్రీగురుని [illegible] తు.
నాగ [illegible] తు

ఆగణాధిపు పాద మమర బూజింతు
బాగుగా ప్రమథగణభావ మర్పింతు ॥లాలి॥

కరణములు నాల్గు వరకంబములు కాగ
పరగ దశవాయువులు పగ్గములు కాగ
ఉరులింగమూర్తి తా నుయ్యాల లూగ. ॥లాలి॥

ప్రణవపంచాక్షరి పాన్పు తా గాగ
భరిత చిత్ప్రణవమె బాలీసు కాగ
చరలింగచిత్కళలు దీపములు కాగ
పరమసద్గురు వందు పవళించుకోగ ॥లాలి॥

వరవీరశైవమే వనిత తా గాగ
వరభక్తిచెల్వమే వసుధ తా గాగ
పరమ సుజ్ఞానమే పాలిండ్లు కాగ
ఘనలింగరతి మనోకళలక్రియ కాగ ॥లాలి॥

లాలి చిద్రూపాంగ లాలయ్య లాలి
లాలి సజ్జనహృదయ లాలయ్య లాలి
శ్రీ పిడుపర్తీశ లాలయ్య లాలి
శ్రీ సర్వేశ్వరా లాలి లాలి. ॥లాలి॥"

*　　*　　*　　*

పరంజ్యోతి స్వరూపుడయిన పరబ్రహ్మమును గవి యందఱచే దర్శింపజేయుచున్నాడు. అదిగో, అల్లదిగో చూడు డని యా పరంజ్యోతి దర్శనమును బలుకులలో జేయించుచున్నాడు. రచన మిది యెదుట నిజముగా బరంజ్యోతి దర్శనమునే చేయింప గలదియై యున్నది!

"తళుకు తళుక్కన తారకమునగతి
తొలకరి మెఱపుల పొలుపునను
కళలరీతిని కనకపు భాతిని
వెలిగెడు దీపమువిధము నున్నదీ ॥పల్లవి॥

అదిగో తారకమూ
అదిగో తారక మంతరిక్షమున ॥అదిగో॥

అత్యద్భుతమై యమృతాంకురమై
అత్యతిష్ఠ దశాంగుళమై
ప్రత్యక్షంబై పరిపరివిధముల
నిత్యశుభంబై నీజగతి నున్నది ॥అదిగో॥

రవిచంద్రానల రంగస్థలమున
రవిశతకోటి విరాజితమై
కవగూడుక యేగంటి మృడుం డను
భవతారకమై ప్రభతో నున్నది ॥అదిగో॥

*　　*　　*　　*

కవి యీ మేలుకొలుపుపదముతో భక్తుల, పాఠకుల హృదయముల జ్ఞానసూర్యోదయము గలుగజేసి సర్వజన హృదయాంతర్యామిని సర్వేశ్వరుని శంకరుని మేలుకొలుపుచున్నాడు.

"శివశివా మేలుకొనవే
మేలుకొనవే పవనపతినై మించి రేచకపూరకకుంభక
నాళవీథుల నాద గానము లంటి సేయగనూ ॥శివశివా॥

అరయ నజ్ఞానంబు తిమిరం బరయ నరులకు జారచోరుల
సారిది యవగుణతారకావళి సొంపు లెడలెన్
దురితతుహినము విరిసె సగుణస్తోత్ర పక్షులు కలయబలికెను
విరివి హృదయాకాశవీథుల విశద మాయెన్ ॥శివశివా॥

ఎఱుక నొగలును మఱియు గాడి వివేకచక్రము బుద్ధియిరుసును
నిరవుగా గూర్చున్న మనరథ మింద్రియాశ్వములూ
విరతి వాగెయు ధృతి ననూరుడు విజ్ఞానసూర్యుడెక్కె లోకము
పరగ సుషుమ్నాచలమున నుదయ మాయెన్. ॥శివశివా॥

భ్రమను కలువలు ముకుళమాయెను
పరగ గుండలి నాట్య మాడెను
నమర మూలాధారకమలము లారు వికసించెన్
ధమితచిత్కిరణేక్షణంబున
తత్వభూముల దళుకు లొదవెను
క్రమమునను నేగంటిలింగము కానబడియెన్. ॥శివశివా॥"

ఈ మేలుకొలుపులో నెందఱవో నిద్రితహృదయములు జాగృతి చెంది భగవదున్ముఖము లయినవి. భక్తిప్రవణము లయినవి. ఎండిన నేల లెన్నియో నిండార బండినవి. ఈ పంటలో పవరచయితలతోబాటు ప్రజలును భాగస్వాములు!



సిమెంటు దిమ్మెలపైన, చేతితోతీర్చిన అర్ధశిల్పచిత్రాలు

[చిత్రకారుడు : శ్రీ పిలకా నరసింహమూర్తి]




1. గుహునితో శ్రీరామచంద్రుడు



2. భావనాయత్తుడైయున్న బుద్ధుడు

Aluminium Articles Attractive Colours

MADE TO GIVE LONGER SERVICE BESIDES PLEASING THE EYE.



PURE ALUMINIUM ✠ THE CROWN ✠

THE SEAL OF GUARANTEE FOR PURE ALUMINIUM

WE SUPPLY EVERYTHING IN Aluminium

- Gandhi Bust ... ...
- Powder Box ... ...
- Soap Box ... ...
- Shoe Horn ... ...
- Cigarette Box ... ...
- Ash Tray ... ...
- Cigarette Case ... ...
- Blotter ... ...
- Jewellery Box ... ...
- Flower Vase ... ...
- Doctor's Box ... ...
- Tumbler ... ...
- Tray ... ...
- Gramophone Record Box
- Eating Tray ... ...
- Suit Cases ... ...
- Etc., Etc., ...

JEEWANLAL (1929), LTD.,

Manufacturers of Aluminiumwares of all description.

Managing Director:

Rai Bahadur HIMCHAND K. SHAH.

CALCUTTA - BOMBAY - MADRAS - RAJAHMUNDRY - DELHI - RANGOON - ADEN.

EASTERNS



మీరు అల్లాఉద్దీనును


అతని లాంతరును

అడిగేటంతగాఎరుగుదురా?



బహుశ మీరు ఎరుగకపోవచ్చును.

అందుచేతనే స్వస్తిక్ పర్ ఫ్యూమ్డ్ కాస్టరాయిలును వాడమని మేముసిఫార్సుచేస్తున్నాము. ఇది మీకు వున్న వెండ్రుకలను రాలిపోనీయక ఆరోగ్యముగా నుంచి, చక్కని క్రొత్తవెండ్రుకలనుగూడా ఇచ్చుటకు సహాయపడును. మరియు దానికి ఆకర్షణీయమైన సువాసనగూడాగలదు,



స్వస్తిక్‌వారి



పర్‌ఫ్యూమ్డ్ కాస్టరాయిల్

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్,

బొంబాయి.

SHILPI SOM 33. Telugu

నేల్సుడిపోలు:—మదరాసు; 14, స్ట్రింగర్సు వీధి, బ్రాడ్వే. బెంగుళూరు సిటీ; ఆర్కాట్ శ్రీనివాసాచారి రోడ్డు. దేవాంగిరి; మండిపేట. ట్యూటికొరన్: నెం 15, విక్టోరియా స్ట్రీట్. విశాఖపట్టణం; 18/1 శివాలయం వార్డు, మెయిన్‌రోడ్డు. హైదరాబాద్ (దక్కన్); బి 2, బ్లాక్ 4, షారహౌస్ బజార్. మెంగుళూరు; 20/165, నిరేష్వాలయ్యారోడ్డు. కొచ్చిన్; కల్వెట్టిరోడ్డు.

పింగళిసూరన-శృంగారము

శ్రీ పింగళి లక్ష్మీకాంతము

ఆంధ్రకవులలో నిరుపమానప్రతిభాసాకల్యము గల తిక్కన సోమయాజికి నూతనయుగనిర్మాణదక్షతలో శ్రీనాథుడును, ధర్మగురుత్వమున బోతనయు, శిల్పాచార్యకత్వములో సూరనయు ద్వితీయులు. మన సారస్వతమునకు ఆయన పరబ్రహ్మస్వరూపుడు. ఈ ముప్వురును త్రిమూర్తులు. భారత మనువాదమగుటయు, కళాపూర్ణోదయము స్వతంత్రసృష్టియగుటయు గారణముగా కల్పనాశిల్పములో సూరన తిక్కనకు తుల్యుడై ప్రథమస్థానమునుగూడ వశముచేసికొనగల సమర్థుడయ్యెను.

ఉపలభ్యమానములయిన సూరనరచనలలో రాఘవపాండవీయము మొదటిది. మన భాషలో నంతకు బూర్వ మచ్చటచ్చట సకృత్తుగా పొడసూపుచువచ్చిన శ్లేషరచనకు ఈ గ్రంథము పరిణామరూపము. తరువాత వెలసిన ద్వ్యర్థిత్ర్యర్థి కావ్యము లన్నియు ఆ మాతృస్తన్యమును గ్రోలిన పిల్లలే! జననకాలమును బట్టియేగాక గుణమునుబట్టియు దాని యగ్రగణ్యత్వ మట్లే యున్నది. వేములవాడ భీమకవి యిట్టి గ్రంథమును జెప్పె నను పెద్దల మాటయే గాని దాని జాడ యెందును గానరాదు. సూరననాటికే యది నామమాత్రావశేషమయినది. మరి యీ ద్వ్యర్థికావ్యమునకు మాతృక కాదగిన, లేదా యొరవడియైనను కాదగిన సంస్కృతకావ్యమయినను లేదు. ఇటీవల కృష్ణకవివిరచితమైన యొక సంస్కృతరాఘవపాండవీయము దొరకినది. దానికిని, మన తెనుగు ప్రబంధమునకును జన్యజనకసంబంధము లేదు. ఆ సంస్కృతగ్రంథము ప్రసిద్ధి కెక్కినది కాకపోవుటచే సూరనకూడ దాని నెరుగకపోవచ్చును. అదిగాక రెండర్థములు సంపాదించుట సంస్కృతమునకు సుకరముగాని తెనుగునకు దుర్ఘటము. 'అందునుం దెనుగు కబ్బం బద్భుతం బండ్రు' అన్న వాక్యములోని యర్థవి... ...దు: ...రకార్యమును సాధించుటకై యాయన యాత్మవ్యవ... ...నముకూడ గల్పించుకొనెను. ...మాత్రసంపుటిగా ననుకరణీయమైనది. కాని వారిలో నెవ్వరును సూరన సాధించిన యర్థసౌలభ్యమును సాధింపలేకపోయిరి. కనుకనే శ్లేషకావ్యములలో నిదే సులభతమ మైన దని పెద్ద లందురు.

తరువాతి రచనయైన కళాపూర్ణోదయము అప్పటి కవిలోకమున మహాసంచలనము కలిగించి యుండును. రామరాజభూషణుని వంటి యుపజ్ఞాశాలి సైతము కృత్రిమరత్నమని యాక్షేపించెను. హీనకులజయైన కలభాషిణి నాయిక యగుట యేమని కొందరు కులీనులు తిరస్కరించియుందురు. 'పద్మవ్యూహమువలె దారియు తెన్నును గానరాని యీ కథావక్రత యేమి?' అని నాడేగాదు నేడును పెదవి విరుచువారు గలరు. ఆలంకారికనిర్దిష్టమయిన రాచబాటమీద నడవని యందలి శృంగారరసమూర్తిని నీసడించువారు మరికొంద రుందురు.

కథావక్రతనుగురించి శ్రీ రామలింగారెడ్డిగారు కవిత్వతత్త్వవిచారమున నీవంకరతనమే యాకథకు వన్నె దెచ్చె నని సర్వసమాదరణీయమైన నిరూపణ చేసిరి. నాకు తోచిన యింకొక విశేషమున్నది. మానవశరీరనిర్మాణములో బ్రహ్మ నాభిస్థానమును భారకేంద్రమును (*Centre of Gravity*) జేసినట్లే యీ కావ్యశరీరబంధములో సూరన సరస్వతీచతుర్ముఖుల ప్రణయకలహమును భారకేంద్రమును జేసెను. ఈ కథకు మూలబీజ మదియే. కథాబంధమున గర్భస్థాన మలంకరించి యున్న యీబీజము శాఖోపశాఖలైన కథావయవములుగా విస్తరించుటయే పూర్వోత్తరభాగముల యల్లిక. ఆ బీజమును గథారంభముననే యారోపించియున్నచో కళాపూర్ణోదయము కథనములో కథాసరిత్సాగరమో, పంచతంత్రమో యై యుండెడిది.

ఇతిహాసప్రసిద్ధములైన కథలను గైకొని కావ్యములుగా సంతరించుట యాంధ్రప్రబంధకర్తల కందరకు సర్వసాధారణకార్యము. మూలములో రేఖామాత్రముగా, అస్థిపంజరముగా నున్న కథను

మాంసలముగా, సర్వావయవసుందరముగా, రసబంధురముగా నున్మీలన మొనర్చుట ప్రబంధశిల్పములోని రహస్యము. మూలకథయందలి యనౌచిత్యములను సంస్కరించుట, అందు నిర్జీవములుగా నున్న పాత్రలను సజీవములు సేయుట, కేవలకథనమాత్రములైన ఘట్టములను నాటకీయసంవాదచతురములుగా అలంకరించుట మొదలగు నుత్తమశిల్పధర్మములు పరిపాలించిన మహామహులైన పెద్దనాది ప్రబంధకవులును కొందరు గలరు. ప్రభావతీప్రద్యుమ్నరచనకర్త యైన సూరనయు ప్రబంధశిల్పుల సమష్టియశస్సులో దన భాగము పంచుకొన్నవాడే! ఆంధ్రప్రబంధసంపదయనెడి యుమ్మడిసొత్తులోని తనవంతుమాత్రమేగాక యాయన ప్రత్యేకము స్వార్జితముగా సంపాదించుకొన్న కీర్తిధనమునకు కళాపూర్ణోదయమే నిధానము. ఒక కావ్యముయొక్క గొప్పదనమును నిరూపించుటలో విమర్శకుడు పరిశీలింపదగిన కావ్యాంశములు రెండుండును. ఒకటి, దాని శిల్ప సౌందర్యభాగము. రెండవది, యందలి ధర్మధ్వనిభాగము. ధర్మ మనగా నీతికి పర్యాయపదము గాదు. నీతి సాంఘికాచారసంబంధి. ధర్మము తాత్త్వికసత్యము. ఇట్టి ధర్మధ్వని (*The philosophy underlying the poem*) అన్ని కావ్యములలోను నుండదు. లేనంత మాత్రమున వాని కావ్యత్వమున కేమియు భంగము రాదు. కాని ధర్మధ్వనికూడ నున్న కావ్యములు వానికంటె నుత్తమము లనక తప్పదు. ఈ ధర్మధ్వనినే నేటి విమర్శపరిభాషలో 'జీవితసమస్యాపరిష్కార' మనుచున్నారు. ధర్మార్థకామము లనెడి మూడుపురుషార్థముల సంపుటీకరణమైన మానవజీవితములోనే ధర్మశాస్త్రప్రమాణములకును గట్టుపడని జీవితసమస్యలనేకములు సంఘటిల్లుచుండును. ప్రపంచజీవితమునెడ తనదృష్టిని లగ్నముచేసి లోకసామాన్యమునకు దురవగాహమైన యాసమస్యలను గోచరింప జేసికొని వానిని దన కావ్యవస్తువులో గర్భీకరించి శిల్పమర్యాదలు చెడకుండ ధర్మప్రతిపాదనరూపమున కవి పరిష్కరించు వ్యంగ్యవిధానమే కావ్యములోని ధర్మధ్వని. కళాపూర్ణోదయ మనగా ప్రణయదేవతావిశ్వరూపప్రదర్శనము. జగల్లీల కాదికారణమగు కామపురుషార్థము అధికారతారతమ్యమును బట్టి యెన్నివిధముల వర్తించుచుండునో, యెట్టి రూపాంతరములు పొందుచుండునో ధ్యానించి సాక్షాత్కరింపజేసికొని, దానికి రూపకల్పనచేయుట బ్రహ్మసంకల్పమున కర్థము చెప్పుట. ఈ కావ్యమున ప్రతిపాదింపబడిన ధర్మరహస్య మిది. ఈ రహస్యమును వ్యక్తీకరించుటకు పురాణేతిహాసములన్నియు గాలించినను నే యుపాఖ్యానమును సూరనకు బ్రయోజనకారి గాదు. ఆ యుపాఖ్యానములలో నేదేని ధర్మధ్వని యుండుగాక! అది తాను దర్శించినదికాదు. కావుననే తన ప్రపంచమును దాను సృష్టించుకొనవలసినవా డయ్యెను. ఇది కేవల కల్పనాకథయేకాని కృత్రిమరత్నముమాత్రముగాదు; సత్యరత్నము. ఈ కారణముననే యాలంకారికనిర్దిష్టమైన రాచబాటపై నీతని శృంగారసరస్వతి నడవలేకపోవుట.

ఈ కావ్యములో ప్రధానముగా నాలుగువిధములైన శృంగార గాథలు గలవు. ఒకటి సరస్వతీచతుర్ముఖుల శృంగారము. దీని రంగస్థలము సత్యలోకము. ఆ శృంగారము కామవాసన లేని దివ్యలీల. అచ్చట లీలామాత్రముననే సృష్టి జరుగును. సరస్వతీరూపప్రకృతి సంసర్గముచే రాగరంజితహృదయుడైన చతుర్ముఖపురుషుని యిచ్ఛామాత్రముననే విశ్వసృష్టి ప్రారంభమగును. లీలాశృంగారపరవశుడైన యాయనసంకల్పము ఏది కావలెనన్న దానినే సృజించును. పురుషుడు తల్లిగా, స్త్రీ తండ్రిగా నే లోకమున నే సంతానము పుట్టవలెనని సంకల్పించినను నట్లే పుట్టును. ఈ కావ్యమునకు నాయకుడైన కళాపూర్ణుడు ఆ బ్రహ్మ కీవిధమైన సంకల్పసంతానము. అతడు సకలైశ్వర్యసామ్రాజ్యాధిపతి యగుట యా సంకల్పప్రభావమును బట్టియే! సత్యలోకమునుండి యా శృంగారరసప్రవాహము మందాకినివలె మర్త్యలోకమునకు బ్రవహించునప్పుడు మధ్యమార్గమునగంధర్వలోకమున నింకొకరూపము పొందును. అదియే కలభాషిణీ మణికంధరుల శృంగారము. ఇది రెండవది. మణికంధరుడు పుట్టుకచేతనే అపరమన్మథుడైన గంధర్వకుమారుడు. అతని సంగీతసాహిత్యప్రవీణత యతని యందమునకు అందములు. శరీరసౌందర్యము, కళానైపుణి అసలు గంధర్వుల సొత్తు. రూపసౌందర్యమునకును, గళాపిపాసకును పోరాని పొత్తు. గంధర్వలోకముననే కాదు, ఈ లోకమునందైనను గంధర్వాంశలో పుట్టినవారే కవులును, గాయకులును అగుదురు. కలభాషిణి యా గంధర్వాంశలో పుట్టిన రూపకళామధురమూర్తి. ఆ యిరువురును ఆలంబనముగా శృంగారము తొల్చు రూపము ప్రణయము. వీరి ప్రణయమునకు రాయబారము నడుపు దూతికలు పరస్పరగానకళామోదము, ఇతరేతరసౌందర్యదర్శనము. ఈ ప్రణయమునకు కులభేదములు, జాతిభేదములు, లోకభేదములు లేవు. సాంఘికబంధములనుగూడ విచ్ఛేదము చేసి యా హృదయములు పరస్పరాభిముఖములై ప్రవహించును. ఆ యావేగమునకు మాత్రము సంఘమర్యాదలు విచ్ఛిన్నము కాకూడదు. అది లోకశ్రేయస్సు కాదు. కలభాషిణివంటి నాయిక యుత్తమకులీనయే యై యా గాంధర్వ ప్రణయమున కాలంబనమే యైనచో సంప్రదాయవిధేయమైన మన జాతి కళాపూర్ణోదయమును సహించెడిదిగాదు. కనుకనే యామె వేశ్య యైనది. వేశ్యాలంబనమునకు సంఘదూషణ లేకదు. సూరన యీ నాయికను నుత్తమకులీనగా జేయకుంటకు హేతు విదియే! ఆ ప్రణయప్రవాహము మర్త్యలోకమున కవతరించునప్పటికి మానవమైన సహధర్మచర్యారూపము తొల్చును. సుగాత్రీ శాలీనుల దాంపత్యశృంగార మిది. ఇది మూడవది. ఈయెడ 'ప్రజాయై గృహమేధితా' అన్న సూత్రము తప్ప మరేదియు వర్తింపదు. మానవ దంపతులలో నీగృహస్థతను నిర్వహింపవలసిన భారము ఎక్కువ పాలు స్త్రీయం దున్నది. ఆమెపాతివ్రత్యమే గార్హస్థ్యనిర్వాహకము. మూర్తిమంతమైన యా పాతి [illegible] ౪. నాల్గవది శల్యాసురుని శృంగారము. దా [illegible] ము. అసను

రక్తయగు అభినవకౌముదిని బలాత్కరింపనెంచి వెంటబడిన యా రాక్షసుని దుష్టభావమును శృంగార మనుటకంటె తుచ్ఛకామ మనుట మంచిది. కామములోగూడ నిది రాక్షసకామము. దానికి మరణ దండనతప్ప వేరు శిక్ష లేదు. ఈ కామము విఫలమనోరథ మైనపుడు క్రౌర్యముగా పరిణమించును. ఆ క్రౌర్యమునకు అవివేకము తోడగును. అవియే ఆ కాముకుని మృత్యుముఖమునకు ద్రోయును. ఈ యధమనాయకున కీ కావ్యమున ఆ గతియే పట్టినది.

ఈ శృంగారములను క్రమముగా బ్రాహ్మము, గాంధర్వము, ప్రాజాపత్యము, రాక్షసము అని పేర్కొనవచ్చును. ఈ పేర్లు అష్టవిధవివాహములలో నున్నవి. కాని ఆ నిర్వచనము వేరు; ఈ నిర్వచనము వేరు. ఈ నాలుగు విధములును పైన వివరింపబడినట్లు నాలుగులోకములలోనే వర్తింప నక్కరలేదు. ఈ మన మానవ లోకములోనే యాలంబన భేదములను బట్టి నాలుగు విధముల వర్తించు చుండవచ్చును.


సంకల్పమాత్రమున సంతానోత్పత్తి లేకపోయినను బ్రాహ్మమైన దాంపత్యము దివ్యప్రణయరూపమున ఈ లోకముననను అపురూపముగా ఉండవచ్చును. సీతారాములు, రాధాకృష్ణులు ఈ జాతి వ్యక్తులు. తక్కిన మూడింటిలో ప్రాజాపత్యమే సంఘస్థితికి ఆధార భూతమై ధర్మవ్యవస్థాపనమును రక్షించుచున్నది. గాంధర్వము సాంఘికమర్యాదామార్గమై తిరస్కరింపబడుచున్నది. కాని జన్మాంతరమందైనను ఆ యువతీయువకులు వధూవరులుగా ప్రణయ జీవితసిద్ధిని పొందగల రని సూరనసిద్ధాంతము. ఈ ప్రణయములో పాపము లేదు; అపాయ మున్నది. ఇక రాక్షసమో-పాపభూయిష్ఠము. ఇహపరముల రెండింటను శిక్షార్హము.

ఈ కథాపాత్రలలో కలభాషిణీచరిత్ర జగన్మోహన మయ్యు కొంతవరకు అనూహ్యముగా నుండును. ఈ పాత్రను సృష్టించుటలో సూరన యీ రెండుగుణములను నిమిడ్చెను. తనకు స్నేహితుడును, గానకళాసహాధ్యాయియు నైన మణికంధరుని మన సార ప్రేమించిన కలభాషిణి నలకూబరుని పొందాసించుట కేమి కారణము? పొందు జరగక పోవుగాక. ఇది మానసికవ్యభిచారము కాదా? వేశ్యగనుక కలభాషిణిపట్ల ఆ పదమునే ప్రయోగింపరాదు. అయినను ఆ ముగుద కీ హృదయదౌర్బల్య మేల కలుగవలెను? దానికి సమాధాన మిది: కామ్యవస్తువు దుర్లభమైనప్పుడు దాని కాభాస మని పించుకొను తచ్ఛాయ యేనియు గొంతవర కాత్మను దనుపు ననుట ప్రకృతిసిద్ధమును, మానవసహజమును నగు ధర్మము. ఎన్నడో గతించిన మన తాతతండ్రుల చిత్రరూపములు మన గోడలమీద మన కండ్ల యెదుట నుంచుకొనుట కిదియే కారణము. ఆ రత్నముయొక్క ఛాయ యీ గాజుపూసలో కొంత యుండుటచేత లభ్యముకాని రత్నము నకై లోలో హా గాజుపూసను ఎదను జేర్చుకొనుటకు గలభాషిణి ధీరత్వము గలవారికైనను నొక్కొకయెడ నేదో హృదయదౌర్బల్యము గలుగుటయు, దానికి వశమై మృగతృష్ణలవెంట పరువు లిడుటయు, తుదకు వివేకము కల్మి నిర్వేదము పొందుటయు, చేసిన తప్పు నొప్పుకొని శుద్ధులగు టయు ఈమానవలోకమున నిసర్గముగా నున్నదే గాని లేనిది కాదు. కలభాషిణిలోని యీ ఛాయాభిలాషయు, హృదయదౌర్బల్యమును నేకమై యామెచరిత్రమును సందేహాస్పదము చేసినవి. పాత్ర-చిత్ర ణములోని యీ రహస్యము తెలిసినగాని యది సుబోధము గాదు. ఇట్లే శాలీనుని చరిత్రమును కొంత వింతగా నుండును. అలంకార భూషితయైన ప్రియురాలిమోమును కన్నెత్తి చూడకుండుట, అనలం కృతయై గ్రామ్యరూపమున నున్న యామెను నకుకన జేర్చుట లోకులు నవ్విన వింత. ఇట్టి ప్రకృతి గలవారును లోకమున కొందరుందు రని సమాధానము చెప్పుకొందము. కాని యేల యుండవలెనను ప్రశ్నమాత్ర మాలోచనీయము. శాలీనుడు నిరాడంబర-చిత్తవృత్తిగల సాధుజీవి. వాని చిత్తమునకును, సహజసౌందర్యమునకును బింబప్రతిబింబభావ ముండును. ఆ చిత్తమునకు కృత్రిమాలంకారములు గిట్టవు. ఇదియు ప్రణయధర్మములలో నొకటి. అసలు మదనుడు యువతీయువకులమీద నెల్లవేళల పూవుటమ్ములు విసరుచుండడు. విసరినను తాకవు. ఏకాంత మతని విహారక్షేత్ర మందురు గాని యదియు పూర్ణమయిన సత్యము గాదు. అతని బాణములు తాకుటకు ఏకాంతమును నావశ్యకము గాదు, దానికి మనోవస్థ కారణము. ఈ మనోవస్థ యా యిరువురిలో నొకరికి రెండవవారిలో డబ్బాటుగా (*accidentally*) పొడకట్టు రేఖాపరిణామము (*a change in feature*) వలన నేర్పడును. ఈ ప్రణయసూత్రము సుగాత్రీశాలీనుల కథలోనేగాక యీ కావ్యమునం దంతటను వ్యాప్తమయి యున్నది. ఈ రేఖకూడ ముఖ్యముగా స్త్రీపాత్రకు సంబంధించినది. దీని మహత్త్వము సూరన మూడుచోట్ల వెల్లడించెను. రంభలో, సుగాత్రిలో, సరస్వతిలో. ఈ మూడుచోట్లను వారి ప్రియులు దాని దర్శనమున ప్రణయతాండవ మొనర్చిరి. ఇన్నివిధముల, నిన్నిరూపముల నర్తించిన సూరనశృంగారరసాధిదేవతకును, లోకసాధారణమైన ప్రాబంధికశృంగారమునకును నేమి సాటి? మరియు నీయనపోషించు శృంగారరసము విషాదచ్ఛాయాశబలితమై ఉండును. అట్లయిననే గాని శృంగారము పుష్టి నొంద దనియు, ప్రీతిగొల్ప దనియు నాయన మత మేమో! ప్రణయమూర్తియగు కలభాషిణి మణికంధరలబ్ధిరూపమున తన తపస్సు ఫలింప నుండగా మృగేంద్రవాహనాలయమున కత్తి కెర యగుట, యదే సమయమున మణికంధరుడును శాపదగ్ధుడగుట, చల్లని సరోవరతీరమున గూర్చుండి మధురప్రేమగోష్ఠిచే సుగాత్రీశాలీనులు హృదయసుఖ మనుభవించు వేళ హఠాత్తుగా నొకరి వెంట నొకరు హ్రదమున దూకి మాయమగుట—ఈ ఘట్టములలో ప్రణయమును విషాదచ్ఛాయ లలముకొన్నవి. ఈ విషాదము కేవలము దుఃఖాత్మకము గాదు; అద్భుతాపాదియును నగును. శృంగారానుభూతి యిన్ని విషాదములు, ఇన్ని, యద్భుతఘటనలు తరించినపిమ్మట

లభింపవలసినదే గాని మాటమాత్రమున, చూపుమాత్రమున ననుభావ్యము గా దని యీకవిసిద్ధాంతము కాబోలు !

తెలుగుప్రబంధములలో స్త్రీపాత్రప్రధానములైనవి చాల తక్కువ. ఉన్న కొద్దిపాటిలో కళాపూర్ణోదయమును, ప్రభావతీప్రద్యుమ్నమును మేల్తరములు. కళాపూర్ణోదయమున కలభాషిణియు, ప్రభావతీప్రద్యుమ్నమునందు శుచిముఖియు ఈ కవి స్త్రీపాత్రచిత్రణములో జూపిన యసాధారణకౌశలమునకు దృష్టాంతములు. అసలు 'ఈ రెండుపాత్రలకొఱకే యీ రెండు ప్రబంధములును వ్రాసినాడా!' యనిపించును. ఈ రెంటిలో నొకటి (కలభాషిణి) ప్రేమమూర్తి (*Character of love*). రెండవది (శుచిముఖి) ప్రజ్ఞామూర్తి (*Character of intellect*). షేక్స్పియరుస్త్రీపాత్రలలో గూడ నిట్టి భేదమే కల దట ! సమకాలికులైన యీ యిరువురు కవులును నొకే దివ్యప్రభావమునకు లోనయిరి కాబోలు ! ప్రభావతీప్రద్యుమ్నపఠనవేళ శుచిముఖి పలికెడి ప్రతివాక్యములోను నాకు సూరనకంఠస్వరము వినవచ్చుచుండును. ఆ రాజహంస ఆయనయే ! ఆ సంభాషణచాతుర్యము తిక్కనకుదక్క మఱేకవికిని లేదు. కళాపూర్ణోదయములో సూరన యే పాత్రయో నాకు గోచరింపకున్నది. "మణికంధరుడా ? నారదుడా ?" అని సందేహించుచుందును. ఇదంతయు భ్రమ కావచ్చును. నాటకీయములుగా చిత్రింపబడిన పాత్రలు గావున ప్రతిదానితోను కవి తాదాత్మ్యము పొందియుండవలెను కాని వారిలో నతని యాత్మీయత దేనియందు మూర్తీభవించినదో యూహించుటయు దుష్కరము కాదు. శాకుంతలమున గాళిదాసే కణ్వుడు. అట్లే కళాపూర్ణోదయమున సూరనయు నారదుడేమో ? నను స్వాభ్యామ్!





పిట్టకథ

—కథ—

శ్రీ కలపటపు రామగోపాలరావు

ఒక పిచుక అంటోంది:

"పాచిపాచ్! నీ కెన్ని చెప్పినా నీపట్టే నీది. మానాన్న వున్నప్పుడు యీ మనుషులే ఏమి చేశారో తెలుసా? ఇల్లాగే వేడిగాలి. చల్లగా వుంటదని గదికన్నంలో మాఅమ్మ యిల్లు కట్టిందిట. ఒకసారి, గింజలు పట్టుకుని వచ్చేసరికి, యిల్లు అక్కడ లేదు. ఎక్కడా లేదు! నాతమ్ముళ్లు యిద్దరూ, చెల్లెళ్లు ముగ్గురూ ఎంత వెతికినా కనిపించలేదు. నేనుమాత్రం గిజగిజలాడుతూ, కన్నందగ్గిర కర్రమీద కొట్టుకొంటున్నానట. నేను మళ్లీ కళ్లు తెరిచేసరికి అమ్మ కళ్లు చెమ్మగిల్లి వున్నాయి. "వాళ్లేరీ?" అని నేను అడిగాను. అమ్మ ఏమీ నోరు మెదపలేదు. నన్ను దగ్గరగా పొత్తుకుంది. రెండు నీటిబొట్లు అమ్మకళ్లల్లోనించి నాకళ్లల్లో పడ్డాయి. తర్వాత ఒకసారి అమ్మ చెప్పింది—నాతమ్ముళ్లు యిద్దరూ, చెల్లెళ్లు ముగ్గురూ యింక కనిపించరని. ఆ గదిలో వున్నవాళ్లు అమ్మ కట్టిన యిల్లు పడదోసేశారుట! 'అల్లా చేస్తే ఏ మొస్తుంది వాళ్లకి?' అంటే, 'వాళ్లు మనుషులు! వాళ్లతో మనంకూడా వుండడం వాళ్లకి యిష్టం వుండదు. తెలిసిందా నా చిన్న కిచిమిచ్? మనుషులకి దూరంగా వుండడం మంచిది!' అని అమ్మ చెప్పింది. అమ్మ మళ్లీ రెండు యిళ్లు కట్టింది. రెండూకూడా మనుషులు లేని చోటులలోనే కట్టింది. నా తమ్ముళ్లు నలుగురూ, చెల్లెళ్లు అయిదుగురూ ఎప్పుడూ మనుషుల గదులకి—ఆ కన్నాలకి—వెళ్లకుండా చూసేది. పాచిపాచ్! మా అమ్మ యిప్పుడుంటే నన్ను యిలాగ రానిచ్చేదా?"

రెండో పిచుక అందుకుంది:

"కిచిమి[illegible]! అల్లా [illegible]టే ఎల్లాగ? ఇళ్లు ఎప్పుడూ మనుషుల దగ్గిరే కట్టేది [illegible] గదిలోనే గింజలు కట్టివుండేవిట. గింజలకోసం అమ్మ ఎక్కడికో వెళ్లి, రెక్కల నొప్పులతో బాధ పడకుండా, కాస్త కీచుమంటే యింటికి వచ్చేటట్టు, చాలా బాగుండేది. అందుకే అమ్మ 'మనుషులు చాలా మంచి వాళ్లు' అని చెప్పేది. యింట్లో పడుకున్నప్పుడు నేను కిందికి చూస్తూ వుండేదాన్ని. వాళ్ల నోళ్లు కదలడం నాకు చిత్రంగా వుండేది. అలా చూడగా చూడగా, ఆ కదలికలు నాచెవులలో జలజలమనిపించడం మొదలుపెట్టాయి. ఈ జలజలలు ఏమిటా అని యింకా అలాగే చూస్తూవుండేదాన్ని. చూడగా చూడగా, ఆనోళ్ల కదలికలకీ, యీచెవుల జలజలలకీ సంబంధాలు వున్నట్టు కనిపెట్టాను. ఇప్పుడు వాళ్ల నోళ్ల కదలికలన్నీ నాకు తెలిసిపోయాయి. ఎన్ని చిత్రాలు! ఎన్ని సోద్యాలు! అవి తెలిసినకొద్దీ యింకా తెలుసుకోవాలనే వుంటుంది!"

"అదే వొచ్చిన చిక్కు. ఆ మనుషుల కిచకిచలు మనకి కాదంటే మానవు. అవి చెవినేసుకుంటేనేగాని గింజలు కొరకవు, కళ్లు మూయ్యవు. ఇప్పుడు యిల్లుకూడా యీ మనుషుల గదిలో కడతాననడం వాళ్ల కిచకిచలకోసమే".

"కిచకిచలా! మన కిచకిచలకి, వాటికీ ఎక్కడా పోలికే లేదు. కిచిమిచ్! చూస్తూవుండు, నీకే తెలుస్తుంది!"

"ఏమో పాచిపాచ్! నాకు వళ్లు గజగజలాడుతోంది.. అమ్మ కట్టిన యిల్లులాగే యీయిల్లుకూడా పడిపోతే..."

"కిచిమిచ్! అల్లా అనకు! నేను యిల్లు కట్టి, పిల్లలని పెట్టబోతూ వుంటే పడిపోతుం దని అనకూడదు. అక్కడ—ఆ పొడుగు పాటికర్రమీద—బాగుంటుంది. నేను కూచుని చూశాను. కింద ఆ

రెక్కలు ఎగురుతూవుంటే నాపిల్లలు చూసి ఆడుకుంటాయి. ఆ మనుషులనోళ్ల కదలికలు నా పిల్లల చెవులలో జలజలమంటాయి. ఆ చిత్రాలు—సోద్యాలు—నాపిల్లలు తెలుసుకొని కిచకిచమంటాయి. నా కిచిమిచ్! రావూ?" అని కాబోయే తల్లి, తన చిన్న ముక్కుతో మగపిచుకరెక్కలు కెక్కరించింది. తుర్రున రెండూ ఎగిరి ఎలెక్ట్రిక్ ఫాను పైకుదురుమీద వాలాయి.

"పాచిపాచ్! పోనీ, యీ మనుషులు మనకోసం గింజలు ఎక్కడ పెట్టారో చూపించు. నీ వెర్రిగాని, అమ్మ చెప్పినట్టు యిల్లు కూలదోస్తారు పిల్లు!"

"చూడు, కిచిమిచ్! ఎంత చల్లగా వుంది యిక్కడ! గింజల కేమిటి? నాపిల్లలు కిచకిచమన్నాక, వాళ్లు తప్పకుండా పెడతారు. లేకపోతే, వెళ్లి యిట్టే తీసుకొస్తాను! ఇల్లుకి పరకలుకూడా దగ్గరగా వున్నాయి. చూశావుకాదూ, ఎన్నిఎన్ని పరక లున్నాయో ఆ ఎండలో! కిచిమిచ్!—కిచిమిచ్—అదుగో!"

అంటూ ఆ ఆడపిచుక గిర్రుగిర్రున గదిలో రేడియోచుట్టూ ప్రదక్షిణాలు మొదలెట్టింది.

"పాచిపాచ్! పాచిపాచ్! అ దేమిటా కేరింతాలు? ఆకాశం ఏదీ యిక్కడ కేరింతాలు తేలడానికి?"

"కాదు, కిచిమిచ్! యిది చాలా బాగుంటుంది! నారెక్కలు తేలికయిపోతాయి! చెవులూ, వళ్లూ—అంతా, జలజలమంటుంది!"

"రెక్కలు నొప్పిపెడతాయి పాచిపాచ్! నొప్పులతో పిల్లలని పెడితే వాటి రెక్కలు కేరింతాలకి పనికిరాకుండా పోతాయి!"

"రెక్కలు నొప్పిలేదు కిచిమిచ్! తేలిక తేలికగా వున్నాయి!"

"వచ్చెయ్యి, పాచిపాచ్, వచ్చెయ్."

"యిదుగో, యీ కేరింత అయిపోనియ్—"

"పాచిపాచ్, రావూ—రావూ?"

"వచ్చేస్తున్నాను, యీ కేరింత—"

"మరి, యిల్లు కట్టుకోవద్దూ? యిక్కడ కూచుంటే ఎండ పోతుంది. అవతల పరకలు కనిపించవు. ఇదుగో, నేను వెడుతున్నాను పాచిపాచ్!"

"నేనూ వస్తున్నాను కిచిమిచ్!"

ఆడపిచుక మళ్లీ ఫానుకుదురు చేరింది.

"కిచిమిచ్, చూడు. ఆ కింద కన్నాలదిమ్మ చూడు! అందులోనించి వచ్చే గాలిఅలలకి మెలిమెల్లిగా చెవులలో జలజలమని చాలా బాగుంటుంది. మనుషులదగ్గిర సోద్యాలలో అది ఒకటి. ఆ జలజలలకి రెక్కలు తేలిక అవుతాయి. గింజలు కొరకకపోయినా బాధవెయ్యదు. ఒక్కొక్కప్పుడు, చలచల్లగా కన్నులు మూసుకుంటాయికూడా! ఎంత బాగుంటుంది, కిచిమిచ్! రా, రా! ఆ ఎండలో పరకలు తెచ్చి మంచి యిల్లుకట్టుకుందాం. ఎండ వుండగానే యిక్కడ కట్టేసుకుందాం. రా, కిచిమిచ్! నా కిచిమిచ్—కిచకిచ్—కిచకిచ్—కిచకిచ్—కిచకిచ్!..........."

ఒక గంట...రెండు గంటలు...మూడు గంటలు...ఒక పరక, ...రెండు పరకలు...మూడు...నాలుగు.. ..పది...వంద...గడ్డిపరకలు...చరచర చేరిపోతున్నాయి. కిచకిచలు, కేరింతాలు గది అంతా ఒక ప్రపంచమై నిండిపోతున్నాయి.

ప్రపంచంలో మరో ఆరురోజులు గడిచాయి. మొదటి అణువుబాంబు 'హిరోషిమా'మీద పడింది. ఒక్కపెట్టున లక్షల జనం చచ్చిపోయారు.

గదిలో పిచుకగూడు పూర్తయింది. పిచుకపిల్లలు కిచకిచలాడడం మొదలెట్టాయి. కిందగూటిలో మా 'బాబులు' ఒక పళ్లెంలో అన్నం పెట్టాడు. బాబులుతల్లి పైదూలానికి ఒక ధాన్యం కంకె కట్టింది. ముక్కున ఒక్కొక్క మెతుకే, ఒక్కొక్క గింజే మోసుకెళ్లి, తల్లిపిచుక పిల్లలకి తినిపించేది.

మెల్లిగా ఫాను తిరుగుతూంటే, పిల్లలు కిచకిచలు చేసేవి. తల్లి ఒక్కొక్కప్పుడు ఫాను రెక్కలమీద కూచుని రాటం తిరిగేది.

రేడియో పాడడం మొదలెడితే, తల్లి గూడు దిగి, గది అంతా ఆకాశంలాగ కేరింతాలు కొట్టేది. పిల్లలు, గుప్పుచప్పుగా, గూటిలోనించి బుల్లిబుల్లి మెడలు యివతలకి చాచి కిందకి తొంగి చూచేవి...

ఒక్కొక్కప్పుడు వాటి గొడవ మరీ ఎక్కువగా వుండేది. పరచిన తెల్లటి పక్కలమీదంతా పరకలూ, యీకలూ పోసేవి. మధ్యాహ్నం, ఎండగుబులుకి అసలే ఎంత దొర్లినా కునుకుపట్టకుండా వుంటే, వీటి గందరగోళంతో మరింత చీకాకు ఎక్కువయేది. ఇంటికి రాగానే, "నాన్నా రొచ్చా"రని నామీదకి గెంతుకొచ్చే బాబులుగాడికి, యిప్పుడు నాగొడవే అక్కరలేకుండా వుంది. "పిచికపిల్ల్ తినలేదు అన్నం" అని పళ్లెంలో పంచదార కలుపుతూ కూచుంటాడోనాడు. "చల్లగా లేవని నీళ్లే తాగలేదు పాపం" అని కూజా కొస్తా బద్దలుకొట్టేశాడోకనాడు. ఒకనాడు "పంచదార అలాగ పాడుచేస్తే ఎలాగరా, అసలే కరువుగా వుంటేను" అంటే, పోన్లే, నేను పాలల్లో వేసుకోను" అని నానోరు మూసేశాడు.

మాబాబులు కిప్పుడు ఆరో యేడు. వాడి తరవాత మళ్లీ పిల్లలు లేరు— యింకా. కాని, ఎవడో, ఎప్పుడో, ఏదో చెయ్యి చూసి జోస్యం చెప్పాడని, మాఆవిడకి మాత్రం "యింక మన కింతే" అని ఒక అనుమానం. పిల్లల వూసు వ[illegible], ఆ రోజంతా ఏమిటో దిగులుకళ్లతో కూన్న[illegible] కెపోతుంది.

"యీ వెధవపిచుక లొకటి! ఎక్కడా చోటు లేనట్టు, గది మధ్య ఫానుమీదే కట్టాలికాబోలీ గూడు!......

"అ దేమిటండి, ఎక్కడో అక్కడ కట్టుకోవాలా పాపం? ఏదో కాస్త చల్లగా వుందని యీమూల కట్టుకున్నాయి!"

"మూలా?...చూడు! సరిగ్గా, నామంచానికి పైన, ఫాను మీద! పక్కపరవడం భయంగదా, గడ్డిపరకలమయం చేసి పారేస్తాయి!"

"దులిపేస్తానుండండి!—అమాత్రానికే—"

"అయినా, వొక్కఘడియ మధ్యాన్నం నిద్దరోదామన్నా, ఏదన్నా కాస్త చదువుకుందామన్నా వీల్లేదుగదా? వెధవ కిచకిచ, ఒకటే కిచకిచ!..."

"మీ కసలు ఏ సందడీ కిట్టదు. తల్లి రాగానే ఆ పిల్లలు అల్లాగ ఆడుకోడం, కేరింతాలు కొట్టడం చూస్తుంటే, ముచ్చటగా వుంటుంది."

"వెధవపిల్లలు పోనిస్తూ, ప్రాణాలు కొరికేస్తున్నాయి." అని పక్కమీద పరకలు దులుపుకుంటూ అన్నాను—"రే పెందుకూ, వెంకడితో చెప్పి, ఆ పాళంగా తీసుకెళ్లి, పెరట్లో ఏపాక వెణకలోనో పెట్టెయ్యమంటాను!"

"ఎంత రాతిగుండె లండీ మీవి? ఏదో ఆఫీసులో చీకాకొస్తే ఆ బ్రహ్మాస్త్రం పిచికగూడుమీదకి పట్టిస్తామంటారు! అమ్మో! అవి కనిపించకపోతే బాబులు గోలెత్తిపోడూ?—"

అది ఒకనాటి సంగతి. ఆఫీసుచీకాకువిషయంలో ఆవిడ చెప్పిందాట్లో నిజం లేకపోలేదనిపించింది. ఆ పైన, బాబులు ఏడుపుమాటెలా వున్నా, ఆ రోజంతా ఆవిడ మరి నాతో మాట్లాడలేదు. సాయంకాలం భోజనాలవేళ పలకరించబోతే, ఆ కళ్లల్లోనించి రెండు నీళ్లచుక్కలే నాకు సమాధానం అయాయి. "అదేమిటి వెర్రిదానా?" అని అనునయించబోతే—

"ఫెడేలున అంతమాట అంటారు కాదూ?" అని బావురుమంది.

ఈ మబ్బు లేని పిడుగేమి టనుకున్నాను మొదట. మధ్యాన్నం గొడవ నే నప్పుడే మరచిపోయాను.

"ఏమన్నానని యీ తుపాను?"

"అవును, అన్నప్పుడు ముందూ వెనకా ఆలోచించకుండా అనెయ్యటం, తర్వాత ఏమీ ఎరగనట్టు ఏమి టనడమూను! అంతేలెండి; లేకపోతే, పిల్లల నల్లా తిట్టుకుంటారా ఫెడేలున?" అంటూ నిట్టూర్చడం మొదలెట్టింది.

"ఏ పిల్లల నన్నానే? కాస్త అదేదో..."

"అప్పటి పాటో ఆ ఒక్క కాయగదా?—అంతట్లోకే వెధవపిల్లలయిపో—

యీలోగా నా బుద్ధి కొంత వికసించింది. సంగతి బోధపడింది.

పిల్లలవిషయంలో ఆవిడమనస్సు ధోరణి ఎల్లా వుండేదీ యిదివరకే తెలుసు. కాని, పిచుకపిల్లల విషయంలోకూడా అల్లాగే వుంటుందని అప్పుడు గ్రహించాను!

మాబాబులుమాత్రం యిలాగ నాన్నుడువ్యవహారం ఏమీ పెట్టుకోలేదు. ఆఫీసునుంచి రాగానే, తిన్నగా నాదగ్గిర కొచ్చాడీవేళ. జేబులోంచి జిలాబీపొట్లం తీసియిచ్చాను. దానితో వాడు "వోయ్, కోయ్, నాకు...తాయిలం" అంటూ అమ్మదగ్గిరకి పరుగెత్తి వూరించాలి. అల్లా చెయ్యలేదు!

"నాకొద్దు—" అని బల్లమీదకి గిరవాటేశాడు పొట్లం.

మా సంసారచరిత్రలో అలాంటి తిరస్కార సంఘటన అదే ప్రప్రథమం! నాకు ఆశ్చర్యం వేసింది. అందులోనూ—జిలాబీ!

"జిలాబీ, నాన్నా—" అన్నాను.

"వొద్దు, నా కొద్దు!"

"ఊ!—పోనీ, రేపు బిస్కట్లు తెస్తాలే—ఏం?"

"నా కక్కర్లేదు!"

"మరేంకావాలి, చెప్పయితే!—"

"పిచికలు!"

"పిచికలా?—యింకా ఎందుకోయ్, యింటి నిండా అవేగా?"

"వాటిని కొట్టెయ్యొద్దు!"

"కొట్టేస్తాననలేదోయ్, మరి గొడవచేస్తున్నాయని, మన పాకలో పెట్టిస్తా నన్నాను."

"నేనూ వెళ్లిపోతా నయితే."

"ఎక్కడికి?"

"పాకలోకి!"

"ఛీ, అల్లా అనకూడదు! చూడు, బాబులూ, నువ్వు ఎంచక్కా యింట్లో ఆడుకుంటూ వుండాలి."

"అయితే, పిచికలూ వుండాలి!"

—ఆ విధంగా ఆవిషయం నిర్ణయం అయిపోయింది. అయిందని సంతోషించాను. మళ్ళీ పిచుకల గొడవలో జోక్యం కలుగజేసుకోవని మనస్సుకు నచ్చజెప్పుకున్నాను. కాని, తా నొకటి తలిస్తే దైవ మొకటి తలుస్తాడుట!—వారం రోజులు తిరగకుండానే—

తలవనితలంపుగా మాఆవిడ పుట్టింటికి ప్రయాణంకావలసి వచ్చింది. మా పెద్దబావ పెద్దకుమారుడికి వుపనయనమహోత్సవంట! మా మూడోబావమరిది స్వయంగా వచ్చి కూచున్నాడు. నాకేమో,

సెలవు దొరకలేదు. అయితేనేం, మాఆవిడా, బాబులూ పెట్టెలు సర్దేశారు. పంచాంగం చూపించేసి, ప్రయాణానికి ముహూర్తం పెట్టించేశారు.

కాని, గమ్మున ఆరోజంతామాత్రం మా ఆవిడ చాలా దిగాలుగా కనిపించింది. నేనుకూడా రావటం లేదనే విచారం కాబోలు, సహజమే అనుకున్నాను. సంబరపడ్డానుకూడా, లోలోపల! సాయంకాలం, స్టేషనుకి బయలుదేరేముందు, కాస్త అనునయిద్దామని అన్నాను—

"చూడు, యింతమాత్రానికే దిగాలుపడితే ఎల్లాగ? సరిగ్గా ఆఫీసులో యిద్దరు గుమాస్తాలు సెలవులో వున్నప్పుడే వచ్చిందాయె యీ ముహూర్తం కూడాను! రేపెల్లుండి, ఒక గుమాస్తా జాయిను కావడంతోటే చూస్తానన్నాడు ఆఫీసరు. కాస్త మళ్ళీ ప్రయత్నించి వీలయితే నేనూ వస్తాలే—పిచ్చిదానా!"

"ఏదోలెండి, అయిందేదో అయిందిగా! మళ్ళీ ఆఫీసరుచేత మాటెందుకు? వారం తిరగకుండా వచ్చేస్తాలెండి!—"

"అవునులే, దానికేం?—అయినా, వెడుతున్నది పుట్టిల్లు చూడు! వెళ్ళేదాకా అల్లాగే అంటారు. కాని, వెళ్లాక, అనేక సంగతులూ, సందర్భాలూ వస్తూవుంటాయి. వారం అల్లా రెండు వారాలూ, వారాలు నెలలూ, యిలాగ అయిపోతాయి! ఏదో కాస్త మళ్ళీ ప్రయత్నించి, నేనూ వస్తాలే పదిరోజులపాటు!—"

"కాదండీ, మహావుంటే పదిహేనురోజులు!—యీ మాత్రానికి యిల్లు వదలిపెట్టి అంతా వెళ్లిపోతే—"

"ఏం, భయం అంటావా?"

"యింటికేం భయమండీ, నాలనడుమకొంప?—యిదివరకెన్నిసార్లు తాళంవేసి వెళ్లలేదు?"

"అయితే, యింకేమిటి మరి?"

"కాదండీ, పాపం, యింకా ఎదుగుతూ ఎదుగుతూ వున్న పిల్లలా—తాళం వేసుకుపోతే—"

"పిల్లలా? ఏంపిల్లలు?"

"ఏంపిల్లలా, మహబాగుంది మీవరస! నాకు తెలుసుగా మీ తత్వం! అందుకనే, 'ఎల్లాగరా, భగవంతుడా, యీ ప్రయాణం ఒకటొచ్చిపడింది, అసలు గూడే పీకించేస్తానన్నవారు పిల్లలకి గింజలూ నీళ్లూ చూస్తారా' అని పొద్దుటినించీ ఒక్కరకంగా బెంగపడి చస్తున్నాను. సరే, యింకనేం—"

అంతటితో అవగాహనయింది నాకు విషయం. చటుక్కున, ఆక్షణంలోనే, కర్మసిద్ధాంతంలోనూ, పునర్జన్మవేదాంతంలోనూ కూడా నాకు విశ్వాసం కుదిరి, "ఎక్కడి ఋణానుబంధమో" అనిపించింది. అయితే, మాఆవిడదిగులంతా నేను వెంట రాలేకపోవడంచేత కాదనే గ్రహణచేత, అదోవిధమైన తత్వస్థితిలో పడి మనస్సు చెదరసాగింది. ఏమయితేనేం, ఆపిచుకపిల్లల గింజలు, నీళ్లు—వాటి పోషణ, రక్షణ మొదలైన విషయాలమీద వివరంగా నాదగ్గిరనించి రకరకాల హామీలు పుచ్చుకున్నాక, మాఆవిడ మళ్లీ మా ఆవిడై, "నేనుమాత్రం మిమ్మల్ని ఒక్కళ్లనీ వదిలేసి అక్కడ కూచుంటానుటండీ?" అంటూ మామూలు చిరునవ్వుతో బండెక్కింది!

ఆవిడకేం?—తమ్ముడి నోడుగు! అక్కా చెల్లెళ్లంతా చేరతారు. బంధువులు, భాజాభజంత్రీలు, హడావుడి, రోజొక క్షణంగా బాగానే వుంటుంది. ఇక్కడే నాపనే—

ఉదయం లేచీలేవడంతోటే, నా కాఫీనీళ్లకంటె ముందు పిచుకపిల్లలకి మంచినీళ్లు చూడడం! నాభోజనం ఒకగంట ఆలస్యం అయినా ఫరవాలేదు, వాటికి పళ్లెంలో మెతుకులు వేళమించిపోకుండా వడ్డించడం! పక్కదుప్పటీ మాబాబులు పాడుచేసినా చిరాకు చేసుకునేవాడిని, యిప్పుడు పరకలు పోసినా, పాడుచేసినా, వాటిమీద కసురుకోడానికి కిల్లేదు! మా ఆవిడా, పిల్లాడూ వున్నప్పుడయినా, సాయంకాలం ఓఘడియ అప్పుడప్పుడు స్నేహితులతోటి కులాసాగా గడపడానికి అభ్యంతరం లేకపోయేది; కాని యిప్పుడల్లా వీలే లేకుండా పోయింది! ఆఫీసుకెళ్లినా యిదే ధ్యాస! అవతల కడితే! ఏమో, యీలోగా యీపిల్లలేమవుతాయో! ఏనీళ్లు కావలసివస్తాయో! ఎటొచ్చి ఏమి జరిగినా, మా ఆవిడకేమిటి చెప్పగలను? మాబాబులు బతకనిస్తాడా నన్ను? వాడు 'నాకొద్దంటే', రోజూ జిలాబీ, స్వీట్లూ, యింకెవరికి తీసుకురాను!—అని పరిపరివిధాల అదే మథనగా వుండేది నాకు! సంసారాన్ని మించిపోయిన యీ విచిత్రజంఝాటంతోటి రాత్రిళ్లుకూడా ఆదమరచి నిద్దరట్టేది కాదు. అప్పుడప్పుడు జేవో పాడు కలలూ, పీడ కలలూ కూడాను! అన్నీ ఆ పిచుకపిల్లలని గురించే! అల్లాంటి కల ఏదన్నా వస్తే, ఆ మర్నాడంతా, మరీ ఆందోళనగా వుంటూ వుండేది.

ఒకనాడు—

రోజంతా ఆఫీసులో కొట్టుకు కొట్టుకొచ్చి, 'కేరియర్' మెతుకులు నాలుగు కతికి చుట్ట ముట్టించి, పడకకుర్చీలోనే అలాగ ఎప్పుడు కన్నుమూశానో గుర్తు లేదు. ఏమూలనుంచో గది అంతా పొగ కమ్ముడం మొదలెట్టింది. చీకట్లో నేను తడుముళ్లాడుతుండగానే గమ్మున మంట లందుకున్నాయి. ఎల్లా ఎగిరానో, నేను ఫాను అందుకున్నాను. గూటిమీద టార్చిలైటు వేసి చూశాను. పిచుకపిల్లలు ఒక్కటీ అక్కడ లేవు! గోడకన్నంలో చూద్దామని పరుగెత్తబోయాను. అటు పెడ అంతా ఒకటే అగిడిమంట! 'హరికేన్' లాంతరు వెలిగిద్దామని, అగ్గిపెట్టెకోసం జేబులో చెయ్యిపెట్టేసరికి, కిచకిచమని పిచుకపిల్లలు తగిలాయి. వేలు చుర్రు మంది!—దాంతో మెలకువ వచ్చి చూసుకుంటే, వళ్లంతా ముచ్చెమటలు పోసివుంది. వేళ్లలోనించి జారిపోయిన [illegible] పొగవస్తూనే వుంది, కింద! 'ఫాను'మీద [illegible]గానే వుంచి. 'అమ్మయ్య'అని ఒక్కనిట్టూర్పు.

ఆ ధరల చీటీ ప్రతిదీ ఆశ్చర్యం కలిగించేదే



ఉత్పత్తి సహకార పద్ధతులమీద ఏర్పాటు చెయ్య బడింది కాబట్టీ, సరుకు ఫ్యాక్టరీ నుంచి ప్రజలకు సరాసరి పంపకం అవుతోంది కాబట్టీ యం. సి. హెచ్. గుడ్డల ధరలు ఎప్పుడూ సరసంగానే ఉన్నవి. అవి కచ్చితంగా మీ హితవు కోరి ఏర్పరుప బడ్డవి.

ప్రతి చీటీలోనూ తగ్గింపుధర వేసిఉంది. ఈ గిరాకీ తరుణంలో ఇది మీకు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకోనండి. అందమైనవి, ఉపయోగకరమైనవి, సరికొత్త ఫ్యాషన్లవి మీకూ మీ కుటుంబానికి కావలసిన గుడ్డలు సర్వం మీరు వీరి కోరి కొనటానికి మా సేల్సు ఎంపోరియంలో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నవి.

★

మద్రాసు సహకార చేనేత వస్త్రాలు

సరసమైన ధరలలో సరికొత్త సరుకు

★

మద్రాస్ హాండ్‌లూం వీవర్సు' ప్రావిన్షియల్ కోఆపరేటివ్ సొసైటీ లి.

"హాలోవేస్ గార్డెన్స్", 34, పాన్థియన్ రోడ్,

ఎగ్మూరు, మద్రాసు.


పీడితులైన పిల్లలకు అనేక పుష్కరాలనుంచి సేవ



పసితనమున బల్ల (లివర్) వ్యాధిచే పీడించబడుతూన్న వారికి జమ్మివారి "లివర్ క్యూర్" అనేక పుష్కరాలనుండి సహాయకరమాటచే వేలానవేలు అమూల్య ప్రాణాలు రక్షింప బడినవి.

ఈ వ్యాధిని నిర్మూలించుటకు, డాక్టర్లు సామాన్యావస్థలో "సింపుల్" క్యూరును, క్లిష్టావస్థలో 'కాంప్లికేటెడ్' క్యూరునూ చికిత్సగా వాడుచున్నారు. 'సింపుల్' లివర్ క్యూరు చిన్న మోతాదుల వాడుక, ఆకలినీ జీర్ణశక్తినీ వృద్ధిపరచి, మలబద్ధకమును పోద్రోలి లివరు, స్ప్లీనులు క్రమపద్ధతియందుండునట్లు చేసి, వ్యాధులు రాకుండ ఉపయోగించును.

పిల్లలందు లివర్, స్ప్లీనులు తల్లిని బట్టి యేర్పడుతాయి. దీనిని అనుసరించు కొనియే 'జమ్మివారి టానిక్' ఆయుర్వేద సిద్ధాంతాను సారంగా తయారైనది గనుక, బల్లవ్యాధిచే పీడింప బడిన పిల్లల యొక్క తల్లులు గర్భిణులైనప్పుడు ఈ 'జమ్మివారి టానిక్' ను సేవించుట ఉత్తమం.



జమ్మివారి

లివర్ క్యూర్

అన్ని చోట్లా దొరకును:

జమ్మి వెంకటరమణయ్య & సన్సు

మైలాపూర్, మద్రాసు, ఫోన్ నెం. 8139.

ఇతర చోట్లు:

బెజవాడ విజయనగరం కలకత్తా బొంబాయి లక్నో బెంగుళూరు తిరు౹౹

SISTA'S

కాని, ఆ మర్నాడంతా, ఏపని చేస్తున్నా అదే ధ్యాస! ఒకవేళ, నిజంగానే యిల్లంటుకుంటే? ఆ పిల్లలు ఎగరగలవా యింకా? పైకిటికీతలుపు వేసిలేదుగదా, కొంపదీసి?—అని పరిపరివిధాల పోసాగింది మనస్సు.

దానికి తోడు యింకో సమస్యకూడా జతపడింది నాకు. రెండురోజులనించి, ఏకారణంచేతనోగాని, నేను పెట్టిన మెతుకులూ, నీళ్లూ అవి ముట్టుకోడం లేదు. పిచుకలకికూడా అజీర్తి చెయ్యడం వుంటుందా? ఏకాదశి వుపవాసాలలాంటి నియమాలేమన్నా కాదుగదా? ఏ జబ్బేనా చేస్తే, వాటికి వేరే మందులుంటాయా? అసలు, మందు యివ్వడం ఎలాగ?—అని యిలాగ యోచిస్తే, వెధవపిచుకలు—రోజూ చూసే మామూలుపిచుకలు—వాటినిగురించే మనకి యింత బొత్తిగా ఏమీ తెలియదేమా అని ఆశ్చర్యం వేసింది.

అప్పుడు చప్పున మా వెంకట్రావు గుర్తొచ్చాడు—'వెర్రి వెంకట్రా'వనికూడా చాలామంది వాడిని పిలవడం కద్దు. ఎవరికీ అక్కరలేని సంగతులు కొన్ని వాడు ప్రత్యేకంగా 'స్టడీ'చేసేవాడు. అందరికీ తెలిసిన అంశాలే మరికొన్ని, వాడొక్కడే మొట్టమొదటిసారిగా కనిపెట్టినట్టు—

"బియ్యం కడిగెయ్యడంవలన చూశావూ, ఒరేయ్ 'బీ-వన్' అనే ముఖ్యమైన విటమినూ—" అంటూ వుపన్యాసాలు కొట్టేవాడు.

"విటమిన్ ఆహారం—గడ్డి" అనే వుద్గ్రంథం ఒకటి రచిస్తున్నాననీ, తానువినా తతిమా మానవులు యావన్మందీ ప్రపంచంలో అనవసరముగా, బాజుగా "విటమిన్ ఆహారం—గడ్డి" అనే గ్రంథం ఏమీ రచించకుండా బ్రతుకు వ్యర్థంచేసుకుంటున్నారనే నమ్మకంతో వ్యవహరిస్తూవుండేవాడు.

అయితేనేం, వెర్రికి వెయ్యి విధా లంటారు. అందులో ఒకటి రెండు విధాలయినా మంచివి వుండకుండా పోవు. అల్లాగే, మా వెంకట్రావువై పరీత్యాలలోకూడా కొంతకొంత అద్భుతపాండిత్యం లేకపోలేదు. పైగా, వాడి అభిమానవిషయం ఏదయినా సరే, అడగడమే తరువాయిగా, మళ్ళీ ఆపమనేవరకూ, అనేక వివరాలు ఏకరువెట్టేస్తాడు. యిప్పుడు యీపిచుకల వ్యవహారం కాస్త వాడి చెవినేస్తే?

వేశాను—ఆ రోజునే, ఆఫీసులో. అనుకున్నట్టుగానే వాడు పిచుకలు - వాటిల్లో రకాలు, కాలాన్నిబట్టి అవి దేశాలు మారడం, పిచుక జీర్ణకోశంయొక్క లక్షణాలు, విలక్షణాలు—యిలాగ ఒక పెద్ద పిచుకల పురాణం చెప్పజెప్పేశాడు.

ఏ క[illegible] [illegible]గ వాడు చెబుతూనే వున్నాడు—నేను వింట[illegible] [illegible]ద కాగితాలు ఏ రెండు తర్గిం[illegible]చానో—మళ్ళీ హెడ్ గుమాస్తాగారి దగ్గరనుంచి కబు రొచ్చేవరకూ ఆఫీసుసంగతే పరగడు పయిపోయింది ఆపూట!

"ఏమోయ్, మీవాళ్లు పుట్టింటికి వెళ్లినట్టున్నారేం, పాపం" నేను విస్తుపోయాను! హెడ్గుమాస్తాగారు నన్ను కుశలప్రశ్నలు చెయ్యడం అరుదని కాదు. కాని, అలాగ హఠాత్తుగా—ఆఫీసులో కబురెట్టి—

"అవునండి—ఏదో ఉపనయనం అని — నాకు సెలవు దొరక్క—"

"నాకు తెలియదనా చెబుతున్నావు?—పాపం, నీకు బొత్తిగా వూసుపోవటం లేదుకాబోలు—"

"దానికేంలెండి—ఏదో, వస్తుంటాయండి—"

"ఏదో ఏమిటి, ఏమి చేస్తుంటావు పొద్దస్తమానం?"

"ఆఫీసండి—"

"ఓహో, ఆఫీసా!"

నాకేదో భయమేసింది—ఆయన ఉరుముతున్నట్టనిపించింది!

"తర్వాత, కాలక్షేపాని కేవో పత్రికలూ, పుస్తకాలూ—"

"పిచుకలో—?"

గతుక్కుపడ్డాను!

"పి-చు-క-లా అండి?"

"ఊ, పిచుకలే—మనం చూసేవి రెండురకాలు—ఊరపిచుకలూ, యింకా—"

"చిత్తం, బంగారుపిచుకలండి."

"బంగారుపిచుకలు గూళ్లు బయట చెట్లలో కడతాయి."

"ఊరపిచుక లనేవి సామాన్యంగా యిళ్లలో కడతాయండి."

"పిచుకల జీర్ణకోశాలు—"

"చాలా అద్భుతం అయినవండి."

"బియ్యంగింజ లపాళంగానే తినగలవు."

"తిని అరాయించుకోగలవు."

"ఆకలయినప్పుడే తినడంచేత వాటికి—"

"అజీర్తిచెయ్యడం వుండదు."

"ఆఫీసులో మరమ్మతుకావలసినవి ఊరపిచుకలు!"

"ఆ—ఫీసులో—పిచు—కలా అండి!"

నాతల తిరిగిపోయింది!

"ఊ, బంగారుపిచుకలు కూడాను! వాటికి మరోకోటింగు వార్నిసు కావాలనేకాదూ నువ్వు 'డ్రాఫ్టు' పెట్టింది?"

"పిచు—కలు—డ్రాఫ్టా అండి?"

అంటూవుంటే మహానుభావుడు హెడ్డుగుమాస్తాగారు ఫైలు నాముందర పారేశాడు. చట్టున వేలు కరిచేసుకున్నాను! నా

కాళ్లెవరో క్రిందనించి సరికేసిన ట్టయింది! పొగమంచులో వస్తు స్వరూపంలాగ, చూచాయగా జరిగిన పొరబాటు అవగాహన కొచ్చింది. ఆవేళ వున్న పిచుకలధ్యాసలో, మావెంకట్రావు గాడు చెప్పిన అంశాలు కొన్ని అప్పటిమట్టుకు అతిముఖ్యంగా తోచాయి నాకు. అప్రయత్నంగానే అవి కాగితంమీద గిరికాను. అది ఆఫీసుమరమ్మతుఫైలు కావడం, ఆమాటలసందులోనే జవాను పట్టుకుపోయి హెడ్డుగుమాస్తాగారికి దాఖలుచేసెయ్యడం నేను గమనించలేదు. అందులోనించే ఆయన పాఠం ఏకరు వెడుతున్నాడని తెలియకుండా, నే నేదో వెర్రివుత్సాహంలో పడిపోయి, అందులోనించే కొత్తగా నేర్చుకున్న విషయాలు వాగేశాను!

హెడ్డుగుమాస్తాగారు మంచివారుకాబట్టి ఏదో రసవంతంగా నాలుగు చీవాట్లు పెట్టి మందలించి వదిలేశాడు. కాని, నాకు మనస్సులో సలపడంమాత్రం మానలేదు. వెధవపిచుకలు—ఎంతవరకు తెచ్చాయని? యింటికెళ్లగానే వాటి నేమన్నా చేసెయ్యాలని పళ్లు పటపటలాడించాను. చటుక్కున మాఆవిడా, బాబులూ జ్ఞాపకం వచ్చి, అపరాధానికి చెంపలు వాయించుకున్నాను. ఓ ఘడియ వెంకట్రావుమీదకికూడా కోపం తుపాను జమ్మున లేచింది; కాని, "వా డేం చేశాడు పాపం? యింతకీ యీవేళ లేచిన వేళావిశేషం" అని సరిపెట్టుకోబోయేను. ఏమయితేం, తగిలిన వేలికే మళ్లీమళ్లీ తగిలినట్టు, ఆ పిచుకలు అన్నం మెతుకులు ముట్టకపోవడం, రాత్రి ఆ పీడకలా, ఆఫీసులో మళ్లీ యీ అభాసా మొత్తంమీద ఆవేళ యింక నా మనస్సు మనస్సులో లేకుండాపోయింది. ఏదో చెప్పలేని ఆవేదనా, బెదురూ పట్టుకున్నాయి. సాయంకాలం ఆఫీసునించి బయలుదేరుతుంటే, టెలిగ్రాఫుబంట్రోతు సరిగ్గా గుమ్మందగ్గరే ఎదురుపడ్డాడు. ఇవాళో రేపో మాఆవిడా, పిల్లాడూ వచ్చేస్తారని అనుకుంటున్నదే. ఫలానాబండికి రమ్మని వాళ్లు టెలిగ్రామే అయివుంటుం దనికూడా తెలుసు. అయినా, ఎందుకో టెలిగ్రాంకవరు అందుకుంటుంటే, దడా, వణుకూ పట్టుకున్నాయి. అది విప్పబోయి తెగ తటపటాయించాను.

"ఏంరా, వచ్చిందా టెలిగ్రాం?"—మా వెంకట్రావు.

పెద్ద బరు వేదో దిగిపోయిన ట్టనిపించింది. ఆ కవరు వాడి కిచ్చాను.

"ఓ—సారీ!"—నేను గతుక్కుపడ్డాను.

"ఏమిట్రోయి, బాబూ!" అని వాడికేసి చూస్తును గదా—

అమ్మయ్య! వా డింకా కవరు విప్పనేలేదు!

"విప్పొచ్చా నేను?"

వీడి పట్టింపూ వీడూ—చంపేశాడు నన్ను.

"లేదు, జేబులో పెట్టుకెళ్లమని యిచ్చాను!"

దాంతో వాడు కవరు చించి చూశాడు. నాకేమో యింకా వుక్కిరిబిక్కిరిగానే వున్నది!

"నే చెప్పలేదట్రా! యీపోస్టలుస్ట్రయికులో వుత్తరా లందవని టెలిగ్రామే యిస్తారురా అంటే, ను వ్వేమిటో అనవసరంగా ఆదుర్దాపడిపోయావు."

"ఆవకా యేమన్నా పట్రామన్నావా? వెధవ హోటలు మెతుకులు యీమధ్య మరీ—"

"అసలుసంగ తేమిటో చెబుతావని, టెలిగ్రాం నీచేతి కిస్తే—"

"ఓరి మహానుభావా! యింతేనా? అయితే విను. రేపు సాయంకాలం ఆరుగంటలబండికి మీకుటుంబం—అనగా మహారాజశ్రీ బాబులుంగారున్నూ, ఆయనతోకూడా—"

చప్పున టెలిగ్రాం లాక్కుని యింటికి బయలుదేరాను. వాడి వెర్రి యీవేళ నాలో చూసుకుని కాబోలు, వెంకట్రావు నా వెనకాతలే ఒక్క పిచ్చినవ్వు నవ్వాడు!

ఆఫీసుకూ మాయింటికీ అరమైలుదూరంకంటే ఎక్కువ లేదు. కాని, నా కాసాయంకాలం ఆరుక్రోసులు నడచిన ట్టనుపించింది! "ఉస్సురని" యిల్లుచేరుకునేసరికి ఆశ్చర్యం! లోపల లైటు వెలుగుతోంది. కిటికీతలుపులు తెరిచున్నాయి. ఫాను తిరుగుతోంది!

ఇవాళే మావాళ్లు దిగేరేమి టని టెలిగ్రాం మళ్ళీ పరకాయించి చూశాను. మర్నాడు తారీఖే వుంది. నా కంతా అయోమయముగా తోచింది. తలుపు తట్టాను, కొట్టాను. కొంతసేపటికిగాని తాళం పైనే వేసున్న సంగతి నేను గమనించలేదు. తొందరగా తాళం తీసి, ఒక్కవిసురున లోపల పడ్డాను. యింట్లో ఎక్కడా మనుష్యుల జాడ లేదు. నామంచంనిండా మాత్రం గడ్డిపరకలు కనుపించేయి. దాంతోటి ఎందరిమీదనో అక్కసు, ఎన్నిరోజులదో నా ఆగ్రహం ఒక్కసారిగా పిచుకలమీదకి తిరిగింది. పిచుకలు అప్పటికే—ఎందుకో గాని—తెగ గోల చేస్తున్నాయి. ఎంత యత్నించినా ఒక త్రోవకు రాకుండావున్న నా వ్యూహాలకి మధ్య మధ్య యీ కిచకిచలుకూడా గుచ్చుకు చిక్కులుపడి, మరింత పిచ్చెక్కించాయి. ఆమధ్య హరిద్వారం యాత్రలో పట్టుకొచ్చిన చేతికఱ్ఱ పక్కగదిలోనుంచి యీడుచుకొచ్చాను. ఫానుకిందికి వెళ్లాను. ఆవేశంతో పైకి చూసేను. ఆపిచ్చుకగూడుమీదికి బ్రహ్మాస్త్రం ప్రయోగించబోయేసరికి, గుర్తొచ్చింది. ఫాను తిరుగుతూఉందనీ, కఱ్ఱ తిరగేసి పట్టుకున్నాననీ.

చేతికఱ్ఱ సరిచేసుకునేసరికి చేతికేదో చల్లగా తగిలిన ట్టయింది. దీపం వెలుతురులో అరచెయ్యి విప్పి చూసుకున్నాను—నెత్తురు!

కళ్లు చీకట్లు కమ్మాయి! తల తిరిగింది.

రెండునిమిషా లలాగే కళ్లు మూసుకుని నిల్చుని, గదంతా కలియచూశాను. నే నున్న చోటికి ర ... గానే—

చిన్న నెత్తురుమడుగు!—

దానిమధ్య ఒక పిచుక పడివుంది!

ఆనవాలుపట్టాను—అది తల్లిపిచుక!

ఉండివుండి ఒక రెక్క యింకా ఎగరేస్తూంది! పెద్ద ఆదుర్దాతో నీళ్ళగదిలోకి పరిగెత్తాను. ఏమి చెయ్యాలో నాకు రూఢిగా ఒక్క వుపాయమూ తోచలేదు. అంత పురాణమూ చెప్పిన వెంకట్రావుకూడా పిచుకలకి యిలాంటి ప్రమాదావస్థ తటస్థపడ్డప్పుడు చెయ్యదగిన చికిత్స ఏమిటో చెప్పాడు కాడు. మెరపులలాగ రకరకాల యోచనలు నాబుర్రలో గడిబిడిగా పరుగులెత్తి పడిపోయాయి. మళ్ళీ నే నా పిచుకపక్కని చేరుకునేసరికి నాచుట్టూ ఒక బాల్చీనీళ్ళూ, మందు దూదీ, వేసులైనుసీసా, కొన్ని పౌడర్లూ, పాతగుడ్డలూ ఏమేమిటో వస్తువులన్నీ చేరుకున్నాయి. దూది తడిపాను. చుక్కచుక్కగా పిచుకరెక్కలమీద నింపి స్నానం చేయిస్తున్నాను.

"అదేటండీ బాబూ!"

ఉలిక్కిపడ్డాను. పనిమనిషి గవరయ్య—కారియరుగిన్నెలు తోమి, పక్కవేసిపోడాని కొచ్చాడు. ఏదో తప్పుచేస్తూ పట్టుపడ్డవాడిలాగ నేను గాభరాపడ్డాను.

"యీ పిచుక—పాపం,—అదే,యిందాకా నేను ఆఫీసునుంచి వచ్చేసరికే— ఏ మం దెయ్యాలో నీకేమన్నా......"

గవరయ్య వంగునే పరకాయించిచూశాడు.

"పాణం పోయిందండి!"

"ఏమిటి? ఎవరికి? అదేమిటి గవరయ్యా?"

"అదేటి బాబూ, యీమాత్రానికే యింత యిశారం పడతారేటిండి! యెదవపిసికలు, రోజు కెన్నో యిల్లా సత్తూనేవుంటాయండి. సీపు రట్టుకొత్తానుండండి!—"

అంటూ గవరయ్య వసారాలో కెళ్ళాడు. నేను మంచం చేరుకుని అలాగే వొరిగేను. కడుపులో ఏదో దేవేస్తున్నట్టనిపించింది. కళ్ళల్లో మళ్ళీ నీళ్ళు—గవరయ్య ఎక్కడ చూసిపోతాడో అని వుగ్గబట్టుకున్నాను. నాప్రయత్నం లేకుండానే, నా చూపులు పిచుకగూడు చుట్టు ప్రక్కలనే, విడవకుండా తచ్చాడసాగాయి.

"గిన్నెలడేస్తే తోమేస్తానండి!—"

"నే నింకా భోజనం చెయ్యలేదు—పొద్దున్నే తోముదుగానిలే—"

"అయితే, నే యెడతానుండింక."

"ఆ— చూడు, గవరయ్యా, అక్కడంతా కాస్త కడిగెయ్యి"

"కడిగానండి!"—

"ఆ మ ... గంగా—"

"ఏ మ

"అ ... చూడు—యింకా అలాగే—"

"ఏటిబాబూ, అంతా తోమి కడిగేశాను—యింకా మరకంటా రెక్కడుండి?—"

"అదేమిటి గవరయ్యా—యింకా అంతమరక స్పష్టంగా కనిపిస్తుంటే—"

"మీా బెమగానండి, అక్కడేం లేదుండి! మరోపాలి కావలిత్తే, మీా యెదురుగానే తోమేత్తాను సూడండి—"

అని గవరయ్య మళ్ళీ వసారాలోకి వెళ్ళాడు. నేను తిరిగీ పిచుకగూడుకేసి చూస్తున్నాను. అంతట్లోకే గూటిలోనించి ఒక చిన్నపిచుక "కిచకిచ"మంటూ క్రిందికి తొంగి చూసింది. ఒక్కుమ్మడిగా మరికొన్ని కిచకిచలు చెలరేగాయి. తొంగిచూసిన పిచుకపిల్ల రెపరెపమని రెక్కలాడించుకుంటూ గాలిలోకి ఎగిరింది.—కాదు, కాదు, దూకేసింది! గమ్మున గడ్డిపరకొకటి నాకళ్ళమీాద పడింది.

"ఇదేటిబాబూ—మళ్ళీ!"

అది గవరయ్యగావుకేక! నాచెవులకి తుపాకిగుండులా తగిలింది. అదే నెత్తురుమడుగు!—మధ్యని మరో పిచుకపిల్ల, కొనవూపిరితో కొట్టుకుంటూంది.

"గవరయ్యా!"

"బాబూ—"

"చూశావా—ఆ నెత్తురు—"

"సిత్తం, ఏదో మాయగా వుందండి!—"

"మాయేమిటి గవరయ్యా—గ్రుడ్డితనం!"

"నాకళ్ళు గుడ్డేటి బాబూ?"

"నీకు సగం, నాకు సగం—మొత్తం ఒకటే గుడ్డి!—నీకు నెత్తురు కనిపించలేదు—నాకు పిచుక కనిపించలేదు—"

"అయ్యోర్రామ, యిప్పుడు మీాయెదురుగుండా మళ్ళీ కడిగేత్తానుండండి బాబూ!—"

అంతపని చేశాడు గవరయ్య. చీపురూ, బాల్చీ పెట్టెయ్యడానికని నీళ్ళగదిలోకి వెళ్ళాడు. అతిబెదురుతో పైకి తిప్పిన నాకళ్ళు ఒక్కసారి జిగేలుమన్నాయి. "గవరయ్యా" అని మంచంమీాద నుంచి ఒక్క వురుకు వురికాను. "బాబూ" అంటూ గవరయ్య ఒక్క వురుకున పరుగెత్తుకొచ్చాడు.

"ఆపు—ఆపు!"

"ఏటిబాబూ? అల్లా వొణుకుతున్నారు—?"

"ఆ ఫాను!—స్విచ్చి—"

ఆపాం! హడావిడిలో నా చెయ్యి గవరయ్యచెయ్యికింద పడి నలిగింది. కాని, యిద్దరిమనుష్యుల బలమూ, ఆ చిన్నపిచికెడు మనస్సుని ఆపలేకపోయింది. స్విచ్చి టక్కుమన్నప్పుడే, ఆ పిచ్చుకపిల్లకూడా అదే సమాధిస్థలంలో సాయుజ్యం పొందింది. పైన గూడింక సందడి లేదు—

నేను మంచంమీద కూలబడ్డాను—కళ్లనీళ్లు యింక ఆగటం లేదు—

"బాబూ, మరిసిపోయిన మొక్కు లేవన్నా—"

"ఏమిటి—మొక్కులా—అన్నావు ?—"

"అమ్మగోరుగీని యేదేవతకేనా—కోడిపిల్లా గట్రా మొక్కుతున్నారేవోనని అడిగాను బాబూ—అయిగీని సెల్లించకపోతే, మన కిల్లాగ గాపకం అవుత దంటారుండి—"

"లేదు గవరయ్యా, చంపేశాను,—నేనే—ఆ ఫాను స్విచ్చి ఆపేయకుండా వాటిని నరికేశాను—"

"మీ తెలుగానండి, రోజూ మాతరం ఫాను తిరగటం లేదుండి ? ఇయ్యాళ, ఏటో,—యింతకీ—కరమమండీ !"

అంటూ గవరయ్యా, పాపం, మళ్లీ అస్థలం శుభ్రపరచడానికి పూనుకున్నాడు.

"గవరయ్యా"

"ఏం బాబూ ?"

"ఈరాత్రికి నువ్వు యిక్కడే పడుకో—ఆ కారియరులో అన్నం అదీ వున్నాయి—"

"అన్నానికేమి లెండి బాబూ—"

"అల్లా కాదు తినెయ్యి—"

"అలాగే లెండి—మీరు తిన్నాక—"

"నాకా ? నాకింకా తిం డేమిటి—గవరయ్యా—"

"అదేటి బాబూ ! రాతిరికాడ అలాగ కంటతడిపెట్ట కూడదు—ఊరుకోండి—"

"చంపేశాను గవరయ్యా ! ఆతల్లినీ, పిల్లలనీ చూస్తూ చూస్తూ—"

"మీది వొట్టి జాలిగుండె బాబూ—అంతేగాని మీరేం చేశారుండి ?"

"అతంగ్రడిపిట్ట ఎక్కడి కెళ్లిందో రేపు తిరిగొచ్చినప్పుడా గింజలూ అవీ యింక ఎవరికి పెడుతుంది ? ఎవరిని పిలుస్తుంది ?"

"ఊరుకోండి బాబూ ! తెలుసుకుంటే, పాపం, అలాగే బాధేత్తాదుండి—"

అంటూంటే గవరయ్య కళ్లల్లోకూడా నీళ్లు గిర్రున తిరిగేయి!

ఆరాత్రి, పాపం, మాయింట్లోనే పడుకున్నాడు. ఎంత చెప్పినా మెతుకులుమాత్రం తినలే నన్నాడు గవరయ్య !—

అర్ధరాత్రివేళ మా యింటిపక్కనే పెద్ద అమ్మవారిజాతర జరుగుతోంది. ఆవరణం చాలాచోట్లు అగిడిమంటలు రగులుతున్నాయి. ఆ వెలుగులలో చిక్కటి చీకటులు చిక్కుకుపోయి, గిజగిజ లాడుతున్నాయి. వేపకొమ్మలు విసురుకొంటున్న మనిషి పళ్లమధ్యనుంచి కోడిమెడకాయ నెత్తురు కారుతోంది. లొట్టి పిట్టంత పిట్ట ఏదో దూలంలాంటి ముక్కును తెరుచుకుని నడిచివస్తోంది. "దయ్యంపిచుక బాబో !" అని పెద్దగా అరిచాను. నా నోటిలో నుంచి అయిదారు కోడిపెట్టలు గమ్మున పైకెగిరి, వీపుమీద వాలి గీరడం మొదలెట్టాయి. "మొర్రో"మంటూ కళ్లు విప్పేసరికి, నేను గవరయ్యపక్కమీద పడివున్నాను. "తల్లీ పోలేరమ్మా" అంటూ గవరయ్య కలవరిస్తున్నాడు. తతిమా రాత్రంతా యిద్దరం జాగారం చేస్తూనే గడిపాం. తెల్లారుఝామునే నాకు జ్వరం అంకురించింది!-

"నేను అనుకుంటూనే వున్నాను. అన్నంతపనీ చేసితీరారు. మీరా—?"......"కాదు, చూడూ, నేనెందుకు తోలేస్తానే—వాటిని?—ఏదో విసుగొచ్చినప్పుడు వూరికే అన్నాగాని—...." "తోలెయ్యడమా ? పోగా, ఏదోపెట్టి మరీ కొట్టేసి వుంటారు"... "రామ-రామ, పిల్లలకంటే ఎక్కువగా చూశానంటే నమ్ము!—యీబియ్యం, వెధవరేషను బియ్యం—వాటికి పడలేదో ఏమిటో గాని—"..."నాన్నా, బాబులూ, అన్నం తినవమ్మా"......

"ఊహూ—పిచుకలు—అవీ—మాడు, బాబులూ, వాటి కిక్కడ బాగా లేదట—"

"అబద్ధాలు—నేను తినను.........."

"కాదోయి నాన్నా—మా ఆఫీసుజవానుతో చెప్పేను—అంతకంటే మంచివి—బంగారుపిచుకలు తెస్తా నన్నాడు."

"నా కక్కర్లేదు—నా పిచుకలే కావాలి........."

"నాబాబు కాదూ :..........."

"ఊహు !"........

ఇలాగ, పరిపరివిధాల మనస్సులో మథనపడుతూనే మర్నాడు జ్వరంతోనే స్టేషనుకు వెళ్లాను.

వాళ్లు అడగకుండా, మొదట నేనే చెబితే కొంత బాధాపరిహారంగా వుంటుంది...కాదు, వాళ్లనే అడగనివ్వడం మంచిది. ఆ ధోరణి చూసి సముదాయించుకోవచ్చును. ఇంతకీ, అడగడానికీ, చెప్పడానికి వాళ్లు అసలంత వ్యవధి యిస్తారా ?......

బండి దిగగానే మాబాబులు గొల్లుమంటూ "నాన్నారూ, నా పిచుకలు"అనీ, మా ఆవిడ "ఏమండీ, వాటికి ఎవరనేనా సాయం వుంచేవచ్చేరా ?"అనీ నాకు వూపిరి తిరుగనివ్వరని...అనుకున్నాను. కాని, మాఆవిడ వాళ్లతమ్ముడి వుపనయనవిశేషాలు, రైలుప్రయాణం యిక్కట్టులూ, వాళ్లవాళ్ల గొప్పలు, మధ్యమధ్యని ఆవకాయజాడీల అజా, వొడియంగూట వొచ్చిందీ లేందీ...కూలివాడికి హెచ్చు రింపులూ—యిదే ధోరణిలో వుండిపోయింది. మాతామహుల యింటిలో పోగుచేసిన కొత్తబొమ్మలతో మాబాబులు మురిసిపోతున్నాడు. నాకుమాత్రం ఏనిముషంలో "పిచుకలు" అంటారో అని తుణతుణగండంగానే వుంది. కాని [illegible] వరకూ అని యిల్లు చేరుకునేవరకూ ఆగొడవ ఎత్తలే [illegible]క తప్పదనుకున్నాను. గుమ్మం తొక్కుతూ [illegible]పత లాడింది.

బావురుమంటున్న ఆ గూడు చూసి మాఆవిడ "పిచుకలేవండీ—" అంటుంది. దిగడంతోటే మాబాబులు ఆ కిటికీకేసే పరిగెత్తాడు. వాటికి మెతుకులుపెట్టే ప్లేటు అక్కడ లేదు. యింక నాపని అయింది!

"నాన్నారూ, నా పిచుకలు" అని కిందపడి దొర్లేస్తా డను కున్నాను. కాని, తెచ్చిన బొమ్మలన్నీ ఆ కిటికీలో తాపీగా సర్దు తున్నాడు, బాబులు. ప్లేటుసంగతి వాడు గమనించినట్టే లేదు!

మధ్యాహ్నంభోజనా లయేయి. నేను మంచం ఎక్కి పడు కున్నాను. బాబులు వాడి బొమ్మలతో నామీద దండయాత్రలు చేస్తున్నాడు. పని ముగించుకుని వచ్చి, మాఆవిడ, పక్కనే చాప మీద కూచుని తమలపాకులు చిలకలు చుడుతోంది.

అంతవరకూ వాళ్లు పిచుకల సంగతి ఎత్తలేదు. అయితే, ఎప్పుడు ఏవిధంగా వుప్పెనలాగ గప్పు మంటుందో అని నాకు మరీ అలజడి ఎక్కువయిపోయింది. యింక యీ వేదన భరించడం దుర్భర మనిపించింది. నేనే ప్రారంభించి చెప్పేద్దామా అని చాలాసార్లు నోటి చివరిదాకా వచ్చింది. కాని 'ఎలా చెప్పడం' అన్న సందేహం తోటి నాలిక మడతవేసుకపోయేది. చివరికి, మాఆవిడ—

"ఏవండీ, అన్నట్టు యివేళ మీరు ఆఫీసు లేదూ?" అంది.

"లేకేం. వొంట్లో బాగాలేదని సెలవు పెట్టాను."

"అవును, యిందాకా అన్నంకూడా సరిగ్గా తినలేదు; అడుగుదాం అనుకుంటూనే ఏవో మందమయ్యైపోయింది. మరేం లేదు గదా?"

"ఊహూ, ఏదో రాత్రే కాస్త జ్వరం తగిలింది."

"జ్వరమే!—అదేమిటండీ మరి, చెప్పలేరూ కాస్త? ఎంగిలికూడా పడ్డారు? డాక్టరుగారిని కబురంపించి..."

"అంత ప్రమాదం ఏమీ లేదులే—ఏదో వూరికే వులిక్కి పడితేను, వొళ్లు పులకరింత వచ్చింది—"

"వులిక్కిపడ్డారా?—అయినా ఎక్కడికి వెళ్లేరేమిటి రాత్రి పూట, అంత జడుసుకోడానికి?—"

"అబ్బే! ఏమీలేదు. యింట్లోనే—"

"యింట్లో జడుసుకోవడం ఏమిటండీ, మీసోద్యం మీరూనూ!—"

"ఆ,—పిచికలు లేవూ—అవి—"

"పిచికలా! ఏ పిచికలూ?—మీమాటలు మరీ విచిత్రంగా వున్నాయి—"

నేను విస్తుపోయాను! మాట్లాడుతున్నది మాఆవిడేనా అని పించింది.

"మన [illegible] డుకట్టుకుని వుండేవి కవూ, ఆ పిచు కలు!—"

"ఓహో, వాటిని చూసి జడుసుకున్నారా—పాపం!" అని మాఆవిడ పకపక నవ్వడం మొదలుపెట్టింది. నేను వుక్కిరి బిక్కిరయాను. గతం అంతా ఒక్కసారి మరిచిందా అనిపించింది!

నిజమే, నేను ఝడుసుకున్నది పిచుకలని చూసే! కాని, ఆవిడ అల్లా అన్నప్పుడు అదేదో చాలా హాస్యాస్పదంగానే కని పించింది. అతివిషాదకరం అయిన ఆ విపరీతసంఘటన అంతస్సు ఆవిడకు నచ్చచెప్పడం ఎలాగ?—

నా మెదడు విమానవుయింజనువేగంతో పని చేసింది. నిజం అబద్ధమయినప్పుడు, అబద్ధమే నిజంగా అవతారం ఎత్తింది. నాఅభి జాత్యమే అవతారకారణ మయింది?—

"కాదోయ్, అర్ధరాత్రివేళ మంచినిద్రలో వుండగా, పై నుంచి పెద్ద మట్టిబెల్లుపడి వులిక్కిపడ్డాను. లైటువేసేసరికి, గొల్లు మంటూ పిచికలన్నీ తుర్రుమని పారిపోయాయి!"—

"బాగానేవుంది, వెధవపిచుకలు!"

ఫిరంగి వేసినట్టుగా నేను అదిరిపోయాను!—ఆమాట జారి నందుకు రోజంతా పస్తుపడుకున్నది యీవిడేనా అనిపించింది!

అప్పుడే ఎక్కడనుంచో ఒక పిచుక తుర్రున ఫానుమీద వాలింది. గమ్మున నాకు స్ఫురణ కలిగింది. అది తండ్రిపిచుక!

గూటికేసి చూస్తునుగదా ఒకటే చిన్నముక్కు పైకి వచ్చింది.

పెద్ద పిచుక అంటోంది—"బిచిమిచ్, వాళ్లంతా ఏరీ?—"

చిన్న పిచుక చెప్పింది—"లేరు, వెళ్లిపోయేరు. ...నాకు అప్పటినుంచి వళ్లుఅంతా వొణికిపోతోంది. కళ్లనిండా నీళ్లు వస్తు న్నాయి—అమ్మ మొదట దూకింది. అమ్మతెచ్చిన గింజలన్నీ మేము తినేసేవరకూ తిరిగి రాలేదు. అన్నయ్య చూసివస్తానని వెళ్లాడు. రాలేదు. వొద్దంటూంటే అక్కకూడా రెక్క లాడించుకుంటూ కిందికి దూకింది. 'పడిపోయాను'—అని కేక వేసింది. నేను వెడదా మని ఎంత కొట్టుకున్నా రెక్కలు విడలేదు. యీమూల వొదిగి వొణుకుతున్నాను—అమ్మా, అన్నా, అక్కాకూడా నన్ను వొది లేసి వెళ్లిపోయారు—రా లేదు!"

పెద్దపిచుక తన ముక్కుతో ఎంతోసేపు ఆ చిన్నదాని వొళ్లంతా కెక్కిరించింది. వున్నట్టుండి ఒక్కసారి అవి రెండూ కూడా పెద్దపెట్టున కిచకిచ మన్నాయి. రాత్రిదృశ్యం అంతా నా మనస్సులో గిర్రున తిరిగి, కనుగొనలవరకూ దుఃఖం పొంగింది.

పెద్దపిచుక చెప్పింది: "నా బిచిమిచ్, అమ్మ మన కింక కను పించదు. అక్కయ్యా, అన్నయ్యా యింక రారు!—"

"అదేమిటండీ—అల్లా కంట తడిపెడుతున్నా రేమిటి?"— మా ఆవిడ!

"నా బిచిమిచ్! మనుషుల పొరుగు మనకు పనికిరాదని నే చెపుతూనే వున్నాను. మీ అమ్మ విన్నది కాదు. వాళ్లు మన కోసం గింజలు కడతారంది. వాళ్లనోళ్ల కదలికలు తన కేదో తెలిసి, హాయిగా వుంటా యనేది!—ఆఖరికి అమ్మా, అన్నా, అక్కా

అంతా కనిపించకుండా చేశారు ! మా అమ్మ ఎప్పుడో చెప్పింది— 'మనుషులకి దూరంగా వుండడం మంచిది'అని...నా చిన్ని బిచి మిచ్, రా—యింక నీరెక్కలు విడ్డాయి—"

మళ్లీ మా ఆవిడ అంది—"అయినా అన్నిపిచుకలూ ఒక్క సారే ఎలాగ పోయాయండీ, విచిత్రం ?"

"అదుగో చూడు, మిగిలిన ఆ రెండు పిట్టలూ ఎగిరిపోతున్నట్టుగానే—"అని, అప్పుడే పైగోడ కన్నం చేరుకున్న తండ్రీ కొడుకులను చూపించేశాను !!

క్రీస్తుతర్వాత ౧౯౪౯ సంవత్సరాల నాగరికత పూరికే పోలేదు.



ఇంటికి

చిత్రకారుడు : శ్రీ టి. యస్. రాధాకృష్ణ.

భ్రమరకీటము

శ్రీ తల్లావజ్ఝల
శివశంకరశాస్త్రి

బహుకాలమునాటి గాథ :
పలనాటను కృష్ణానది—
తీరస్థగ్రామమ్మున
వీరాచార్యుం డుండెను.

స్వర్ణకారకులములోన
జనియించిన యా యువకుడు
శ్రీ మహేశపాదపద్మ
సేవాహేవాకబుద్ధి.

ద్వావింశతి వర్షంబుల
తరుణవయస్కుండు, కాని
తన్నిర్మలమానసమున
తరుణీచింతనము లేదు.

జననికి శ్రద్ధాభక్తుల
సలుపు నాత డుపచారము,
లెపుడు మాట జవదాటం,
డిలు దీర్చుచు నుండు నామె.

పరిణయమ్ము గూర్చి తల్లి
ప్రస్తావన చేయునపుడు,
అచిరకాలముననె పెండ్లి
యాడుదు నని పలుకు నతడు.

జనకుని మరణమ్ము పిదప
జనియించిన ఋణభారము
పూర్ణముగా మోచనమై
పోయెను శివరాత్రినాడు.

స [illegible] వలన
జ [illegible] య్యాత.

సదన మొకటి మిగిలె, వేరు
స్వత్వం బేమియును లేదు.

కొంచెము కొంచెముగ నతడు
కూడబెట్టు ధనమువలన,
ప్రాతపడిన యతని గృహము
నూతనరూపమ్ము దాల్చె.

శిల్పవిద్య యభ్యాసము
చేసినాడు, చిహ్నముగా
పాలరాల విగ్రహాలు
ప్రకోష్ఠాన గానవచ్చు.

చెక్కె రమ్యచంద్రకాంత
శిలానందివిగ్రహమ్ము
పసులపుంత దిమ్మమీద
ప్రతిష్ఠించినాడు నిరుడు.

అలంకారనిర్మాణము
నం దపూర్వరీతు లెన్నొ
కొలదినెలలక్రింద నతడు
వెలయించెను నేర్పుతోడ.

గ్రామములో నన్నితెగల
కలవారల యువతులు తమ
ప్రాతనగల జెరపివైచి
నూతనముగ జేయించిరి.

స్వర్ణకారు లన్యు లున్న
చని వీరాచార్యుకడకె,
భూషణములు చేయింతురు
యోషలు సంభ్రమముతోడ.

కరగిపోసినట్టి మేల్మి
కడాని మైకాంతివాని,
ఆకర్ణాంతవిశాలము
లగు నేత్రాబ్జములవాని,

భస్మకుంకుమాలంకృత
ప్రశస్తవదనమ్మువాని,
చంచరీకగరుస్నిల
సాంద్రశిరోజములవాని,

మెలితిరిగి నల్లపట్టు
మీసమ్ముల సొబగువాని
సన్నని రుద్రాక్షమాల
సంధించిన యురమువాని,

గ్రామశాలయందుగాని
ఘట్టమ్ములమీదగాని
హట్టకములగాని, ఈశ్వ
రాలయమ్మునందుగాని,

విస్ఫారిత నేత్రంబుల
వీక్షింతురు యువతులు, తమ
పరుల సమీక్షించుచున్న
పరిగణనము చేయకుండ.

తన్మయత్వదృష్టితోడ
తన్ను విలోకించు వామ-
నయనల కుత్సాహం బే
నా డాతం డొసగలేదు.

[౨]

ఒక వాసరమున నుదయకాలమున
కృష్ణాతటినీకీలాలమ్మున
స్నానమాడి యా నాడింధము, డట
ధౌతవసనములు ధరించి, భస్మము

ఫాలభాగమున దాలిచి తిరుగ
భూతేశాల పురోభాగమును
జేరి, హస్తములు చేర్చి శిరమ్మున
భక్తిభరమ్మున ప్రదక్షిణమ్ములు
చేసినవా డా శివాలయమ్మునకు.

ఆవల స్వీయగృహాభిముఖుండై
వీరాచార్యుడు వెడలుచుండగా
అభిముఖమ్ముగా నరుగుదెంచి యొక
యువకుం డిట్లనె నుత్సుకముఖుడై :

"పోగులజంటను పూర్తిచేసితివ ?
అంపినాడు మామయ్య నీకడకు.
జాముసేపులో మామకుమారుని
చెవులు కుట్టవలె, చెప్పవచ్చితిని."

"మంచిది, బాబూ, మరవలేదులే !
చక్కవచ్చెదను సకాలమునకే
ఒక్కించుక పని యున్నది, అయినను
శుభముహూర్తమున కభయం బిచ్చెద."

ఆవిధమ్ముగా ననిపి యాయువకు
స్వీయగృహమ్మును జేరి కలాదుడు
హసంతిలోపల నంగారమ్ముల
నునిచి, గొట్టమున నూది, కుందనము

కరగి, శలాకాకారము తేలగ
సాగగొట్టుచును పోగుల జంటను
జేసి, నేరుపున జేరిచి రవ్వలు
ఆరుగడియలకు నాయిత మొనరిచె.

మరల వచ్చి యా తరుణవయస్కుడు
"వేగమె రావలె వీరాచార్యా,
ఎల్లరు నీకై యెదురుచూచెదరు"
అని సంభ్రమమున నాహ్వానించెను.

"నీవు ముందు పద, నిముసములోనే
బయలుదేరెదను బాబూ !" అనుచును
లేచి తోడనే యాచార్యుడు తన
కాలుసేతులను కడిగి, అంసముల

మేలిసాలువును దాలిచి, పోగులు
శ్రావణముం గొని, గ్రామణియింటికి
బయలుదేరి చనె ప్రసన్నముఖుడై.

[౩]

ఆ గృహస్థు తన్ను నాదరించు పిదప
కర్ణవేధ రుక్మకారు డాచరించె.

చెవులు కుట్టువేళ
గాఢముగను స

చిన్నవాని ముఖము శిల్పియాననమ్ము
ఒక్క పోల్కి నంట పెక్కుమంది కనిరి.

అందు గొంద రెంతో అబ్బురమ్ము నొంద
కొలదిమంది మిగుల కోపగించినారు.

నాటి సందె వేళ నదీతీరమందు,
ఉడుకునెత్తు రున్న యువకు లొక్కచోట
చేరి, మంతనమ్ము చేసి, సుందరాంగు
విశిని చిదుకగొట్ట నిర్ణయించినారు.

[౪]

గగనహంసము మునిగిపోవగ
క్రమక్రమముగ పశ్చిమాశా
సరసిలోపల, మందదీధితి
జగతి గ్రమ్మకొనెన్.

ముసుగు దాల్చిన క్రుద్ధయువకులు
ముగురు నాడింధముని యింటికి
పయనమయిరి క్రమక్రమమ్ముగ
బహుళతమసములో.

పోయి యాతని గృహారామము
పొంత చాటుగ వేచియుండిరి
కొంతతడవు శుభక్షణమ్ముల
కొరకు నోపికతో.

పిదప నొక్కడు తోటలోనికి
మృదుపదమ్ముల జేరి చూచెను
జాలమార్గము వెంట నల్లన
జాగరూకతతోన్.

నిండుగా భస్మమ్ము దాలిచి
నిటలతటమున నాకలాదుడు
చిన్ని చప్పరమందు నిలిపిన
శివుని విగ్రహమున్.

జేరి సాష్టాంగప్రణామము
చేసి, యుత్థితుడై, మహేశుని
కొండంగె మృదువుగ
తో.

భక్తిభరమున రుక్మకారుడు
పాడుచుండగ ధూర్తయువకుని
చిత్త మెట్లో అల్లనల్లన
మెత్తబడిపోయెన్.

స్తోత్రమయ్యెడు వరకు నట్లే
చూచుచు న్నిలుచున్న ధూర్తుడు
మెల్లమెల్లన బోయి చేరెను
మిత్రయుగళంబున్.

ఆలకించుచు వారు తద్వృ
త్తాంత, మేమియు జేయనేరక
దుష్టకృతి విరమించి నాటికి
తొలగి చనినారు.

[౫]

ఆవల నింకొక్క రేయి
నందరు కృష్ణాతటమున
జేరి, దురాలోచనములు
చేయసాగినారు మరల.

కల తెరంగు శాంతముగా
గ్రహియింపక వేగిరపడి
దండనీతి ప్రయోగింప
ధర్మము కా దనియె నొకడు.

ఒక్క వేళ దోష మున్న
ఉభయనిష్ఠ మగును గాని
దండించిన నం దొక్కరి -
దాన లాభ మే మనియెను.

వేరొక్కడు కోపముతో
వీరాచార్యుడు పురుషుడు
కావున నే దేహశుద్ధి
కావలయును వాని కనియె.

వివిధకుటుంబములలోని
వెలిచవి చపలలకుగూడ
శాస్తి జరుగవలయు, గాని
సాధ్యము కా దనియె నొకడు.

సంశయమ్ము బాపికొనుట
సమంజసము, కాని మనకు
సత్య మెట్లు తెలియు వాని
జావ మోదకుందుమేని ?

బెదరింతుమ యేని వాడు
భీతచిత్తుడై నిజమ్ము
వెళ్ళగక్కును మన చేతుల
వేణుదండములను గాంచి.

పక్షాంతరమందు వాడు
భయభ్రాంతుడై నిజమ్ము
గప్పి, బొంకులాడి తనను
గాచుకొనం జూచు నేమొ !

ఉన్న యుపాయమ్ములలో
ఉత్తమమయినది సామమె.
ప్రథమవారమందు దాని
ప్రయోగించి చూడవలయు.

ప్రేమవృత్తసంగ్రహాన
బిభీషికలకన్న, కామి
నేర్పుమీర నుబ్బవేయ
నిజము బయలబడునుగదా !

వివిధగతుల నిట్లు మిగుల
విచారించి విచారించి
స్నిగ్ధసరణి ననుసరింప
నిర్ణయించినారు వారు.

[౬]

శిల్పి యొక్క సందెవేళ
శివాలయమునుండి వెడలు
సమయమునకు బోయి వారు
స్వాగతమ్ము పలికినారు.
మంచిమాటతోడ నదీ
మార్గమునం గొనుచు నతని
కూలమునం దొక్కచోట
కూరుచుండ బెట్టినారు.

వాని గాత్రవైభవమ్ము
వయసు గుణగణమ్ము గలిపి
అభినుతించినారు వాని
యదృష్టమ్ము బహువిధాల.

అఖిలభాగ్యములకు మూల
మమ్మవారి కటాక్షమ్ము
కాని వేరు లేదనుచును
కలాదుండు పలికినాడు.

"మంచి మాట ! కావుననే
మన గ్రామాంగన లెందరో
నిన్ను వలచుచున్నట్టులు
నిదర్శనాలు కలవు సుమీ !

కరణము దౌహిత్రిసుతుడు
గ్రామణి మేనల్లుకొడుకు
శ్రేష్ఠికుమారుడు నాయని
చెల్లెలి పుత్రుండు కూడ—

అచ్చముగా నీరూపం
బచ్చున దిగినట్లు మాకు
కానవచ్చుచుంట కేమి
కారణమో చెప్పు"మనిరి.

"బాబులార, మీమనసుల
బాధపెట్టుచున్న భూరి—
సంశయమ్ము దెలిపినారు ;
సత్యము వివరింతు, వినుడు !

నేటివరకు నామనస్సు
నిక్కముగా పరస్త్రీల
మీది కేగలేదనుచో
మీరు విశ్వసింపవలయు.

తన్మయత్వ మొంది తరచు
తరుణులు వీక్షింతు రెవని
నతని రూపు వారిమతుల
నచ్చుపడుట సహజమ్మే.

భ్రమరకీటవృత్తాం
ప్రకారమ్ము లో

రూపరేఖ లచ్చుపడును
రూఢిగాను తనువులందు.

కలదు మనకు నిదర్శనము :
గతవర్షముకంటె నిపుడు
గ్రామములో కోడెదూడ
గమి ప్రవృద్ధ మయ్యెగదా ?

పాలరాతి నందిబొమ్మ
పసుల పుంతలోన చూచి
గోవులు పెట్టినవి కావె
కోడెదూడ లెన్నిటినో ?

ఇంక పరస్త్రీలమాట
లెపుడు మనకు వల" దనుచును
అచటినుండి లేచి యింటి
కరిగినాడు కలాదుండు.

నాటిరాత్రివేళ భోజ-
నమ్ము చేయునపు డతండు
వివాహమ్ము చేసికొందు
వేగముగా నని వచించె.

హర్ష బాష్పములను విడిచి
యతని తల్లి చేతు లెత్తి
ఆదిదంపతులకు మ్రొక్కి,
ఆత్మజు నాశీర్వదించె.





చంటిపాప

—చిత్రకారుడు : శ్రీ హెచ్. వి. రామగోపాల్.

ఉపనిషత్ ప్రసంగము

శ్రీ నిర్వికల్పానందస్వామి

ఉపనిషత్తులనే వేదాంతము లనిగూడ చెప్పుదురు. ‘అద్వైత శబ్దమయ్యాది తిట్టుగా మారిన మన తెలుగుబాసలో నీ వేదాంతశబ్దము వికటార్థమును గూర్చుకొనినది. ఈ ప్రారబ్ధమీ యొక్క పదమునకే గాదు. త్యాగార్థసూచకములగు యాగసన్న్యాసాదిపదములకును, సంస్కృతిని దర్పణమువలె ప్రతిఫలింపజేయగల్గిన శుశ్రూషాదిపదములకునుగూడ ఈవిధమగు దుర్గతియే పట్టినది. అస్తు. అపర-సాయను లనదగు శ్రీ మోక్షమూలరుభట్టాచార్యుల వారు (*Right Hon. Professor Max Muller K. M*) డెబ్బదియారుఏండ్ల పండు వయసులో వ్రాసిన తమ తుదిగ్రంథములో ఉపనిషత్తులనుగురించి యిట్లు పల్కినారు: “ఆజీవనము నాకు వేదాంతములయం దపారమైన అభిరుచి యుండిన విషయమును నేను దాచియుంచ నక్కరలేదు. ఈ సందర్భమున స్కొపెన్‌హూర్‌తో నేను పరిపూర్ణముగ ఏకీభవింతును; అతని భావమునుగూడ నేను బోధపరచుకొనగలను. అతడిట్లనెను: “ఉపనిషత్తుల మూలము నధ్యయన మొనర్చుటకంటె విమలమును లాభకరమును అగునది మరియొకటి భూమండలమున లేదు. నా జీవనమున ఇది శాంతి నొసగినది. మరణమునగూడ నొసగగలదు.’ స్కొపెన్‌హూర్ అనాలోచితముగను, ఆషామషిగను వ్రాయు వ్యక్తి కాదు. నేనుగూడ అతని ఉత్సాహములో పాలు పంచుకొనుచున్నా నని నుడువుటకు భయమునుగాని లజ్జనుగాని పొందను. వేదాంతమువలన నేను నా జీవితయాత్రలో సాయము పొందియుండుటచే నేను ఆ ఋణమును వెల్లడించుచున్నాను...మన మెంతగా అంగీకరింపకపోయినను భారతీయతత్త్వము మనలోగూడ కొంత కల దని టెన్నిసన్, వర్డ్స్‌వర్త్, గెయిటే మున్నగు మహాకవుల వాక్యములను అటనట నున్నవానిని జూచిన స్పష్ట మగును.”

ఉపనిషత్తులవిషయమై పాశ్చాత్యకవిపండితుల అభిప్రాయమీ రీతిగ నుండగ, అది యేమి విచిత్రమో కాని నన్నయ మొదలు చిన్నయవరకు గల తెలుగుకవు లెవ్వరును—అల్లికజిగిబిగి, హరువు, ముద్దుపల్కుగల కవు లెల్లరును—ఈ యుపనిషత్తులను అనువదించుట అ[illegible], భావములనుగూడ తమ కవితలో తొణికింపలేదు. తిక్కన [illegible] తీయములను, పోతన ఉద్ధవగీతను సంపూ[illegible] ను స్పృశించి విడుచుటకూడ ఈ పట్టున గమనార్హములు. వేద-వేదాంత ప్రచారకులగు సాయనమాధవుల పరిశ్రమవలననే ఆంధ్రసామ్రాజ్యమగు విజయనగరము సంస్థాపితమై యుండెను. ఇటీవల మరల పాశ్చాత్యదేశములలో ఆశువుగ నుపన్యసించి వేదాంతమును బోధించి అపర-వివేకానందు లను యశమును బడసిన శ్రీ రాధాకృష్ణయ్యగారుకూడ ఆంధ్రులే. ఈ తుదిమొదలులను విడువుగ లభించెడి మధ్యకాలములో ఉపనిషత్తులు ఆంధ్రుల నేల ప్రభావిత మొనర్పజాలకపోయినవో—లేక ఒనర్చియుండిన ఎంతగ జేసినవో—అను విషయమును చరిత్రపరిశోధకులును, చారిత్రపరిశోధకులును, మనోవిజ్ఞానశాస్త్రనిష్ణాతులును నగు పండితులు మనకు దెలుపవలసియున్నారు. ఈమధ్యనే యొకరు ఐతరేయబ్రాహ్మణవచనము ననుసరించి ‘ఆంధ్ర’ శబ్దమునకు ‘ధర్మాంధులు’ అను నిర్వచనము నొసగియున్నారు. ఇదియును చింతింపబడదగియున్నది.

ఉపనిషత్తులు వేదభాగము లగుటవలన ముందుగా వేదము లనగేమియో పరిశీలింతము.

వేదము అనాది; అపౌరుషేయము

వేదశబ్దము జ్ఞానార్థకమగు విద్-ధాతువునుండి నిష్పన్నము. అపరశంకరు లనదగు శ్రీమదాచార్యవివేకానందులు వంగభాషలో వ్రాసిన ‘హిందూధర్మము: శ్రీరామకృష్ణుడు’ అను గ్రంథములో వేదమునుగురించి యిట్లు నిర్వచించియున్నారు: “శాస్త్రశబ్దము అనాద్యంతమగు వేదమునే తెలియజెప్పును. ధర్మమును శాసించుటకు ఈ వేద మొక్కటియే పక్షమము. పురాణాదులగు అన్యగ్రంథములు స్మృతిశబ్దవాచ్యములు. వీని ప్రమాణ్యము, అవి శ్రుతి నెంతవరకు ననుసరించునో అంతవరకే. సత్యము రెండు విధములు: (౧) మానవసామాన్యమగు పంచేంద్రియగ్రాహ్యమును, తదుపస్థాపితమగు అనుమానమువలన గ్రహింపబడునదియు నొకటి. (౨) అతీంద్రియమును, సూక్ష్మమును నగు యోగజ-శక్తివలన గ్రహింపబడునది రెండవది. ప్రథమప్రకారము ననుసరించి సంకలితమైన జ్ఞానమును విజ్ఞాన మనదగును; ద్వితీయమే వేదము. అనాదియును అనంతమును అలౌకికమును వేదనామధేయమును నగు జ్ఞానరాశి సదా విద్యమానమై వెలయుచున్నది. సృష్టికర్త సృష్టిస్థితిప్రళయముల నొనరించు

చుండుట వీని సాయముననే 1. ఈ అతీంద్రియశక్తి ఎవనియందావిర్భూత మగునో అతఁడే ఋషి. ఈ శక్తివలన అతఁడే యలౌకికసత్యము నుపలబ్ధ మొనర్చుకొనునో అదియే వేదము2."

అందువలన వేదశబ్దమునకు ముఖ్యార్థము వేదరాశి యనియు, గౌణార్థము శబ్దరాశి యనియు పర్యవసితము. శబ్దరాశియగు వేదము కూడ శ్రద్ధేయము. అది అనంతుని వాఙ్మయమూర్తి, శబ్దబ్రహ్మము. సృష్టికి పూర్వమే అనాదియగు వేదము విలసిల్లుచుండెను. ఏలయన, సృష్టి శబ్దము ననుసరించియే జరుగవలెను. భావము భాషావైశిష్ట్యము ననుసరించి ప్రకాశిత మగును. వైదికభావరాశి వైదికశబ్దములనాశ్రయించియే నేఁటివఱకు లోకమున విహరించుచున్నది. ప్రతికల్పాదియందు భగవంతుఁడనాదియగు వేదము నుచ్చరించును. ఆయనయే శబ్దార్థసంబంధమును స్థాపించును. ఏ శబ్దమున కే యర్థమో అది మొదటనే భగవన్నిర్ణయమువలన ఏర్పడును. శబ్దమువలన తదుద్దిష్టమగు అర్థమును గ్రహించుట శక్తి లేనిదే మానవుల కలవడజాలదు. ప్రథమమున భగవంతుడు వేదరూపమగు భాషాశిక్షణ నొసఁగ, లోకమున మానవభాషలు విస్తరిల్లెను. భగవంతుఁడే ఆదిగురువు. ఆయన ఉచ్చరించి ప్రకాశిత మొనరించిన వేదమునే ఋషులు పొందినారు. వేదమునకే శ్రుతి యని ఇంకొక పేరు. లిపిబద్ధము గాక గురుశిష్య పరంపరానుక్రమముగ సంఘమున వ్యాప్తినందుటవలననే శ్రుతిసంజ్ఞ. ఋషులు పూర్వము కలదానిని, ఆ రీతిగనే వినుటవలనగూడ శ్రుతి. వేదముయొక్క ముఖ్యప్రయోజనము యజ్ఞనిర్వహణము; తద్ద్వారమున ధర్మార్థకామమోక్షప్రాప్తి.

ఈ గురుశిష్యపరంపర అనాది యగుటవలన వేదముకూడ అనాది. వేదరూపశబ్దోచ్చారణమువలన ఈశ్వరుఁడొనర్చు సృష్టియును అనాది. వేదము సృష్టిపూర్వవర్తి. అందుచేతనుగూడ వేదము అనాది.

---

1. "యస్య జ్ఞానమయం తపః"—ము. ౧. ౧. ౯.
2. "ఋషయో మంత్రద్రష్టారో నతు వేదస్య కర్తారః.
న కశ్చిద్వేదకర్తా చ వేదస్మర్తా చతుర్భుజః.
యుగాంతే ఽంతర్హితా న్వేదా న్సేతిహాసా న్మహర్షయః,
లేభిరే తపసా పూర్వ మనుజ్ఞాతాః స్వయంభువా."
3. "సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్"—తై. ఆ.
4. వే. సూ. భా. ౧-౧-3; ౧-3-౨౮; 3౦ చూ.
5. బృహదారణ్యభాష్యభూమిక : ఆనందగిరిటీక—చూ :
6. కఠ, ముండకభాష్యభూమికలు—చూ :
7. బృహదారణ్యక ౨-౧-౨౦ : శ్వేతాశ్వతర ౪-౬-చూ.

ఈరీతిగ వేదము నిత్యమే యైనను ప్రతికల్పారంభమునను అది పురుషునిశ్వాసమువలె అనాయాసముగ ఈశ్వరునినుండి వెలువడుచున్నది. ఆపాతదృష్టికి స్వయంభువు వేదకర్త యని తోఁచుచున్నను, వాక్యోచ్చారణవిషయమున ఆయనకు సంపూర్ణస్వాతంత్ర్యము లేదు. విధాత పూర్వకల్ప-సృష్ట్యనుసారము పరకల్పసృష్టిని జేయును3. నూతనకల్పారంభమున ఆయన నిత్యమగు వేదమును పునరుచ్చారణ మొనర్చి, తదధీనముగ సృష్టిని నిబంధించును. పూర్వసృష్ట్యుచ్చారణములు పరవర్తితో నభిన్నత నందజాల వనుట వాస్తవము. కనుక, తదనురూపముగ నుండు నని చెప్పవలెను. ఇట్లు ఉచ్చారణావిషయమున కించిత్స్వాతంత్ర్యము ధాతకు గల దని తోఁచినను, వేదాపౌరుషేయత్వము అట్లే నిలచిపోవును. ఏ పురుషుడును వేదమునకు రచయిత కాఁజాలఁడు4.

ఈ వేదము స్థూలముగ వర్తమానకాలమున ఋక్, యజుః, సామ, అథర్వము లను సంహితాభేదములతో పఠింపబడుచున్నది. సంహితాబ్రాహ్మణారణ్యకోపనిషత్తులను నాల్గుభాగములుగ విభజింపబడి, క్రమముగ బ్రహ్మచర్య గార్హస్థ్య వానప్రస్థ సన్న్యాసాశ్రమములకీ వేదము మననార్హ మగుచున్నది.

విపులముగ వేదమునుగురించి చర్చించుట కిచ్చట అవకాశము లేదు. కనుక, వేదముయొక్క చివరిభాగము లగుటవలన వేదాంతము లనియును, వేదసారము లగుటవలన శ్రుతిశిరస్సు లనియు ప్రథితములైన ఉపనిషత్తులనుగురించి ఆలోచింతము.

ఉపనిషత్ - శబ్దనిరుక్తి

ఉపనిషత్ శబ్దమునకు అర్థము బ్రహ్మవిద్య. 'సద్' ధాతువునకు పూర్వమున 'ఉప' 'ని' అను ఉపసర్గలును, పరమున క్విప్ప్రత్యయమును చేరగా నీ శబ్దము సిద్ధించినది. ఉక్తార్థమును ద్రమిడాచార్యులు ప్రథమమున నిర్దేశింప, శంకరులు దాని ననుసరించె నని మహామహోపాధ్యాయ కుప్పుస్వామిశాస్త్రులవారు. సత్వరసామీప్యార్థముల 'ఉప' ప్రయోగము. సామీప్య మనః బాధారహితవస్తుసామీప్యము నిశ్చయనిశ్శేషార్థముల 'ని' ఘటిల్లును. ఇక 'సద్' ధాతువు విశరణ, శిథిలీకరణ, గతి, ప్రాప్త్యవసాదన, వినాశసూచకము. కనుక, ఐకాత్మ్యనిశ్చయమువలన సత్వరము సంసారము నున్మూలించు నదని ఉపనిషత్-శబ్దముయొక్క ధాతుగతార్థము5. లేక, సత్వరము నిశ్చితరూపమున ఆత్మసామీప్యము నందించున దనినను అనవచ్చును. మఱియు : ఏ విద్య నాశ్రయించి తన్నిష్ఠత నంది, నిస్సంశయముగ అనుశీలన మొనర్చిన అవిద్యాదులగు సంసారబంధములు శిథిలములై నిశ్శేషముగ వినాశము నందునో—అది ఉపనిషత్తు6. గౌణార్థమున ఏవంవిధమగు విద్యను బోధించు గ్రంథము కూడ ఉపనిషత్తు. చదువుల కెల్ల మేలి చదువు, విద్యాసారము, రహస్యవిద్య—అను అర్థములుకూడ ఈ శబ్ద[illegible] చును7. హృదయ-గుహయందు నిగూఢముగ [illegible] మండిన బ్రహ్మమునుగురించిన గురూపదేశమే [illegible] వినా

ఇది కొరకరాని కొయ్య. కనుక, మరి యొక విశేషార్థము8. విశేషము వినయముతో శిష్యుడు గురుసమీపమున నివసించుట9.

ప్రదర్శింపబడిన ఈ తొమ్మిది అర్థములలో నే యొకదానినైనను గ్రహింపవచ్చును.

ఉపనిషత్తుల సంఖ్య

వీని సంఖ్యను నిర్ణయించుట దుష్కరము. ఏల యన: గడచిన వేయియేండ్లకాలములో అప్రసిద్ధములగు సంప్రదాయములకు జెందిన పండితులు, స్వమతగౌరవస్థాపనార్థము వేదప్రామాణ్యమును చూపింపగోరెడు ఉద్దేశ్యముతో తాము రచించిన గ్రంథములకు ఉపనిషత్తు లను పేరును జేర్చిరి! భారతదేశమున వివాదముల కన్నిటికిని నేటివరకు (ఇకముందు దేమగునో చెప్పజాలము) 'హైకోర్టు' వేదమొక్కటియే! 'విస్సన్న చెప్పినది వేదము' అను నానుడి ఒకవంక విస్సన్నగారి పాండితీవైభవములను ఉపలక్షించుచు, మరియొక ప్రక్క 'వాడి వాక్కు వేదవాక్కా?' యను రీతి ననుసరించి వేదప్రామాణ్యము నాబాలగోపాలము స్వీకరించిన దను విషయమును తేటతెల్లము మొనర్చుచున్నది. వేదప్రామాణ్యము చూపనిదే ఏ మతమును నిలజాల దీ దేశమున. ఇది మనకు అర్థిముజ్జాగతమైన విషయము. కనుక, అక్బరుకాలములో ఒక పండితుడు "అల్లోపనిషత్తు"ను రచించి, మహమ్మదీయమతమునకు వేదప్రామాణ్యమును చూపించినాడు!

ఇంకను విచిత్ర మేమన: వేదప్రామాణ్యమునే యంగీకరింపని బౌద్ధతార్కికులకుకూడ, "చూడు, మీ వేదమే 'అస దేవేద మగ్ర ఆసీద్' అని శూన్యమునే సూచించుచున్న" దని వాదనలో బుకాయింపవలసివచ్చినది. అర్వాచీనులగు బ్రహ్మసామాజికులుకూడ విగ్రహారాధనను నిరసించుపట్ల వింతగా 'న తస్య ప్రతిమా ఽ స్తి' అని శ్రుతిని చూపించవలసివచ్చినది. అట్లే గౌడీయవైష్ణవులు శ్రీకృష్ణచైతన్యులవారి అవతారము నిరూపింప "మహాన్ ప్రభు ర్వై" అను శ్రుతిని పఠింతురు.

ఇట్లే వేదాంతములు అందరకును అక్కరకు వచ్చుచుండి నందువలన, నవీనముగ ఎన్ని రచింపబడినవో చెప్పజాలము. కాని, ముక్తికోపనిషత్-పఠించిన ౧౦౮ ఉపనిషత్తులనుమాత్రము ప్రాచీనము లనియే చెప్పవగును. ఉపనిషత్-బ్రహ్మయోగీంద్రులవారు కూర్చిన టీకతో అడయారువారు వీనిని ప్రకటించినారు. ఇంతకును అధికముగ దొరికిన ఉపనిషత్తులనుగూడ "అముద్రితములు" అను పేరిట వెలువరించినారు.

వేదశాఖలు : ఉపనిషత్తులు

ఋగ్వేదమునకు ౨౧, యజుస్సునకు ౧౦౯, సామమునకు వెయ్యి, అథర్వణమునకు ౫౦ శాఖలు కలవల ముక్తికోపనిషత్తు. అనగా, ఇన్ని ఉపనిషత్తు లుండవలెను. కాని, మన కిప్పుడు ౨౦౦ కంటె అధికముగ దొరుకుట లేదు. ప్రాచీనసంస్కృతినే కాపాడుకొనలేని అదృష్టదేశము మనది! ఇంగ్లండునుండి మోక్షమూలరు వేదసంహితలయొక్క మాహాత్మ్యమును, ఫ్రాన్సునుండి దేవసేనుడు ఉపనిషత్తులయొక్క గాంభీర్యమును ఎలుగెత్తి చాటుచుండినయెడల, మన దేశమునందలి పట్టభద్రులెవ్వరును, బహుశా, వీనివైపుకు దృష్టినే మరల్చియుండెడివారు కారేమో? ఈ వేదశాఖలనుగురించికూడ విపులముగ చర్చింపవలసి యున్నది. ప్రస్తుతము మనకు లభించెడి ఋగ్వేదసంహిత శైశిరీయ-శాఖాంతర్గత మనిమాత్రమే చెప్పి, ప్రస్తుత మనుసరింతును.

ఈ యుపనిషత్తులు ౧౦ లోను శంకరులవారు భాష్యము రచించినవియును, ఆయనచే భాష్యమధ్యమున నుదాహృతములైనవియును పరిశ్రమప్రామాణ్యములుగ నందరిచేతను అంగీకరింపబడుచున్నవి. కనుక ప్రసిద్ధోపనిషత్తుల శాఖల నరయుదము.

కౌషీతకీఉపనిషత్తు ఋగ్వేదీయము, కౌషీతకిశాఖాంతర్గతము; ఐతరేయోపనిషత్తు ఆరణ్యకషష్ఠాధ్యాయము.

కఠోపనిషత్తు కృష్ణయజుర్వేదీయము, కాఠకశాఖాంతర్గతము; నారాయణ, తైత్తిరీయోపనిషత్తులు తైత్తిరీయారణ్యకశేషభాగములు. మైత్రాయణీయోపనిషత్తును, శ్వేతాశ్వతరోపనిషత్తును తన్నామకశాఖాంతర్గతములగు సంహితోపనిషత్తులు. సంహితోపనిషత్తులను మంత్రోపనిషత్తు లనిగూడ యందురు.

ఈశోపనిషత్తు శుక్లయజుర్వేద-వాజసనేయసంహితాశేషము. బృహదారణ్యకము శతపథబ్రాహ్మణశేషాంశము.

ఛాందోగ్యోపనిషత్తు సామవేదమునందలి తాండ్యశాఖకు చెందిన ఛాందోగ్య-బ్రాహ్మణాంతర్గతము. కేనోపనిషత్తు తలవకారశాఖకు చెందును.

అథర్వవేదమునందలి ముండకోపనిషత్తు సౌనకశాఖకును, ప్రశ్నోపనిషత్తు పిప్పలాదశాఖకును జెందియుండవచ్చు నని ఊహ.

ప్రస్థానత్రయము

దశోపనిషత్తులు10, భగవద్గీత11, వేదాంతసూత్రములు12ను కలసి ప్రస్థానత్రయ మనబడుచున్నవి. చివరి రెండునుగూడ

---

8. *Upanishad means a confidential Secret Sitting—Powl Denzssen.*

9. *Upanishad means a forestgathering-desiples sitting near their teachers engaged in religious discussion Hooritz.*

10. దశోపనిషత్తుల మూలమును ప్రతిపదార్థతాత్పర్యములతో గత శతాబ్దాంతమున నున్నవ బుచ్చయ్యపంతులుగారును; మొదటి ౫ టిని ఈ శతాబ్దమున వావిళ్లవారును ప్రకటించియున్నారు. శ్రీ బచ్చు పాపయ్యశ్రేష్ఠిగారు మొదట ౯ ఉపనిషత్తులను విశిష్టాద్వైతపరముగ గీతపద్యములలో మార్చినారు. ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, ఐతరేయ, తైత్తిరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకములు దశోపనిషత్తులు. కాని, ఏ ఆచార్యుని భాష్యమును తెలుగు కాలేదు.

11. వివిధభాష్యటీకలతో చెదలువాడ సుందరరామశాస్త్రిగారు వెలువరిచిన సంస్కరణము ఆంధ్రి కలంకారప్రాయము.

12. రి జగన్నాథరావుగారును, వావిలాల తెలుగుగ్రంథము లున్నవి.

భాష్యమువలెనే ఉపనిషదర్థమును విశదపరచుట కుద్దేశింపబడినవి. ఉపనిషత్తులు శ్రుతి. కనుక వీనికి శ్రుతిప్రస్థాన మను సంజ్ఞ. వేదాంతసూత్రములు స్వమతస్థాపనతో తృప్తినందక, పరమతఖండన గూడ చేయుచుండుటవలన న్యాయప్రస్థాన మగును. ఇక గీతలు స్మృతిప్రస్థానము. ఒక్క వేదముతప్ప మిగిలిన దంతయును స్మృతిశబ్దవాచ్యము. శ్రుతికంటె స్మృతి ప్రామాణ్యవిషయమున దుర్బలము. పరస్పరవిరోధము తారసిల్లినతావుల శ్రుతియే అంగీకార్యము.

రచనాకాలము

అస్మదాదులవలె, పాశ్చాత్యపండితులును వారి పదాంకానుసారులగు భారతీయపండితులును వేదములను అనాద్యపౌరుషేయమని యంగీకరింపరు. వీరిలో మోక్షమూలరు భట్టాచార్యులవారు వేదసంహితలరచనాకాలము క్రీ. పూ. ౧౨౦౦ అనియు, మెక్డోనాల్డు దొరవారు బ్రాహ్మణముల రచనాకాలము క్రీ. పూ. ౮౦౦-౫౦౦ మధ్య యనియు, ఉపనిషత్తులకాలము క్రీ. పూ. ౬౦౦ అనియు అభిప్రాయ మొసగిరి. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారు క్రీ. పూ. ౧౦౦౦-౮౦౦; ౩౦౦ సం.ల మధ్యకాలములో ఉపనిషత్తుల రచన యని తెల్పుచున్నారు. వింటర్నిట్జ్ దొరగారు ఉపనిషత్తులను మూడు శ్రేణులుగ గూర్చి, ఒక్కొక్కశ్రేణి కొక్కొక్క రచనాకాలమును నిర్ణయించినారు.

సంహితల సంకలనాకాలము క్రీ. పూ. ౮౦౦౦ అని బాలగంగాధరులు. వేదవ్యాసుడు వేదవిభాగకర్త యగుటవలన మహాభారతకాలానుసారము ఈ సంకలనము జరిగి ఇప్పటికి ౫౦౦౦ సంవత్సరములు దాటియుండు నని అస్మదాదుల అభిప్రాయము సంకలనమాత్రమే—రచన కాదు.

ఏకవాక్యత

ఈ యుపనిషద్వాక్యముల ననుసరించి ద్వైతాద్వైతవిశిష్టాద్వైతము లను ముఖ్యసంప్రదాయములు మూడు ఏర్పడినవి. ఇంకను కొన్ని కలవు. కాని, సూక్ష్మదృష్టితో పరిశీలించినయెడల నవి యన్నియును ఏతదంతర్గతములే యగును. ఉపనిషత్తులకు ప్రతిసంప్రదాయమువారును వెలయించిన భాష్యములు కలవు.

ఏదో ఒక తత్త్వమునే ఉపనిషత్తులు వర్ణించుచున్న వని తలంచుటవలన ఇన్ని భాష్యములు వెలువడినవి. కాని, సూక్ష్మముగ పరిశీలించి చూచినయెడల ఒకే ఉపనిషత్తునందు విభిన్నములైన మతవాదములును, ఉపదేశతారతమ్యమును గోచరింపగలవు. ఈ వైరుధ్యమును సంభాళించి అధికారి-తారతమ్యమును నిర్దేశింపగలిగిననే నిర్దుష్టమగు సత్యము లభింపగలదు. సగుణబ్రహ్మము, నిర్గుణబ్రహ్మము, భక్తి, జ్ఞానము, కర్మము, యోగము: ఇన్ని విషయములనుగూర్చి ఉపనిషత్తులు ప్రసంగించుచున్నవి. వీని నన్నిటిని యథోచితస్థానమున నిలిపి, ఏది యెవరికో నిర్దేశించిన దర్శనమే జనామోదమును పొందగలదు. ఇట్లొనర్చి ప్రాచ్యపాశ్చాత్యపండితుల మన్నన నందినది అద్వైతదర్శనము.

అద్వైతము

ఏకాత్మ-తత్త్వబోధయే అద్వైతవాణి. పైన చూపిన చిక్కులను సవరించుకొనుచు పోగా, తుదకు లభించునది అద్వైతాత్మదర్శనము. ఈ విషయమును ప్రబోధించుచుండుటవలననే శ్రీ శంకరుని భాష్యములను, రచనలను నేటికిగూడ మేధావులగు పాశ్చాత్యపండితుల దృష్టి నాకర్షించి, వారిని యోగులుగ మార్చివైచుచున్నవి. అలడోస్‌హక్స్లే, సోమర్‌సెట్‌మాగం, ఈషర్‌వుడ్ మున్నగు ప్రఖ్యాతనవలాకారులు కేవలము శంకరునకు ఉపనిషత్తులకును వాచికముగ జోహారు లర్పించుటయే గాక, ఆయాలోకమున తమ జీవనములను సరిదిద్దుకొన త్రికరణశుద్ధితో ప్రయత్నించుచున్నారు.

జీవబ్రహ్మముల ఏకత్వములు నామరూపాత్మకమగు జగత్తుయొక్క మిథ్యాత్వమును ఉపనిషత్తులు ఏకవాక్యతతో నిరూపించుచున్నవి. హస్తామలకముగ శంకరులు ఉపనిషత్సార మని నిరూపించిన సత్య మిదియే! వాస్తవమునకు ఉపనిషత్తులలో పరస్పరవిరోధకరములగు వాక్యములు లేనే లేవు. మనోవాగతీతమగు పరమవస్తువును లౌకికబుద్ధి నాశ్రయించి, లౌకికభాషలో తెలియజెప్పుటకు ప్రయత్నించుటవలననే ఈ ఇబ్బంది. ఇది గురుపరంపరగ లభ్యమగు విద్య. ఒకానొక వ్యక్తి చింతించి ఈ తత్త్వమును భాసింపజేసె ననుటకు గాని, లేక స్వ-బుద్ధివలననే దీనిని పొందగల మనుటకు గాని వీలు లేదు. గురూపసత్తివలననే ఇది చిక్కగలదు.

ఈ వేదవేదాంతములకు పుట్టినయి ల్లగుటవలననే పాశ్చాత్యదేశములలోని విశేషజ్ఞులు భారతదేశమును సమాదరించుచున్నారు. భౌతికవిద్యలలో వారికంటె మనము మిన్నలము కాదు కదా!

వీని మహిమనుగురించి వివేకానందస్వామి ఇట్లు పలికినాడు: "సమస్తములగు దేశకాలపాత్రముల వ్యాపించిన వేదముయొక్క శాసనము. అనగా, ఇది దేశకాలపాత్రవిశేషములమధ్య ఆబద్ధము కానిది. వేదమొక్కటియే సార్వభౌమధర్మ-వ్యాఖ్యాత. అలౌకికజ్ఞానవేత్తృత్వము కించిత్పరిమాణముగ నస్మద్దేశీయములగు పురాణేతిహాసాది గ్రంథములలోను, మ్లేచ్ఛాదిదేశీయధర్మగ్రంథములలోను తోచుచున్నను, సంపూర్ణమును అవికృతమును నగు సంకలితగ్రంథము లని ప్రసిద్ధిగాంచి వేదనామముతో ఒప్పుచుండిన ఏ యక్షరరాశి ఆర్యులకడ నున్నదో, అది సర్వతోభావముగ సర్వోచ్చస్థానము నధిరోహించుట కధికారి. సమస్తజగత్తునకును పూజార్హము. ఆర్యమ్లేచ్ఛాదిసమస్తధర్మగ్రంథములకును ప్రమాణ-భూమి."

దిఙ్మాత్రముగ ఈ వ్యాసమున వేద - వేదాంతముల తత్త్వము ప్రదర్శితమైనది. ఇక ఉపనిషత్తుల భా[illegible]మాధుర్యమును, భాషాసౌందర్యమును చూపించుటకు [illegible] కావలసియుండును.



ఆటనేస్తాలు

చిత్రకారుడు: శ్రీ హెచ్. వి. రామగోపాల్.



పండుగ వేళ

చిత్రకారుడు: శ్రీ హెచ్. వి. రామగోపాల్.



ఆంధ్రదారుశిల్ప సంప్రదాయములు

శ్రీ కామఋషి సత్యనారాయణవర్మ

“లోకజ్ఞతాం గమయతీతి కళా.” లోకజ్ఞతను చేకూర్చునట్టిదే కళ యని వాత్స్యాయనుని నిర్వచనము. కళలలో ప్రధానములైన కావ్యరచన, సంగీతము, చిత్రకల్పన, శిల్పసృష్టి మున్నగునవి అన్నియు విశ్వశ్రేయమునకే. రమణీయార్థప్రతిపాదకమైన వాక్యము కావ్యము. అట్లే రమణీయార్థప్రతిపాదకమైన రూపము చిత్రము. కేవలము రాగరేఖామాత్రమైన చిత్రకల్పనకంటె నిమ్నోన్నతములుగల సౌందర్యరససృష్టిమయమగు శిల్పము ఆనందరసానుభూతము. కాలానుగతముగ నీశిల్ప రసానుభూతి ప్రతిమానిర్మాణమునకే గాక గ్రామ ప్రాసాదనిర్మాణమునందును, మానవుని నిత్యజీవనమున సౌందర్యరసాన్వితమైనది. వీని నిర్మాణమును శాసించు వాస్తుశాస్త్రముగూడ శిల్పముగనే పరిగణింపబడుచున్నది. ప్రాచీనులు నిర్మించిన నగరములు వాస్తుశాస్త్రసమ్మతములు. నగరశోభకు వన్నె దెచ్చు ఉద్యానవనములు, తటాకములు, క్రీడారంగములు, రచ్చపట్టులు వీథులు మున్నగునవి కళాకారుల ప్రతిభావిశేషమున ఆనందరసదాయకములై ప్రజాబాహుళ్యమునకు విజ్ఞానప్రదము లగుచున్నవి. శిల్పి, కళాకారుడు సంఘమునకు జీవమువంటివారు. చరిత్రప్రశస్తి పొందిన తక్షశిల, నలంద, అమరావతి, కంచి, మధుర మొదలగుచోట్ల వెలసిన ప్రాచీనవిశ్వవిద్యాలయములలో తర్కశాస్త్రము, శబ్దశాస్త్రము, ఆధ్యాత్మికశాస్త్రము, చికిత్సాశాస్త్రములతోపాటు శిల్పశాస్త్రముగూడ నిర్బంధముగా నభ్యసింపజేయవలెనని ఆనాటి విద్యాప్రణాళికలలో నున్నట్లు పరిశోధకులు చెప్పుదురు. అనగా శిల్పముగూడ నొక ప్రధానవిద్యగా ఆనాడు పరిగణింపబడినది. రాజకుమార్తెలు, రాజకుమారులు శిల్పవిద్య నభ్యసించి, తమతమ ప్రియుల చిత్రములు, ప్రతిమలను నిర్మించిరని ఎన్నో ప్రబంధములయందు, పురాణములయందు అభివర్ణింపబడినది. ప్రాచీనగ్రామపౌరశ్రామికులలో శిల్పులు, కర్మకారులే ప్రజలయొక్కయు, ప్రభువులయొక్కయు మన్ననలకు పాత్రులైరి. వివిధకళలకు సంబంధించిన వివిధవృత్తులను వంశపారం ముగా నభ్యసించి, కళారాధనతత్పరులై కాలము పు- ల్పుల ముఖ్యలక్ష్యము.

బొమ్మల కొలువు :

నిత్యజీవితమునందలి కష్టనిష్ఠురముల నొకప్రక్కకు ద్రోసి ఆనందోత్సాహములతో పొంగిపొరలుటకై హైందవాచారములలో పండుగలు పబ్బములు ఏర్పాటుచేయబడినవి. ఆనందపారవశ్యమున నావిర్భూతమైనదే కళ. అట్టి కళామూర్తిని దర్శించి ఆరాధించి ఆనందించుటకు ఒక పవిత్రతిథి ఏర్పాటుచేయబడెను. ఆ పండుగకు ముందు ఒక పక్షమురోజులనుండి గృహాంగణములు రంగవల్లులతోను, గృహములు బొమ్మలకొలువులతోను అలంకరించి ఆనందకోలాహలముతో కాలము గడపు సంక్రాంతిపర్వముయొక్క ప్రాముఖ్యము ఎల్ల రెరింగినదే. ఆనాటి బొమ్మలకొలువు ప్రతిగృహమునందు ఒక కళాప్రదర్శనశాల. శిల్పుల కళాకౌశలమును దర్శించి ప్రజానీకము కళారసాస్వాదనమున ఆనందపరవశులై శిల్పుల కృషిని ధన్యము చేసి తాము ధన్యు లగుదురు. హస్తకౌశలములతో నిర్మాణనైపుణితో కళాద్యోతకములైన ప్రతిరూపము, శిల్పియొక్క ప్రతిభావికాసముతో ఆకర్షకమగు ప్రతిసుందరరూపము ఈశ్వరవిభూతిగా భావింపబడి ఆరాధింపబడి నిత్యనైవేద్యములతో పూజింపబడుచున్నది. ప్రాచీనులు ప్రజల జీవితములను ఆనందమయ మగుటకు కళలతో లంకె వేసి కళాభివృద్ధికి, కళాపోషణమునకు దోహదము చేసిరి.

దేవాలయములు, మూర్తినిర్మాణము :

సర్వవిదులైన మహర్షులు జగత్కర్తయు, సర్వాంతర్యామియు, అవాఙ్మానసగోచరుడును అగు పరమేశ్వరు నారాధించుటకు, పరమేశ్వరునియొక్క అనంతలీలలు స్ఫురించునట్లు వారివారి సంప్రదాయముల ననుసరించి వారివారి యిష్టదైవములను ధ్యానించు శ్లోకములలో తదనుగుణమైన రూపులు భావించుకొని మానసములయందు మూర్తులను రచించుకొనిరి. రూపరహితుని తమ మానసిక దృష్టికి గోచరించునట్లుగా భావరేఖలలో చిత్రించుకొన్నారు. మహర్షుల ధ్యానశ్లోకములలో నిబంధింపబడిన మానసమూర్తిని ధ్యానించి భావించి స్థూలరూపములో చర్మచక్షువులకు గోచరించు

నట్లు, స్పర్శకు తెలియునట్లు శిలనో, దారువునో ఆధారముగా జేసికొని ప్రతిమాకల్పన చేయగల్గుటయే శిల్పియొక్క ప్రతిభావిశేషము. అనంతకల్యాణగుణపరిపూర్ణుడైన పరమేష్ఠి నెరుంగుటకు, ఆయన మహత్వస్ఫురణ కల్గుటకు ప్రతిమ ఒక సాధనమాత్రమే. నటరాజమూర్తి, బుద్ధభగవానుడు, అమరావతీచిత్రములు, నాగార్జునకొండ శిల్పములు, నిరుపమానశిల్పశోభతో మిన్నంటు దాక్షిణాత్యదేవాలయగోపురములు మున్నగువాని దర్శనము అనిర్వాచ్యమైన ఆనందానుభూతిని, ఆధ్యాత్మికశాంతిని కలుగజేయును. ఇట్టి పవిత్రకళకు స్థానమై అనేకప్రజాకోటి నాకర్షించుచున్న దేవాలయములే ఒకనాడు హిందూసామాజికజీవితమునకు కేంద్రములై వెలసినవి. ప్రార్థనామందిరముగ, విజ్ఞానకేంద్రముగ విలసిల్లిన ఆనాటి దేవాలయమే శిల్పకళానైపుణ్యమును ప్రదర్శించు చిత్రశాలగా నేటికిని నిలచిపోయినది.

దారుశిల్పసంప్రదాయములు :

శిల్పసంప్రదాయములలో దారుశిల్పమున కొక ప్రత్యేకత గలదు. దేవాలయములలో శాస్త్రసమ్మతమైన దేవవాహనములు నిర్మించుటకు ప్రాచీనకాలమునుండియు దారువు ఉపయోగింపబడినది. సున్నితములైన లతాచిత్రములు, ద్వారతోరణములు, శిలలో చెక్కుటకుముందు దారువుతో ఒక మాతృకను తయారుచేసికొని దానినిబట్టి శిలలోని కనువదించుట ఒక సంప్రదాయ మని కొందరి యభిప్రాయము. ఈ విధానము సాంచీస్తూపశిల్పరచనలలో అవలంబింపబడినట్లు కొందరు పాశ్చాత్యశిల్పశాస్త్రకోవిదులు నిరూపించుచున్నారు. ఆంధ్రదేశమున కొన్ని జాతులవారు దారుశిల్పమును కులవృత్తిగా చేసికొన్నవారు గలరు. వీరు బందరు, కొండపల్లి, తెలంగాణా ప్రాంతములందు గలరు. సోమదేవభట్టు రచించిన కథాసరిత్సాగరమునందు మౌక్తికులు అనే శిల్పులు దారువుతో హంసలు మొదలగువానిని చెక్కినట్లు కొన్ని గాథలలో అభివర్ణింపబడినది. కృష్ణాగోదావరిజిల్లాలలో నేటివరకు దారుశిల్పము, వర్ణచిత్రణము కులవృత్తిగా నవలంబించినవారిలో ఆర్యక్షత్రియు లని పిలువబడే కొండపల్లిచిత్రకారులు ప్రధానులుగా పరిగణింపబడుచున్నారు. వీరు బ్రహ్మాండపురాణాంతర్గతమైన వర్ణవైభవఖండమందలి మౌక్తికోపాఖ్యానము వారి వర్ణచరిత్రగా చెప్పుకొందురు. వీరు పౌరాణికముగా మౌక్తికకులజులయ్యును రానురాను ముక్కివారు, ముచ్చివారు అని వ్యవహరింపబడుచున్నారు. ముచ్చిపని అనగా చిత్రరచన యని వాడుకలోనికి వచ్చినది. స్వర్గీయ కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు ఆంధ్రీకరించిన "బిల్వేశ్వరీయము"నందుగూడ మౌక్తికోపాఖ్యానము గలదు. విజయనగరనాయకప్రభువులు దక్షిణదేశమునందలి తంజావూరు, మధుర మొదలయినచోట్ల రాజ్యమును స్థాపించినపుడు తెనుగుదేశమునుండి ఈ చిత్రకారుల కుటుంబములు ఆయా రాజాస్థానములకు శిల్పులుగా వలసపోయినట్లును నేటికిని వారు తెలుగుభాష నే మాట్లాడెద రనియు తంజావూరు మేన్యుస్క్రిప్ట్సునందు వ్రాయబడియున్నది.

మూర్తికల్పనయందును, వర్ణవ్యాకరణమునందును ఒక స్వతంత్రమైన విధానము వీరిలో నభివృద్ధిపొందినది. దేవవాహనములు, గ్రామదేవతల విగ్రహములు, గద్దెలపై నుంచు వీరభద్రుడు, జలకన్యకలు, పేరంటాలు మొదలగు విగ్రహములు తయారుచేయుటలోను వీరు ప్రసిద్ధి వడసిరి. కొండపల్లిబొమ్మలు వీరి శిల్పములలో ప్రఖ్యాతి వహించినవి. ఇవిగాక అనేకగృహోపకరణములకు రంగులువేయుట యందుగూడ వీరికి ప్రత్యేకప్రావీణ్యము గలదు. ఇంగిలీకము, జేగురురాయి, నీలిమందు మొదలగు ఖనిజపదార్థములతో రంగులు స్వయముగా తయారుచేసికొనెదరు. మేకవెంట్రుకలతోను, ఉడుతవెంట్రుకలతోను కలములను తయారుచేసికొనెదరు. కజ్జినూనె, అవిసెనూనె, గుగ్గిలము మొదలగు ద్రవ్యములతో 'రోగను' అను వార్నీషులు తయారుజేయు విధానములు చిరకాలముగా వీ రెరుంగుదురు. ప్రతిమలకు, తస్వీరులకు అలంకరణములకై యుపయోగించు కుందనపు రేకులను గృహపరిశ్రమగా తయారుచేసెడివారు. ఈ పద్ధతికి జెందిన చిత్రరచనను నేటికి "హైద్రాబాదీకలం" అని తెలంగాణములో వ్యవహరించుచున్నారు. ఇన్నివిధములైన ఉపకళలయందు నిష్ణాతులైన వీరు శిల్పమును పరాశ్రయ మెరుగకుండ నభివృద్ధిజేసిరి. బొమ్మలను తయారుచేసి రంగులు వేయుటలోను, రేఖారచనలలోను వీరియం దొక ప్రత్యేకత గోచరించును. ఫలకచిత్రములు, రూపచిత్రములు మున్నగువానిలో శిరోజములు, గడ్డములు చిత్రించుటలో వీరి కలము బహునిశితముగా నుండును.

వాహనములు :

ఆంధ్రదేశమునందలి దేవాలయములలో ననేకరకములైన వాహనములతో ఉత్సవవిగ్రహములను ఊరేగించుచుండుట మనము చూచుచుందుము. శైవవైష్ణవభేదముల ననుసరించి ఒక్కొక్క దేవుని కొక్కొక్క ప్రధానవాహన ముండును. ప్రత్యేకమైన పర్వములలోను, పండుగలలోను మహారాజులు, శ్రీమంతులు చేయించిన ప్రత్యేకకళాప్రతిభతో నుట్టిపడు వాహనములపైగూడ దేవునకు గ్రామోత్సవము జేయుచుందురు. నంది, అశ్వము, గజము, హంస, మయూరము—మున్నగునవియును, గరుడవాహనము, భూతవాహనము, ఆంజనేయవాహనము మున్నగునవియును వీటిలో ప్రధానము లైనవి. ఇట్టి వాహనములు తయారుచేయుటకుముందు గావలసిన పరిమాణమునకు తగినట్లు ఒక పీఠమును, దానిపై తగిన పొడవు వెడల్పు ఎత్తు కొలతల ప్రకారము ఒక రేఖారూపమును గోడపైన వ్రాయును. ఈ రూపప్రతిమ శిల్పికి తాను చేయదలచుకొన్న వాహనముయొక్క వివిధ అవయవములప్రమాణములు తెలిసికొనుటకు పనికివచ్చును. ముందుగా తయారుచేసిన పీఠముపై ఆ వాహనముయొక్క అస్థిపంజరమును కుశలుకొట్టి తయారుచేయును. ఆ నంది, గజము మున్నగు వానియొక్క అవయవముల పుష్టి [illegible] కము [illegible] చక్క

బడిన దారుశకలములను ఆ అస్థిపంజరముపైన ఒక దాని కొకటి సరిపెట్టి అతికెదరు. ముఖమునందలి రూపురేఖలను సమగ్రముగా ఏకదారుఖండముపైన చెక్కి అతికెదరు. ఈ అతుకుట తోనే కావలసిన అందములు, అవయవముల పరిపూర్ణత వచ్చునట్లుగా చూచుకొనుచుందురు. చింతపిక్కలను చితుకగొట్టి ఉడికించి అంబలి తయారుచేయుదురు. దానిలో గోనెపీచు కలిపిగాని, రంపపుపొట్టు కలిపిగాని ముద్దవలె మక్కు తయారుచేయుదురు. దారుఖండముల నతుకుటలో వచ్చు శాళీలను ఈమక్కుతో పూర్తిచేసి ఆరనిచ్చెదరు. అనంతరము వాహనముపై చింతఅంబలితోనే గుడ్డను అంటించెదరు. బాగుగా ఆరినపిమ్మట నీళ్లు తుమ్మజిగురుతో గలిపిన సుద్దతో రెండు మూడుపర్యాయములు పూతపెట్టెదరు. సుద్దపూత ఆరగానే రంగులు చక్కగా పట్టుటకు, పైప్రదేశము నునుపుగా నుండుటకు యిసుకరాయి, బీరకాయపీచు నుపయోగించి తోమెదరు. ఈ సుద్దపూత వలన ముందు వేయబోవు రంగులకు తేటదనము వచ్చును. పిమ్మట అంబారీఅలంకరణములు వేయవలసిన స్థలములు విడిచి ఆయా జంతువులకు సరియైన రంగులను కలిపి పూత పూయుదురు. అలంకరణ ములను వేయుటకు ముందుగా 'సర్వీసు' అనే జిగురుపదార్థముతో కుందనపురేకులను అతిజాగ్రత్తగా నతికించెదరు. వానిపైన ఇంగిలీకముతో ఎరుపురంగు, జంగాలీపచ్చతో ఆకుపచ్చ, నీలిమందుతో నీలిరంగును వేయుదురు. ఈ రంగులు రత్నములు, నీలములు, పచ్చల వోలె యాభరణములు మెరయుచు నగపడును. అనంతరము సన్నని కలముతో విగ్రహములయొక్క రూపురేఖలను కలకట్టుదురు. శిరోజములు, కండ్లు, కనుబొమ్మలు చీరయందలి నగిషీపనులు పూర్తి చేయుటతో విగ్రహమునందు జీవకళ ఉట్టిపడును. వీటిపైన రోగను పూయుటతో వాహనముయొక్క పని పూర్తియై రంగులకాంతితో ఆకర్షకముగ నుండును.

ఈ శిల్పములయందు మూర్తుల రూపురేఖలు ప్రాచీనఆర్యుల రూపురేఖలను స్ఫురింపజేయుచుండును. దీర్ఘనాసిక, విశాలములైన కన్నులు, ఆమ్రచిబుకము, సన్నని నడుము, మంచి శరీరసౌష్ఠవముతో నుండు స్త్రీవిగ్రహములను వాహనముల కిరుపైపుల చామరగ్రాహికలుగా నమర్చెదరు. చీరకట్టు, అలంకరణవిధానము, శిరోజముల ముడుపు, శిరోలంకరణములు, ప్రాచీనసంప్రదాయములకు మచ్చుతునకలై యుండును. కొన్ని విగ్రహములు నాట్యభంగిమలతో నివాళు లర్పించునట్లు చెక్కబడి యుండును. ఈ వాహనములలో కేవలము కళాప్రతిభాద్యోతకములైనవి కొన్ని దేవాలయములలో నేటికి మిగిలియున్నవి. శివునకు రావణవాహనము, గోపికావస్త్రాపహరణమునకు ప్రతిరూపముగా నుండు పొన్నచెట్టు, గోపికలు ఒక వాహనమునందు ప్రత్యేక పౌరాణికగాథల ననుసరించి తయారుచేసినవి గలవు. సుమారు నూరుసంవత్సరముల క్రితము పీఠికాపురఆస్థానశిల్పులచే తయారుచేయబడిన 'సప్తనాగి... యను వాహనము (అయిదడుగులఎత్తు) నేటి... కుని ఆలయమునందు గలదు. ఇందు ఏడ్గురు స్త్రీలు నాట్యభంగిమలలో ఒక హంసఆకృతిలో ఏర్పడి ఈశ్వరునకు నివాళులు ఇచ్చుచున్నట్లు నిరుపమానప్రజ్ఞతో ఈ వాహనము తయారుచేయబడినది. ఇట్టి కళాఖండములు ఎన్ని ఏఏ దేవాలయములలో మరుగుపడియున్నవో తెలియరాదు.

కొండపల్లి బొమ్మలు :

ఆంధ్రదారుశిల్పచరిత్రలో నొక విశిష్టస్థాన మాక్రమింపగల్గిన వానిలో ఈ కొండపల్లిబొమ్మలు ప్రధానమైనవి. కొండపల్లి కృష్ణాజిల్లాలో విజయవాడకు చేరువగా గలదు. ఈ గ్రామమందలి ఖిల్లా అనేకచారిత్రసంఘటనలకు రంగమైనది. ఈ ఖిల్లాప్రాంతమునందు పొణికచెట్లు విస్తారముగా పెరుగును. ఇవి బాడితచెట్లకన్న జిగి గల్గి యుండును. పొణికమ్రానులు దెచ్చి ఎండించి జాగ్రత్తపరచెదరు. అవి బొమ్మలు జేయుటకు వీలుగా నుండునట్లు చిన్నచిన్న ముక్కలుగా కోసి యుంచెదరు. శిల్పి తన ముందు ఒక కుంపటి, దానిపైన ఒక యినుపకట్లజల్లెడ సిద్ధపరచుకొనును. తాను చెక్కుటకు ముందు దారుశకలములను ఆ జల్లెడమీద నుంచి కొద్దిగా కాకపెట్టుచుండును. దీనివలన కఱ్ఱ పొడిగా నుండి మూడునాలుగైదు అంగుళముల పొడవుగల దారుఖండములపై బొమ్మయొక్క అవయవములు చెక్కుటకు సులువుగా నుండును. పది పండ్రెండుశకలములను ఒకసారి తీసికొని ఒక్కొక్క అందము, కన్నుముక్కుతీరులు వరుసగా ఒక్కొక్క శకలముమీదను చెక్కుచుండును. ఈ విధముగా రూపనిర్మాణము పూర్తియైనపిమ్మట సుద్ద పూసెదరు. దానిమీద ఆయా బొమ్మలకు తగిన రంగులు వేయుదురు. సన్నని కలముతో కన్నులు పెదవులు అలంకరణములు రూపురేఖలు బహుసున్నితముగా కలకట్టుదురు.

ఈ బొమ్మలలో జంతువులు, చమత్కారచిత్రములు, పౌరాణికవిగ్రహములు, సామాజికదృశ్యములు, గ్రామీణవృత్తులు, భవనములు అని వివిధరకములుగా విభజింపవచ్చును. సామాజికదృశ్యములు ప్రతిబింబింపజేసిన బొమ్మలలో జానపదశోభ గోచరించును. మందులవాళ్లు, సోదె చెప్పువారు మొదలగువారి ప్రతిమలు సహజముగా నుండును. తాడిచెట్టుక్రింద కల్లు విక్రయించుట, పోలీసుఅధికారి కలిసిన బొమ్మ ఆకర్షకముగా నుండును. రకరకములైన బ్యాండుమేళములు, మిలిటరీకవాతు, ఇండియాపోలీసు నైజాము పోలీసుదళములు ఎంతో స్వభావసిద్ధముగా నుండి వాని కనురూపమైన వర్ణములతో ప్రకాశించును. పక్షులు, జంతువుల బొమ్మలు సహజమైన జీవకళలతో ఉట్టిపడుచుండును. పౌరాణికవిగ్రహములలో దశావతారములు, రామపంచాయతనము, గోపికాకృష్ణుడు, గజలక్ష్మి, సరస్వతి, రాచక్రీడ, కోలాటము, పాండురంగడు—మున్నగు బొమ్మలలో లాలిత్యము, నాగరకకళావిలసనము గోచరించును. చమత్కారశిల్పములలో పెట్టెమూత తెరువగా పాము, మామిడి, సీతాఫలము, పండ్లలోనుండి పాము పైకి వచ్చుట మొదలగునవి ముఖ్యముగా ఎన్నదగినవి. గుడులు, గోపురములు, పాత


శాలలు, వసతిగృహములు, రచ్చచావిడి, మునసబుకోర్టు మొదలయినవి ముచ్చటగొలుపుచుండును. ఇవిగాక జాతీయోద్యమప్రభావఫలితముగా భారతమాత, చరఖా, వాలంటీరుదళములు మున్నగు విగ్రహములుగూడ తయారుచేయబడుచున్నవి. ఆంధ్రశిల్పుల అసమాన ప్రతిభకు ఆదర్శమైన ఇట్టి శిల్పములు తగిన ప్రోత్సాహము లేక క్షీణించిపోవుట శోచనీయము.

క్షుద్రదేవతావిగ్రహములు :

గోదావరిజిల్లాయందు పలుచోట్ల బాడితికర్రతో గద్దెలపై నలంకరించు వీరభద్రుడు, జలకన్యక, పేరంటాలు మొదలగు విగ్రహములు తయారుచేయుదురు. వీరభద్రుడు, నంది, అశ్వారూఢుడైన వీరుడు, వీని కుపకరణములుగా త్రిశూలము, గంద్రగొడ్డలి, విభూతి పండు, పాముపడగ, పాలవిల్లి మొదలగువానిని తయారుచేయించి వారివారి నమ్మకములకు తగినట్లు పామరులు గద్దెల కప్పగించెదరు. ఈ విగ్రహములందు ప్రతిమయొక్క నిర్మాణము చాల పురాతనమైనలు కళాకౌశల మంతగా గోచరించదు. ప్రతిమల రూపురేఖలకన్న రంగులకు, వాని తేటదనమునకు ఎక్కువ ప్రాముఖ్యము నిచ్చెదరు. ఈ కఱ్ఱతోనే బొట్టుపెట్టెలు, కుంకుమభరిణలు తయారుచేయుదురు.

వర్తమానము :

ఆంధ్రదేశమున పలువిధముల అభివృద్ధిపొందిన దారుశిల్పకళ అవలంబనము, ప్రోత్సాహము లేక జీర్ణించుపోవుచున్నది. ఆంగ్లేయుల పాలనలో భారతదేశము పాశ్చాత్యులకు విపణివీథిగా జేయబడి అనేకస్వదేశపరిశ్రమలకు, వృత్తులకు దూరము చేయబడినది. స్వకులవృత్తులయెడ వైమనస్యభావము నిరాదరణము. ఆంగ్లేయుల కొలువులో నౌకరీచేయుట గౌరవప్రద మైనదిగను భావింపబడినది. ఈ నలుగుడులో ప్రజలుకూడ ఆంగ్లనాగరకతావ్యామోహితులై స్వవృత్తులయెడల అనాదరణ చూపిరి. ఈవిధముగ జాతీయకళలు, వృత్తులు నాశనము చేయబడినవి. ఆనువంశికముగా వచ్చు సంప్రదాయములు ఆయా వ్యక్తులతో నంత మగుచున్నవి. జాతియొక్క నాగరకతకు, సంస్కృతికి, కళావిలసనమునకు కేంద్ర మనదగిన ఈ శిల్పకళను పునరుద్ధరించవలసియున్నది. అనేకదేవాలయములందలి ఉత్తమకళాఖండము లనదగిన వాహనములు రంగులు మాసి నెడలపాలై రూపురేఖలు చెడి జీర్ణము లై పోవుచున్నవి. బొమ్మలు తయారుచేయు వృత్తులకు తగిన రక్షణలు, విక్రయసౌకర్యములు లేక జీర్ణావస్థకు వచ్చుచున్నవి. మిగిలిన ఈ తెగలు అటు స్వవృత్తికి దూరులగుటచేత, తగిన విద్యాగంధము లేక నిరుపాధికులై అటమటించుచున్నారు. గ్రామసౌభాగ్యమునకు, ప్రజాజీవితమునకు వన్నె తెచ్చు కళాకారుల దుస్థితి నిర్మూలించి చేయూత నివ్వవలసిన బాధ్యత ప్రభుత్వముపై నున్నది. మద్రాసుగవర్నమెంటువారు యిదివరలో జీర్ణమైపోయిన ప్రాంతీయకళలను పునరుద్ధరించుటకు ఏర్పరచిన ప్రణాళికప్రకారము ఈ కళాకారులకు వసతులు కల్పించి వీరి యిక్కట్టులను సడలించి తగిన ప్రోత్సాహము నిచ్చి ఆంధ్రదేశ కళాసంపదలను పునరుద్ధరింతురు గాక !



ఉత్తరవాది

కావ్యభేదములు

శ్రీ నోరి నరసింహశాస్త్రి

రత్నముకూడ నొక రాయియే. తెలియనివారి కది గాజుపూస వలెనే యుండును. సామాన్యజనులను గాని, ఎన్నో యితరవిధముల బుద్ధిమంతులై లోకజ్ఞానము శాస్త్రజ్ఞానము కల జనులనుగాని ఆకర్షించినంతమాత్రముచేతనే రాయియు, గాజుపూసయు రత్నమన జెల్లదు. రత్నపరీక్షలో సమర్థత కల తద్విదుని నిర్ణయమే రత్నత్వమునకు ప్రమాణము !

కావ్యపరీక్షకూడ రత్నపరీక్షవంటిదే యని మాబోంట్ల నిశ్చయము ! అనేకవిధములగు కావ్యముల మథనమును, సాహిత్యవేత్తల ఆశయముల విచారణయు కావ్యపరీక్షకు అధికారి నొనర్చును. అట్టి యధికారము కలవారిని నేడు మన మంగీకరింపకపోవచ్చును. దేశస్వాతంత్ర్యమునకై బహుకాలము పోరాడి నూతనముగా స్వాతంత్ర్యము సంపాదించిన దినములలో అన్ని విషయములలో స్వాతంత్ర్యనినాదములచే గలుగు మైమరపు సహజము. ప్రతివాడును ఏమి తలచుటకైనను స్వాతంత్ర్యము కలిగియుండవచ్చును గాని చెప్పుటకంత స్వాతంత్ర్య మున్నదని తలచరాదు. రాజ్యభారము వహించు మంత్రీశ్వరులును, రాజ్యవిచ్ఛేదము చేయ నుత్సహించు విప్లవకారులును కావ్యసూత్రములు నేడు నిర్వచించుట చూచుచున్నాము. అట్టివారెవరైనను వారి ప్రభుత్వావ్యవసరములకు అంగముగా, సాధనముగా మాత్రమే కావ్యస్వరూపము వారు భావించుచున్నారు. అంతేగాని రత్నపరీక్షకులకుగాని, కావ్యవైజ్ఞానికులకు గాని తుల్యమగు దృష్టితో వారు భావనచేయుటలేదు. అట్టివారి మాటలకు తాత్కాలికముగా ఎంతటి ప్రచారమైన నుండవచ్చును. కాని వాని విలువమాత్రము శూన్యము.

రత్నముల క్రయవిక్రయములలో విశేషధనము చేతులు మారును. ఆ ధనమువిలువ తెలిసియుండుటచేనైనను జనులు రత్నపరీక్షకుల నిర్ణయ మాశింతురు. కాని ముద్రణము వచ్చినపిమ్మట ఎట్టి ఉత్తమకావ్యప్రతియైనను స్వల్పమూల్యమిచ్చి కొని చదువవచ్చును గదా ! ఆ స్వల్పమూల్యము వెచ్చించినవాడు దానినిగూర్చి అడిగినను అడుగకున్నను తన అభిప్రాయమును వెల్లడించుట కట్లు వె[illegible] సాహసించువారి సంఖ్య ఎక్కువగుచున్న కొలదియు విమర్శకమ్మన్యుల సంఖ్యయు పెరుగుచున్నది. అట్టివారిని బుద్ధిలో నుంచుకొని ఈ విచారణకు ఉపక్రమించుటలేదు.

౨

పాశ్చాత్యదేశములలో విమర్శగ్రంథములు అసంఖ్యాకములుగా ఉన్నవి. వానిని స్థూలముగా మూడు విధములుగా విభజింపవచ్చును. అందులో అగ్రగణ్యములు సౌందర్యతత్త్వగ్రంథములు (*Aesthetic*). అవి ఆ దేశములలో విచారణలో కుశలురగు విద్వాంసులు వ్రాసినవి. కావ్యము, శిల్పము, చిత్రరచన—ఇత్యాదులకన్నిటికిని మూలమగు సౌందర్యతత్త్వ మన్వేషించు గ్రంథములవి. మరి రెండవవి సాహిత్యశాస్త్రమునకు (*Rhetoric*) సంబంధించినవి. వానిలో కావ్యభేదములు, లక్షణములు, గుణదోషములు వివరింపబడియుండును. ఈ గ్రంథములు తత్త్వవేత్తలు కాకున్నను బహుకావ్యవేత్తలు వ్రాసినవి. ఇక మూడవ తరగతికి చెందినవి సామాన్యవిమర్శగ్రంథములు. ఇందులో సౌందర్యతత్త్వమును తెలిసికొని బహుకావ్యానుభవము కలిగి ప్రత్యేకకావ్యములను చక్కగా విచారణచేయు గ్రంథములవద్దనుండి తోచిన దెల్ల—అసందర్భములతోసహా—వ్రాయు గ్రంథములవరకు అన్ని రకములును ఉన్నవి.

పాశ్చాత్యులు కావ్యస్వరూపము తెలిసికొనుట కెన్నియో విధముల ప్రయత్నించిరి. వారి కృషి యెంతయు ప్రశంసాపాత్రమే. కాని వారి తత్త్వవిచారణగ్రంథములలోకంటె వారు తత్త్వ మని నిర్ధారణచేసినదానిని కావ్యముల కన్వయించుటలో ఎక్కువ సమర్థత గోచరించును. కల్లోలములతో పొంగిపొరలు నీ లోకములోని కష్టసుఖములు పూర్తిగా అనుభవించి తుష్టి నొంది దాని కలవరముల నుండిమాత్రము విరమించి శాంతముగా తపోవనములలో తత్త్వచింతనతో చరమకాలము గడపవలె నను నాదర్శము ఆ దేశములలో-మధ్యమధ్య ఎప్పుడో గాని తల ఎత్తలేదు. అందుచే భరతఖండవాసులకు తత్త్వవిచారణ చేయుటలో గల సమర్థతయు, అందుకు గల అవకాశమును వారలకు

లేకపోయినది. మన దేశములో ప్రతిశాస్త్రమునకును ఋషులే మూలపురుషులు. సాహిత్యసూత్రములకు కూడ ప్రథముడు కాకున్నను ప్రధానపురుషుడు భరతఋషియే.

తత్త్వచింతనలో అసమానులగు ప్రాచీనభారతీయసాహిత్యవేత్తలు కావ్యాత్మ ననేకవిధముల భావించిరి. కాని అందెల్ల ప్రబలమైనది కావ్యాత్మ రసమను మతమే. ఈ రసవాదమును వారు మిక్కిలి విపులీకరించిరి. ఈ రసస్వరూపము పాశ్చాత్యతత్త్వవేత్తలకును, సాహిత్యవేత్తలకును, విమర్శకులకును అచుంబిత విషయము. అందుచే పాశ్చాత్యులు కావ్యాత్మవిచారణలో దాని తత్త్వముసరిహద్దులుకూడ చూడజాలరైరనుట అతిశయోక్తి కానేకాదు.

మా కింత పూజ్యభావము గల భారతీయసాహిత్యవేత్తలలో కొందరు చేయుచువచ్చిన కావ్యపరీక్షాసూత్రములను గూర్చియే ఈవిచారణ ప్రారంభించినాము.

3

సాహిత్యగ్రంథములలో కావ్యముల ననేకవిధముల విభజించిరి. ఒకటి శ్రవ్యదృశ్యభేదము. మరియొకటి మహాకావ్య ఉపకావ్యాదిభేదము. వీనిలోని ఉపశాఖ లెన్నియేని కలవు. కాని ఆ విభాగము లన్నియు మన కిందు ప్రస్తుతములు కావు. కావ్యముల నన్నిటిని సామాన్యముగా ఉత్తమమధ్యమాధమము లని వారొక విభజన చేసిరి. దానినే విచారింతము.

మమ్మటుడు కావ్యప్రకాశములో నిట్లు చెప్పెను: "కావ్యములలో దేనియందు వాచ్యము నతిశయించు వ్యంగ్యము కలదో అది 'ధ్వని' యను నుత్తమకావ్యము; అట్లు అతిశయించని గుణీభూతవ్యంగ్యము మధ్యమకావ్యము; అవ్యంగ్యమైన శబ్దచిత్రము అవరమగు కావ్యము."

ఆనందవర్ధనుడు ధ్వన్యాలోకములో నిట్లనెను: "వ్యంగ్యార్థము ప్రధానమైనచో నది ధ్వని యను కావ్యప్రకార మగును; గుణభావము పొందినప్పుడు గుణీభూతవ్యంగ్య మగును; అట్లుగాక రసభావాదితాత్పర్యరహితమై వ్యంగ్యార్థవిశేషప్రకాశనశూన్యమై కేవలవాచ్యవాచకవైచిత్ర్యమాత్రాశ్రయమై కూర్చబడి ఆలేఖ్యప్రఖ్యమైనది చిత్ర మను కావ్యము."

విశ్వనాథుడు సాహిత్యదర్పణములో నిట్లు చెప్పెను: "కావ్యము ధ్వని, గుణీభూతవ్యంగ్యము అని ద్వివిధము". ఆ పిమ్మట వాని స్వరూపము కావ్యప్రకాశకారునివలెనే వర్ణించెను. తుదకు కొందరు చిత్రాఖ్యమగు కావ్యభేద మున్నదని రని చెప్పుచు ధ్వన్యాలోకము నుదాహరించి వ్యంగ్యము లేనే లేనిచో దానికి కావ్యత్వమే ఉండ దనియు, క్షుద్ర మగుటచే అనాస్వాద్యమనియు నిర్వచించెను.

ఆంధ్రులకు ఆదరపాత్రమైన విద్యానాథుని ప్రతాపరుద్రీయములో నిట్లున్నది: "వ్యంగ్యము ప్రధానమైనచో ధ్వని యను ఉత్తమకావ్యము; వ్యంగ్యము అప్రధానమైనచో గుణీభూతవ్యంగ్యమను మధ్యమకావ్యము, వ్యంగ్యము అస్ఫుటమైనచో చిత్ర మను అధమకావ్యము అగుచున్నవి."

జగన్నాథుడు రసగంగాధరములో కావ్యభేదములు చెప్పుచు నిట్లనెను: "ఉత్తమోత్తమము, ఉత్తమము, మధ్యమము, అధమము అని కావ్యములు నాలుగువిధములు. ఎందు శబ్దార్థములు గుణీభావితాత్మలు కలవై ఒకానొక యర్థమును అభివ్యక్తము చేయునో అది యందులో మొదటిది. ఎందు వ్యంగ్యము అప్రధానమై చమత్కారకారణమగునో అది రెండవది. ఎందు వ్యంగ్యచమత్కారముతో సమానముగా వాచ్యచమత్కార ముండదో అది తృతీయము. ఎందు శబ్దచమత్కృతి ప్రధానమై అర్థచమత్కారముచే ఉపస్కరింపబడుచుండునో అది అధమ మగు నాలవది."

ఇట్లు ఎన్ని చేసినను వ్యంగ్యమునబట్టి చేసిన విభాగములే అన్నియు. ప్రతాపరుద్రీయములోని విభాగముప్రకారము వ్యంగ్యము ప్రధానము, వ్యంగ్య మప్రధానము, వ్యంగ్య మస్ఫుటము ఐనచో వరుసగా ఉత్తమము మధ్యమము. అధమము, అను మూడు కావ్యములు వచ్చుచున్నవి. మరల ధ్వని బహువిధములు, గుణీభూతవ్యంగ్యము పలుతెరగులు, చిత్రము అర్థచిత్రము, శబ్దచిత్రము అని రెండు ప్రధాన విధములు.

ఈ విధముగా సూత్రప్రాయముగా వారు కావ్యముల విలువ కనుగొను విధానము నిర్ణయించినారు. అందుకు నిదానభూతమైనది వ్యంగ్యము. వా రంతటితో నాగలేదు. వ్యంగ్య మన వీదో అవ్యక్తమై అర్థముకాని, అర్థములేని అభావముగా తెలియనివారు తలచునట్టిది కాక, వైయాకరణులచే నంగీకరింపబడి శబ్దశక్తిచే వచ్చు నొకానొక అపూర్వసద్భావమే అను నిశ్చయముతో ధ్వనిభేదములు, గుణీభూతవ్యంగ్యభేదములు వా రెంతో ఓపికగా వివరించి ఉదాహరణము లిచ్చి విశదీకరించినారు. అట్లే అర్థాలంకారములు, శబ్దాలంకారములు విస్తరించినారు. ఇన్నవ ఛందస్సులో ఇన్ని వృత్తము లున్నవని గణితముచే ప్రస్తరించినట్లే సాహిత్యదర్పణకారుడు ధ్వనిభేదములు యాభైయొక్కటిగా విభజించి మరల నవియే సాంకర్యముచే ౫,౩౦౪ నూ, సంసృష్టిచే ౫,౩౫౫ ను అగు నని నిర్వచించినాడు. ధ్వనికారుడు అవి అనంతములే అని పలికినాడు.

ఇంత శ్రద్ధగా మన సాహిత్యవేత్తలు ధ్వనిప్రాధాన్యము చెప్పి భేదములు చూపి ఉదాహరణములతో సమన్వయపరచిరి.

౪

కాని పాశ్చాత్యవిమర్శకుల వాసనతో మన సాహిత్యగ్రంథములు తిలకించు మాబోంట్లకు ఒక్క సందేహము పొడకట్టును. కావ్యము ఉత్తమ మగుటకు వ్యంగ్యప్రధానముగా నుండవలెనుగదా! ధ్వనికావ్యములే ఉత్తమకావ్యములు కదా! అట్లైనచో ఆదికవికృతమైన శ్రీమద్రామాయణ మున్నది, శివ రఘువంశ

కుమారసంభవాదిమహాకావ్యము లున్నవి. ఇవి మహాకావ్యము లని సాహిత్యవేత్తలందరు ప్రశంసించినవే. అంతే కాక అవి ఉత్తమోత్తమకావ్యములుకూడ నై యున్నవి కదా! కా వనుటకు నేటి సాహసికులకుగూడ సాహస ముండదు.

ఐతే అవి వ్యంగ్యప్రధానములా? కాంతాసమ్మితముగా పరోక్షోపదేశము చేయునుగాని అందుచే ధ్వని యన వీలగునా? కాక దానిలో రసధ్వని యున్న దని సమర్థింపవచ్చునా? లేనిచో అవి ధ్వనికావ్యములు కాకున్న గుణీభూతవ్యంగ్యము లనియైన ననుటకు వీ లున్నదా? తుదకు అర్థచిత్రముకాని, శబ్దచిత్రముకాని, ప్రధానమగు కావ్యము లనిగాని యన వీలు లేదే! మరి ఉత్తమాది కావ్యముల కన్వయించు టెట్లు? వానికే అన్వయించనిచో ఈ విభాగమునకు విలువ ఏమి?

ప్రాచీనసాహిత్యవేత్తలుకూడ ఈ విభజనకు ఉదాహరణములుగా ఏకైకశ్లోకముల నే తీసికొని విచారణచేసిరి. ఇతరసందర్భములలో ఈ మహాకావ్యముల ప్రసక్తి తెచ్చినను ఈ విభాగములోనికి వానిని తెచ్చి అన్వయించలేదు. దానికి కారణ మేమి? మన కిప్పుడు కర్తవ్య మేమి?

ప్రాచీనరసవేత్తలు మహాకావ్యములనుండికూడ ఏకైకశ్లోకములను తీసికొని ధ్వన్యాదిభేదవిచారణ చేసిరే కాని కావ్యములను సమగ్రముగా గ్రహించి విచారణ చేయలేరు. అందుచేతనే గదా ప్రాచీనసంప్రదాయములో ఆరితేరిన పండితులు ప్రత్యేకముగా నొక పద్యములోని విశేషములను అనుభవించినట్లు పెద్దకావ్యములు మొత్తముగా గ్రహించుటలో వెనుకబడుచున్నారు! వారి బుద్ధికుశలత ఎట్టి వ్యంగ్యము, ఏ అలంకారము ఇందు కలదు అను విచారణలో పర్యవసించుచున్నది. మహాకావ్యమనగా చక్కని పద్యముల లేక చిన్న కావ్యముల కూర్పుమాత్రమేనా? కాక సమమై సమవిభక్తాంగమై పుష్టి కలిగి సజీవ మగు నొక వ్యక్తి వంటిదా? రత్నములను రాళ్లను గడ్డలను కలిపి పోసిన రాశివంటి దా మహాకావ్యము?

ఇక మరి పాశ్చాత్యవిధానమో? వారికి సాధ్యమైన తత్త్వవిచారణ గ్రీసులో ప్రారంభ మైనది. సామ్రాజ్యమోహితులైన రోమనులచేతులలో గ్రీకుతత్త్వము పడి కృత్రిమరూపము పొంది లాటినుసంస్కృతిగా రూపొందినది. ఈ గ్రీకులాటినుసంస్కారములే పాశ్చాత్యుల నాగరికతకు మూలాధారములు. ఏది ఎట్లున్నను వారు అనుభవవాదులు. ఈ అనుభవవాదులకు కావ్యతత్త్వములోని సూక్ష్మము తెలిసినను తెలియకున్నను, వారు తమ అనుభవముచే, ఉత్తమకావ్యశ్రవణపఠనములచే, హృదయములో హ్లాదరూపముగా గలుగు స్పందవిశేషమునుమాత్రము దృఢముగా గ్రహించి దాని వివరణకు పూనుకొనినారు. కావ్యతత్త్వవిదులకు వారి విస్తారవిన్యాసము లొక్కచో పసిపిల్లల ముగ్ధవచనములుగను, కొండొకచో ఉన్మత్తప్రలాపములుగను కనిపింపవచ్చునుగాక! ఏమైనను వారి ప్రయత్నములు శ్లాఘ్యములు. అంతమాత్రముచే మన విమర్శకులు వారిని కన్నులు మూసికొని అనుకరించి వారి ఉత్తమకృష్టి వదలి వారి ముగ్ధవచనములచే గూడ వ్యామోహితులై ఉన్మత్తప్రలాపములలోనికి దిగవలసినదేనా?

వ్యంగ్యము నిదానముగా చేసికొని కావించిన ఉత్తమమధ్యమాదికావ్యవిభాగము తృప్తిగా ఉన్నచో నంగీకరింతము. లేకున్న వానిని ఖండకావ్యములకే అన్వయింపదగు నని వ్యవస్థ చేసికొందము. కాకున్న నది విసర్జింతము.

కాని కావ్యస్వరూపమునుగూర్చి పెద్దలు అంగీకరించినది ఒకటి యున్నది. ఇది సర్వసామాన్యముగా సాహిత్యవిదులు చెప్పునది:

"కావ్యమునకు శబ్దార్థములు శరీరము. రసాదికము ఆత్మ. గుణములు శౌర్యాదులవంటివి. దోషములు కాణత్వాదులను పోలును. రీతులు అవయవసంస్థానవిశేషములట్లు. అలంకారములు కటకకుండలాదుల స్థానీయములు."

ఇట్టి యద్భుతవిధముగా కావ్యస్వరూపము వారు నిర్ణయించినారు. వారికి కావ్యముకూడ సర్వాంగసుందరమై మధురమగు ఆత్మగల మనుష్యవ్యక్తిని బోలు ఒకానొక అద్భుతసృష్టియే! ఈ నిర్వచనములు సాహిత్యపరులు ఎన్నిమారులు మరలమరల చెప్పినను స్మరించినను దోషము లేదు. జాతీయగీతముతో సమస్తకార్యములు ప్రారంభించుటలేదా! ఇదియు మన జాతీయకావ్యసూత్రము! అంతే కాదు. ఇదే సమస్తకావ్యజాతీయసూత్రము!

కావ్యమునకు రస మాత్మ యను మతము మనకు భరతముని నాటికే ఉపలబ్ధ మైనది. అగ్నిపురాణములో సేకరింపబడినది. మమ్మటుడు, ధ్వనికారుడు, ఆనందవర్ధనుడు, విశ్వనాథుడు, విద్యానాథుడు, జగన్నాథుడు—ఇత్యాదులనుండి నేటివరకు పరంపరగా మూలసూత్రమునకు భిన్నము కాకుండ వచ్చుచున్నది రసమతమే. తెలుగులో ఉత్తమకవిత నెలకొల్పిన నన్నయనాటినుండి శ్రీ తిరుపతివేంకటకవులవరకును ఆంధ్రకవులలో పెద్దలు అభిమానముగా ఆదరించినది రసవాదమే. ఈ రసతత్త్వమును, దాని విస్తరించిన విధానమును గ్రహించి—కేవలము అవచ్ఛిన్నావచ్ఛేదకవాదసంకలితపూర్వపక్షసిద్ధాంతములను వల్లెవేయుటతో తృప్తిపడక—సమస్తకావ్యములకు దానిని అన్వయించుటకు ప్రయత్నించినచో మన విమర్శకులు లోకమున కంతటికి మార్గదర్శకులు కాగలరు. అప్పుడే రత్నపరీక్షకుల గౌరవమును కావ్యవిమర్శకులుకూడ పొందగలరు.

పెద్దలు నిధులు నిక్షేపించినారు. కొంచెము శ్రమపడినచో అవి మనకు లభించును. అవి మనము సంపాదించి సద్వినియోగముచేసి అనుభవించుచు వృద్ధిచేయుట మనవిధి కాదా! "విద్య నిగూఢగుప్తమగు విత్తము."

"సత్కీర్తి ఘటించు విద్య యను దివ్యధనం బఖిలార్థికోటికిం బూర్తిగ నిచ్చినం బెరుగు, బోదు యుగాంతపువేళకైన!"



స్నానఘట్టము

చిత్రకారుడు : శ్రీ దశిక సుబ్బరాయశర్మ

కుమారసంభవాదిమహాకావ్యము లున్నవి. ఇవి మహాకావ్యము లని సాహిత్యవేత్తలందరు ప్రశంసించినవే. అంతే కాక అవి ఉత్తమోత్తమకావ్యములుకూడ నై యున్నవి కదా! కా వనుటకు నేటి సాహసికులకుగూడ సాహస ముండదు.

ఐతే అవి వ్యంగ్యప్రధానములా? కాంతాసమ్మితముగా నుపదేశము చేయునుగాని అందుచే ధ్వని యన వీలగునా? కాక దానిలో రసధ్వని యున్న దని సమర్థింపవచ్చునా? లేనిచో అవి ధ్వనికావ్యములు కాకున్న గుణీభూతవ్యంగ్యము లనియైన ననుటకు వీ లున్నదా? తుదకు అర్థచిత్రముకాని, శబ్దచిత్రముకాని, ప్రధానముగ కావ్యము లనిగాని యన వీలు లేదే! మరి ఉత్తమాది కావ్యముల కన్వయించు టెట్లు? వానికే అన్వయించనిచో ఈ విభాగమునకు విలువ ఏమి?

ప్రాచీనసాహిత్యవేత్తలుకూడ ఈ విభజనకు ఉదాహరణములుగా ఏకైకశ్లోకములనే తీసికొని విచారణచేసిరి. ఇతరసందర్భములలో ఈ మహాకావ్యముల ప్రసక్తి తెచ్చినను ఈ విభాగములోకి వానిని తెచ్చి అన్వయించలేదు. దానికి కారణమేమి? మన కిప్పుడు కర్తవ్యమేమి?

ప్రాచీనరసవేత్తలు మహాకావ్యములనుండికూడ ఏకైకశ్లోకములను తీసికొని ధ్వన్యాదిభేదవిచారణ చేసిరే కాని కావ్యములను సమగ్రముగా గ్రహించి విచారణ చేయలేదు. అందుచేతనే గదా ప్రాచీనసంప్రదాయములో ఆరితేరిన పండితులు ప్రత్యేకముగా నొక పద్యములోని విశేషములను అనుభవించినట్లు పెద్దకావ్యములు మొత్తముగా గ్రహించుటలో వెనుకబడుచున్నారు! వారి బుద్ధికుశలత ఎట్టి వ్యంగ్యము, ఏ అలంకారము ఇందు కలదు అను విచారణలో పర్యవసించుచున్నది. మహాకావ్యమనగా చక్కని పద్యముల లేక చిన్న కావ్యముల కూర్పుమాత్రమేనా? కాక సమమై సమవిభక్తాంగమై పుష్టి కలిగి సజీవముగు నొక వ్యక్తివంటిదా? రత్నములను రాళ్లను గడ్డలను కలిపి పోసిన రాశివంటి దా మహాకావ్యము?

ఇక మరి పాశ్చాత్యవిధానమో? వారికి సాధ్యమైన తత్త్వవిచారణ గ్రీసులో ప్రారంభ మైనది. సామ్రాజ్యమోహితులైన రోమనులచేతులలో గ్రీకుతత్త్వము పడి కృత్రిమరూపము పొంది లాటినుసంస్కృతిగా రూపొందినది. ఈగ్రీకులాటినుసంస్కారములే పాశ్చాత్యుల నాగరికతకు మూలాధారములు. ఏది ఎట్లున్నను వారు అనుభవవాదులు. ఈ అనుభవవాదులకు కావ్యతత్త్వములోని సూక్ష్మము తెలిసినను తెలియకున్నను, వారు తమ అనుభవముచే, ఉత్తమకావ్యశ్రవణపఠనములచే, హృదయములో హ్లాదరూపముగా గలుగు స్పందనవిశేషమునుమాత్రము దృఢముగా గ్రహించి దాని వివరణకు పూనుకొనినారు. కావ్యతత్త్వవిదులకు వారి విస్తారవిన్యాసము లొక్కచో పసిపిల్లల ముగ్ధవచనములుగను, కొండొకచో ఉన్మత్తప్రలాపములుగను కనిపింపవచ్చునుగాక! ఏమైనను వారి ప్రయత్నములు శ్లాఘ్యములు. అంతమాత్రముచే మన విమర్శకులు వారిని కన్నులు మూసికొని అనుకరించి వారి ఉత్తమ కృషి వదలి వారి ముగ్ధవచనములచే గూడ వ్యామోహితులై ఉన్మత్తప్రలాపములలోనికి దిగవలసినదేనా?

వ్యంగ్యము నిదానముగా చేసికొని కావించిన ఉత్తమమధ్యమాదికావ్యవిభాగము తృప్తిగా ఉన్నచో నంగీకరింతము. లేకున్న వానిని ఖండకావ్యములకే అన్వయింపదగు నని వ్యవస్థ చేసికొందము. కాకున్న నది విసర్జింతము.

కాని కావ్యస్వరూపమునుగూర్చి పెద్దలు అంగీకరించినది ఒకటి యున్నది. ఇది సర్వసామాన్యముగా సాహిత్యవిదులు చెప్పునది:

"కావ్యమునకు శబ్దార్థములు శరీరము. రసాదికము ఆత్మ. గుణములు శౌర్యాదులవంటివి. దోషములు కాణత్వాదులను పోలును. రీతులు అవయవసంస్థానవిశేషములట్లు. అలంకారములు కటకకుండలాదుల స్థానీయములు."

ఇట్టి యద్భుతవిధముగా కావ్యస్వరూపము వారు నిర్ణయించినారు. వారికి కావ్యముకూడ సర్వాంగసుందరమై మధురముగు ఆత్మగల మనుష్యవ్యక్తిని బోలు ఒకానొక అద్భుత సృష్టియే! ఈ నిర్వచనములు సాహిత్యపరులు ఎన్నిమారులు మరలమరల చెప్పినను స్మరించినను దోషము లేదు. జాతీయగీతముతో సమస్తకార్యములు ప్రారంభించుటలేదా! ఇదియు మన జాతీయ కావ్యసూత్రము! అంతే కాదు; ఇదే సమస్తకావ్యజాతీయసూత్రము!

కావ్యమునకు రస మాత్మ యను మతము మనకు భరతముని నాటికే ఉపలబ్ధమైనది. అగ్నిపురాణములో నేకరింపబడినది. మమ్మటుడు, ధ్వనికారుడు, ఆనందవర్ధనుడు, విశ్వనాథుడు, విద్యానాథుడు, జగన్నాథుడు—ఇత్యాదులనుండి నేటివరకు పరంపరగా మూలసూత్రమునకు భిన్నము కాకుండ వచ్చుచున్న దీ రసమతమే. తెలుగులో ఉత్తమకవిత నెలకొల్పిన నన్నయనాటినుండి శ్రీ తిరుపతివేంకటకవులవరకును ఆంధ్రకవులలో పెద్దలు అభిమానముగా ఆదరించిన దీ రసవాదమే. ఈ రసతత్త్వమును, దాని విస్తరించిన విధానమును గ్రహించి—కేవలము అవచ్ఛిన్నావచ్ఛేదకవాదసంకలిత పూర్వపక్షసిద్ధాంతములను వల్లెవేయుటతో తృప్తిపడక—సమస్త కావ్యములకు దానిని అన్వయించుటకు ప్రయత్నించినచో మన విమర్శకులు లోకమున కంతటికి మార్గదర్శకులు కాగలరు. అప్పుడే రత్నపరీక్షకుల గౌరవమును కావ్యవిమర్శకులుకూడ పొందగలరు.


పెద్దలు నిధులు నిక్షేపించినారు. కొంచెము శ్రమపడినచో అవి మనకు లభించును. అవి మనము సంపాదించి సద్వినియోగముచేసి అనుభవించుచు వృద్ధిచేయుట మనవిధి కాదా! "విద్య నిగూఢగుప్తమగు విత్తము."

"సత్కీర్తి ఘటించు విద్య యను దివ్యధనం బఖిలార్థికోటికిం బూర్తిగ నిచ్చినం బెరుగు, బోదు యుగాంతపువేళలైన!"



స్నానఘట్టము


చిత్రకారుడు : శ్రీ దశిక సుబ్బరాయశర్మ


Have you seen the new FORD V-8 for '49?
FORD
1949
with all the features you have ever wanted!
then...
Come in and See it at
George Oakes Ltd.,
Bezwada

ఆంధ్రా ఫార్మష్యూటికల్ వర్క్సు వారి ఔషధ రాజములు

మీ

బలహీనమైన నరాలకి



ఇది రసాయనం

మీ నరాలని పిల్చి పిప్పి చేసిన జబ్బు నుంచిమీరు తేరుకునే సమయంలో వాటికి వినోసాన్ దార్ఢ్యమిస్తుంది.

వినోసాన్

మీ నరాలకి దివ్యామృతం.

ది ఆంధ్రా ఫార్మెస్యూటికల్ వర్క్సు, లిమిటెడ్.
బెజవాడ (సౌత్ ఇండియా)

A.P. 41 Telugu

★


జాగ్రత్త!!

ఆదగ్గు

మీ ఊపిరి తిత్తులను బలహీనం చేస్తోంది

కాసాన్ సేవించి కాపాడు కోండి.

దగ్గు నిర్మూలించి తక్షణం మీ బాధ ఉపశమింప చేస్తుంది. కాసాన్ మీ ఊపిరితిత్తులను బలపరచి వ్యాధిక్రిములను రూపుమాపుతుంది. గారంటీగా దగ్గుని మాయం చేస్తుంది.



కసాన్

మీ ఊపిరి తిత్తులకు రక్ష!!

ది ఆంధ్రా ఫార్మెస్యూటికల్ వర్క్సు, లిమిటెడ్.
బెజవాడ (సౌత్ ఇండియా)

A.P. 40 Telugu.

ఇన్‌డస్ట్రియల్ అండ్ ప్రూడెన్షల్ అస్యూరెన్సు

కంపెనీ లిమిటెడ్,

బొంబాయి.

(స్థాపితము 1913)

పూర్తిగా సాష్టవమైనది, బలిష్టమైనది, భద్రమైన సంస్థయని మరొకమారు ఋజువుపరచుకొన్నది.

1947 వాల్యుయేషనులో

రు. **19** లక్షలకు మించిన సర్‌ప్లసు వచ్చినది.

వివిధమైన స్కీములు
సరసమైన ప్రీమియములు
సుప్రసిద్ధులైన డైరెక్టర్లచే కంట్రోలు చేయబడుచున్నది.

హెడ్ ఆఫీసు:
ఇండస్ట్రియల్ అస్యూరెన్సు బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.


మద్రాసు బ్రాంచి:
10, లింగిచె[illegible] ధి,
జి. టి. [illegible]

QUALITY PRODUCTS



తిలక్‌మార్కు ఇంగువ

ఉత్తమ రకపు ఇంగువ కావా లంటే,
'తిలక్ మార్కు' ఇంగువ కొనండి.
ఉపయోగించిన వారంతా మెచ్చుకొనే ఇంగువ ఇది.



గడియారం మార్కు కర్పూరం

'గడియారం మార్కు' చెప్పితేనే గాని,
మీరు మేలురకపు కర్పూరం కొనలేరు.
కర్పూరం కొనేటప్పుడు 'గడియారం' మార్కు అడగండి.
సరసమైన ధరలలో మెంథాల్ వాముపువ్వుకూడా
మా వద్ద దొరకును.

గోపాల్‌జీ షాంఫ్‌షీ & కంపెనీ,

30, గోవిందప్పనాయక్ వీధి, జి. టి. మద్రాసు.
పోస్టుబాక్సు నెం.

నాగరికమైన

స్టెయిన్‌లెస్ స్టీల్

పాత్రలు

ఇంటికి కావలసిన పాత్రలు
అన్ని వివిధ రకములలో దొరకును

★

భోజన కంచములు, ప్లేట్లు, టిఫిన్ సెట్లు,
అడుకుసెట్లు, గరిటెలు, డబారా, లోటాలు,
గిన్నెలు, ఇంకను అనేకమైనవి.

★

"సన్" బ్రాండ్ బర్త్ స్ట్రేయిట్ స్టీల్ పాత్రలు,
క్రౌన్ బ్రాండ్ అల్యూమినియం పాత్రలు,
ఇత్తడి, రాగి పాత్రలు టోకుగా గాని, చిల్లరగా గాని
చౌకగా దొరకును.

★

ఎం. ఎ. ఎతిరాజులు నాయుడు

7/4, ఈవినింగు బజారు;
పార్కు టౌను, మద్రాసు-3.

బ్రౌను దొరవారు - పద్యలేఖలు

శ్రీ నిడుదవోలు వెంకటరావు

కుంఫిణీపరిపాలనలో కూలంకషముగా తెనుగు భాషావాఙ్మయమును పరిశోధించిన మహావిద్వాంసులు, భాషాసారస్వతోద్ధారకులు నైన బ్రౌనుదొరవారిపై కవులు, పండితులు చెప్పిన పద్యములు, వ్రాసిన గద్యపద్యలేఖలు పరశ్శతములుగా నున్నవి. వానిలో కొన్నింటి నింతకు ముందు ముక్త్యాలలో వెలువడు 'సరస్వతి' పత్రికయందు పండితప్రభాకరులు ప్రభాకరశాస్త్రిగారు ప్రకటించియున్నారు.

"నూర్లార్లు లెక్కసేయక—పేర్లందిన విబుధజనుల బిల్పించుచు, వే
మార్లర్థమిచ్చు వితరణి—ఛార్లెసు ఫిలిప్సుబ్రౌను సాహెబుకరుణను"

బడసిన పండితు లెట్లా మహాశయుని గుణగణమును, వైదుష్యమును కీర్తించిరో, యీక్రింది మచ్చు లేఖలవలన తెలియగలదు. ఇవి అముద్రితములగు బ్రౌనుదొరవారి లేఖల సంపుటములందుండి సంగ్రహింపబడినవి. ఆంధ్రమహాజనులీ కీర్తిమూర్తి నారాధింతురుగాక! —ని. వెం.

౧

వఠ్యం—వాసుదేవపరబ్రహ్మశాస్త్రిగారి లేఖ

ఈతడు కుంఫిణీవారి పరిపాలనలో వారి యాజ్ఞానుసారముగా 'వ్యవహారదర్పణము' అను ధర్మశాస్త్రగ్రంథమును రచించిన మహాపండితుడు. ఈ వ్యవహారదర్పణమునకే 'జాన్ ఫ్రేయర్ థామస్ భూపాలీయ'మని పేరు. ఇది క్రీ. శ. ౧౮౪౧ లో ముద్రితమైనది. ఇందులో ఋణదానబింబము, దాయభాగబింబము, పుత్రప్రతినిధి బింబము అను మూడు భాగములలో చివరి రెండింటికి తెలుగుతాత్పర్యము వ్రాసినాడు. తాను తాత్పర్యము వ్యవహారికభాషలో వ్రాయుటకు కారణ మీక్రిందివిధముగ నిరూపించినాడు:

"అఖిలలోకోపకారార్థ మట్టి ధర్మ
వాక్యతతి తెల్గుభాషచే బల్కబడియె
గాన నన్నయసూత్రసంస్కారములను
విడిచిపెట్టుట దోషమై వెలయ దిచట."

వాసుదేవపరబ్రహ్మశాస్త్రి అద్వైతబ్రహ్మశాస్త్రిపుత్రుడు. ఈతడు కృష్ణామండలములోని కొరుమూరుగ్రామనివాసి. భాషాత్రయవిశారదు లని ప్రసిద్ధికెక్కిన వావిలాల వాసుదేవశాస్త్రిగారి మేనమామ. మేనమామ పేరే మేనల్లుడు ధరించినాడు. వాసుదేవపరబ్రహ్మశాస్త్రి మహామేధావి. ౧౬వ యేడు వచ్చుసరికి కావ్యనాటకాలంకార సాహిత్యము నాకళించి, చతుర్విధకవితలయందు, నవధానవిద్యయందు [illegible]చెను. ఈతడు ౨౨ వ సంవత్సరమున బందరు వచ్చి, అక్కడ కంపెనీయధికారులమూలమున కౌన్సిలులో ముఖ్యుడైన జాన్ ఫ్రేయరుథామసుదొరవారి కంకితముగా దీనిని తన ౨౮ వయేట రచించెను. ఈ గ్రంథమే గాక సంస్కృతమున శ్రీవిద్యారత్నసూత్రములను (ఇది 'స్వధర్మప్రకాశిని'లో కీ. శే. కనుపర్తి మార్కండేయశర్మగారిచే ప్రకటితము), జగన్మోహనవృత్తశతకమును రచించెను. ఈ శతకమున సంస్కృతమున గల వృత్తము లన్నియు నుపయుక్తము లైనవి. ఇది యముద్రితము. దీని ప్రతి మదరాసు ప్రాచ్యలిఖితపుస్తకశాలలో నున్నది.

ఈ వాసుదేవపరబ్రహ్మశాస్త్రిగారు బ్రౌనుదొరవారిపై చెప్పిన శ్లోకములు, పద్యములు :

"శ్రీమత్పండితషండమండలగళ
ద్వాగ్గుంభతాంచన్మహా
రాజశ్రీసమలంకృతాంబుధిచతు
ష్కాంతర్గసద్భోగినాం
అర్థ్యాశాపరిపూరణీకరణచా
తుర్యాన్వితౌదారిణాం
కావ్యాలంకృతిశాస్త్రషట్కవిలస
ద్రాద్ధాంతబద్ధోద్ధియాం.
వాణీపాణికృపాణబాణమణిభా
స్సంపూరణస్ఫోరణ
వ్యాజవ్యంజితచాతురీకలనవి
స్మారీకృతశ్రీశ్రియాం

స్ఫారస్మారవికారకారిపరిఘా
సంసారవారాన్నిధి
ద్వారోద్ధారణమారణీకరణినాం
పాండిత్యమాండిత్యనాం.

భూపానాం ప్రహతాఖిల
పాపానా మేధితప్రతాపానాం,
చాపానా మహితేభ్యో
నీపానాం మాదృశాం సుధీపానాం.

ఆర్యాణాం గాంభీర్యౌ
దార్యమహాశౌర్యధార్యాణాం,
వర్యాణాం చాతుర్యా
చార్యాణాం మార్యతార్యధైర్యాణాం.

మిత్రాణాం పండితనుతి
పాత్రాణాం వసుమతీకళత్రాణాం,
దాత్రాణాం చారిత్రవి
చిత్రాణాం పత్రివాహగోత్రాణాం.

గుణినాం వాక్యపరిష్కృత
పణినాం మహనీయమణివరణినాం వః,
అణిమాదిసంపదాకృతి
పణినాం సౌధేయచారుకణినాం స్వః.

పరుషాం సంపజ్జనుషాం
కరుషాహతభూరివైరిణాం మరుషాం.
ఫరుష పురుషహృతిదనుషా
మురుషోడశతా త్తసకలవైద్యముషాం.

అమలానాం భాసురమతి
విమలానాం చాదితోరుసమలానాం,
యమకీకృతిచతురమహా
కమలశ్రీభూవిభాగినాం మహతాం.

సీపీగృహాఖ్య మేష్టరు
బ్రౌనుమహారాజసార్వభౌమాణాం,
ఆస్మాకీనసలాము
ప్రతతి స్సంతోషదాయికా భవతు.

కర్ణ్యం సువాసుదేవప
ర బ్రహ్మబుధ స్త్వదీయకృపయాఢ్యః,
చిరకీర్తిసలాంప్రతితం
యుష్మభ్యం సంతతం పునః క్వాపి.

మామకబంధుజనానా
మాధార స్త్వ మితి మామకీనమనః,
కామయతేపి జగంతి
ప్రామాణికవాక్యగౌరవేణాలం.

పితృవ్యే కృష్ణార్యే
గతవతి దివం దుఃఖితమనా
అహం ధ్యాయంధ్యాయం
పరమశివపత్నీ కరుణయా
త్వదీయధ్యానాప్తే
ర్భజనమభవం మేష్టర్ బ్రవున్
ప్రాజ్ఞప్రజ్ఞ ప్రజ్ఞా
విగళితసుధీరాట్ప్రతతిక

పితృవ్యశ్రీకృష్ణో దివ మగమ దద్యాగ్రసమయే తి
త్త్వం నేతా త్వం పునరపి మతి భాగ్యనిలయః
ఉపేక్షాభావం య ద్యుపరి విచరే ర్మయ్యపహరహః
పరం కం యాచేహం నిరవధికృపాసారవచన."

[పద్యములు]

"నిగమతదంతతర్కపదనీతిసరూపకపంచకోదయా
నుగధరణీతలాగ్రచరనూతనదిగ్గజకోటివిస్ఫుర
త్సుగమధురాపవజ్రపరిశోభితపీఠనిదాను బ్రౌను నె
న్నగ దరమానె మాదృశజనాళికి సంగతశాస్త్రపాళికిన్.

జరువును కీర్తికాంత, సురపాలహయంబును దృంచి, తారకా
ధర సుధ గ్రోలు కోమటికి తప్పుల నెంచి, కరీశు గాంచి, శం
కరుని హసించి, గంగను నఖంబున నొంచి, గిరీశు మించి, కే
సరి పరికించి, వజ్రముల చాయ నడంచి, తరించె మంచిచే.

స్ఫురితశాస్త్ర! మేష్టరుబ్రౌనుదొరగారి పదాంబుజాతని
స్సరదురుమాధురీచరితసాంద్రసుధారసపానము త్తభూ
వరకృతదాననిర్మదురపాయసఘోరణిమగ్న లోభవి
స్మరణ మెరుంగరా దనుచు సారెకుసారెకు సంతసించెదన్.

మేష్టరుబ్రౌనుదొరగారు శ్రేష్ఠగతిని
దయను మమ్ముల పోషింపదలచువారు
కతన వారల కిదియ విజ్ఞాపన మగు
ననుచు పొందిన హర్ష మింతనగ వశమె."

౨

భట్టరాజు రామన్న గారి లేఖ

"మహారాజశ్రీ సీ. పి. బ్రౌనుదొరగారి సముఖానకు—

ప్రస్తుతము చెన్నపట్టణకాపురస్థుడున్నూ, బ్రాహ్మణకుల సుడునైన భట్టరాజు రామన్న అనే నేను అనేకములైన సలాములు చేసి వినయపూర్వకముగా వ్రాసుకొన్న విజ్ఞాపనపత్రిక యేమంటే—

నేను యీపట్టణమందు షుమారు మూడు సంవత్సరములనుంచి యున్నాను. నాకీ పట్టణమునకు వచ్చిన కొద్దిరోజులకు మయిలాపురి సంస్కృతాంధ్రద్రవిడపాఠశాలయందు సంస్కృతాంధ్రప్రధానోపాధ్యాయుడుగా నుండవలసిన పని తీ[illegible]న ఆపనిలో కొన్ని

దినము లుండగా ఆ పాఠశాలాధ్యక్షులు యే అసందర్భము చేతనో పాఠశాల యెత్తివేసినారు. అదిమొదలుకొని పని దొరకక నిండా శ్రమపడుతున్నాను. తమరు సర్వజ్ఞులున్ను, దీనజనపోషకులున్ను గనుక, తమ సన్నిధిలో నాదైన్యమును విదితపఱచుకొన్న పక్షమున తమరు నాకు జీవనము దయచేతురని విజ్ఞాపనపత్రిక వ్రాసుకొన్నాను. ఈ అర్జీని దయాదృష్టితో చిత్తగించి జీవనము దయచేసి రక్షింపవలెను. నా యథాశక్తివల్లను యీఅర్జీ మతలబును పద్యరూపముగా వ్రాసుకొని దాఖలుచేసుకొన్నాడను. కనుక ఆ పద్యములు చిత్తగించి నాయెడల సంపూర్ణకటాక్షం ఉంచి రక్షింపవలెనని వేడుకొంటూయున్నాను. తప్పులు క్షమింపబడవలయును.

౧౮౫౩-సంవత్సరం
జనవరి నెల-౨౫ తేది
భ. రామన్న."

భట్టురాజరామన్నగారు చెప్పిన పద్యములు :—

ఈయన మైలాపురి సంస్కృతాంధ్రద్రవిడపాఠశాలయందు సంస్కృతాంధ్రప్రధానోపాధ్యాయుడట ! ఈ క్రింది యుత్తరమా విషయము తెలుపగలదు.

"శ్రీరమణీరమణలస
త్సారతరాంశభవు డార్యసన్నుతచరితుం
డారూఢయశస్కుడు బ్రౌన్
భూరమణుడు నన్ను కరుణ బ్రోచు ననిశమున్.

ఆ పాండిత్యము నా వచోమధురిమం బా సుప్రసన్నత్వ మా
రూపం బా కవితారసజ్ఞతయు నా శృత్యంతదృగ్వైభవం
బా పుణ్యాంచితశీల మావితరణం బాదీనరక్షాకలా
నైపుణ్యంబును బ్రౌన్మహీపతికె చెన్నొంగద్దె భూమండలిన్."

యీ పద్యములో 'నాశృత్యంతదృగ్వైభవం' బన్నచోట రెండర్థములు విచారింపవలెను.

"వినుడీ సజ్జనులార మీర లిక సీపీబ్రౌన్మహీపాలునిం
గని మీదీనత యెల్ల బాపికొని సౌఖ్యస్ఫూర్తి శోభిల్లు డ
జ్జననాథోత్తము డెన్న కర్ణశిబిభోజాదిక్ష్మాపాల కీ
ర్తినికాయార్కవిధూకృతాత్మపరకీర్తిశ్లాఘ్యు డౌనే కదా !

నీదు సుదర్శనం బిల వనీపకదుర్గతి దైత్యహంత నీ
శ్రీ దిలకింప దీనజనబృందము బ్రోచెడు తల్లి నీకృపా
మేదురదృక్ప్రసార మెలమి న్వ్యసనతాపవిదారకంబుగా
శ్రీదయితుండ వీ వగుట చిత్రమె బ్రౌన్మహమండలేశ్వరా !

సీపీబ్రౌన్మహరాజా !
భాసురకవిరాజభోజపరసౌందర్యా
త్రాసితవాస[illegible] !
భూసురగసు[illegible]ర్యభూషితసుభుజా !

కంజనయనామనోజా !
రంజితవిద్వత్సమాజరాజత్తేజః
ఖంజీకృతదినరాజా !
భంజితదుర్వ్రాత్యసమాజ! బ్రౌన్మహరాజా !

శరణాగతజనభరణా !
ధరణా కరవాలభుజగభక్తీకృతవి
స్ఫురదరిరాట్ప్రాణా బ్రౌన్
ధరణీతరుణీరమణ యుదారగుణగణీ !

సీపీబ్రౌన్మహిపాలా !
గోపీవస్త్రాపహరణకోవిదదివ్య
శ్రీపాదపద్మభక్తి
వ్యాపారజనావకీర్ణ ! వరగుణజాలా !

జన్యజితనిఖిలరిపురా
జన్యసుధీమాన్యజనకజాపతిసమసౌ
జన్యా సీపీబ్రౌన్నృప ;
ధన్యా ! యశోగణ్యా ! సర్వదాతివదాన్యా !

దండకము. శ్రీమన్మహారాజరాజత్ప్రతాపాత పాతాపితారాతిమూర్తీ ! హరిత్సుందరీమల్లికాశేఖరీభూతకీర్తీ ! కృపాపాంగదృక్సంగదూరీభవన్నమ్రలోకాఖిలార్తీ ! త్రిలోకీరవిందు స్తనద్వంద్వ దేదీప్యమానోరుహారాయితానన్యసామాన్య చంచద్గుణీంచన్మణీ! కోవిదగ్రామణీ ! దీనచింతామణీ ! సర్వవిద్యాప్రపంచజ్ఞాతా భోజసీపీబ్రౌన్నాజరాజా !

లోకాలోకధరాంతరమహీలోకంబునం దీనర
క్షాకృత్యంబున కీవు దీక్ష సలుపంగా నాదు దౌర్గత్య మో
హో కారుణ్యసముద్ర నన్ను భవదీయోద్యత్కృపాపాంగవీ
క్షాకల్యాణపరంపరం బొరయ నీ కర్లేచె బ్రౌన్భూవరా !

చెన్నపురీనివాసుడను చింతితకేశవపాదపంకజుం
డున్నతభూసురాన్వయ సముద్భవుడున్నగు భట్టురాజురా
మన్నను నే సలాము లిడి యంచితభక్తి నొసంగినట్టి యీ
విన్నప మాలకించి నను వే గరుణింపుము బ్రౌన్నృపాగ్రణీ !"

3

వెలగపూడి వీరయ్యగారిలేఖ

ఇతడు పండితుడు. ౧౮ సంవత్సరములు కాలేజీలో మునిషీ పని చేసినాడట !

"శ్రీమన్మహోదారసీపీబ్రౌనుదొరవారి
కమితవిజ్ఞాని కత్యధికమతికి
వేయు నెన్మిదినూరు వెలయు నల్బదియగు
వత్సరంబున మహావైభవంబు
సకలవిద్యాప్రౌఢి సరసకవిత్వంబు
బహుళశబ్దగ్రంథకృత్పాటవంబు

గల్గగా పండితగణములు తను గొల్వ
సత్కీర్తిజంద్రికల్ జగతి బర్వ
ఘనతరైశ్వర్యభోగముల్ గలిగి మించు
నట్లు గరుణించుగాక విఖ్యాతి మీర
నద్వయస్థితి సర్వంబు నగుచు సత్య
వేదమయుడైన యట్టి సర్వేశ్వరుండు."

ఇది నూతనసంవత్సరోత్సవసందర్భమున ౧-౧-౧౯౪౦ నాడు చెప్పిన పద్యమట.

౪

మోటుపల్లి వేంకటరామానుజం చెప్పిన పద్యములు

"నూటయాభైమంది నేరిచిచ్చగాం డ్లుండ
నందులో నొకనిగా నెంచరాదో
నూటిలో సగము నుద్యోగస్థు లుండగా
నందులో నొకనిగా నెంచరాదో
పాటికెక్కిన మంచి పనివాండ్లు పదిమంది
నందులో నొకనిగా నెంచరాదో
ఘోటకంబులపైన మేటిసవా ర్లుండ
నందులో నొకనిగా నెంచరాదో

యింద రున్నారు యిందులో నొకనిగాను
భత్యఖర్చుకు దయశేయ బాడి గాదె
భూనుతవిలాస! కోటిమన్మథవిలాస!
శాంతగుణపేంద్ర! బ్రావునుభూపాలచంద్ర.

యే రా రాజులు ధరపై
లేరా మను యాశ్రితాళి కభయము లీరా
వారక్ వీరలు మరచిర
యేరా యిది రామరాజ్యం బటరా!

అన్నగతప్రాణుల మని
విన్నారా లేద రాజ! యిది యేమి? మహో
పన్నుని నయగుణసంపన్నుని నను
గన్నుల గనకున్న కారణం బేమనఘా!

తలపగ బ్రావునుభూపతి తలంపను నాకసమంది చుంబనం
బలవడ శాయ సాధుజనసాగర మేగిర ముబ్బి పొంగ దు
ర్బలపరిపంథిరాజపరిహాస్యతమఃపటలం బడంగగా
లలితమనస్కుడై విజయశాలి మనం బను చంద్రు గంటిరే.

ఆశ్రితభూజనాళివిజయాశ్రితులై తను చుట్టుముట్టి
నాక్రాంతము గొల్వ నాబ్రవునుభూపతి నారయ తేజరల్లె కా
శీస జటాటవిక్ విడచి కాంచనశైలము నెక్కబూని
నుత్సాహకుడైన చంద్రుడు తారలతో విలసిల్లు కైవడిక్.

గాయకకోవెలల్ చెలగి కూయగ జొచ్చె కవీంద్రరూరుడా
డాయతమయ్యె డాసి శుకవీజనపాందుల వాక్కుదూపులం
నేయగ జొచ్చె రాజపరిహాస్యతమంబను చీక టంతటక్
బాయగజొచ్చె ముఖచంద్రుడు వెన్నెల గాయజొచ్చినన్."



మృచ్ఛకటికము నాటి సాంఘికరాజకీయ పరిస్థితులు

శ్రీ బులుసు వెంకటరమణయ్య

మన దేశముయొక్క ప్రాచీనచరిత్రమును దెలిసికొనుటకు దగిన గ్రంథములు కాని, చరిత్రములు కాని ప్రాచీనకవికృతములు అలభ్యములు; విశ్వసింపదగిన చరిత్రాంశములకయి మనము శాసనములపైనే ఆధారపడవలసియున్నది; కాని శాసనములు సామాన్యముగ ప్రభువులచే—తమ పేరుప్రతిష్ఠలు స్థిరముగా నుండుటకయి కల్పింపబడుటచే—వానిని బట్టి ఆయా కాలములందలి జనుల జీవితమును గాని, సాంఘిక, రాజకీయ పరిస్థితులనుగాని ఇదమిత్థమని నిర్ణయింప వలను కాకున్నది. అయినను, కొన్ని గ్రంథములను బరిశీలించి, చారిత్రకదృష్టితో బరికించినచో ఆకాలపు స్థితిగతులను దెలిసికొన నవకాశము కలదు. అట్టి ప్రాచీనగ్రంథములలో 'మృచ్ఛకటిక' మొకటి.

'మృచ్ఛకటికము' శూద్రకమహాకవికృత మని ప్రసిద్ధి; గ్రంథకర్తృత్వవిషయికములగు చర్చ లెటు లున్నను, గ్రంథము మిగులప్రాచీన మనియు, ఎంత వెనుకకు లాగినను, క్రీస్తుశకము రెండవశతాబ్దిని దాటి క్రిందికి రాజాల దనియు, ఇయ్యది క్రీస్తు పూర్వముననే రచియింపబడియుండిన నుండవచ్చు ననియు పెక్కుమంది విమర్శకు లభిప్రాయపడియున్నారు. కావున నందలి విషయములనుబట్టి రెండవశతాబ్దిలోని ఆర్థిక, సాంఘిక, రాజకీయాది పరిస్థితులను ఊహించుట కవకాశ మున్నది. ఆ విషయములే ఇచట సంగ్రహముగా చూపబడును.

దేశ పరిస్థితులు

అప్పటికి భారతదేశము ఆర్యావర్తము, దక్షిణాపథము నని రెండు భాగములుగా విభజింపబడియున్నది. దాక్షిణాత్యు లస్పష్టోచ్చారణము కలవా రనియు, వారు వివిధములగు భాషల నిష్టము వచ్చినట్లు మాటలాడుదు రనియు తెలియుచున్నది[1]. ఈ యంశము ఆర్యకుని కభయ మిచ్చి, వీరకునితో గలహించుచున్న చందనకుని సంభాషణమునుబట్టి తెలియుచున్నది.

ఆకాలమున నగరములు సుసమృద్ధము లయినట్లును నగరపరిపాలనమునకు దగినకట్టుదిట్టములు చేయబడియున్నట్లును ఉజ్జయినీ వర్ణనమునుబట్టి యూహింపనగును[2]. నగరమున ప్రధానమగు మార్గమొకటి రాజమార్గము[3] ఉండును; అది సమ్మర్దము కలిగి, పల్లెటూళ్లనుండి వచ్చిన బండ్లచే గిక్కిరిసియుండును[4]. నగరములోనికి వచ్చుటకు నాల్గుదిక్కులనుండియు నాలుగు మార్గములు కలవు. అవి దేశములోని నలుగడలకును పోవుచుండును[5]. శాఖామార్గములును పెక్కులుండును.

రాజుగారికోట నగరమునకు నడుమ నుండెడిది. నిర్బంధితుల నుంచు చెఱసాలయు నాకోటలోనే యుండెడిది. కోటకు దక్షిణదిక్కున సంపన్నుల గృహము లుండెడివి. అందును ముఖ్యముగ వర్తకులు నివసించు 'శ్రేష్ఠిచత్వరము' ఉండెడిది[6]. దీనింబట్టి ఆయా వృత్తులనుబట్టిగాని, జాతులనుబట్టిగాని వీథు లేర్పడియుండెడి వని చెప్పవచ్చును.

సామాన్యముగా భవనములకు ప్రధానద్వార మొకటియు, పక్షద్వార మొకటి (దొడ్డిగారి) యు నుండెడిది[7]. పక్షద్వారము నుండి ప్రవేశించినచో గృహారామము (పెరటితోట) చేరవచ్చును.

---

1. వయం దాక్షిణాత్యా అవ్యక్తభాషిణః. కర్ణాట, ద్రావిడ, చోల, చీన, బర్బర...అనేకదేశభాషాభిజ్ఞాః యథేష్టం మంత్రయామః.

2. సూత్ర—సుసమృద్ధాయా ముజ్జయిన్యాం బ్రాహ్మణోఽన్వేషితవ్యః.

3. రాజమార్గో హి శూన్యోఽయం రక్షిణః సంచరంతిచ.

4. గ్రామశకటైః రుద్ధో మార్గః.

5. కతరేణ మార్గేణ ప్రవిశావః?...రాజమార్గేణైవ. పురస్తాత్ ప్రతోళీద్వారే తిష్ఠ త్వం; త్వమపి పశ్చిమే; త్వమపి దక్షిణే; త్వమ ప్యుత్తరే.

6. శ్రేష్ఠిచత్వరే చారుదత్తస్య...మహారాజప్రాసాదం దక్షిణేన మహాన్ జనసమ్మర్దః

7. అపావృతం [illegible]ద్వారమ్.

సంపన్నులకు ఊరిబయట ప్రత్యేకముగ వేర్వేరు తోటలుండెడివి8. సాధారణముగా వారు ఉదయమున నిద్రలేచి తమ ప్రవహణకముల (పెట్టెబండ్ల) నధిరోహించి విహారార్థ మాతోటల కేగెడివారు. ఆ బండ్ల నెద్దులే లాగుచుండెడివి9. ఆబండ్లు ముందునుండియు, వెనకనుండియుగూడ నెక్కుటకు వీలుగా నుండెడివి.

మహానగరమునకు ఉత్తరదక్షిణదిశలయందు రెండు శ్మశానభూములున్నట్లు తెలియుచున్నది; లేదా నలుదిక్కుల నాలుగుండిన నుండవచ్చు ననియు నూహింపవచ్చును 10. సాయంకాలమున రాజమార్గమున వేశ్యలు, విటులు మున్నగువారు11 సంచరించుచుందురు. అర్ధరాత్రులందు బజారువీధులలో కుక్కలు స్వేచ్ఛగా నిదురించుట నాటికిని గలదు12.

ఆకాలమున సముద్రవర్తకముకూడ జరుగుచున్నట్లును 13, ప్రత్యేకవ్యక్తులే కాక, సంఘముగా చేరి (కంపెనీలను స్థాపించి) వర్తకము జరిగించుచున్నట్లును, దానికయి ప్రత్యేకముగ బండ్లు (గోష్ఠీయానములు) ఉండినట్లును తెలియుచున్నది14.

రాత్రులందు రాజమార్గముకూడ దీపశూన్యమయి అంధకారబంధురమై యుండెడిది. కాని రక్షకభటులు గస్తీ తిరుగుచుండెడివారు15. దొంగలు రక్షకభటులనుండి తప్పించుకొనుటకు స్తంభములవలె కదలక మెదలక నిలిచి యపాయమును దాటుటయు జరిగెడిది16.

అక్కాలమున నాగరికత పెరిగియుండుటచే అపరాధములు, తద్విచారణమునకు న్యాయస్థానములు17 కూడ నుండెడివి.

మత, సాంఘిక పరిస్థితులు

చాతుర్వర్ణ్య మప్పటికి వ్యవస్థితమై యున్నట్లును, అన్నిజాతులవారును సమానప్రతిపత్తి కలిగియున్నట్లును రాజస్యాలకుడగు శకారుని మిత్రుడగు విటుడు వివరించియున్నాడు18. బ్రాహ్మణాది వర్ణములవారు ప్రాతఃకాలమున స్నాన మాచరించి సంధ్యాదికృత్యముల నెఱవేర్చుటయు, ఆయా సమయములందు జపాదికముల నొనర్చి గృహదేవతలకును, మాతృదేవతలకును బల్యన్నము నిచ్చుటయు19, వేశ్యలుకూడ స్వయముగగాని, బ్రాహ్మణమూలముగగాని గృహదేవతలను పూజించుటయు నప్పటి మతాభినివేశమును తెల్పుచున్నవి. అప్పుడును, విగ్రహవిరహితములగు పాడుదేవాలయములు లేకపోలేదు. పాడుగుడిలో విగ్రహస్థానమున విగ్రహమువలె గదలక, మెదలక యుండిన సంవాహకుడు దీనికి దార్కాణము.

బ్రాహ్మణునికి ప్రధానమగు ఆస్తి యజ్ఞోపవీత మను నంశము మరణమాసన్నమగు చారుదత్తుడు తన జందెమును కుమారుని కిచ్చుటను బట్టి తెలియుచున్నది20. కాని తన జన్నిదమును పుత్రుని కిచ్చినంత మాత్రమున బ్రాహ్మణత్వము సిద్ధించునా? అను విషయము చింత్యము.

సహగమన మాకాలమున ఉండెడిది. సహగమనము చేయ నెంచిన ధూతాంబను వారించుచు, మైత్రేయుడు 'బ్రాహ్మణస్త్రీ సహగమన మొనర్పదలచినయెడల ప్రత్యేకముగా గాక, భర్తతోడనే చితి నెక్కవలె' నని చెప్పుటంబట్టి, ఆకాలమున ఆ విషయమున బాటించు నియమములు వ్యక్తము లగుచున్నవి21.

ఆకాలమున రాజులు యాగములు చేయుట కలదు. పాలకరాజు యజ్ఞవాటిలో నియమమున నున్నప్పుడే ఆర్యకు డాతనిని చంపె నని చెప్పుట దీనికి దార్కాణము. పయిరీతిని హిందూమత పద్ధతులు సడలిపోకయున్నను బౌద్ధమతముకూడ అప్పుడు ప్రచారములో నున్న దనియు, బౌద్ధవిహారములు దేశములోని ప్రధానస్థలములలో నుండెడి వనియు సంవాహకుని వృత్తాంతమువలన తెలియుచున్నది.

సత్ప్రవర్తనమునకును, న్యాయమునకును ఉన్నంత గౌరవము ధనమునకు లేదు. దరిద్రుడయిన చారుదత్తుని దేశములోని ప్రజలందఱును గౌరవించుచుండిరి; ధనికుడయ్యు సత్ప్రవర్తనము లేని శకారు డనిన నందఱికిని కంటగింపు. తుదకతని సేవకుడును, మిత్రుడునుకూడ నతనిని విడిచి, విరోధిపక్షమున జేరిరి. లెక్కలేని ధనముగల వసంతసేన వేశ్య యయ్యును, గుణగణమునకు మెచ్చి చారుదత్తుని వలచినది; శకారుని దిరస్కరించి[illegible]. కాంతాకనకములు రెండును కల్యవర్తము (చలించియున్నను) వ[illegible]చము లని వివరింపబడినది 22.

8. ౮ వ అంకము; ౭ వ అంకము.

9. ఇమౌ నాసికారజ్జుకటుకౌ బలీవర్దౌ. తత్ పృష్ఠత ఏవ ఆరోహ త్వార్యా.

10. అంకము ౧౦.

11. ప్రదోషవేళాయా మిహ రాజమార్గే గణికా విటా శ్చేటా రాజవల్లభాశ్చ పురుషా స్సంచరంతి.

12. ఆపణాంతరరథ్యావిభాగేషు కుక్కురా అపి సుఖం సుప్తాః.

13. కిం యుష్మాకం యానపాత్రాణి వహన్తి.

14. గోష్ఠీయానమ్. (*Carriage of a company*) అం ౬.

15. రాజమార్గోహి శూన్యోఽయం రక్షిణః సంచరన్తిచ.

16. శర్విలకః—మా నామ రక్షిణః? భవతు. స్తంభీభూత్వా తిష్ఠామి.

17. శకారః—అధికరణం గత్వా వ్యవహారం లేఖయామి (అం. ౭).

18. వాప్యాం స్నాతి విచక్షణో ద్విజవరో మూర్ఖోఽపి వర్ణాధమః-బ్రహ్మక్షత్రవిశ స్తరంతిచ యయా నావా తయైవేతరే.

19. కృతో మయా గృహదేవతాభ్యో బలిః. త్వమపి చతుష్పథే మాతృభ్యో బలి ముపహర. (చారుదత్తః)

20. అంకము ౧౦.

21. బ్రాహ్మణ్యా పృథక్త్వేన సహగమనం న కార్యమ్.

22. అర్ధకల్యవర్తస్యకృతే.
కల్యవర్తస్య భవిష్యతి. (దర్దురకః)
స్త్రీ కల్యవర్తస్య కృతే. (శర్విలకః)

చారుదత్తునికి శిక్ష వేయుటకు న్యాయాధికారియు, అతని నురితీయుటకు జండాలురును విచారింతురు. తన పుత్రికను చారుదత్తుడు చంపె నని తెలిసినను, వసంతసేనతల్లి యతనిని విడువగోరును. బండ్లను పరిశోధించు రక్షకభటులు చారుదత్తుని బండిని పరిశీలింప నక్కఱలే దని యెంతురు.

జనుల జీవనము

ఆకాలపు జనులు వారివారి వృత్తుల ననుసరించి పరిశ్రమించి జీవించుచుండెడివారు. సార్థవాహులు పుష్కలముగ ధనమును సంపాదించుచుండిరి. వారి యిండ్లలో పసిబిడ్డ లాడుకొనుటకు బంగారుబండ్లుండెడివి. పాదసంవాహన మొనర్చి జీవించుటయు నొక వృత్తి యనియు, సంవాహన మొక కళ యనియు సంవాహకుని వృత్తాంతము తెలుపుచున్నది. చర్మకారుడు, మంగలి మున్నగువారు నీచముగా చూడబడుచుండిరి. వధ్యుల నురిదీయుటయే చండాలుర వృత్తి యేమో యన్నట్లు తోచుచున్నది. ద్యూతము బాహాటముగ సాగుచుండెడిది. కర్త, గర్దభి, శక్తి మున్నగునవి నాటి జూదగాండ్ర పాచికలు. జూదగాండ్రసంఘము, తమకు ధన మీయవలసినవారిని స్వేచ్ఛగా దండించుటయు, సొమ్ముకొఱకు రాజుగారితో మనవి చయుటయు23 జరుగుటబట్టి జూదమాడుట తప్పు కా దనియు, జీవిక యనియు తెలియుచున్నది. వేశ్యావృత్తి యప్పుడును కలదు. ధనార్థము దొంగతనము చేయుట కలదు; పద్మవ్యాకోశము, భాస్కరము, పూర్ణచంద్రము, వాపి, విస్తీర్ణము, స్వస్తికము, పూర్ణకుంభము— మున్నగునవి నాటి చోరుల పనిముట్లు. చారుదత్తునింటికి కన్నము త్రవ్వు శర్విలకుని 'స్వగతము'నుబట్టి చౌర్య మెట్టి లలితకళయో తెలియగలదు. స్వర్ణకారుడు తన కిచ్చిన బంగారము మున్నగువానిని అపహరించుటయు, వర్తకులు మోసముచేయుటయు, గణికలకు ధనాశ యుండుటయు, గణికలును, కాయస్థులును (గుమాస్తాలు) స్వార్థపరులై యితరులను నశింపజేయుటయు నాటికిని గలదు24.

నాగరకత

ధనికుల భవనముల తీరు, విహారములు, పూలతోటలు మున్నగు వానినిబట్టి యాకాలపు జనుల నాగరకత కొంత తెలియుచున్నది. అప్పటి జనులు అంగీలను ధరించెడివారో లేదో చెప్ప వీలుకాదు; కాని ప్రావారకమును (పైవస్త్రమును) ధరించెడివారు. ధనికులు చలువచేసిన యా వస్త్రములను పెట్టెలో నుంచి, జాజి, పొగడ మున్నగు పూవులను ఆవస్త్రములపై నుంచి, వానిని పరిమళయుతముల నొనర్చెడివారు25.

స్త్రీలు సాధారణముగా నెఱ్ఱని చీరలు ధరించెడివారు26; అంగుళీయకము పురుషుల యాభరణ మైనట్లు తెలియుచున్నది. మైత్రేయుని వంటి వైదికబ్రాహ్మణులు పైవస్త్రముగా చిన్న అంగవస్త్రమును ధరించుచు, స్నానార్థము దానినే యుపయోగించెడివారు27. వసంతసేనసోదరుని బోలు వేశ్యాసోదరులు పట్టువస్త్రమును పైవస్త్రముగా ధరించి యిటునటు గడబిడగా దిరిగెడివారు.

ధనికుల గృహములలో వీణ, వేణువు, మృదంగము మున్నగు జంత్రవాద్యము లుండుటంబట్టియు, గ్రంథము లుండుటంబట్టియు, వారికి గల సంగీత, సాహిత్యప్రియత్వము సువ్యక్త మగుచున్నది. సప్తతంత్రులగు వీణ లుండెడివి; వేశ్యాగృహములకు బోయిన విటులును వానిని వాయించెడివారు28; పురుషులును బాగుగ పాడెడివారు29; కాని వారి పాట స్త్రీల గానమువలె నింపు కాదు. విద్య నేర్చిన పురుషులే సంస్కృతభాష నుపయోగించెడివారు; స్త్రీలు సంస్కృతము చదివినను ఇంపుగా నుండ దట 30!

నాగరకపురుషులకు పెట్టెబండ్లపై ప్రయాణము చేయుట మర్యాద; త్వరితముగా వెళ్లదలచిన గుఱ్ఱములపై బోవుదురు. వసంతసేనవంటి వేశ్యల గృహములు రాజభవనములకు తుల్యములై యుండెడివి. రాజులకువలె వారికిని ఏనుగు లుండెడివి. ఆదర్శములు (అద్దములు) అప్పుడు లేకపోలేదు31. వ్రాత కప్పుడు సిరాబిళ్లలను, కాగితముల నుపయోగించెడివారు32. న్యాయస్థానమున ఉద్యోగులు

23. రాజకులం గత్వా నివేదయావః.

24. అకందసముద్భవా పద్మినీ, అవంచకో వణిక్, అచోరః సువర్ణకారః, అకలహో గ్రామసమాగమః, అలుబ్ధా గణికేతి దుష్కర మేతే సంభావ్యన్తే.

గణికానామ పాదుకాంతరప్రవిష్టేవ లోష్టకా దుఃఖేన పునర్నిరాక్రియతే.

గణికా, హస్తీ, కాయస్థో, భిక్షు, శ్చాటో, రాసభ శ్చ యత్ర వసంతి, తత్ర దుష్టా అపి న జాయన్తే.

25. ఆర్యస్య ప్రియవయస్యేన జూర్ణవృద్ధేన...జాతీకుసుమవాసితః ప్రావారకః ప్రదత్తః.

26. రక్తాంశుకం పవనలోలదశం వహన్తీ.

27. జర్జరస్నానశాటీనిబద్ధం.

28. వీణాం వాదయామి సప్తతంత్రీం నదంతీమ్.

విటజననఖఘట్టితేవ వీణా.

29. సుష్ఠు రేభిలేన గీతమ్.

30. మమ తావ ద్ద్వాభ్యామేవ హాస్యం జాయతే, స్త్రియా సంస్కృతం పఠంత్యా, మనుష్యేణ చ కాకలీం గాయతా;...... అధికం సూసూశబ్దం కరోతి స్త్రీ; పురుష స్సుష్కసుమనోదామ వేష్టితో వృద్ధపురోహితఇవ మంత్రం జపన్ కాకలీం గాయ న్న రోచతే (మైత్రేయః)

31. ఆదర్శగతేవ ఛాయా వామతో దక్షిణా, దక్షిణతో వామా.

32. ధూప ... మసీగుటికేవ. (మసీగుటిక=సిరాబిళ్ల.)

వ్రాసినదానిని శకారుడు తుడిచివేయుటనుబట్టియు నీ యంశము నిశ్చితమగుచున్నది.

గ్రామవాసులన్న నగరవాసులకీసడింపు; మార్గము గ్రామముల నుండి వచ్చిన బండ్లచే నాక్రమింపబడగా, పెట్టెబండ్లు నడుపువారు గ్రామీణులను తొలగిపొండని గద్దింతురు33.

చిత్రకళ కప్పుడును ప్రాముఖ్య ముండెడిది.

ఉదయమున ప్రాతరాశము (చలిదియన్నము, లేక కల్యవర్తము) భుజించుట కొందఱి కలవాటు34. మధ్యాహ్నభోజన మందఱికిని ఆవశ్యకము35; ధనికుల యిండ్లలో మృష్టాన్నము తినువారు పదార్థములను వ్రేళ్లతో దాకి విడిచెడివా రట36! బ్రాహ్మణులకు భోజనముతోబాటు దక్షిణలు లభించెడివి37. గుమ్మడికాయల తొడిమలకు గోమయము పూసి నిలువ యుంచుటయు, కూరగాయలను వరుగుపోసియు, మాంసమును తైలములో వేచియు నిలువ యుంచెడివారు38. శీతకాలపు రాత్రులందు వండిన యన్నము మఱుచటి యుదయమున ఉపయోగింపబడెడిది.

జ్యోతిషము

శకునములకును, జ్యోతిషమునకును ప్రాముఖ్య మెక్కువ. గ్రంథకర్తయగు శూద్రకుడే నూరేండ్లపయి పదిదినములు జీవించి మరణింప నున్నట్లు గ్రహించి, గ్రంథస్థము చేసియున్నాడు39.

ఆర్యకుడు రాజు కాగలడని జ్యోతిష్కులు చెప్పగా, వారి మాటల పయి గల నమ్మకము ననుసరించి, భీతిజెంది రాజు, గొల్లపల్లెలో నున్న ఆ బాలుని దెచ్చి చెఱలో నుంచెను. వసంతసేనకు కుడికన్నదరుటయు, చారుదత్తున కెడమకన్నదరుటయు40, చూడరాని వస్తువు లెదురగుటచే న్యాయస్థానమునకు బోవుచున్న చారుదత్తుడు విచారించుటయు వర్ణితములు. అష్టమస్థానమున సూర్యుడు, నాల్గింట చంద్రుడు, ఆరింట శుక్రుడు, పంచమమున నంగారకుడు, జన్మషష్ఠుడగు బృహస్పతియు, తొమ్మిదింట శనియు నుండుట ఆపత్కరములని సామాన్యులగు రక్షకభటులు నెఱుగుదురు41.

రాజకీయ పరిస్థితులు

అవంతీపాలకుడగు పాలకరాజు రాజ్యనిర్వహణమున అసమర్థుడు; అతని యుంపుడుకత్తెకు సోదరుడగు శకారుడు రాష్ట్రియుడు (రాష్ట్రవ్యవహారములు చూచువాడు) గా నియమింపబడెను; రాజున కిష్టులగువారికే ఉన్నతోద్యోగములు! జోస్యమును నమ్మి రాజు నిష్కారణముగ నార్యకుని జెఱయందుంచుట ప్రజలలో సంచలనము గల్గించెను. దర్దురకుడు, శర్విలకుడు, ప్రధానదండధారకుడగు వీరకునితో విరోధించిన చందనకుడు, తుదకు శకారుని మిత్రుడగు విటుడును ఆర్యకునితోడనే చేరుట అప్పటి ప్రజావిప్లవోద్యమమును తెలుపుచున్నది.

శకారుని పేరు విన్న న్యాయాధిపతికిని ఏవగింపు. కావున, వ్యవహారార్థము శకారుడు వచ్చెనన్న సంగతి విని 'ఇప్పుడు నీ వ్యవహారము విచారింపబడ'42 దని చెప్పెను. శకారుడు 'నేను నా సోదరితోను, తల్లితోను చెప్పి, వారిద్వారా పాలకునికి జెప్పించి యీ అధికరణికుని తొలగించి వేఱొకని నిచట నిలిపెద' నని పలుకగా న్యాయాధిపతి భయపడి 'సరియే, నీ వ్యవహారము చూడబడును; రమ్మ' అని చెప్పవలసివచ్చె. శకారుడు లేఖకులు వ్రాసిన వ్రాత చెఱిపినను, న్యాయాధిపతి యేమియు ననలేకపోయెను.

న్యాయస్థానములో లోకమర్యాదల ననుసరించి గౌరవములు, ఆసనదానములు జరిగెడివి. న్యాయాధిపతియనుమతి లేకయే న్యాయస్థానమును ఎవరిష్టముచొప్పున వారు ప్రవేశించుట, ఇచ్చవచ్చినట్లు ముద్దాయితోను, ఇతరులతోను సంభాషించుట, ఒకరినొకరు నిందించుకొని కొట్టుకొనుట జరిగెడివి. న్యాయవిచారణ సునిశితము కాదు; పైపై విషయములబట్టి తీర్పు చెప్పబడెడిది. అయినను ఎట్టి తీర్పయినను రాజుగారి యామోదమును పొందవలెను. రాజు తలచినచో తీర్పును మార్పవచ్చును.

ప్రధానదండధారకుడగు వీరకుడు వెనుకటి వైరమును మనసునందుంచుకొని, తాను పూలతోటలో స్త్రీశవమును చూడనిదే చూచితి నని చెప్పుట న్యాయముగా లేదు. [illegible]శే శకారుడు స్థావరున కాభరణము నిచ్చుచు, ఆ యాభ[illegible] అతడు దొంగిలించి

---

33. గ్రామశకటై రుద్ధో మార్గః; అపసరత, గ్రామ్యాః! అపసరత.

34. నాస్తి కిల ప్రాతరాశోఽస్మాకం గృహే.

35. చిర మస్మి బుభుక్షితః మధ్యాహ్నే, నశక్యతే పాదాభ్యాం గంతుమ్. (శకారః)

36. చిత్రకరఇవ అంగుళీభిః స్పృష్ట్వా స్పృష్ట్వా నగరచత్వర వృషభ ఇవ రోమంథాయమాన స్తిష్ఠామి ..

37. సంపన్నం భోజనం నిష్పన్నంచ. అపిచ దక్షిణాపి భవిష్యతి.

38. కూష్మాండీ గోమయలిప్తవృంతా, శుష్కంచ శాకం, తలితంచ మాంసమ్. భక్తంచ హైమంతికరాత్రిసిద్ధం లీనాయాంచ వేళాయాం నఖలు భవతి పూతిః.

39. లబ్ధ్వా చాయు శ్శతాబ్దం దశదినసహితం శూద్రకోఽగ్నిం ప్రవిష్టః.

40. (వసంతసేన) స్ఫురతిచ దక్షిణం నేత్రమ్. (చారుదత్తుడు) వామం స్ఫురతి లోచనమ్; అకారణపరిత్రస్తం హృదయం వ్యథతే మమ.

41. యస్యాష్టమో దినకరః,యస్య చతుర్థ శ్చ వర్తతే చంద్రః; భార్గవః షష్ఠే, పంచమే భూమిసుతః;...జన్మషష్ఠో బృహస్పతిః, శని ర్నవమే.

42. అద్య తవ వ్యవహారో న దృశ్యతే.

నందున నిర్బంధించితి నని చెప్పుట సబబుగా లేదు. ఇట్టి యన్యాయము లప్పుడును జరుగుచుండె ననుట వీనివలన స్పష్టమగుచున్నది.

చండాలురు వధ్యు నురితీయుటకు ముందు తొందరపడక కొంచెము జాలము చేయుట పరిపాటి. ఎవరైనను ఉత్తములు ధనము నిచ్చి వధ్యుని విడిపించవచ్చునట! రాజునకు బుత్రుడు కలుగగా ఆ సంతోషమున వధ్యుని విడిపింపవచ్చునట! ఏనుగు కట్టుతప్పి జనముపై బడగా, వారు చెల్లాచెదరగునపుడు వధ్యుడు తప్పించుకొని పారిపోవచ్చునట! లేదా రాజులు మారుటచే వధ్యులు విడువబడినను విడువబడవచ్చునట![43] పయిపద్ధతులపై వధ్యుని విడుచుట విచిత్రముగ నున్నది!

43. కదాపి కోఽపి సాధు రర్థం దత్వా వధ్యం మోచయతి; రాజ్ఞః పుత్రో భవతి; హస్తీ బంధం మోచయతి; రాజపరివర్తః.

వధ్యులు కోరినచో వారికి బంధువులను చూపుటయు, సంభాషణావకాశము నిచ్చుటయు, వేఱొకనిని వధించుటయు చండాలుర కృత్యము లయినట్లు తెలియుచున్నది; గాని అది యుచితముగ లేదు. అయినను ఇట్టి పరిపాటి యాకాలమున నుండినట్లు తెలియుచున్నది.

వ్యవహారము వాక్యానుసారము, అర్థానుసారము నని రెండు విధములుగా నుండినది. అందు సాక్షులొసగు వాఙ్మూలము వాక్యానుసారము; న్యాయాధికారుల పరిశీలన మర్థానుసారము. ఈ రెండు పద్ధతులపైని తీర్పు ఆధారపడియుండెడిది. ఆ పద్ధతి నేటికిని అనుసరింపబడుచునే యున్నది.

ఓపికతో బరిశీలించినచో ఇట్టి విశేషము లెన్నియేని 'మృచ్ఛకటికము' నుండి కనుగొనవచ్చును.

కాళరాత్రి

శ్రీ యస్. వి. జోగారావు

చల్లచల్లగ సంసారసాగరమున
నడచు నా భగ్నజీవితనౌకనుండి
వంగి చూచితి నొకమాఱు వనధివంక
విధివిలాసమునకు చాల విస్తుపోతి.

కడలితరగ లుయ్యాలగా కళుకులూపి
మొయిలు ముత్తాల దాగుడుమూత లాడి
యెందు జూచిన దోచిన చందమామ
యెంతలో గానరా డెట కేగినాడొ!

క్రిందజూచిన కెరటాలు కేలు సాచు;
మీద జూచిన మేఘాలు మ్రింగివైచు;
క్రిందుమీదులు చూచుట కింక తడవు
లేదు—లేదు లే దిక యాశ లేశమైన.

చుక్క లొకదాని నొక్కటి చూచుకొనుచు
కటికచీకటి చెఱసాల కటకటాల
శిశిరశీతలవాతూలశృంఖలముల
నన్ను గని యేమొ నవ్వుచున్నట్లు దోచు.

ఆ నితాంతనిశానిబిడాంధకార
భీకరాకృతిలోన నేకాకి నైతి;
వేడి నిట్టూర్పుగాడ్పులో కోడికూత,
వేడి కన్నీటివానలో వేగుజుక్క.

నాకు వినిపించె, కనుపించె నంతలోన
కడచె కాబోలు జీవితకాళరాత్రి!
మృత్యుదేవత నాప్రియమిత్ర మనుచు
మఱచిపోతిని; నే నెంత మందమతిని!

నన్నయ తిక్కనలు : అవతారికల తెన్నులు

శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి

ఇరువురును రెండు మహోన్నత శిఖరములు. మొదటివానిది ఋషి మార్గ మయినచో, రెండవవానిది రసమార్గ మగును. విమర్శకులారా! మహాకవులలో ఎక్కువ తక్కువలు చూపకుడు! నన్నయ త్రోవ నన్నయది. తిక్కనత్రోవ తిక్కనది.

కాలపరిణామము కవితాపరిణతికిని సూచకము. భట్టారకుల వారికి — సోమయాజులవారికి నడుమ నున్న కాలము ఇంచుమించుగా రెండు శతాబ్దులు. నన్నయ యనువదింపగా శేషించిన భారతము పెద్దపట్టు తిక్కన యాంధ్రావళిమోదమునకై తెనిగించినాడు. సోమయాజికి ఆదర్శము విద్యాదయితుడే యన్నచో గాదనువారు నూటికి పదిమందికి పైబడి యుండరు. తిక్కనకు దొల్లి నన్నయగాక, ఆదర్శముగా గైకొనదగ్గవాడు, 'నా' యన్నవాడు మఱి యెవడు? నన్నయను ఒరవడిగా బెట్టికొన్న తిక్కన్న మహాప్రతిభలో మనము కొఱతను జింతింపలేము. అది యొక విశిష్టలక్షణము.

ఏ మహాకవికిని ఒక గుఱి యుండ దనుట వెఱ్ఱి. నన్నయాత్పూర్వము చెప్పదగ్గ తెలుగుసాహిత్యము బయలుదేఱలే దన్నచో, కాళిదాసాదులగు సంస్కృతమహాకవులే నన్నయ కాదర్శప్రాయులని యేల చెప్పరాదు? నన్నయకు గాళిదాసప్రభృతులనుకార్యులనుటవలనను, సోమయాజికి నన్నయ యనుకార్యు డనుటవలనను సభావేదికలమీద కంకరురాళ్లు ఎగురునాళ్లు వచ్చినవి.

సోమయాజి నన్నయభారతకృతిని, కృత్యాదిని ద్రాక్షాసవమువోలె సేవించి ద్రఢిష్ఠుడు, బలిష్ఠుడు నైన మహాకవి. నన్నయ భారతావతారికతీరు తిక్కననాటి కొక గడుసు మెఱుగు దేరినది. అట్లే కృతిరచనయును. ప్రకృతము నా పరిశీలనము తదుభయావతారికామాత్రసమీక్షాపర్యవసన్నము.

౧

భారతరచనాసందర్భము—రాజరాజు కృతి సందర్భము, సర్వము నన్నయ అప్రత్యక్షసంభాషణములో జెప్పగా, సోమయాజి ప్రత్యక్షసంభాషణములో దన కృతిరచన—హరిహరనాథప్రసక్తి చెప్పుకొనెను. ఈ ప్రత్యక్షపరోక్ష సంభాషణములు కూర్చుటలో నన్నయ తిక్కనల కొక్కొక విశిష్టమార్గము. నన్నయ 'శుభమస్తు' అని మంగళశ్లోక మయిన తరువాత నాలు పద్యగద్యములలో రాజరాజుగుణాకారవిశేషములు వర్ణించెను. మంత్రి పురోహిత సేనాపతి దండనాయకాదిపరీతముగ నిండుగొల్వులో రాజరాజు విద్యావిలాసగోష్ఠి సుఖోపవిష్టుడై "తనకులబ్రాహ్మణు ననురక్తు... ...నిత్యసత్యవచను మత్యమరాధిపాచార్యు సుజను నన్నపార్యు జూచి ......పరచరిత్రైకాన్వయాభరణు డిట్టు లనియె గరుణతోడ."

ఇచట "నన్ను నన్నపార్యు జూచి" అని చెప్పుకొనవలసియుండియు, 'సుజను' అని పేర్కొనుట గమనింపదగిన విశేషము. అస్మచ్ఛబ్దప్రయోగము నన్నయకు స్వాహంకారస్ఫోరకముగా నగపడి కాబోలు, అట్లు మాని పరోక్షసంభాషణముగా జిత్రించినాడు. అస్మచ్ఛబ్దప్రయోగము చేసికొనకుండుట వృద్ధసంప్రదాయము. "మీ పే రేమి?" అని యడిగినపుడు మన పెద్దలు 'రామయ్య యందురు. కామయ్య యందురు' అని పలుకుట వినుచున్నాము. 'అందురు' చివర జేర్చుట స్వాహంకారము క్రిందుచేసికొనుట. ఇది యొక సంభాషణౌచితి. ఇట్టి యౌచితికి నన్నయ జీవగఱ్ఱ. కృత్యాది తానై సంతరించుచున్నను, మఱుగున నుండి పరోక్షభాషణము చేయించినాడు. "అని యానతిచ్చిన విని యక్కవివరుం డిట్లనియె"—"నానారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు తెనుంగునన్ మహాభారతసంహితారచనబంధురు డయ్యె జగద్ధితంబుగన్" — "నన్నపార్యు జూచి యిట్టు లనియె"—ఈ తీరున కృత్యాదిని నన్నయ ప్రత్యక్షముగాగాక వెనుకవెనుక నున్నాడు. అస్మచ్ఛబ్దప్రయోగము లేకుండుట గమనించి కొందఱు మేధావులు అవతారికలో గొంతభాగము నారాయణభట్టరచిత మని చమత్కరించుచున్నారు. అది అట్లయి యుండదు. యద్యపి, నేడు పానుగంటివారి నాటకములకు గొన్నిటికి కూచి నరసింహముపంతులుగారి నాందీరచన లున్నవి. ఎన్ని యున్నను, నన్నయ అహంభావనిరాసార్థమే త్యాది నిటులు పరోక్షపద్ధతిలో సంతరించె ననుటలో న

౨

నన్నయనాటికి గల పరోక్షసంభావణౌచితి తిక్కననాటికి ప్రత్యక్షసంభావణౌచితిగా బరిణతమై యచ్చట కదియు నందగించినది. సోమయాజి 'హరిఃఓమ్' అని "పరతత్త్వము గొల్చెద నిష్టసిద్ధికిన్" ఇత్యాదిగా నుత్తమపురుషప్రయోగము కావించుకొని పోయెను. "ఒక్కనాడిట్లని వితర్కించితి"—"నన్ను నాకర్షించి కొలిపించుకొని..."—"ఏనును భక్తిమయంబగు..."—"నా పుట్టు కృతార్థతం బొరసె బుణ్యచరిత్రుడనైతి..."—"నేర్చిన భంగి జెప్పి వరణీయుడ నయ్యెద భక్తకోటికిన్"—"మహాకవిత్వదీక్షావిధి నొంది పద్యముల గద్యములన్ రచియించెదం గృతుల్"—"అమ్మహాకావ్యంబు నర్థంబు సంగతంబు చేసెద..." ఈ మొదలుగ సర్వము అస్మచ్ఛబ్ద-ఉత్తమపురుషప్రయోగములలో గృత్యాది గ్రుచ్చి యెత్తినాడు. సోమయాజి తెలుగు మీాఱిన నాటికి ఈ తీరంతగా అహంకారద్యోతకముగా నంటక పోయియుండును.

3

నన్నయకు వోల్లింట సంస్కృత సారస్వతమునకు గల విలువ తెలుగునకు లేదు. సంస్కృతభాషా మర్యాదలు సంపూర్ణముగా గౌరవించు భట్టారకులవారు దైవప్రార్థనము తద్భాషలోనే రచించి కాని సంతుష్టుడు కాలేదు. "శ్రీవాణీగిరిజాశ్చిరాయ..." ఇత్యాది.

తిక్కననాటికి గీర్వాణవాణీవ్యామోహము కొంతకొంత సడలినది కావచ్చును. "శ్రీయన గౌరినా బరగు..." ఇత్యాదిగ తిక్కనపరతత్త్వప్రశంస తెనుగుననే జరిగినది. "కి మస్థిమాలాం కిము కౌస్తుభం వా పరిష్క్రియాయాం బహు మన్యసే త్వం, కిం కాలకూటః కిము వా యశోదా స్తన్యం తవ స్వాదు వద ప్రభో మే." ఇది యెన్నడో చిన్ననాట సోమయాజి సంతరించిన శ్లోకము. దానినిపుడు భారతకృత్యాదిలో సందర్భింపజేయుట విచారింపదగినది. "శ్రీవాణీ..." శ్లోకముతో నన్నయరచన యే యుద్దేశమున నుపక్రాంత మయ్యెనో, తత్సబ్రహ్మచారియగు నుద్దేశముననే తిక్కన పీఠికలో "కి మస్థిమాలాం"...గ్రుచ్చబడియుండును. ఇరువుగను సంస్కృత కవితాగ్రథనములోగూడ సుప్రవిష్టులని మనమనుకొందము. సోమయాజి కల్పించిన హరిహరనాథప్రశంసాశ్లోకప్రసక్తి యెంత పసిదైనది! అవతారికలో నన్నయ యొక యుత్తమశ్లోకుడు; తిక్కనయును.

౪

సోమయాజికృత్యాదిలో నొక యపూర్వత...కల గాంచును. కలలో దన తండ్రి కొమ్మనామాత్యుడు కనబడి, హరిహరనాథుని గూర్చి పరిచితిచేయును. తరువాత నేదేదో జరుగును. హరిహరుడు "కృతిపతిత్వ మర్థించి వచ్చితి దిక్కశర్మ!" యనును. అక్కడ రాజరాజు తానై ...ను గృతి రచింప వేడెను. ఇక్కడ హరిహరుడు తానై తిక్కనను గృతి నీయ గోరుచున్నాడు. రాజరాజు అన్నది యింతే: "భారతబద్ధనిరూపితార్థ మేర్పడ దెనుగున రచియింపు మధికధీయుక్తిమెయిన్." భారతము తన కంకితముగా నిమ్మని యతడు తేలలేదు. హరిహరుడు కృతి నర్థించివచ్చెను. వాస్తవమునకు, రాజరాజులో గృతిగ్రహణకాంక్షయు నుండదా? 'రచియింపు' మనుటలో రచించి, నా కంకితము సేయు మనియు ధ్వని యున్నదా? నన్నయ తన కులబ్రాహ్మణుడు, అనురక్తుడు కావున, వాచ్యముగా "నీ రచించెడి కృతి నా కి"మ్మని యెందుల కడుగడు? అడిగియే యుండును. భట్టారకు డడిగినటులు వ్రాసియుండలేదు. అతడు లోకజ్ఞు డట. పాలకుడగు రాజరాజు గౌరవము కాపాడుటలో నీ లోకజ్ఞత చూపెట్టినాడా? సోమయాజికి హరిహరుడు స్వప్నగతు డగుట భారతరచనాప్రబోధకాంక్షతోనా? కృతిపతిత్వ సమభ్యర్థనైకకాంక్షతోనా? "కృతిపతిత్వ మర్థించి వచ్చితి" నని యనిపించుకొనుటలో దిక్కన దొక పేర్కొనరాని పోకడ.

౫

సోమయాజిఅవతారికలోని విలక్షణతలలో స్వప్నప్రసంగ మొకటి. షష్ఠ్యంతములును క్రొత్తవి. సోమయాజిపిదప నెందరో ప్రబంధకారులు కలలు గాంచిరి. షష్ఠ్యంతములు తిక్కనతరువాత వ్రాయనివారు లేరు. షష్ఠ్యంతములు లేనిచో ప్రబంధమే కా దను నంత గాఢప్రచారము వానికి వచ్చినది. ఈ సంప్రదాయము సంస్కృతవాఙ్మయములో నొకమాదిరిది. కాళిదాసుడు "శైశవేఽభ్యస్తవిద్యానాం యౌవనే విషయైషిణామ్....రఘూణా మన్వయం వక్ష్యే......"అని దారిచూపి పోయినాడు. ఇదే తిక్కనాదులకు బథప్రదర్శకమైనదా? సోమయాజియెత్తుగడలలో షష్ఠ్యంతముల కవిరళప్రచారము, స్వప్నసంగతికి విరళప్రచారము చేకూరినది.

నన్నయకృత్యాది సర్వము సొంత తీరు. తిక్కన దంతయు వింతతీరు. అతడు రాజాంకితము చేసెను. ఇతడు భగవదంకితము చేసెను. తిక్కన మనుమసిద్ధికి సంబంధించినవాడు. కాని భారత మతని కీయలేదు. నన్నయకంటె దిక్కనకు ఆత్మప్రత్యయ మెక్కువ. "నా పుట్టు కృతార్థతం బొరసె బుణ్యచరిత్రుడనైతి" నని జన్మచారితార్థ్యము గుఱితించుకొన్నాడు. నన్నయ కటులు లేదు. "అమలినతారకాసముదయంబుల నెన్నను సర్వవేదశాస్త్రముల తెఱంగెఱుంగను......భారతభారతీసముద్రము దఱియంగ నీదను విధాతృనకైనను నేరబోలునే!" అని యేదో సంశయలేశ మతని హృదయమున స్పందించినది. రెండున్నర పర్వములు మాత్రమే తెనిగింపగల తన భవిష్యత్తు తొలుతనే తలపోసికొన్నాడు. "సతాం హి సందేహపదేషు వస్తుషు ప్రమాణ మంతఃకరణప్రవృత్తయః."

తిక్కనకు "హృదయాహ్లాది......విరాటపర్వ మట యుద్యోగాదులుం గూడగా బదునేనింటి...జనసంప్రార్థ్యంబులై యొప్పగా దుదిముట్టన్ రచియింపు టొప్పు బుధసంతోషంబు నిండారగాన్."

ఇట్టి విశ్వాస మున్నది. సాధారణముగా కృతికర్త కృత్యారంభమున మంగళపద్యములు మాత్రము వ్రాసి పదపడి కృతిరచనాంతమున మరల కృత్యాది సమగ్రముగ వ్రాయుచుండునా? అసలు, నేడు కృత్యాద్యవస్థలే లేవు. నన్నయ కృత్యాది మున్ముందర నే రచించి యుండును. తిక్కన కొంత ముందు, కొంత వెనుక వ్రాసియుండును. ఇది నే ననుకొనుచున్న యూహ.

౬

నన్నయ తన పూర్వవంశీయులనుగూర్చి కాని, తల్లిదండ్రులను గూర్చి కాని యేమియు నెత్తలేదు. తన సూత్రగోత్రములు మాత్రము చెప్పుకొనెను. తిక్కనతీ రట్టిది కాదు. తన తండ్రి గుణవిశేషములు సమగ్రముగా జేర్కొనినాడు. "తన కుల బ్రాహ్మణు..." ఇత్యాదిగ నొక నిండుసీసములో నన్నయ నిజవిశేషములు నిర్వచించుకొనెను. తిక్కన తండ్రినిగూర్చి యొక సీసము వ్రాసెను. ఇష్టదేవతాభ్యర్థనములో నన్నయది తనివితీరని శ్రద్ధ. "హరిహరాజగజాననార్కషడాస్యమాతృసరస్వతీగిరిసుతాదిక దేవతాతతికి" ఒక గ్రుక్కలో బ్రణతిపాకము పాడినాడు. "విద్వత్సంస్తవనీయ భవ్యకవితా వేషుండు......" మున్నగా భారతప్రశంస నవీనముగా జేసెనేగాని, ప్రత్యేకించి వ్యాస-వాల్మీకులను గాని, హరిహరాజులను గాని స్తుతింపలేదు తిక్కన. "విద్యాదయితుం డొనర్చె మహితాత్ముడు నన్నయభట్టు దక్షతన్" అని నన్నయను తేల్చి ప్రసంగించెను. అంతే. హరిహరుని తప్ప మిగిలినవారి నెవరిని 'కొల్చెదన్' అని ముక్తకంఠములో సోమయాజి స్తుతించినవాడు కాలేదు. ఇది యతని యద్వైతభావనకు బరమలక్ష్యమా? చమత్కారలక్షణమా? నన్నయ సత్కథాంతరసరసీవనంబుల ముదం బొనరం గొనియాడినాడు. తిక్కన కవి యేవియు లేవు. హరిహరారాధన మొక్కటే.

ఆయా యుదాహరణములు నన్నయ-తిక్కనల యవతారికలలోని యీషదీషద్భేద పురస్కృతమైన విశిష్టవిభిన్నలక్షణములను వ్యక్తీకరించుచున్నవి. దూరము తఱచినచో, నన్నయ కృత్యాదిలో సహజత, తిక్కనదానిలో "పొయిటిక్ టింజ్" ఉన్నటులు స్పష్టపడును. నన్నయకవిత ప్రసన్నకథాకలితము; తిక్కనది ఊర్జితకథోపేతము. నన్నయ నానారుచిసూక్తినిధి; సోమయాజి నానారసాభ్యుదయోల్లాసి. భట్టారకుడు జగద్ధితమునకు భారతము వ్రాసెను. తిక్కయజ్వ బుధసంతోషంబు నిండారగా భారతమును గూర్చెను.

ప్రథముడు కర్మవాది; ద్వితీయుడు బ్రహ్మవాదిగా అవతారికాపద్యములవలననే నిరూఢులు. "అమల సువర్ణ శృంగ ఖురమై..." "భారతబద్ధస్పృహులగువారికి నెప్పుడు బహుయాగంబుల ఫలంబు పరమార్థముగన్." ఈ పలుకులలో నన్నయ కర్మవిశ్వాసము మోసులెత్తినది.

"జననమరణాదులైన సంసారదురితములకు నగపడకుండంగ నొలగు తెరువు గను వెలుంగు నీకిచ్చితి..." ఇత్యాదులలో సోమయాజి బ్రహ్మవాది. నన్నయకర్మవాదము పరిణతమై తిక్కనబ్రహ్మవాదముగా నందగించినది.

నన్నయ తిక్కనలు పూర్వోత్తరమీమాంసలుగా లెక్కింపదగిన మహాదార్శనికులు. పరమార్థమున నీ రెండు మీమాంసలకు నభేదభావము. నన్నయ తిక్కన లిర్వురును గలసి యొక హరిహరనాథుడు. హరిహరులను వేఱుచేసి వర్ణించుట వారి యద్వయత కొక విశిష్టమైన విమర్శన విలాసముమాత్రమే యగును.



కాళియ మర్ధనము

శ్రీ వంగల సుబ్రహ్మణ్యశర్మ

కలఁ డొక గోపబాలకు డఘమ్ము జగమ్మున పోవఁద్రోలు వా
డెలమి తదీయభక్తివిపులీకృతభవ్యమనోరథాత్ములన్
సలిపెడివాడు దివ్యనిజశౌర్యమహావిభవమ్ము చూపి, శి
ష్టులను గృపం గనంగ మధుసూదనుడే యపరావతారమై.

నల్లని చిన్నివాడు, నయనమ్ముల భానుసుధాంశుభానువుల్
చల్లగ జిమ్మువాడు, మధుసారసదృఙ్నిజవాగ్ఝరీఝరీ
ఫుల్లముఖమ్మువాడు, సుమభూషితగాత్రపరీమళమ్ము సం
ధిల్లగ జేయువాడు, మృదుధీయుతు డొక్కడు కృష్ణనాముడై.

వ్రేపల్లెన్ సవయస్కులం గలిసి వేవేగమ్ముగా నావులన్
మేపన్ బ్రాంతవనస్థలమ్ములకు సంప్రేమమ్ముతో నేఁగ, సాం
దీపుల్ చెప్పిన దంత అచ్చటనె సంధించు నమ్మందు, నా
కాపుం జేర్చి వనమ్ముకూడ బహుసఖ్యజ్ఞానము లొప్పందగా.

చెట్టులు పుట్టలొక్కటను చేరి తదీయసువర్ణకింకిణీ
ఘట్టనజాతహర్షముల కాంతుల విసర్జనచేయలేక, ఆ
పట్టున వాని వెంట పడి, పక్షుల నెత్తుచు నిల్వుమంచు, నా
పట్టున నున్న వృక్షతతి బారులు గుంపులె యౌను నిత్యమున్.

పాయంజాలని వాని సంగతికి సాఫల్యమ్ముగా సత్ఫల
శ్రేయోదాయకమై, సదానవనవశ్రీమింము సత్పల్లవా
ధేయమ్మై, ఋతుషట్కధర్మకలనాధ్యేయమ్మునై, సర్వతః
పేయమ్మై యలరారె యా వనము గంభీరహ్రదావాసమై.

క్షయ్యానన్యప్రతిమప్రభావయుతమై, ప్రత్యగ్రమై, దివ్యసా
న్నాయ్యాధానపవిత్రగోతతుల సంస్థానమ్ముచే ప్రీతమై,
ఛాయాత్యంతసమృద్ధిల్పితసవాధ్వన్యోక్తభుక్ బృందమై
ధాయ్యాహర్నిశపారణప్రముఖవంద్యమ్మయ్యె తత్సంగతిన్.

బలభద్రుండును తానునుం గలిసి వ్రేపల్లెన్ సదానూత్నమై
కలకాలమ్మును తాము సంస్కృతికి రాగన్ దివ్యబాల్యోత్సవ
మ్ముల నానందమయమ్ము చేసి జనసంమోదమ్మమోఘమ్ము సం
ధిల జేయం దమ వీడ రెవ్వరును తద్ధీబద్ధసర్వాత్ములై.

ఆటల పాటలం గలియ, నా యదుబాలకు లెల్ల రాగ, త
త్పాటవ మేర్పడన్, తన యుపాయము మీరగ వారి నెల్ల యొ
చ్చోటను యుంచి తాను సమృషోద్యత మాన్పుకొనంగ వారి క
య్యాటము గొల్పి చూ[illegible]ం నయారె యనున్ దినమాయె వెంబనన్

బాలుడె యయ్యు విశ్వతతిపాలకు డౌటను వారి కేరికిన్
బోలక, నైజసుందరకపోలనటన్మృదుహాసశోభమా
నాలకకర్షమాణనయనామృతపోషితదివ్యమూర్తి శో
భాలలితాంగుడై యలరె, బాలకు డన్నిట భావగమ్ముడై.

ఇది యిట్లుండగా ఆ వనమున—

అచ్చట నుండె నిర్మలపయఃపరిపూర్ణహ్రదమ్ము, దాన పా
టచ్చరవృత్తి దాగెను విడంబన చేయుచు కాళియాహి నా
వెచ్చని యూర్పులన్ మడుగు నీటిని సర్వము నీటిబుచ్చుచున్
సచ్చరితమ్ము దోషముల సంగతివోలె జలమ్ము పాడు కాన్.

మనుపటివోలె గోవుల సమూహములెల్ల పిపాస మాన్పుకో
గను సరసీసమీపమున, కాలిడినంతనె దాని యూర్పు లె
ల్లను విషయుక్తవహ్నిప్రభలన్ వెలిగ్రక్కుచునుంట భీతిమై
వెనుకటి యట్లు దానికడ నీటికినైనను పోవు కొట్టిరన్.

కారణ మేమొ గోతతి సుఖమ్ముగ నిత్యము పర్వులెత్తి నీ
నీరము గ్రోల, నేడిది వినిర్గతతృష్ణలయట్లు పోవు, ని
ష్కారణకమ్ము కాదని విషాదపరీతముఖాల కృష్ణునిన్
జేరి, సమస్తమున్ వినిచి, చేరిరి గోపకులెల్ల రొక్కచోన్.

ఏరా! యేమిది చోద్యమాను మన మెంతే కొట్టినన్ గోవు హూ,
నీరుం గ్రోల సరస్సమీపమునకున్, నే డేలకో పోదురా!
మేరా! యేర! యటంచు నొండొరులు నిస్పృహాత్ములై పల్కుచున్
వారా! వీర! యటంచు నాయటవి గోపాలుల్ రోదం జేయగన్.

అంతట నొక్క గోవచటి యాలము వీడి, పిపాసపీడ నా
వంతయు నాపజాలక యవారితవృత్తి సరోవరమ్ముకై
యుంతగ నేగ, తత్క్షణము చోద్యము గొల్పగ చూచుచుండ న
త్యంతభయంకరమ్ముగ విషానలకీలల కీలితమ్మయెన్.

సదయత గోపబాలురు విషానలతప్తశరీరమున్, శ్రమన్
వివశితసర్వగాత్రమును, వీతవినిర్మలనేత్రతేజమున్,
వదనమునిండ నశ్రుజలవాహినినిన్ గని, వారుకూడ నా
హ్రదము సమీపమున్ జనుట, నంతఱు మూర్ఛితులైరి యచ్చటన్.

కృష్ణు డంతట గోపకాకీర్ణహ్రదస
మీపదేశమ్ము చేరి యమేయపూర్ణ

నిస్తులాజ్ఞానదశను వినిద్రితులను
మీరు లెండని కరముల మేలుకొలిపె.

సుఖకరహస్తసంగతిని చూడ్కులు విప్పిరి గోపబాలకుల్
ముఖములు కాంతిపుంజముల ముద్దుల నీనెడు భాతిగాఁగ, గో
ముఖములు పూర్వమట్లు రుచి మూర్కొనె నంతట వారలంద ఱా
సుఖమున యోగనిద్ర విడి, చోద్య మిదేమి యటన్న పల్కులన్.

ఏదో గాఢపునిద్ర గన్నటుల సంతృప్త మ్మయెన్, కృష్ణుఁ డిం
దేదో మాయయె చేసియుండు, నవుపో, యేలాగు మచ్చిత్త మీ
సేద మ్మించుక కానరాని యొక స్వస్తిం జెందునే? బాధలోఁ
గాదే యీ మన నిద్ర కగ్గె నని యొక్కం డన్న వా రందఱున్.

ఔను నిజ మట్టులే యౌను, హాయి చిక్కె
బాధలో నున్న మనలకు భవ్యదివ్య
సౌఖ్యసంతతి కలుగునే శార్ఙ్గిమాయ
కాక యనుచును నెదుటనె కనిరి కృష్ణు.

కనియెను కృష్ణుఁడున్ స్మితముఖమ్మున వారిని, గోపు లంత నా
తని యనుయాయులై చనిరి, తత్సరసీజలదూరభూమి, వా
రిని వెనువెంట నంటి చనె, బృందముగా నట గోవులన్నియున్
చనిచని వార లొక్కటను, శాద్వలభూమిని చేరి రంతటన్.

వీతభయములు గోవు ల వ్వీట బాల
తృణపు కబలమ్ములను మేసి, తృప్తిజెంది,
నెమరువేయుచు నుండెను నిగమపాఠ
ములను వల్లెలువేయు సన్మునులయట్లు.

గోపులెల్లరు తమ లోక క్రొత్తజగము
చూచియుండుట నచటి సంశోచ్యభావ
దారుణానుభవమ్ముల తలచితలచి
కృష్ణపరమాత్మ కెరిగించి, కేలు మోడ్చి—

ఓయీ మిత్రుఁడ! కేలు మోడ్చెదము నే మోయీ జగద్రక్షకా!
మాయీ యాపద బాపి యావులను సంరక్షించి తీ వన్న నీ
మాయన్ మే మెరుగంగ నెంతలము, మా మాన్యమ్మ బంధుత్వమున్
బాయంజాలని సర్వముం గలిసి దేవా! నీవు ముమ్మాటికిన్.

ఇట్టి యాపది మాలోన నెవ్వడైన
నెప్పుడైనను కను విను చొప్పు లేదు.
కాని, నే డిది యెట్టులో కాని వచ్చె
మాకు పసులకు నది నీవు మాపి తన్న.

మమ్ము నింతటి దీనత గ్రమ్మజేయ
గల్గినట్టిది యే దయ్యా, కరుణ దెల్పు
మన్న కృష్ణుండు లోన నత్యంతకరుణ
వత్సలత్వము పెనగొన వారి కనియె:

వినుఁడీ! యచ్చట పల్వలంబున మహాభీత్యాకృతిన్ సర్ప మే
రిని దానిం గను జూడనీయని ప్రభాళిం గల్గు భోగంబుతో
తను నిశ్వాసల దగ్ధజీవతతియై, దాగుండె జూపింతు మీ
కని వారిం దనవెంట బెట్టుకొని దైత్యారాతి నిర్యాతుఁడై.

కనియెన్ సర్పము, దీర్ఘనిశ్వసనసంఘాతాతిపీనాంగమున్
వనవాసాతివివృద్ధదోషమును, విభ్రాజత్ఫణారత్నపా
వనశీర్షమ్మును, వేగధూతసరసీవప్రక్రియారంభమున్,
ఘనహాలాహలతాపతప్తజలసంఘాతమ్ము కాళీయమున్.

వ్యాళము వారి జూడగనె, వారి నవారితరోషపూర్ణమై
వాలము ద్రిప్పె, బుస్సుమనె, భాష యొకింతయు లేకపోయినన్
కీలల గ్రక్కె, వారి నిజకీలలకీలితకృష్ణవారిగా
తూలగజేసె గోపులను, ధూర్తత దంశలపాలొనర్పగా.

ప్రయతించెన్, నిజకర్మపాపముల సాఫల్యమ్ముగా కృష్ణునిన్
వ్యయ మొందింపగజూచె, వానిది జగద్భర్తృత్వముం జూపక
వ్యయునే సవ్యయు జేయజూచుట మరీ వ్యర్థాతియత్నమ్ముగా
దయతో తన్ను ననుగ్రహించు జననంబా యిట్టి యన్యాయముల్?

జనునం దైనను కొంత మంచిదియె సాక్షాద్విష్ణువౌ కృష్ణునే
తన వాలమ్మున బట్టి బంధితునిగా, దష్టాఖిలాంగుండుగా
నొనరింపంగను జూచి బుస్సుమనె యయ్యో! జంతుప్రారబ్ధ మి
ట్లనె నారాయణుగూడ బుస్సలను నాయాసింపజేయుంగదా.

యదుకులభూషణుండు తనయందున చింతిలె, కోప మూనె, కా
ని, దయను దాని జూచి కరుణించెను, సర్పము దాని నైజమున్
వదలదు క్రూరభావము నవారితశాపనిశేషతీవ్రతన్
సదమలుఁడయ్యు శాపగుణసక్తుడు యోగ్యత నుంచ నేర్చునే!

విను డో గోపకులార! మీరల లిప్తనే వేగమ్ము దూరమ్ముగా
చనుడోయీ, యిది నన్ను జూచినను పోజం కింత లేకుండె త
ద్ఘనకోపారుణరూక్షనేత్రమయి రంగత్తుంగశౌర్యమ్ముతో
చనుగతిన్ విహరించుచుండె నిటు లీషణ్మాత్ర మట్లుండుడీ.

చూతును దీని శౌర్య మని చూపుల రక్తము క్రుమ్మరించుచున్
వేతును దీని నంచు తనువే మఱియింతగ వృద్ధిచేయుచున్
రాతును దీని నంచును పరాగము లేవగ భూమి తన్నుచున్
కాతును మిమ్మనే నని యొకానొకి చేరె సరస్సమీపమున్.

అంతట గోపబాలురును నందఱు భీతిలి ముక్తకంఠులై
యింతట నాగు మోయి! వల, దిందున దూకకు దూకకోయి! యా
వంతగనైన మా మొరల జట్టియునైనను నూరకుండు ప్రా
ణాంతకమౌను సర్ప మని యందఱు చెప్పిన నాగకుండగా.

అచ్చట నున్న నొక్కతరు వందఱు చూచుచునుండ నెక్కి పా
టచ్చరవృత్తి నందఱ విడంబనచేసిన కాళియాహినిన్
క్రచ్చర రూపుమాపు తమకంబున తద్విటపాగ్రసీమ తన్
మెచ్చగ సర్వలోకము లమేయబలాఢ్యుఁడు దూకె నంతటన్.

గోపకు లందఱుం గలిసి గోలలిడన్ వినిపించుకోక, స
ర్పాపనయాతిదీక్షను, పరామరికమ్మును లేనియట్లుగా
కోపనశీలుడై, యురగకోపము నింత శమింపజేయగా
తాపము దేహమంతయును, తాండవమాడగ శౌరి యంతటన్.

నడుము బిగించి, కింకిణుల నాదము లుప్పతిలంగ కాలి గం
తిడి, తరుశాఖలందునను, నింపులుగొల్పెడు దివ్యనాదమున్
వడివడి బుట్టజేసె, తమవంతుకు వచ్చిన దివ్యనాదమున్
వడివడి జేసె నృత్యములు వానికి బాసటజేసి నిల్చె నాన్.

గోపులు భీతులైరి యతికోపనలైనవి కృష్ణసర్పముల్,
ప్రాపొకయింత లే దనుచు, వర్ణముబాసిన నైచికీవ్రజం
బాపుకొనంగ లేక హృదయమ్మున దుఃఖము, మోరలెత్తి 'యం
బా'పలుకుల్ నభోంతరము పైపయి నిండగ జేసినైవగా.

చెట్టులు పర్ణముల్ కదలజేయగలేక, తిరేకబుద్ధి నా
పట్టునె పర్ణనేత్రము లభంగురనిశ్చలదీనదృష్టులన్
గట్టిగ శౌరివంక తమకంబున చూచుచు నుండె, సర్వ, మా
పట్టిని వీడలేని యొక భావన తోచె వనమ్ములోపలన్.

ధ్యానమ్మున్, ఘనమున్, సమమ్ము, శిల యన్యోన్యమ్ము నిశ్శబ్దతా
భానంబైన తదీయసంజ్ఞలను, తద్బద్ధాత్మ తద్బుద్ధి సం
ధానంబైన వినిశ్చలత్వమును సంధానించె నొక్కమ్మడిన్
పోనో వచ్చునో కృష్ణు డంచు మతి సంబోధింపగా నచ్చటన్.

అప్పుడు లేలిహానము నుదంచితదీర్ఘనిజాంగ మూచు, రా
యిప్పుడు నిన్ను నేను సమయించెద ముంచెద నీ సరమ్మునన్
చప్పుడుకాక యన్నటుల, సత్వరవృద్ధిని పైకి లేవగా
నప్పుడు నీటియం దొక ఫణాగ్రము మొల్చినభంగి తోచినన్.

బిగుతునుచేసి చెడ్డిని గభీమని కృష్ణుడు దూకె దానిపై
వగరుపుపుట్ట దాని పయిభాగమునన్ సమయాతిభీకరం
బగు నొక నృత్యమున్ సలుప నా పననాశము తద్గురుత్వమున్
విగతము చేయ, వాలమును వేసెను పాశమువోలె కృష్ణుపై.

గోపుం డొక్కడు కృష్ణునిం గనుచు గగ్గోలాచు, కర్తవ్యతా
రూపం బింతయు గానలేక యొక కల్లోలాంబుధిన్ మున్గి, యే
దో పాపమ్ము ఫలించె నేడు మన కోహాహోహహో యంచున్ యశో
దాపాదమ్ముల సన్నిధిం జని తదాత్వం బంతయుం దెల్పగన్.

అయ్యొ కృష్ణయ్య యంచు నాయమయు నింక
కొంద ఱాయమపారుగింటి గోపికలును
అయ్యొ కృష్ణయ్య యనగ నయ్యయ్యొ కృష్ణ
యంచు నడవికి జేరిరి యంద ఱపుడు.

రయమున కృష్ణు డా ఫణిశిరమ్మును కాలను దన్న, పన్నగం
బయుతసపాదఘాతసమరాంతన నొంది, విషమ్ము నంతయున్
బయటికి గ్రక్కె, కృష్ణమృదుబాహువులన్ దన వాలపాశబం
ధయుతుని జేసి, దంష్ట్రిలను దంశల జేసెను గాత్ర మంతటన్.

ఇట్టులు వీర లిర్వురును నింతకు నింతగ కోపమంది, యో
ప్పట్టుననైన నేరికిని పట్టగరాని మహాబలాఢ్యతన్
పట్టులుపట్టి, రైన, దమ బంధన మేరలు తీయలేమిచే
నట్టులె వాలపాశమున నచ్యుతు బంధితు జేసి యుంచగన్.

ద్విరసన బద్ధకోపమున తీవ్రతరాతివివృద్ధరోషసం
భరితమనస్కుడచ్యుతుడు పన్నగయన్ దన పాదఘాతసం
భరితము జేయ, కాళియుడు పాపమువోలె విషమ్ము గ్రక్కె యా
సరముజలమ్ము సర్వము విషమ్ముగ జేసి యనంతుపాదముల్—

కఱచిన, కృష్ణుడున్ తనకు కాలము వచ్చెనె యన్న నిట్టు లీ
కఱచుట పోరుటల్ జరిగె, కాని, యికెందు కటన్న బుద్ధితో
కఱకుదనమ్ము బూని, తన కాయము పెంచి, మహాద్రితుల్యుడై
కఱపెను వానికిం దన యగాధమహాగురుదివ్యసత్వమున్.


గురుతరభారసంభృతిని గ్రుంగెను నా భుజగాధిరాజు, నా
గురుతరభారవాహకత కుండలమండలినుండి రక్తసం
సరణము కల్గి, దేహము లసన్మణిరాజితమైన యట్లుగా
కర మనురక్తి యంకురముగా పులకల్ గను తోచె నంతటన్.

వదనము నిండ రక్తమనివారితధారల కారె, సారకున్
విదళితసర్వశక్తి యయె, వీతసమస్తబలమ్ము నయ్యె, త
ద్ధృదయమునందు జంకు జనియించె, యరాతియె యచ్యుతుండుగా
విదిత మయెన్ పృదాకువుకు వీతతదీయసమస్తశక్తిలో.

ఐనను నచ్యుతాంఘ్రి సదయం దన శీర్షము నెక్కగాన నా
యనలఘుశక్తితో నెటులో యాదల దాలిచె వాని పాదముల్
వినతుడై యాచు, కాని తనివిం గననీయని శక్తిలేమి యా
తని చరమాసువుం గొనగ తథ్యము సిద్ధము కాగ నంతటన్.

పతిభిక్షన్ వర మిమ్ము మా కిపుడు దేవా! ద్వారకావాస! నీ
యతికారుణ్యపునఃప్రతిష్ఠితసమాయాతాఖిలాసుప్రభున్
పతి జేయంగదవయ్య నీ వనుచు తద్భార్యల్ సమాయాతలై
యతనిన్ వేడగ నా జగత్పతియు నత్యంతమ్ము సంతుష్టుడై.

పతి నిడె వారికిన్, పువుల వానలు వచ్చెను సౌరభమ్ముతో
నతనిని దిగ్దిగంతములనంతయు ముస్చుచు కాళియాహిపై
యత డటు లుండియుండగనె యా సుమనోహరదృశ్య మంత సం
తతహృదయస్థితమ్ముగను ధన్యులు చూచిరి, కాని, నాకు నా
యతులమనోహరమ్మయిన యద్భుతదృశ్యము కావ్యమందె త
ద్గతులను జూపె నక్షరుని కావ్యమునందలి యక్షరమ్ములన్
సతతము చూచు భాగ్యమును జాలు న దెంతటి పుణ్యరాశియో
యతడును ధన్యజీవియగు నక్షరు నక్షరమందె చూచుటన్.



భువనేశ్వర దేవాలయములో ఒక స్తంభముమీద మలచిన నాగకన్య

చిత్రకారుడు : శ్రీ పి. వి. రామారావు

సంపెంగ

[కథానిక]

శ్రీ బలివాడ కాంతారావు

ఒకనాడు యౌవనపు మొదటిమెరుగులు గిలిగింతలు పెడ్తే ఒక్కడే అంధకారంలో కూర్చుని ఆకాశంవేపు చూస్తూ నక్షత్రాల మిణుకుమిణుకు కాంతిలో తన మనసును దోచుకున్న గంధర్వకన్య యిచ్చిన అమగసంగీతయుతమైన సందేశంతో మనసు పొందే తహతహకు గొంతుకు మృత్యుదేవతై కళ్లంట నీరు రప్పించేది. తను అల్లుకున్న భావాలను నామరూపాలు లేకుండా తన గార్దభస్వరం చేసేది. తప్తమౌతున్న హృదయానికి, కమ్మగా గొంతెత్తి పిచ్చిని మాయంచేస్తుండిన సీత యీనాడు యేచెట్టుచాటు నుంచో, యే పొదమాటునుంచో మధురాతిమధురంగా 'బావా' అంటూ సర్వనరాలలో వుద్రేకం వురకలు వేసేటట్లు పిలుస్తుందేమో అన్న భ్రమతో వెన్నెల్లో కుర్చీమీద కూర్చున్నాడు సుధాకరం. గాలికి రెపరెపలాడుతూ రాలిపోయిన ముదురాకులు పరుగులెడుతూ మెల్లగా శబ్దంచేస్తుంటే సీత వస్తోందన్న భ్రమతో తొట్రుపాటు పడుతూ, తను విడచిన సిగరెట్ పొగ మేఘాలలో ఒక సుందరి వికటంగా పరిహసిస్తున్నట్లు తిలకించి తలదించుకున్నాడు.

గోమాతఅరుపుతో గతుక్కుమన్నాడు. పశువులదొడ్డివేపు ఆయన దృష్టి ఒక్కసారి పోనిచ్చాడు. 'యెవరది?' అన్న ప్రశ్న తనకు తెలియకుండానే హీనస్వరంతో బయటకు జారింది. జవాబు లేదు. ఆమె మెల్లగా తనవేపుకే వస్తోంది.

'మంచులో పడు   ది కాదు. దయచేసి లోనికి......'

'యెవరు? సీ

'యీయింటి మం   ని యెప్పుడూ తహతహ లాడే స్త్రీని'—ఆగంభీరస్వ   అనబోయింది. కాని ఆయన ఆమెకళ్లలోనికి అవ   మరచిపోదామన్న మధురస్వప్నాలను జ్ఞప్తికి   అక్కడ నిలువలేక పోయింది. 'సీతా' అ   ప్రశాంతంలో ప్రళయరింపటంతో తిరిగి వెళిపోతున్న సీతగొంతులో 'బావా' అన్న పిలుపు పరిభ్రమణ జెందింది.

'సీతా! క్షమించవూ?' వెంటబడి ఆమెచేతిని తాకబోయాడు. ఆమె కొంత దూరంగా తప్పుకొని మాటాడలేదు. ఆమెమోములోని పసిడినిగ్గులు పాలవెన్నెల్లో తిలకించి సౌరభంతో మత్తెక్కి చేతులు వణికిపోతున్నా, పెదిమలు కంపిస్తున్నా...కృతఘ్నత బేడీలు వేసింది.

'బావా!' ప్రేమ వుట్టిపడే కంఠస్వరంతో పిలువలేక పిలువలేక పిలిచింది. యీపిలుపుతో సాహసం వురకలు వేస్తోంది. ఆయన యెగుట ఒకనాడు గిలిగింతలుపెట్టిన యౌవ్వనం యీనాడు ముడుతలుపడ్డ ముదిమిలా యేదో తెలుసుకోలేని జాలిని సూచిస్తోంది. 'బావా! నీతో ఒక్క విషయం చెప్దామని వచ్చాను. యీయింట్లో కష్టపడనివాళ్లకు కూడు లేదు. వెయ్యిరూపాయలు కావాలని మాలి ద్వారా యెలా యెందుకు కబురంపించావో నా కర్థం కావటం లేదు!' ఆమెమాటలకు అడ్డి 'దేశాటనం చెయ్యాలని'.

'ఎందుకు?'

'మనశ్శాంతికి.'

'ఏం? నీభార్య నీకు మనశ్శాంతి నీయలేదా? జడ్జికూతురు. పెద్ద చదువు. మోహించి పెళ్లిచేసుకున్నావేమో?'

'.......................'

'ఆ విషయం నా కెందుకులే. నిన్ను దగ్గరబంధువుగా చూస్తున్నాం. స్థిరంగా యిక్కడే వుండదలిస్తే నాగలి చేతపట్టాలి. నీచదువుతో నాకు సంబంధం లేదు. నీకష్టంతో. ఇదే చెప్దామనుకున్నా. వస్తాను' గబగబ ఆమె వచ్చిన త్రోవనేపోతోంది. అనుకోని సమాధానం రావటంతో కటువుగా 'ఆగు' అన్నాడు.

ఆమె విననట్టుగా వెళిపోయిందేగాని గుండెను అదిమిపట్టుకొని మంచంపై వ్రాలిపోయింది.

మానసికదౌర్బల్యం అధికంగా గల మనిషి కోపానికీ, తాపానికీ, కష్టాలకీ తట్టుకోలేనట్టే ఆనందాన్ని కూడ అనుభవించలేడు. జీవితం అంతా ఆశాదురాశలతో మేళవించి నిరాశను పొంది కుమిలిపోతాడు. ఇవంతా అభిమానంగా యెంతమాత్రం తీసుకోలేకపోయాడు సుధాకరం. ఆస్తి అంతకూ వారసుడైన తనమీద యింత అహంభావం, అధికారం చూపించిం దని కుపితు డయ్యాడు. చేతిలో లెదర్ సూట్ కేస్ పట్టుకొని ప్రొద్దున్న తలదించుకొని వచ్చిన తోవనే గబగబ సాగిపోతున్నాడు.

పెళ్లిచేసుకొన్న యేడాదికి యింటికి వచ్చి, చిరాకు కోపంతో అసహనం అహంభావాలతో సుధాకరం మెలగటం సీతకు సహించరానిదిగా తోచింది. ఆనాటి బావ కాడు యీనాడు. అప్పటి గుణాలతో బావ యెదురైతే తల దించి భక్తితో నమస్కరించేది ఇదెవరో క్రొత్తవ్యక్తి. ఆయన పేరుతో ఆమెను మభ్యపరుస్తున్నాడు. తలచినకొద్దీ ఆయనను పంపించివేయటం ఉత్తమ మనిపించి వేగంగా పరుగెత్తుకవచ్చింది. సంపెంగచెట్టునీడలో నిలుచుని చుట్టూ చూచింది. 'అమ్మ దొంగా' సర్వనాడులలోనూ యీ తియ్యనైన పలుకు ప్రతిధ్వనించింది...ఒకరోజు హృదయానికి హత్తుకొని పెదిమలను తీపిచేసిన బావ...ఆచెట్టుచాటులో ఆనాటి జీవితఘడియలు యెంత విలువైనవి? యెంత మధురమైనవి?...అక్కడే యీనాడు...

సుధాకరం తోటగేటు త్రోసుకొని పైన అడుగు వేసేటప్పటికి కుక్క అరుస్తూ మీదకు వురికింది. గుడిసెలో గుర్రుపెట్టి నిద్రపోతున్న మాలీ తెలివితెచ్చుకొని పరుగెత్తేసరికి చిన్నబాబు ధూళిలో దొర్లుతున్నాడు. రక్తం కారుతోంది. రెండు చేతులతో యెత్తి తిరుగ యింటికి తీసుకవచ్చాడు. కుక్క అరుస్తూ కొంత దూరంలో వున్న లెదర్ సూట్ కేస్ చుట్టూ ప్రదక్షిణం చేస్తోంది.

౨

మోహం హిమవన్నగం. దాని శిఖరం అందుకోవా లని ప్రయత్నించేవారు నిజంగా ధైర్యస్థైర్యాలు గలవారు. యే మజిలీలోనో మంచులో మునిగిపోయినా వాళ్లలో సంతృప్తి వుంటుంది. పెదిమలపై చిరునగవుతోనే ప్రాణాలు విడుస్తారు.

ఇక రెండోరకం. యీ కష్టాలు పడేకంటే ఆ మంచుకొండను వూహించుకొని జీవనపుమైదానంపై కూర్చుంటే, ఆ మంచే ప్రకృతిసిద్ధంగా కరిగి జీవనదై ప్రవహించుకవస్తుంది. ఒక కోననీరు కాకపోతే యింకొక కోన నీరు త్రాగుతూ దీనికంటె అది రుచి, దానికంటె యింకొకటి రుచి అంటూ మోహం తమ సొత్తనుకొని మిథ్యావాదాలతో కాలం గడుపుతుంటారు. యీ రెండుతెగలవారికి పొత్తు కుదరటం యెలా?

ఊరంతా ఆనోటా యీనోటా చిన్నబాబుగారి గాయాల గోల ప్రాకింది. తలుపుచాటునుండి ఒక్కసారి తొంగిచూచిన పల్లె పడుచుకళ్లలోని కాంతి ఒక్కక్షణం వింత ఆలోచన చింది. యీ ఆగ్రహపాటుకు విచారిస్తున్న పెద్దకాపుభార్య కూర్చున్న యౌవ్వని శరీరచ్ఛాయలోని తళుకు శరీరాన్ని ... చేసింది. సానుభూతి చూపించే ముఖకళతో ఒక కాంత ... ప్రక్క చార్లబడి నిలుచుంది. మందారపుపూవులమీదే వ్రాలే మధుపాలలా ఆయన రెండునేత్రాలు మెరసిపోతున్నయ్. అదొక బాధ...అదొక వర్ణించలేని సౌఖ్యం!!

పల్లె తల్లి పరుగెత్తుకవచ్చి అడ్డుగా నిలుచుంది. కళ్లు కప్పేసుకున్నాడు. పాలు త్రాగుతున్న పాపాయిలో ప్రశాంతి. పిచ్చివానిలో అశాంతి!

'బాబో! మీ రలా చేస్తారని యెప్పుడూ అనుకోలేదు. నిబ్బగా సీతమ్మ శ్రీరాములవారే అనుకునేవారం. ఇంతకీ పట్నంలో సదువు సదివించడం...ఆ తాతెయ్యాని అనాలి'.

'..............'

'పోనీలే బాబూ! అయింది అయినాదిగాని...మీయంత సదువు సదివిందట ఆయమ్మ. ఏదీ మా రాజు తల్లిని ఓసారి సూపించారూ?'

'..............'

'అవునుగాని, బాబో, మీలాంటోలు బస్తీపిల్లల్ని కట్టుకోవడం...అలతో బరించడం...అబ్బా! మా పెద్ద కష్టం.. సీతమ్మ .. మాతల్లి. కళ్లు సంద్రం అయింది బాబూ!'

'మాలీ, యేంటే గోల. నిద్ర పడ్తోంది. అందరినీ పంపించి'యీ మాటలు ఆమాటలకు ప్రతిగా చిరాకుతో రాల్చాడు.

చంకనున్న పిల్లడ్ని వక్షంపై బుజ్జగిస్తూ లోనికి పోయి పోలమ్మ సీతముఖంలో ముఖం పెట్టి మెల్లగా 'చిన్నబాబు మారిపోయాడమ్మా' అంది ఆశ్చర్యంగా.

'యింటిగుట్టు ని స్నెవరు చెప్పమన్నారు? ఫలితం అనుభవించావ్'.

చేతులు కట్టుకొని నిలుచున్న మాలీవేపు తీక్ష్ణంగా ఒక్కసారి చూచాడు. 'చూ... ...సీ! ఇది ఇల్లు అనేక ... శ్మశానం అంటే మంచిది ... ంలో యేదో సూ... తాండవిస్తోంది. 'అలా ... లని ఆదరించని వల్లకాదుకాక!'

'నిబ్బగ సెప్తాను ... మీరుతప్ప యింకోరూ అనలేదు. బాబుగోరికి ...

'...సేం తేగ ... వరి క్కావాలిలే. మూడు రోజులైపడుంటే.. ...కున్న గర్వం—స్వంత ఆస్తియైతే...గట్టిగ ... అంటూ మాటను

ఉత్తర, దక్షిణధ్రువాల మధ్య నున్నంత తేడాతో ప్రజలు సుఖపడేవారు సుఖపడుతూ, బాధల ననుభవించేవారు అనుభవిస్తుంటే, వసుధైకప్రభుత్వం, విశ్వమానవసౌభ్రాత్రం సాధించా లనడం శుష్కవచనములు పలుకుట కాదా ? ప్రపంచ ప్రజానీకంలో దాదాపు నాల్గింట మూడువంతులు అన్నమో రామచంద్రా అంటుంటే, భాగ్యవంతమైన దేశాలు వారి ఆకలి తీర్చుటకు ఏమి చేసినవి ? ఆశియాదేశాల విషయంలో అమెరికా యింత వరకు చేసిన దేమి ? ఐరోపారాజ్యాలకు పంపుతున్నంత సహాయంలో సగమైనా ఆశియాదేశాలకు పంపమంటుంటే నోరు మెదపకుండా ఉన్నదే! భాగ్యవంతమైన దేశాల సహాయసంపత్తులుండి, వారి ఆర్థికస్థితియే బాగుపడియుంటే, యీనాడు చైనాలో, సయాంలో, మలయాలో, బర్మాలో, ఇండొనీషియాలో జరుగుతున్న కల్లోలాలకు అవకాశం వుండేదా ? పశ్చిమఐరోపా సోవియట్ నియంతృత్వమునుండి రక్షింపబడిన దని అమెరికా చాటుతున్నది. కారణం అమెరికా తన సామానులతో పశ్చిమఐరోపా దేశాలను ముంచెత్తుటయే! కాని అట్టి సహాయము ఆసియాదేశాలకు గూడ చేసి వాటినికూడ సోవియట్ నియంతృత్వప్రమాదంనుంచి తప్పించవలసిన బాధ్యత వారిపై లేదా ? ఈ సమస్యలను భారతదేశం వెంటనే అమెరికాకు తెలియచెప్పి కాయో పండో తేల్చివేయాలి.

ఇక రష్యా వున్నది. అది ఆగ్నేయఐరోపాలోని తన మిత్రదేశాలకు ఆర్థికంగా సహాయపడుతున్నది. ఆశియాలోకూడ తన ప్రక్కనున్న దేశాలకుగూడ కొద్దిగానో గొప్పగానో సహాయపడుతున్నది.

కాని భారతదేశానికి రష్యాగూడ సహాయం చేయ నిరాకరిస్తున్నది. దీనికి కారణం వారి కూటమిలో మనం చేరకుండా ఉండడమే. కేవలం ఆర్థికంగా సహాయం పొందుటకు పై రెండు కూటములలో దేనికో ఒకదానికి తాళం వేయడం మనకు సమ్మతమా? ముమ్మాటికి కాదు. గత సంవత్సరం పార్లమెంటులో మన ప్రధాని వ్యక్తంచేసినట్లు, పరస్పరవైషమ్యాలతో కుళ్లుతున్న పై రెండు కూటములలో చేరక, నూతనపంథాలో గాంధీజీ మన కందించిన శాంతిధోరణిలో శాంతిప్రజాస్వామ్యమును కాంక్షించే రాజ్యాలతో కూడి విశ్వమానవసౌభ్రాత్రం ప్రపంచశాంతికి భారతదేశం పాటుబడుతుంది. ఈ ఆశయసాధనకు సూచనగా నెహ్రూపండితుడు ఇండొనీషియాసమస్యవిషయంలో వివిధశాంతికాముకఆశియాదేశాలను ఢిల్లీలో సమావేశపరచి, ప్రపంచశాంతిస్థాపనవిషయంలో, ఆశియారాజ్యాలు సమైక్యంగా వున్నవని రుజువుచేశాడు. ఇటీవల బర్మావిషయంలోగూడ అట్టి సభనే జరిపి, పాకిస్థాన్, సిలోన్, ఆస్ట్రేలియాదేశాల నాహ్వానించాడు. ఈ విధంగా ప్రాచ్యఖండమును ఏకంచేసి ప్రపంచశాంతిస్థాపనకు కృ చేస్తున్న నెహ్రూపండితుని భారతదేశాన్ని అన్ని దేశా స్తుంటే రష్యా విమర్శింపజూస్తున్నది. ఇది శోచనీయం. ఇ

కృషికి అమెరికాగాని, బ్రిటన్‌గాని ముందడుగు వేయుట రష్యాకు యిష్టమా ? ఆ దేశాలే అట్టి చర్య తీసుకుంటే, బ్రిటిష్‌సామ్రాజ్య తత్వమునకు బలం చేకూరేది కదా ? భారతదేశానికి యీ సామ్రాజ్యవాదుల రాజకీయాలతో సంబంధం లేదు. భారతదేశం వాంఛించేది ప్రపంచశాంతి, వలసరాజ్యాల స్వాతంత్ర్యం, ఆర్థికసాంఘికఅభివృద్ధి. అందుచేత రష్యాకూడ భారతదేశకృషిని హర్షించడం సమంజసం. ప్రపంచప్రజాస్వామికశాంతికాముకదేశాల కూటమినిగూర్చి మాట్లాడునపుడు ఒక విషయం మనం ఆలోచించుకోవాలి. ఒకప్రక్క అమెరికా, ఇంగ్లండులే గాక రష్యాకూడ తమ విధానాలను ప్రజాస్వామికఅభివృద్ధికి అనుగుణంగానే నిర్ణయిస్తున్నా మంటున్నది. పైముగ్గురిలో ప్రతిఒక్కరూ తమ సాంఘిక, దేశీయ, వైదేశిక విధానాలు ప్రజాస్వామికసూత్రాల కనుగుణంగానే వుంటున్నాయంటున్నారు. కాని ఆలోచించిచూస్తే, అమెరికన్ ప్రజాస్వామికమువెంట పెట్టుబడిదారీవిధానము, బ్రిటిష్‌ప్రజాస్వామికమువెంట సామ్రాజ్యవాదము, రష్యన్ ప్రజాస్వామికమువెంట కమ్యూనిస్టునియంతృత్వధోరణి వస్తున్నాయి. పై మూడురాజ్యాలలో యే ఒక్కటీ సంపూర్ణప్రజాస్వామికఅభివృద్ధికి పాటుబడుట లేదు. ఆర్థికఆధిపత్యంతో ఏఒక్క దేశమూ బీదదేశాలను లోబరుచుకోజూచుటను భారతదేశం సహించదు. అందుచేత, నియంతృత్వధోరణికి వ్యతిరేకమైయుండి, ప్రజాస్వామికధోరణిలో ప్రపంచశాంతికి, సుభిక్షమునకు కృషిచేయు రాజ్యాలను కూడదీసి, వారందరిని గాంధీజీ చూపిన ధోరణిలో ముందుకు తీసికొనిపోవలసిన బాధ్యత భారతదేశంపై వున్నది. భారతదేశం ఏర్పరచబోవు యీ శాంతికూటమిలో వివిధఆసియాదేశాలే గాక, ఆఫ్రికా, లాటిన్, అమెరికాదేశాలుగూడ నిస్సంశయంగా చేరుతాయి.

విదేశాలలో భారతీయులు

విదేశాలలో భారతీయులు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం దురదృష్టవశాత్తు సమర్థనీయంగా లేదు. ముఖ్యంగా ఆఫ్రికాదేశాలు. కెన్యా, ఉగాండా, న్యాసాలాండ్‌లలో భారతీయులు స్థానిక ప్రజలయెడల సుహృద్భావంతో మెలగుట లేదు. శ్వేతజాతివారినుంచి తా మెట్టి హక్కులను పొందుటకు పోరాటము సాగించిరో, ఆ హక్కులలో స్థానికవాసులకు ముట్టవలసిన భాగం వారి కిచ్చుటకు మనవారు యిష్టపడుట లేదు. యిది మన వైదేశికవిధానమునకు పూర్తి విరుద్ధం. కాబట్టి విదేశాలలో భారతీయులు సక్రమంగా అచ్చటి ప్రజలతో సుహృద్భావంతో మెలగవలెనని, లేనియెడల భారతప్రభుత్వం వారియెడల ఏవిధమైన సానుభూతి చూపబోవుట లేదనీ ఖచ్చితంగా మనం చెప్పవలెను.

రంగుజాతుల ప్రజలు తమ స్వాతంత్ర్య [illegible] పోరాటం సాగిస్తున్నారు. గాంధీజీనాయకత్వముక్రి [illegible] ం సాధిం
న మహత్తరవిజయాలను [illegible] వారు [illegible] పొందు
న్నారు. గాంధీ [illegible] రగను [illegible] రందరు
శతో చూపు [illegible] గో,
వారి సంఘ [illegible] ంట

ఇటు ఇంగ్లీషు ఉరవడికి, అటు 'పండితభిషక్కుల
భాషాభేషజానికీ' మధ్య పడి నలిగిపోతూవుండిన
తెనుగుసాహిత్యానికి నవంనవమైన జవజీవాలుపోసిన
అపర కాళిదాసభవభూతులు

శ్రీ తిరుపతి వేంకటకవులు

శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు

ముదికరణాలు రాముగుడిమోసల రచ్చలు దీర్చి, భారతాల్
చదువుచు, లోకవార్తల ప్రశంసల నంద్రు : "తెలుంగుబాస మం
చిది, మన పిల్లకాయలు వచించెడి యింగిలిపీసు పుస్సుసక్
బెదవులు దాట దెంతటి 'ఎఫే' యు, 'బియే' 'ఎమియే' వచించినన్."

ఏభై యేళ్ల క్రితం శ్రీ దాసు శ్రీరామకవిగారు 'తెలుగునాడు' అనే గ్రంథంలో చెప్పిన పద్య మిది. అప్పటికప్పుడే ఆంగ్లభాష మన దేశంలో వేరుదన్నింది. ఇంగ్లీషుచదువులు చదివినవారు అధికారం చెలాయించటమే కాక, కాళ్లా చేతులా ధనం పోగుచేసుకొంటున్నారు. సంఘంలో గౌరవసత్కారాలు పొందుతున్నారు. ముందు అగ్ర వర్ణాలవారూ, వారిని జూచి తతిమ్మావారూ క్రమంగా పల్లెటూళ్లు వదలి, ఇంగ్లీషు చదువులకోసం పట్టణాల కెగబడుతున్నారు.

షేక్స్పియరు, మిల్టను, షెల్లీ, టెన్నిసనుకవుల కావ్యాలు వల్లించటం, రసగ్రహణం చేయటమే కాని ఆంధ్రసాహిత్యవ్యాసంగం ఎక్కడా వినిపించేది కాదు. గిబ్బను, మెకాలేలవలె ఆంగ్లగద్యరచన చేయూలనే బులపాటం బలిసిపోతున్నది. సురేంద్రనాథ బెనర్జీవలె ఆంగ్లభాషోపన్యాసాలు చేయాలనీ, వెంకటరత్నం నాయుడువలె ధర్మప్రసంగాలు చేయాలనీ కాలేజీ విద్యార్థులు ఉబలాటపడేవాళ్లు.

ఇలా ఇంగ్లీషుభాషమీదే కాదు; వారి వేషంమీదా, ఆచారవ్యవహార... నడతనా... మీదా మోజు బలి... పోవటంవల్ల ... ఇం... మములై, స్వస్థాన... భాషాభిమాన ... అచట తెలుగు... ఎవరికి కానా... వంతులే

అంటే అవీ అంతంతమాత్రంగానే ఉన్నవి. ప్రతిభావంతులైన ఆంధ్రకవీశ్వరులు మృగ్యులు కావటంవల్ల అచటగూడ తెలుగు భాషపై గౌరవాభిమానాలు సన్నగిలిపోతున్నవి. మనదేశంలో సంస్కృతభాష కున్న గౌరవం తెలుగు కెన్నడూ లేదేమో అని పిస్తుంది. రాజాస్థానములలో పండితుల మాటకే చెల్లుబడి. తర్కవ్యాకరణశాస్త్రములందు నిష్ణాతులైన ఆ పండితప్రకాండుల ధాకకు ఆగనేర్చిన ఆంధ్రకవీశ్వరులు ఎప్పుడైనా బయలుదేరి, పండితుల కంచుఢక్కలు పగులగొట్టి ఆంధ్రకవితకు పూజాపురస్కారాలు కలిగింపగలిగేవారు. రాజమహేంద్రవర విద్వాంసుల శాస్త్రార్థాలతో విసిగిపోయిన శ్రీనాథుడే మన్నాడో, విన్నాము కాదూ? "ప్రధ్వంసాభావము ప్రాగభావమనుచున్ దర్కింతు రిచ్ఛాగతిన్" అంటూ పండితులను అలా అవహేళన చేసి, సరసజనరంజనం చేయగల శక్తి కవిమాత్రు లందరికీ లభిస్తుందా మరి? కనుక సామాన్యకవులను పండితులు తలయెత్తనివ్వరు. ఆ పండితుల నాశ్రయించి, అనుసరించి, వారికి నచ్చేటట్లు శ్లేషయమకాదులతో సంస్కృతభూయిష్ఠంగా తెలుగుకవిత్వం చెప్పికొంటూ కవీశ్వరులు రాజాస్థానాలలో కాలక్షేపం చేస్తూ వచ్చారు పందొమ్మిదో శతాబ్దిలో. నాలుగు సంస్కృతచంపువులూ, కాదంబరీ పఠించి, వాటికి ఇంచుమించుగా నకళ్లు తయారు చేయగలవారే కవీశ్వరులుగా చెలామణి అవుతున్నారు.

పట్నవాసప్రజల నావరించిన నవజీవనోత్సాహం మన ...సాహిత్య ప్రవాహంలోకి ఇంకా ఇంకలేదు. రాజాస్థానాలలోను, ...లలోనూ పూర్వవాసనలే ఇంకా రాజ్య మేలుతున్నవి. ఈ ...ను కలియబోసి, కాలానుగుణమైన నూతనసాహిత్యసృష్టి ...చులు పుట్టించే కవితాశక్తి ఇంకా బయలుదేర... పాతయమకాలకే, కొత్తవంపులూ, పాతశ్లేషలకే

కొత్తవిరుపులూ పెట్టగలవా రందరూ కవు లనిపించుకొంటున్నారు. ఎవరో పిండిప్రోలు లక్ష్మణకవివంటి గడుసువాడొకడు బయలు దేరి, కొంత గాలిదుమారం రేపుతూ వచ్చినా, పండితు లాతని దురుసుతనానికి మొగాలు చిట్లించుకొని "బొత్తిగా తెలుగు మీరి పోతున్న"దంటూ ఈసడించేవారు. తెలుగునే పట్టుకు వ్రేలాడే వారు, అందుకు ప్రతిగా, పండితులను "మరీ గీర్వాణం బలిసిపోతున్న"దని అవహేళన చేసేవారు. ఆ గీర్వాణానికి కొత్తగా ఇంగ్లీషు కూడా ఒకటి తోడై తెలుగుపై దండెత్తుతూ ఉంది.

పల్లెటూళ్లలో రామభజనమందిరాలవద్ద సాయంవేళలందు భారతరామాయణాలు పురాణం చెప్పే 'ముదికరణాల' పిల్లకాయలూ, ఆ పురాణాలను వింటూఉండే గ్రామవృద్ధుల పిల్లకాయలూ పట్నవాసాల్లో నాలు గింగ్లీషుముక్కలు నేర్చి, వేసగిసెలవులకు ఇండ్లకు వస్తూఉండేవారు. తమ నూతనవేషభాషలను ప్రదర్శిస్తూ ఉండటమే కాక, ఇంకా పాతపురాణకథలను నమ్ముకుంటూ కూర్చున్నతమపెద్దల అవివేకాన్ని ఆక్షేపిస్తూ ఉండేవారు. సూర్యుడు తిరగటం లేదనీ, భూమే తిరుగుతున్నదనీ, పైపెచ్చు భూమి గుండ్రగా ఉన్నదనీ బస్తీలనుంచి వచ్చిన తమ పిల్లకాయలు చెపుతూ ఉంటే పాపం, ఆ జానపదులు తెల్లబోయిచూచేవారు. తమ పిల్లలకు కీసరబాసరమంటూ పెదవులు దాటని ఇంగ్లీషుముక్కలేగాని చక్కగా నోటబట్టి ఏభారతంలోవో రెండుపద్యాలు చదవటం చేతకాదని ఆ జానపదులు నొచ్చుకొనే రోజు లవి. గిరీశాన్ని తొలిసారి చూచినపుడు "ఈ తుర కెవడోయి?" అని ప్రశ్నించిన అగ్నిహోత్రావధానులయందు అప్పటి పల్లెప్రజల చిత్తవృత్తి మూర్తీభవించిం దని చెప్పవచ్చును. కొంచెమో గొప్పో సంస్కృతాని కింకా గౌరవ ముందేమోకాని తెలుగుకూ, తెలుగుకవులకూ సంఘంలో పరువుప్రతిష్ఠలు బొత్తిగా లే వనే చెప్పాలి.

కొత్తగా అచ్చుయంత్రాలూ, పత్రికలూ బయలుదేరిన ఆ తొలినాళ్లలో, అముద్రితగ్రంథచింతామణివంటి కొన్ని పత్రికలలో సాహిత్యవినోదాలూ, కవితావిమర్శలూ ప్రచురించట మయితే ఉండేదిగాని అవికూడా ఎక్కువ పాండిత్యస్ఫోరకాలుగానే ఉండేవి. వీరేశలింగంపంతులువంటి స్వతంత్రప్రవృత్తిగల ధీరుడు కూడా, ఎలాగైనా పండితుల మెప్పు పొందవలె నని కోరికకొద్దీ నిరోష్ఠ్యనిర్వచనశుద్ధాంధ్రనైషధం రచించె నంటే, రసవంతమైన స్వతంత్రకావ్యరచన కా రోజుల్లో దిక్కూ దివాణీ లేకుండా పోయిం దనుకోవటం దోషం కాదు.

ఇటు ఇంగ్లీషు ఉరవడికి, అటు 'పండితభిషక్కుల భాషాభేషజానికి' మధ్యపడి తెలుగుసాహిత్యం నలిగిపోతున్న ఆ కాలంలో, సరిగా అరవయ్యేళ్ల క్రితం ఇద్దరు కుఱ్ఱవాళ్లు కాకినాడన[...] ఆంధ్రసరస్వతికి ప్రభ కట్టి ఊరేగింపుజేసినారు. ఆనాడా [...]ళ్లిద్దరూ పూరించిన ఆంధ్రకవితాశంఖకాహళధ్వనులు నాలుగుదిశలా ఒక్కుమ్మడి మారుమోగిపోయినవి.

మెళ్లో రుద్రాక్షపేరులూ, నొసట కుంకుమబొట్లూ, బిళ్లగోచులూ పెట్టుకొనివచ్చి, పండితులూ, ఉద్యోగులూ, వర్తకులూ నిండివున్న మహాసభలో నిర్భీకులై నిలిచి, సంస్కృతాంధ్రాలలో అనర్గళంగా నూరుగంటాలకు కవిత్వం చెప్పుతున్న ఆ కుఱ్ఱవాళ్లను చూచిన కాకినాడనగరమంతా ఆనాడు ఆశ్చర్యరసమగ్నమైపోయిం దంటే వింత యే ముంది? కాళిదాసభవభూతులు మళ్లా పుట్టుకు వచ్చారంటే, ఈ విప్రబాలకులు వరప్రసాదులంటే, సరస్వతీదేవే ఇలా అవతరించిం దంటే—ఇలా పరిపరివిధాల ప్రస్తుతించే ప్రజల సాధువాదాలు సముద్రతరంగఘోషను మించిపోయినవి. సభానంతరం నగరవీథులలో ఊరేగుతూ వచ్చిన ఆ కుఱ్ఱవాళ్లపై నగరకాంతలు పుష్పవర్షం కురిసిఉంటారు. ఇరవయ్యేళ్లయినా ఇంకా నిండని ఆ బాలసరస్వతులు మానవమాత్రు లని ఎవరనుకొంటారు? సాక్షాత్తూ తిరుపతి వేంకటేశ్వరులే కొండ దిగి వచ్చా రనిపించిం దారోజున.

జల్లిసీమలో ఎండగండినుంచి బయలుదేరిన తిరుపతిశాస్త్రి, గోదావరీతీరస్థమైన కడియంగ్రామంనుంచి వచ్చిన వేంకటశాస్త్రి — ఆపేర్లు కుదరటం చూడండి!—ఇద్దరూ ధవళేశ్వరంలో కలిసి "వెరసి తిరుపతి వేంకటేశ్వరులై" శతావధానుల మంటూ వచ్చి కాకినాడనగరంలో ఆనాడట్లా ఆంధ్రసారస్వతధ్వజప్రతిష్ఠ చేశారు. నూనూగుమీసాల ఆ నూత్నయౌవనమూ, పరువందేరి వరదగోదావరివలె పొర్లిపోయే ఆ కవితాపాకమూ చూచి ఆంగ్ల భాషాకోవిదులు అచ్చెరువుపాటు చెందారు. అసూయావిష్టులై, అడ్డుపుల్లలు వేసిన పండితమాన్యులు పరాభూతులైనారు. ఇన్నాళ్లూ తెలుగును తెరమరుక్కు త్రోసి రంగమెక్కి నర్తిస్తున్న ఆంగ్ల గీర్వాణాలు రెండూ ఆనాడు తెలుగువాణికి తలవంచటం జరిగింది. కవితాప్రభావానికి కైమోడ్పుసంధించి శుష్కపాండిత్యాలు ఒత్తిగిల్లిన శుభముహూర్త మది.

అది మొదలు తిరుపతి వేంకటేశ్వరుల సారస్వతతీర్థం పట్టణాలు, పల్లెలు, రాజాస్థానాలూ చుట్టబెట్టుకొని, "అటు గద్వాలిటు చెన్నపట్టణము మధ్యగల్గు దేశం"తో ఆగక, ఉత్తరాన విజయనగరాన్ని కూడా చుట్టివేసి, తెలుగుదేశమంతటినీ ముంచెత్తింది. "మూడు శతాబ్దులు మూగవోయిన" ఆంధ్రసాహిత్యవనవీథులలో మళ్లా షట్పదఝుంకారములూ, కోకిలగీతములూ వినిపించసాగినవి.

౨

దేశంలో అగ[...] కవులు[...] పండితులూ
[...]న్నారు, పండితక[...] ఉన్నారు.
[...]కటాచార్యు
[...] చేయ
[...]యన.


శాస్త్రులవారు, రాజమహేంద్రవరకవిత్రయమూ ఉండేవారు. ఏలూరులో దాసు శ్రీరామకవిగారున్నారు. ఇంకా పలుచోట్ల పలువురుండేవుంటారు. కాని వీరంతా రాజసభల నాశ్రయించో, కళాశాలలలో అధ్యాపకత్వం అవలంబించో, స్వగ్రామవాసం చేస్తూనో, ఇతరవృత్తుల నవలంబించో కాలక్షేపం చేసేవారు. అంతే కాని వారెవరూ కావ్యైకజీవనులూ కారు, పండితసభలు సాధించి యశస్సనుపార్జనం చేయాలని బయలుదేరినవారూ కారు.

దేశాన్ని ముంచెత్తుతున్న ఆంగ్లభాషావ్యామోహాని కెదురొడ్డి నిలిచి, ఆంధ్రభాషకూ, కవిత్వానికీ తిరిగీ గౌరవం సంపాదించటమనేది "కవనార్థ మ్ముదయించితిక్" అనే అభిమానంతో దేశాటనంచేస్తూ, శతసహస్రసభాప్రవేశం చేయగలవారికే గాని ఇతరులకు సాధ్యంకాదు. ఆ పనికై పుట్టిన కారణజన్ములవంటివారు తిరుపతి వేంకటకవులు.

కాకినాడసభలో ఆనాడు విపక్షులకు వాగ్బంధనం కల్పించి, "కింకవీంద్రఘటాపంచాననులై" బయల్వెడలిన ఈ కవిద్వయం తెలుగువాసన యెటువంటిదో యెరుగని "షడ్దర్శనవేది చర్ల బ్రహ్మయశాస్త్రి"వద్ద గురుకులవాసం చేసి వ్యాకరణశాస్త్రాన్ని భాష్యాంతం పఠించారు. సంస్కృతంలోనే కాళీసహస్ర మనే కావ్యాన్ని రచించటం మొదలుపెట్టారు. శృంగారశృంగాటకమనే సంస్కృత వీథినాటకంకూడా ఒకటి రచించారు. ధాతురత్నాకర మనే శాస్త్రగ్రంథ మొకటి, రామాయణకథ వచ్చేటట్లుగా రచించారు. ఇంకా ఎన్నో అష్టకాలు, స్తోత్రాలూ సంస్కృతభాషయందే రచించారు.

ఇలా సర్వవిధాలా సంస్కృతంపాలై పోవలసిన ఈకవులను శతావధాన మనే విద్య—దానిపుణ్యమా అని—తెలుగులోకి దింపింది. ఎక్కడో రాజసభలలో అయితే కేవలసంస్కృతం పనికి వస్తుందిగాని ఆంగ్లభాషాప్రవాహంలో మునిగితేలుతున్న పట్నవాసాల్లో తెలుగే గాని పనికిరాదుగదా. అందులోనూ పండితులూ, పామరులూగూడా మూగే శతావధానసభల్లో తెలుగే ఎక్కువగా రంజకత్వం సంపాదిస్తుంది. కనుక తిరుపతివేంకటేశ్వరులు తెలుగు కవులు కావలసి ... ది.

కవి ... తే పండితమయములైన రాజసభలను
సాధించ ... ల్లో ప్రబంధాలు వ్రాస్తూ
కూర్చు ... కానికి కొకుండాపోతారు.
వట్టి ... భట్రాజుల్లో జమ అవు
తారు. ... లూ, సరసాళుకవులూ,
శతావధాన ... తి వేంక ... శ్వరులు సకల
జనరంజక ...
వా ... "ఒక చరణం
బగా ... - సకలకవీంద్ర



[మద్రాసు ప్రభుత్వంవారి ఆస్థానకవి పట్టానికి ప్రప్రథమంగా పాత్రులైన నవ్యాంధ్రకవితాపితామహులు శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు]

సంతతులు సమ్మతిమై దల లూచి మెచ్చగా"చేసే అవధానము లవి. ఎవరు చెప్పిన పద్యం వారు జ్ఞప్తిలో పెట్టుకోవటం సులభమవుతుందేమో కాని ఒకరు చెప్పినదాని నింకొకరు ధారణచేయటం సులభంకాదు.

విషయవైవిధ్యం, వృత్తవైవిధ్యం, పృచ్ఛకవైవిధ్యంకూడా అందుకు తోడైతే మరి చెప్పేదేమిటి! ఆ పృచ్ఛకులుగూడా తమ తమ సంఖ్యల వరుస తప్పించి కూర్చుంటే ఉండే కష్ట మింతా, అంతానా! పరమాద్భుతమైన ఈ ధారణాపాటవం చూచి పండిత పామరులు రిచ్చపడి రంజిలేనూ, ఈ శక్తి దేవ్యుపాసనాఫల మని భావించారంటేనూ తప్పేముంది? అందుకు సాక్ష్యంగా ఇష్టదేవతాస్తుతులూ, నొసట పట్టెడుపట్టెడు కుంకుమబొట్లూ కనిపిస్తూనే ఉండెను. అలా చెరొక చరణంచొప్పున నూరుగురికీ చెప్పికొంటూ పోయి, తుదకు నూరుపద్యాలూ ఉభయులూ అప్పగించటమనే అవధానప్రక్రియ నూతన మనే చెప్పవలెను. మహోపన్యాసాలు చేసే ఆంగ్లభాషాపండితులుగూడా ఈ యద్భుతాన్ని చూచి, ముగ్ధులు కాక తప్పిందికాదు.

౨౦, ౨౪ గంటలు కూర్చుంటే గాని పూర్తిగాని ఈఅవధానసభలలో ఇంకొక చిక్కుగూడా ఉన్నది. మొదటి చరణం చెప్పేటప్పుడు సభ్యులంతా కులాసాగా వింటారు. ఆపైన తతిమ్మాచరణాలు చెప్పేటప్పుడు పృచ్ఛకులలో ఎవరివంతు వస్తుందో వారికైతే కుతూ

హాల మంటుంది గాని తక్కినవారికి విసుపుపుట్టక తప్పదు. అట్లా విసుగు పుట్టకుండా యావత్సభనూ రంజింపజేయటంలోనే ఉన్నది ప్రజ్ఞ. ఆ ప్రజ్ఞ వేంకటశాస్త్రిగారికి వెన్నతో పెట్టిన విద్య. సభ జరుగుతున్నంతసేపూ శాస్త్రిగారు ప్రాస్తావికశ్లోకాలూ, తమ చాటువులూ చదివి వినిపిస్తూ, సరససంభాషణలు చేస్తూ సభారంజనం చేస్తూనే ఉండేవారు. మరి పద్యాలెలా ధారణచేసేవారో ఆ ఉపాస్య దైవానికే తెలియాలి. తిరుపతిశాస్త్రిగారు అవధానదీక్షితులై మనస్సూ ప్రాణములూ దానియందే లగ్నంచేసి ఉంచి కృతకృత్యులైతే వేంకటశాస్త్రిగారికి అవధానప్రక్రియ హేలామాత్రంగా ఉండేది. ముఖ్యంగా అష్టావధానాలలో—న్యస్తాక్షరీ, పుష్పగణనం, పురాణం మున్నైన భిన్న కార్యములను నిర్వర్తించవలసినపట్ల వేంకటశాస్త్రిగారి యీ ప్రజ్ఞ అతివిచిత్రంగా, అతిమానుషంగా కనుపించేది. కనకనే ఆనీబిసెంటు మొదలైన పాశ్చాత్య మేధావులుగూడ ఈ అద్భుతాన్ని దర్శించి చేతులు మోడ్చటం సంభవించింది.

ఇలా ఒకటి గాదు, రెండు గాదు, వందలకొలది అవధానాలు దేశమంతటా ఇరవై సంవత్సరాలపాటు నెరవేర్చిన ఆ ధారణాశక్తి నిరుపమానం.

విజయనగరసభలో కాబోలు, సంపూర్ణ శతావధానమందు విజయం పొందినపిమ్మట సభ్యులు చేసే ప్రస్తుతులు విని, "ఒకనూరే యని యేమి లెక్క" వేయిమందికైనా భవానీకృపవల్ల అవధానం చేస్తామని ప్రతిజ్ఞచేయటం జరిగింది. నేనీ విషయాన్ని వేంకటశాస్త్రిగారితో ఒక పర్యాయం ప్రస్తావిస్తే, వారన్నారు గదా, "ఔను, అందులో బడాయి ఏమీ లేదు. వేయిపద్యాలుకూడా ధారణ పట్టగలమనే ధైర్యం ఉండేది ఆ రోజుల్లో. అందులో కష్ట విశేషంకూడా లేదు. నూరుపద్యాలు చెప్పేటప్పుడు మనస్సును పది గదులకింద విభాగించి ఒక్కొక్క గదిలో పదిపద్యాలు వేస్తాను. మొదటి పదిచరణాలు చెప్పినమీదట ఒక్కసారి సింహావలోకనం చేస్తే పదిచరణాలూ కనులముందు కనిపించేవి. అంతట ఆ గది మూసివేసేవాణ్ణి. ఇలా పదిగదులూ నిండినపిమ్మట మొదటిగది మళ్లా తెరిచి చూస్తే పదిపాదాలూ చెక్కుచెదరకుండా స్పష్టంగా కనిపించేవి. రెండోచరణాలు పదీ పూర్తిచేసి, సింహావలోకనంచేసి ఆ గది మళ్లా మూసివేసి, పైగదులకు వెళ్లేవాణ్ణి. కనుక సహస్రావధానానికైనా ఇదే ప్రక్రియ. అప్పుడు ఒక్కొక్క గదిలో నూరేసి పాదాలు వేసి తలుపు మూస్తాను. మొత్తం పది గదులే అవుతవి గనుక భయం లేదు. పది వేసినా, పాతిక వేసినా, నూరు వేసినా అవి యన్నీ ఒక్కగదికిందనే లెక్క" అన్నారు. బహుకార్యములున్నడై ఉంటూ, పరస్పరసాంకర్యం లేకుండా దేని కది సమర్థతతో నిర్వహించే నెపోలియను చక్రవర్తినిలాగే ఒకరు ప్రశ్నిస్తే ఆయనకూడా "నామనస్సులో వేర్వేరు గదులున్నాయి. దేనిపని పట్టినప్పుడు దాన్ని తెరుస్తూ ఉంటా"నన్నాడు. నిజమే. మానవబుద్ధికి సాధ్యం కాని దంటూ ఉండదు గదా?

తెలుగునా డంతటా రోళ్లూ రోకళ్లూ పాడిన ఈ శతావధానాలనుగూర్చి ఇంతగా విస్తరించవలసిన పని యే ముందనీ, ఇతరూ, ఈ అవధానాలవల్ల ప్రయోజన మేమి టనీ అడుగుతారేమో! అలా అడగటం కద్దనే ఇంతదూరం చెప్పవలసివచ్చింది. శతావధానం కారణంగా తిరుపతి వేంకటకవులు కవితాజైత్రయాత్ర చేయకపోతే ఆంధ్రసాహిత్యానికి నేటి ఉజ్జీవనం కలగకపోయే దేమో అనిపిస్తుంది. రాజసభలలో పండితవశంవదయై పాతపాటలే పాడుకుంటూ, పల్లెలలో ముదికరణాల పురాణపఠనాల్లో తప్ప మరోచోట మొగం మాపలేక కాలం వెళ్లదోస్తున్న ఆంధ్రశారద మళ్లా పల్లకీ లెక్కి ఊరూరా ఊరేగటానికి అవకాశం ఈ శతావధానంవల్లనే లభించిం దని చెప్పవచ్చు. 'కవిత్వంవల్లకూడా లోకంలో గౌరవంగా జీవించవచ్చు, కవికూడా సత్కారార్హుడే, కవిత్వాన్ని మించిన విద్య మరొకటి లేదు' అనే నమ్మకం ప్రజలకు కలగటానికి ఈ శతావధానాలే ప్రధానకారణ మంటాను. అన్ని విద్యలవలెనే ఈవిద్యకూడా వేలం వెర్రికింద దిగియుండవచ్చు. మాబోంట్లందరూ అవధానుల మనీ, జంటకవుల మనీ బైలుదేరటంవల్ల దాని గౌరవం చెడియుండవచ్చు. కవిత్వ మంటే ఈ అవధానకవిత్వాలే అని కొందరు పొరపడియుండవచ్చు. నేను కా దనను. గాంధీజీ ఆరంభించిన సత్యాగ్రహమూ, ఉపవాసవ్రతమూ, కొల్లాయిగట్టడమూ క్రమంగా ఇతరులవల్ల నగుబాటు పాలైనట్లే ఈ అవధానంకూడా నేడు పరిహాసంక్రిందికి దిగింది. అదిన్నీగాక దానివల్ల కలుగవలసిన ప్రయోజన మేమో కలిగింది. పని దీరిపోయినతరువాత జనకునిఇంట్లో పడిఉన్న శివధనుస్సులాగా దాని నలా ఉండనివ్వండిగాని అవధానకవిత్వమే కవిత్వమని తిరుపతి వేంకటేశ్వరు లెన్నడూ అన్నవారు కారు. మీదు మిక్కిలి 'ఇది ఉదరపోషణంనిమిత్తం పూనిన దొమ్మరివిద్యవంటి' దనికూడా చెప్పివేశారు వారు. దానివల్ల కలిగిన వని నేను చెప్పిన సత్ఫలితాలు కలుగుత వనికూడా తిరుపతి వేంకటకవులకు ముందుగా తెలియ దని చెప్పినా తప్పు లేదు. కాని ఒక్కవిషయంమట్టుకు నిర్వివాదం. ఏమి టంటే: ఈ అవధానాలవల్లనే వారి కింతటి లోకపూజ్యత కలిగింది. వారి కవిత్వమునందు సరసత్వంమొదలైన ఇతర గుణము లుండటమూ, నిరాఘాటమైన వారి సంస్కృతాంధ్ర పాండిత్యమూకూడా వారి యశస్సుకు, ఆం[illegible] [illegible]జ్జీవనానికీ కారణసామగ్రి యైన మాట నిజమే కాని వారి [illegible], లోక రంజనానికీ, వారు సంపాదిం[illegible] [illegible] అవధానాలే ప్రధానకారణ మని [illegible] అప చారంచేసినవాళ్ల మవుతాము

ఇతరు [illegible] [illegible]చ్చినవీ, [illegible] [illegible]ల్లలుగా ఉన్నా వేంక[illegible]టశాస్త్రి [illegible] [illegible]గలిగారు గాని 'శత[illegible]వధాని' [illegible] [illegible]డుప లేదు. అది వారికి [illegible] స్వార్జితం, చేయటో శతావ[illegible]

చిన్నెవలె ఇది ఎన్నటికీ చెరిగిపో"వని చమత్కరించారు వారే ఒక చోట. తిరుపతి వేంకటకవులను శతావధాన్లు అని చెప్పుకొనుటే గాని వారి పేర్లతో పనే లేకపోయింది. శతావధాను లనే పేరు వారిపట్ల రూఢియైపోయింది. కనుక నే వారు "పేర్మి హెచ్చగ మాయేలిన యీ వధానకవితాసామ్రాజ్యభారమ్ము"అని సగర్వంగా చెప్పికొనేవారు. నేటికీ శాస్త్రిగారు బంధువులకు వ్రాసే జాబుల లోనూ, నల్లమందుపర్మిట్టుకోసం పెట్టుకొనే అర్జీలోకూడా "వెం. శా. శతావధాని" అనే సంతకం చేస్తారంటే వారు దానిని తమ పేరులో భాగంగానే వాడికొంటున్నారని ఊహించుకోవచ్చు. యూనివర్సిటీ ప్రసాదించిన 'కళాప్రపూర్ణ' బిరుదం వారు వాడు కొన్నట్లే కనిపించదు. ప్రభుత్వం శాస్త్రిగారిని ఆస్థానకవి పట్టముతో గౌరవించింది. కాని శ్రీ చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రిగారి బుద్ధికి - స్వార్జితము, అనన్యమూ అయిన శతావధాని బిరుదంకంటె అది అధికం కాదనుకుంటాను. ఆంధ్రసాహిత్యో ద్యానమునకు వసంతాగమాన్ని తెలిపే విజయకాహళింవంటి ఈ శతావధాన పర్వ మింతటు ముగించి తిరుపతి వేంకటకవుల రాజ సందర్శన పర్వాన్ని గూర్చి ఆలోచించుదాము.

3

"ఏను జూచిన రాజులం దెల్ల నొక్క
విజయనగరమహారాజు వేత్త, రెండు
పోలవరపుగృష్ణారావు......"

అన్నారు వేంకటశాస్త్రిగారే ఒకచోట. కనుకనే

"కవితా మాధురి తా గ్రహించి......వహ్వారే
కవిరాజా యని మెచ్చియిచ్చు నృపు డొక్కండైన కర్వైనచో,
కవియై పుట్టుటకన్న పాపపరిపాకం బుండునే భూవరా !"

అనికూడా ఆనందగజపతిమహారాజువద్ద విస్తరించవలసివచ్చింది. ఔను. ఏ రాజును దర్శించబోయినా "నీవే పద్యముం జెప్పి, నీవే భావమ్మును జెప్పికోవలసిన"దురవస్థ తరచుగా తటస్థించుతూ వచ్చింది వారికి. "అరసికాయ కవిత్వనివేదనం శిరసి మాలిఖ మాలిఖ మాలిఖ" అన్నారుగదా పెద్దలు.

కవీశ్వరులు రాజదర్శనార్థం బయలుదేరటానికి ప్రధాన కారణం పొట్టకక్కరితే అయినా యశఃకాంక్షకూడా దానితో పాటు ...ండనే ఉంటుంది కేవలం పొట్టకోసమే బయల్దేరితే ఏ ... ...ు. ' ...దవు, ...చంద్రుడవు' అంటూ బట్టు ... ...రైవార్లయినా ఏ కృష్ణరాయల ... ...స కొంత తృప్తి ఉంటుంది గాని ... ...ానికి అభిమానవంతుడైన కవికి మనసాప... ...ప్రభువుదగ్గరైతే —

"ఎం... కవితాకుమా...ఆ ...నాలకి...చి వెం ...రిగ్రహి...ంపుమా"

అని పలుకవచ్చునుగాని తక్కినవారిచెంతనో ?

రసికత్వా లంటే లోపి, చినవి గాని తక్కిన రాజలాంఛనాలు లోపించలేదుగా ! కాబట్టి రాజదర్శన మనేది ఒకపట్టున లభించేది గాదు. ముందు ఆస్థానపండితుల నాశ్రయించాలి. పిమ్మట దివాను నాశ్రయించాలి ఆవల రాజబంధువులను, వీరందరికంటె అధికంగా, రాజుగారి అంతరంగిక పరివారాన్నీ ఆశ్రయించాలి. వీరిలో ఎవరి నారాధించకపోయినా రాజదర్శనం కట్టి దవుతుంది.

ఇంతా చేసి, దర్శనం లభించినపిమ్మట రాజుగారి నేమని పొగడాలి ? వారిని ఎలా సంతోషపెట్టాలి ? తీరా, సంతోషించి వీ రేమి అగ్రహారా లిస్తారా ? అర్ధాసన మిస్తారా ? నూరార్లు ఇచ్చేటప్పటికి తాతలు దిగివస్తారు.

ఈ రాజులలో కొందరు గద్వాల, ఆత్మకూరు మున్నగుచోట్ల ఏటేటా వందలూ, వేలూ కవులను, పండితులను దొడ్డికి దోలి పదీ, పంద్రెండు సంభావన యిచ్చి పంపటం ఉండేది. అందువల్లనే గద్వాలలో—

"పండితులైనవారు ప్రతిభాగతిభాసితు లౌట సర్వభూ
మండలి నుండు రాజులును మన్నన చేతురు వారి; పండితా
పండితులైనవారల సభాస్థలి నీవలె పూజసేయు రా
జుండునె ? రామభూవర ! సమున్నతదానవిధాన ధీవరా !"

అంటూ వ్యంగ్యమార్గంచేత 'ఓరాజా ! నీవైతే దాతవే కాని నీకు విచక్షణ లోపించింది ' అని మందలించవలసివచ్చింది.

"ఏ కవి యెట్టివాడొ, మఱి యే కవి కెట్టి విశేషపాండితీ
శ్రీ కలదో విచారణము సేయుటయే కనకాభిషేకమూ
గాక, తదన్యపద్ధతి జగమ్ము సమస్తము ధారవోసినన్
జేకురునే ముదమ్ము?........."

అంటూ కవుల నెలా సత్కరించాలో ఉపదేశించవలసి వచ్చింది.

"........కవితాలతాంగికిన్
ధనము ప్రధానమా, రసికతాధికతాసుఖతల్ ప్రధానమా"

అన్నారొకచోట. ఆనందగజపతి అట్టి విద్యారసికుడు గనుక తమ పాండిత్యాన్ని సూచిస్తూ—

"అర్ధవ త్తని, అనర్ధన మని, సమస్త
దేశసంగత మనియు, నదేహమనియు
అర్ధచతుర్మాత్రమందు నీయశమె కొంత
గూఢముగ జెప్పె పాణిని కువలయేశ"

అంటూ స్తుతించారు.

"కొందఱు పచాద్యజంతం
బందురు ; మఱికొంద ఱన్న ఆద్యంతంబే
యందురు; మే ముభయం బని
యందుము నీనామధేయ మానందనృపా"

అంటూ పద్యం చెప్పితే ఆ మహారాజు గ్రహించగలడు గాని రాజసామాన్యు లేమి గ్రహిస్తారు?

ఇక తక్కిన రాజులవెంత ప్రస్తుతించుట కే మున్నది? "ఆశ్రయించెడివారి కభ్యసజ్ఞ లౌటసంబ నర్థిసంబోధ్యము సూచపదము" అంటూ చమత్కరిస్తే, ఆ చమత్కృతిని గ్రహించి ఆనందించగలిగితే గదా సంతృప్తి? అందుకని—కవులకు, రాజులకు ఉండవలసిన సంబంధ మెట్టిదో, రాజులు కవుల నెంతగా పూజించాలో, అలా పూజించటానికి ఎట్టి అర్హత సంపాదించాలో తెలియజెప్పుతూ వచ్చారు తక్కినచోట్ల. ఔను. వాల్మీకివ్యాసులు అనుగ్రహించకపోతే రాఘవులను, పాండవులను ఎవరు స్మరిస్తారు? వ్యాసవాల్మీకులకు వా రేమైనా అగ్రహారా లిచ్చారా? మరి యెందుకు స్తుతించారూ వారిని వీతరాగులైన ఆ మహర్షులు? కవులు గుణలుబ్ధులు. గుణ మున్నచోట వారే అయాచితంగా ప్రస్తుతి చేస్తారు. "అల మురారి మురారి నధికస్తవ మొనర్చె, నతని కొరతడు గంపెడంపినాడె?" రాజులమాట అలా ఉంచుదాము. సముద్రుణ్ణీ, హిమవంతుణ్ణీ కవు లెందుకూ తెగ వర్ణించటం, గుణలోభంచేత కాకపోతే? కనుక ఓరాజులారా! కవివర్ణ్యమైన సుగుణసంపదను మీ రార్జించుకోండి. అట్టి సుగుణసంపద లేకుండా మీ రెన్ని అపాత్రదానాలు చేసినా రాణించవు. కవులఅవసరం మీ కుందిగాని నిజానికి కవులకు మీ అవసర మేమీ లేదు.

అంటూ ఈ విధంగా రాజమాత్రుల నందరినీ హెచ్చరించటమే కనిపిస్తుంది 'నానారాజసందర్శన'మంతా తిరుగవేసి చూస్తే.

ఇందుకు భిన్నంగా ఉన్న విజయనగరంవిషయం చెప్పనే చెప్పాను. పోలవరాధీశుడను కృష్ణరాయని సుగుణగణానికి బుద్ధచరిత్రమే ఏనాటికీ చెరగని సాక్ష్య మిస్తుంది. పదునెన్మిదేండ్లు తమ్ము ఆస్థానంలో నిలిపికొని, మిత్రునిగా, గురునిగా ఆదరించిన కృష్ణరాయలు కాలగతి చెందినపుడు తిరుపతిశాస్త్రిగారు "అట్టి పండితుండైన బ్రాహ్మణప్రభు వుదారసుగుణు డింకెవ్వ డున్నాడు జగతియందు" అని దుఃఖించటం చదివినపుడు "కృష్ణరాయలతో దివి కేగలేక బ్రదికియుంటిని జీవచ్ఛవంబ నగుచు" అన్న పెద్దనార్యుడు స్మృతికి వస్తాడు.

విజయనగరం, పోలవరం—ఈ రెండూ మినహాయించగా మిగిలింది కిర్లంపూడిసంస్థానం. అచటి జమీందార్లు ఇరుగంటి చిన్నారావుగారి నౌకరినిగూడా తి॥ వేం॥ కవులు పొగడటం సంభవించింది. ఎందువల్లనూ అంటే: వారు తక్కినవారికంటె పండితులూ కారు, అధికంగా వీరిని సత్కరించిందీ లేదు. అయినా, వారి సౌజన్యమూ, ఆకారవిశేషమూ, కవులపట్ల వారి కుండే ప్రీతీ స్తుతిపాత్రము లైనవి. తి॥ వేం॥ కవులవాణి కిర్లంపూడివారియందు రమించినట్లుగా మరోచోట రమించలే దేమో అనిపిస్తుంది. వారు ప్రభువులు, వీరు ఆశ్రితులూ అనేది పోయి, క్రమంగా ఉభయులకు మైత్రి ఏర్పడి, 'బావగారూ!' అంటూ పిలుచుకొనే వావివరుస లేర్పడినవి. "ఇరుగంటి న్నిను గంటి" ననీ, "శ్రీరంజిల్లెడి నీకువర్ణనకునై చేయూపశబ్దార్థముల్ నేనే వచ్చెద నేనె వచ్చెద" నంటూ మీదబడు ననీ "కలవుదీఱగ జేయు కవనమ్ముగలవారి చెలగుబంగారుమా-చిన్నరా" వనీ ఆయనను ఎంతో ఆర్ద్రహృదయంతో మెచ్చినట్లు కనిపిస్తుంది. నూజివీటి రామచంద్రఅప్పారావుగారుకూడా కొంతవఱ కట్టి సంస్తుతి కర్హత సంపాదించుకున్నారు.

ఇంకను, ఈ పొగడ్తలకు వారివారి గుణవిశేషములే కారణం గాని ధనలోభం కా దనేది ముఖ్యం. గుణం లేనిచోట ఉన్నట్లుగా కల్పించి చేసే వర్ణనాదిక మంటే తి॥ వేం॥ కవులకు గిట్టదు. పొట్టకోసమని చేసే ఆ వర్ణనలను "ఆ-దేవిరగొట్టు పద్యముల దీవన లేమిటి కప్పరాడ్విభూ!" అని నిరసించారు వారు.

వర్ణ్యములైన గుణవిశేషాలు లేనిచోట హితోపదేశాలు చేస్తూ వచ్చా రని పైన చెప్పితిమి. కవుల యాధిక్యమును, కవిత్వపుటాధిక్యమును చెపుతూ తమ ఉత్కర్షకూడా ఆ ప్రభువులకు తెలియజెప్పవలసివచ్చింది.

"భూదేవతాగారగోదావరీతీర
కంకణగ్రామమ్ము కాపురమ్ము
అత్యద్భుతప్రభావాష్టావధానశ
తావధానములు స్వాభావికములు"

"ఆశుధారాకవిత్వాడంబర మ్మన్న
నల్లేరుపై బండినడక మాకు
సత్కావ్యనిర్మాణ చాకచక్యం బన్న
షడ్రసోపేతభోజనము మాకు
వ్యర్థము వాదము లొనర్చునట్టివారి
డంబ మణగించు టాపోశనంబు మాకు"

ఇత్యాదిపద్యాలు ఎఱుగనివా రంటూ ఉండరు గనుక విస్తరించను.

శ్రీరాముడు పరశురాముడితో 'మీరు బ్రాహ్మణులు గనుక నమస్కరిస్తున్నాను. మీరు మాకు కులదైవతములు. మీతో యుద్ధం చేయను' అంటాడు. అంతట పరశురాముడు, "మీ యిళ్లల్లో స్వస్తివాచనం చెప్పికొంటూ బ్రదికే [illegible]షుడివంటి బ్రాహ్మణి కాను నేను. బ్రాహ్మణప్రయుక్తమైన [illegible] కల [illegible] క్షత్రియాంతకుడను గాని నేను [illegible]ం. ఆలాగే రాజాస్థానములవెంట తి[illegible]॥ కవులూ తిరిగారు. అయితే ఈ

"సంచరించితిమి రాజ
క[illegible]వులకన్నను
రాజమిత్రుల మది[illegible]

వులము, కవిరాజులము, పదుగురగలట్టి
కులమువారము, మా కెందు కొదవ లేదు
కీర్తికై రాకసుమి వనపర్తిభూప."

అంటూ తమకు అభిగమ్యులైన తెండ్లనుగూర్చి శ్రీనాథునకు బిమ్మట ఇంత నిరాఘాటముగా పలికినవారు తి॥ వేం॥ కవులు తప్ప మరొక్కరు లేరు.

ఉత్తరవయస్సులో వేంకటశాస్త్రిగారు బొబ్బిలిసంస్థానాధిపతిచే ఆహూతులై యేగి, ఏ మన్నారో చూడండి :

"ఎలమిన్ దిర్పతివేంకటేశ్వరులచే నెందున్ దెలుంగున్ ధరాస్థలి నేతల్ పలుమంది చూడబడుటన్ దత్తద్యశమ్ముల్ నభస్థలి రిక్కల్ బలె వెల్గు; బొబ్బిలికి దద్భాగ్యమ్ము లేదన్న యన్నలువు న్నీ పరిపాలనమ్ము దొలఁగెన్ నన్నిట్లు రప్పించుటన్."

సామాన్యసంసారియైన వేంకటశాస్త్రిగారు కవిగౌరవమును, అభిమానమును ఇంతగా సంరక్షించుకుంటూ వచ్చినందుకు కవిలోకమే కాదు, ఆంధ్రలోక మంతయు గర్వింపదగినది. 'అక్షయ్యంబగు సాంపరాయని తెలుంగాధీశ! కస్తూరికాభిక్షాదానము సేయురా' యనిన శ్రీనాథునకు తి॥ వేం॥ కవులు స్వాభిమానమున దులమూగుకు రనుటలో అతిశయోక్తి లేదు. "కడుపునిండిన జేరమ్మే గాని నాకు, ఏ నృపాలుని జూచెంగ నేమి వలయు ?"అనీ—

"ఎందరు లేరు రాజులు అహీనులు నాయెడ జేర్మి భక్తియున్ విందుతనమ్ము గల్గిన వివేకులు వారలరెుద్ద నుంటి నే గందరగోళమైన మది గల్గినవాడ స్వతంత్రుడన్ జిదానందుడ ఏ నొకానొకని నాయకుగా నరియించియుందునే."

అనీ వేం॥ శా॥ గారు చెప్పినమాటలు. వయసు కైవ్రాలిన పిమ్మట కడుపునిండి చెప్పినవి గావు ముప్పదేండ్లవయసులో చెప్పిన కామేశ్వరీశతకంలో కూడా "నే నొరుగన్ లే దొక తేనికేనియును ఓహో యంటయే గాని" అన్నారు. అందులోనే—

"నరనాథుల్ పలుమంది మిత్రులయియున్నంగాని తత్సన్నిధిన్ శిరవాస మ్మొనరించు పూనికలు నాచే గావు, నీవంటి సత్కరుణాశాలిని పెంపగా బెరిగి, విద్యాబుద్ధుల స్నేర్చి, నే బరుల న్నిత్యము గొల్చు ...ప్పగునె అంబా దేవి కామేశ్వరీ"

...గాంచిన ...సందర... ...గలి పద్యా లన్నీ
నిపుణం7 వేం॥ ...నీరప్రవృత్తీ,
స్వాతంత్ర... ...వని స్పష్ట
మవుతుం...

...పదుమూడేండ్లూ
వేం॥ శా... ...లక్షేపం చేశారని

"మేము కవీశ్వరులం. మాయశస్సు శాశ్వతం. ఆంధ్రలోకమంతా మావెనుక అండగా నిల్చి, మమ్మ ప్రేమిస్తూనే ఉంటుంది. సత్యాన్నీ, మహాకవుల సంప్రదాయాలనూ తప్ప ఇతరమును మేము మన్నించం.

కవుల, మిప్పటి రాల్సురు కట్టువడము,
ఘనులు పండితరాయాదికవులు చూపు
త్రోవలం బట్టి పోదుము, దేవునైన
లక్ష్యపెట్టము, మాకు వల్లభులు లేరు."

అనే ధీరత్వం వారి నెప్పుడూ వెన్నంటే ఉన్నది. ఆ ధీరత్వమూ, పాండితీగర్వమూ వారిచే పట్నవాసాలను, రాజసభలనూ సాధింపజేసినవి. ఆ ధీరత్వమే వారి నాంధ్రకవివీరులను చేసి, దిక్కుమాలియున్న ఆంధ్రకవిత్వానికీ, ఆంధ్రకవులకూ మళ్లా గౌరవం కల్పించి, తల యెత్తుకు తిరగటాని కాస్కారం కలిగించింది. ఆంధ్రలోకంలో ఈనాడు అధికారధూర్వహు లున్నారు. ఐశ్వర్యవంతు లున్నారు. లాయ ర్లున్నారు. వర్తకశిఖామణు లున్నారు. కాని—

"ఆర్జించితిమి యింత అతిథుల కిడి మేము
ననుభవింపగజాలునట్టి వృత్తి
రచియించితిమి వచోరమణి తోడుగ రస
వంతమ్ములైన ప్రబంధములను
.........పదుగురుగలట్టి
కులమువారము, మా కెందు కొదవలేదు......"

అంటూ తుష్టహృష్టచిత్తులై పలుకగలవా రున్నారా అనేది సంశయమే.

"శూరుల్, సూరులు—వీరితో జగము హెచ్చున్, జచ్చు నిక్కమ్ము."

అంటూ సాభిమానంగా పలుకనేర్చిన తిరుపతి వేంకటకవులు "సుకవితా యద్యస్తి రాజ్యేన కిం" అనేమాట యథార్థం చేసినారు. నా మిత్రులు కృష్ణశాస్త్రిగా రంటూ ఉంటారు—"తి॥ వేం॥ కవులు కవీశ్వరులుమాత్రమే కారు. వా రొక ఉద్యమంవంటివా" రని. అవును, ఆ ఉద్యమం ఆంధ్రకవుల కాత్మప్రత్యయాన్ని కల్పించింది.

౪

మొదటినుంచీ సంస్కృతసంప్రదాయంలో పుట్టిపెరిగిన తిరుపతివేంకటకవులు శతావధానకారణంగా తెలుగులోకి వచ్చారన్నాను. ఈ మాట తిరుపతిశాస్త్రిగారిపట్ల అక్షరాలా వర్తిస్తుంది. ఎందువల్లనంటే, కాకినాడసభకు బయలుదేరేముందు తిరుపతిశాస్త్రిగారు తెలుగుగొడవే యెఱుగరు. కాకినాడ వెళుతూ త్రోవలో ఆంధ్రచ్ఛందస్సూ, కవితారహస్యాలూ వేంకటశాస్త్రిగారివల్ల గ్రహించటమే తప్ప అంతకుముందు ఒక్క తెలుగుపద్యమైనా వ్రాసిన పాపాన పోలేదు. మరి వేంకటశాస్త్రిగారో, చిన్ననాటినుంచీ అరతో యింతో తెలుగుకవిత్వం చెప్పటం, పురాణం చెప్ప

టమూ ఉంది. వారి పిన్నముత్తాత నరసన్నగారు పెద్ద కవీశ్వరులు. వేంకటేశ్వరవిలాసం, యామినీపూర్ణతిలకావిలాసం అనే గ్రంథాలు రచించారు వారు. నరసకవిగారి కవిత్వం శ్లేషయమకప్రధానమే అయినా, వేంకటశాస్త్రిగారికవిత్వానికి గురుత్వం వహించే ఘట్టాలు కొన్ని వేంకటేశ్వరవిలాసంలో కనిపించుతవి. ఇంతకు, జెళ్లపల్ల వారియింట తెలుగుకవిత్వవాసన ఉన్నది అనేది ప్రధానాంశం. శాస్త్రిగారు చిన్నతనంలో వందలకొలదిగా పదకవిత్వంకూడా రచించారు. కనుకనే తిరుపతిశాస్త్రిగారు 'గోచిపెట్టకమున్న కోమల కవిత చెప్పినవాడు సహపాఠి వేంకటకవి'యనీ, 'గోణముగట్టు టాది బుధకోటి నుతింప కవిత్వవైదుషీ వేణిక యాచు పేర్పడిన వేంకటశాస్త్రి'యనీ తమ రచనలో పేర్కొన్నారు. అంతే కాదు; తమకు కవితారహస్యములూ, అవధానవిద్యా నేర్పిన కారణాన వేంకటశాస్త్రిగారిని గురువుగా ఎంచుకునేవారు. కుమారసంభవ మనే కావ్యరచన మారంభించి తిరుపతిశాస్త్రిగారు గురుస్తుతి చేస్తూ అందులో—

"భవునిన్, భావపదారవిందభవు జెళ్ళప్పిళ్ళవంశార్ణవో
ద్భవునిన్, శాస్త్రపదంవదాసహభవున్, భాస్వద్గవున్, సాహితీ
ధవునిన్, మేఘగభీరవిస్ఫుటరవున్, ధైర్యప్రభామేరువున్,
కవితాసద్గురు వేంకయాభిధుని వక్కాణింతు నెక్కాలమున్."

అని కీర్తించటమే కాక—


"తనకు వేంకటశాస్త్రి తగు సహాధ్యాయిగా...పాణినీయాబ్ధి గడచి,.....ఉభయభాషల దత్కృపం గవి యయ్యె" అంటూ బాలరామాయణనాటకంలో ప్రస్తావన చేసినారు. తి॥ శా॥ గారికి వేం॥ శా॥ గారియెడల ఉండుకున్న గురుభక్తి నీ పద్యములు ప్రకటించడమలా ఉండగా ఇందలి మొదటి పద్యం తి॥ శా॥ గారి కవితాపాకం ఆరంభంలో ఎలా ఉండేదో గూడా తెలుపుతుంది. పనిలో పని—తి॥ శా॥ గారికి వెం॥ శా॥ గారియెడల ఎంతటి గౌరవము కద్దో తెలిపే పద్యం మఱొక్కటికూడా ఉదాహరించి ప్రస్తుత మందుకొంటాను.

"వితతాత్మీయశతావధానకవితావిద్యాపయోరాశిసం
భృతశిష్యాంబుదవాఙ్మయామృతరసప్రీతాఖిలాంధ్రక్షమా .
ధృతరద్యద్రసికావతంసకృతవందిస్తోత్రమాలావిభూ
షితు మా వేంకటశాస్త్రి నే బొగడెదన్ శిష్యస్వరూపమ్మునన్."

వేంకటశాస్త్రిగారియింట్లో నరసకవిగారు సమకూర్చిన గ్రంథభాండారం బోలెడు ఉండేది. నరసకవిగారికి కడియం గ్రామకరణాలు ఏదైనా ఉపకారం చేయనెంచి ఒకప్పుడు "తాతగారూ! మీకు కావలసినచోట కోరుకోనండి, భూమి పట్టాకు ఇప్పిస్తాము" అన్నారట. అంతట నా వెఱ్ఱిబ్రాహ్మణుడు "నాయనా! నాకు భూమి యెందుకు గాని రామాయణంప్రతి వ్రాసిపెట్టండి, నా కదే మడిమాన్యాలు" అన్నాడట. నరసకవిగారు అంతటి ఆస్థతో సమకూర్చిన గ్రంథసంచయమే వేం॥ శా॥ గారికి కవితాగురు వని తోస్తుంది. బహువారపఠితములైన ఆ గ్రంథాలు చిన్ననాటనే వారికి మంచి లక్ష్యశుద్ధిని సంపాదించిపెట్టినవి. తరువాత శాస్త్రిగారెంతగా శాస్త్రవ్యాసంగం చేసినా, నేటి కవిపండితులలో ఒక్క గిడుగుపంతులుగారిని తప్పిస్తే మరి యెవ్వరికీ లేని లక్ష్యజ్ఞానాన్ని వారి కా భాండారమే సమకూర్చి, భాషావివాదలలో వారి విజయాలకు కారణ మయిం దని చెప్పవచ్చు.

కాగా, "కవియై పుట్టినవాడు నెంకన" అని శాస్త్రిగారు చెప్పిన మాటలో అతిశయోక్తి ఏమీ లేదు. సహజమైన ఆ కవితాశక్తికి సాహిత్యం వన్నె పెట్టింది; శాస్త్రబలం దానికి తోడయింది.

ఈ విధంగా ఆరంభించిన తి॥ వేం॥ కవుల ఆంధ్రకవిత్వం బహుజనరంజకత్వాన్ని అపేక్షించే శతవధానముఖంగా ముందు ప్రసరించటంవల్ల సులభసుందరమైన పాకంలో పడిం దనుకుంటాను. ఆంధ్రలోకవ్యవహారసిద్ధమైన భాషనూ, భాషారూపాలనూ గ్రహించి, వారు పద్యరచన మారంభించారు. "కేవల గ్రామ్యపదముల నేవగించి, కవులు వాడినపదములూ"; వాటికి సజాతీయములూ మాకు సమ్మత మన్నారు. ఆ పదములకు, రూపాలకు వ్యాకరణం అనుజ్ఞ ఇవ్వకపోతే ఆ లోపం వ్యాకరణానిదే గాని అతః పూర్వమే వాటిని వాడుకొన్న మహాకవు లది కా దన్నారు. "వ్యాకరణ మొక్క త్రోవ, మహాకవు లొక త్రోవ, కోశ మఖిల మొక్క త్రోవై కనుపించెడి నీ భాషా కావ్యమ్ములను దలచు చదివినకొలదిన్" అన్నారు. "తెలుగున కున్న వ్యాకరణదీపము చిన్నది" గనుక దానిని నమ్ముకోటానికి వల్లపడ దన్నారు. మఱి యేమిటి గతి అంటే "విలువ గల కవుల లక్ష్యమ్ములె తా మీ భార మెల్ల పూనగవలయున్" అని నిశ్చయంచేసి చెప్పినారు. "ఎంద రెన్ని వ్యాకరణాలు వ్రాసినా వారందరకన్నులూ గప్పి ఇంకా భారతంలో ఎన్నో విశేషాలు కనిపిస్తున్నాయి. భారత మాంధ్రసత్కవులపాలిటి వేదం. భారత మార్గాన్నీ, దా న్ననుసరించిన మహాకవుల మార్గాన్నీ మే మనుసరిస్తాము. చిన్నచిన్న వ్యాకరణపు బొత్తముల్ గొణిగి కయ్యాలు పెంచకండి. కాదని వాదానికి దిగిన 'వ్యాకరణశుంఠల కంఠము గట్టు టొప్పదే' అంటూ—గిడుగుపంతులుగారికంటె పదేళ్లు ముందుగానే—తెలుగుకవిత్వానికి ఏర్పడ్డ అంతులు తొలగించారు. ఈ మార్గాన్ని అంగీకరించక తప్పులుపట్టేవారి కందరికీ ఏబది యేండ్లనుంచీ మహాకవుల లక్ష్యములు చూపి సమాధానాలు చెప్పుతున్నారు. (ఆంధ్రశబ్దప్రయోగవిశేషాలనుగూర్చీ [illegible] నాటి సాధుత్వమునుగూర్చి
అనేక కాలముల [illegible] ంచిన ఖండ [illegible] థ [illegible] ము పుట
లకు మించి [illegible] దిరియ [illegible] చేర్చి
అచ్చువేస్తే [illegible] ం॥ కవు
లొసగిన ఈయ [illegible] గొట్టి,
ఏదో చేతనై [illegible] ర్చింది.
[illegible] కావ్య భ [illegible] మంచి
మాటకూడా చెప్పిరి.


KALPAKA
CARBOLIC SOAP
SPECIAL SOAP
KALPAKA SPECIAL BAR
COALTAR SOAP
WASHING SOAP
LAUNDRY CHIPS
KALPAKA LAUNDRY CHIPS 3 LBS. NETT
కల్పకసబ్బులు మీ అవసరాలన్నిటికీ అనువైనవి. మీ గుడ్డలు పరిశుభ్రపరిచేందుకే గాని, గుడ్డలలో ఉండే అంటు వ్యాధి క్రిములను శీఘ్రంగాను, కర్చు తక్కువగాను నిర్మూలంచేసి మీకు చర్మ వ్యాధులు సోకకుండా చేసేందుకేగాని మీరు పరి కోరుకొనదగినవి కల్పకసబ్బులు
బజారుకు వెళ్లినప్పుడు
సబ్బులు
KALPAKA OIL MILLS LTD.,
EDACOCHI, P.O.
FAS-394

మీ ఆరోగ్య, సౌందర్య పరిరక్షణకు

మహారాణీ - వైట్‌రోజ్ సబ్బు

వాడండి

ఇది మీకు పువ్వులకు రాణీయైన తెల్ల గులాబీ యొక్క

మనోహర పరిమళాన్ని ఇస్తుంది

తయారుచేసినవారు:

పార్కో సోప్సు అండ్ కాస్మెటిక్స్,

కోయంబత్తూరు

సుప్రసిద్ధమైన మా ఇతర సబ్బులు

"నీమాల్" (వేప సబ్బు)


"శాండల్ డీలక్స్" (చందన సబ్బు)


"ప్రేమ" (మనోహరమైన సబ్బు)

ఆంధ్రదేశానికి డిస్ట్రిబ్యూటర్లు,

చిత్తూరి రంగయ్యా అండ్ సన్సు,

పోస్టుబాక్సు నం. 63, కాకినాడ





రమ్యమైన సరికొత్త మోడల్

సినీ ప్రొజెక్టర్లు

ఎంతోకాలంగా మీరు నిరీక్షిస్తున్నవి.

ఇప్పుడే చేరినవి.

MICRON XII & XX

మరియు

FEDI V/R 5

సరికొత్త మోడల్

హై - ఇంటెన్సిటీ ఆర్క్ హౌసకలది

మరియు

VICTORIA IV B

స్టాకునుంచి ఈ క్రిందివికూడా సరఫరాచేయగలము.

మోర్గనైట్ (ఇంగ్లీషు) హై-ఇంటెన్సిటీ కాపర్ కోటెడ్ మరియు లో-ఇంటెని·టీ కార్బన్లు F ECTIF

80 ఆంపియర్స్ కపాసిటీ మరియు హై-ఇంటెన్సిటీ ఆర్క్ హౌసెస్ వీటి ల్వ ధర

డైరెక్టు ఇంపోర్టర్లు:

దేవీ ఫిలిమ్స్ లిమి

498, మింట్ స్ట్రీట్, పి. టి. మద్రాసు

గ్యారంటీ

స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు

మాసిపోవు, ఎప్పుడూ కాంతిగా నుండును.

చౌక, అందమైనవి

లోటాలు, డబారా, టిఫిన్ కారియర్లు, కాఫీ ఫిల్టరులు, కప్పులు, అడుకు సెట్లు, స్పూనులు, ప్లేట్లు, పచ్చడికిన్నం సెట్లు, జెల్లిగంటెలు, అన్న కుట్టి, వగైరా వగైరా.

ప్రతియింటికి హోటలుకు, కావలసిన పరికరము లన్నియు దొరకును

ఈసామానులన్నియు ఇత్తడిలో దొరకును

మా షోరూమును సందర్శించండి

498, మింట్ స్ట్రీట్, మదరాసు 3.

మా న్యూఫాక్చరర్లు:

ఇండియన్ మెటల్ అండ్ మెటలర్జికల్ కార్పొరేషన్,

498, మింట్ స్ట్రీట్, మదరాసు 3

చర్మ సౌందర్యమును చేకూర్చు సబ్బులు



చర్మ సౌందర్యం అకస్మాత్తుగా సంభవించేది కాదు. పట్టువంటి చర్మము గల సుందరాంగు లందరును చర్మపోషణ విషయమున అపారమైన శ్రద్ధతీసికొనే వారే.

అందమైన చర్మాన్ని కోరేవారందరికీ "కామినియా సబ్బులు" అమూల్యమైనవి. అవి చర్మరంధ్రాలలో ఉండే, మాలిన్యాలను కడిగివేయటమే గాక చర్మాన్ని సున్నితంగా మృదువుగా చేస్తవి. లేతనైన పరిమళము కలవి. వివిధ పరిమళములలో దొరకుతవి.

"కామినియా" సబ్బులు

స్నానం చెయ్యటంలో నూతనానందం కల్పిస్తవి. నైట్‌రోజ్, దిల్బహార్, చందనం, లవెండరు మొదలైన వివిధ రకాలవి దొరకుతవి.

ప్రశస్తమైన ఈ టాయిలెట్ సబ్బులను నేడే వాడి చూడండి.

అందమైన వర్చస్సు

చర్మపోషణకు తగు శ్రద్ధతీసుకోవటంవల్ల వస్తుంది

కామినియా స్నో

(రిజిష్టర్డ)

తీక్ష్ణమైన ఎండ, దుమారంతో నిండిన వేడిగాడ్పులు, పొడిగాలి - వీటిబారిని పడ్డముఖం సాధారణంగా ఎండదెబ్బ తినకుండా గాని, కమిలిపోకుండాగాని, బొబ్బలు తేలకుండా గాని ఉండటం కష్టం. అయితే కామినియా స్నో ఉపయోగించండి. అది మీ వర్చస్సును పూర్తిగా కాపాడుతుంది.

లావణ్యమైన ఈ స్నోన [illegible]ం వాడితే మీ చర్మం బిడ్డల చర్మంలాగు సున్నితం[illegible]

సోల్

ఆంగ్లో - [illegible] ం.,

285,

"తనకు నాల్గు నిఘంటుపదములు వచ్చు
ననుచు బదిమందికిని దెలియంగ మారు
మూల పదములు గుప్పిన ముచ్చటగునె
ప్రతిపదమ్మున రస ముట్టిపడినగాక."

ఈ మాటతో, నూరు నూట్రయేభై యేళ్లనుంచీ శబ్దప్రధానము లై పోయిన ఆంధ్రకావ్యముల బాటనుండి కవిలోకాన్ని తప్పించి, యథార్థమైన రసమార్గానికి మళ్లించినట్లయింది. అంతటితో నాగక కావ్యవస్తువరణందగ్గరనుంచీ కూడా కొత్తమార్గం తొక్కి శ్రవణానందం, పాణిగృహీత లనే కావ్యాలు రచించి చూపిరి. ఈ రెండు కావ్యాలలోనూ నాయికలు సామాన్యలు. అందులో రెండవదైన పాణిగృహీత ప్రహసనప్రాయ మనికూడా వారే అంగీకరించారు. 'పండితులు తప్పల్ తీతురేమోకదా' అనికూడా అన్నారు.

అప్పటికి రెండువంద లేళ్లనుంచి పరస్పరప్రతిబింబాలుగా, వసుచరిత్రకు చవుకపారు నకళ్లుగా తయారవుతున్న శబ్దశ్లేష యమకాదులకు, ద్వ్యర్థికావ్యాలకు, దీర్ఘసమాసాలకు అలవాటుపడినవారికి ఈ కావ్యాలు బెండుగా కనిపిస్తే కనిపించినవేమోకాని, నూత్న సృష్టికోసం పరితపిస్తున్న భావుకలోకానికి మాత్రం కూపోదకంలోనుంచి నదీప్రవాహంలో పడినట్లై, చీకటిగదిలోనుంచి ఎండలోకి, గాలిలోకి వచ్చినట్లై ప్రాణాలు తేరుకొన్నమాట నిజం. ఈ రెండు కావ్యాలూ స్వభావోక్తి ప్రధానాలు. వీనిలోని వస్తువు చూడబోతే నిత్యజీవనంలో యథార్థమై కనిపించేదీ, వెంటనే హృదయంగమమయ్యేదీని. ఈ రెంటిలోనూ పాణిగృహీత మఱీ నాటకఫక్కిగా నడవటంచేత మన మెఱిగిన మనుష్యులే మన యెదుట నిలిచి, మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. మన తెలుగుకవులలో సంభాషణల ద్వారా కథ నడిపించి పాత్రలను కనుల యెదుట నటింపజేయటంలో తిక్కన్నా, అనంతామాత్యుడూ, సూరన్నా అందెవేసిన చేతులు. ఈ విషయంలో తి॥ వేం॥ కవులు వారితో సహాసన ముండుట కర్హులని తోస్తుంది. 'లోకుల నాలుకలనే ఆకులుగా' చేసికొన్న ఆ గ్రంథములనుండి ఉదాహరణ లిచ్చి గ్రంథం పెంచను.

ఉత్తమకావ్య మేది అనే విషయంలో ఎన్నో మతాలున్నవి. రుచిభేదాన్నిబట్టి ఏర్పడే ఈ మతాలలో—శబ్దమూ, దాని యర్థమూ ఒక్కటిగా భాసించే కావ్యం ఉత్తమ మనే మతమొకటి ఉన్నది. కవి ఆ ప్రదేశంలో ఏ శబ్దాలు వాడుతున్నాడో మనకు తెలియదు. అర్థం[illegible] కనుల యెదుట నిలుచుంటుంది. శబ్దం అచట పల్చని గాజు[illegible]యి, అర్థం[illegible] అపరోక్షానుభూతి మనకి[illegible]వు లం[illegible]లోనూ ఇట్టి ఘట్టము[illegible]

కుడువగ బిల్తుగాని తనకుం గల ఆకటి
ప్రొద్దెఱుంగ డీ కొడుకు"
"మున్నటు లున్న పాణితలముల్
పలుగాయలు గాచె చూచితే" (భారతం)
"కొలకొల గూయు, పై నొరగు కుత్తుక
కుత్తుక జుట్టు పాఱుచి
ల్వలక్రియ మై మెయిం బెనచు" (మనుచరిత్ర)
"విరిసిన నొక్కయొప్పు, అరవీడిన
నొండొక యొప్పు, చిక్కవా
టారసిన నొక్కయొప్పు, నది యూడ్చిన
నొండొకయొప్పు, వేణిభా
వరచన నొక్కయొప్పు, ముడివైచిన
నొండొకయొప్పు, కొప్పుగా
బరగిన నొక్కయొప్పు కనుపట్టక మానదు
నీకచమ్ములన్ (ప్రభా. ప్ర)

ఈ గుణాన్ని మన ఆలంకారికు లే మంటారో నాకు దెలియదు. రీతివాదుల కిట్టిపట్టు లంతగా రుచించవేమో కూడా. తి॥ వేం॥ కవుల రచనలలో ఈ గుణం ప్రచురంగా కనిపిస్తుంది.

"జననమ్మున్ మరణమ్ము జంతువులకున్ స్వాభావిక, మ్మేరికెల్లి నిజం బౌనె, సుఖంబు లెక్కడివి తల్లీ! ఏటి కేడాదియై
నను గాలేదు ప్రయోజకున్, సుజనమందారమ్ము, చెట్టంత వానిని పుత్రున్ దిగమ్రింగి రాయికరణిన్ జీవించి యి ట్లుండనే?"
(బుద్ధచరిత్ర)

ఈ ఒక్క ఉదాహరణం చాలును.

తి॥ వేం॥ కవుల కవితలో ఇది యొక్కటే గాదు గుణము. పూర్వకవులు పోయిన త్రోవలన్నీ వారు పోయినారు. వీరిది వట్టి తేలికపారు కవిత్వ మనుకొనిపోతారేమో అనే భయం వారికీ ఉంది. అందువల్ల రీతిప్రధానములైన రచనలూ చేశారు వారు. శ్రీనివాసవిలాస మనే సంస్కృతచంపువును వీ రాంధ్రీకరించటం జరిగింది. మూలగ్రంథం శబ్దప్రధానం కావటంవల్ల తెలుగులో ఆ యందాలు తీసుకురావటానికి అచట పడగల పాట్లన్నీ పడ్డారు. ఏమైనా, స్వభావోక్తి అంటేనూ, కైశికీవృత్తి అంటేనూ వారి కెక్కువ ప్రీతి. అట్టి ప్రీతి ఉండకతీరదు కూడాను. ఎందువల్లనంటే, కాలం మారిపోయింది. ప్రభుత్వం మారటంవల్ల దేశస్వభావమూ మారిపోయింది. ప్రజలు క్రొత్తవిద్యలలో, క్రొత్తసంస్కారాలలో పడిపోతున్నారు. మన పురాణేతిహాసాలయందు విశ్వాసం సన్నగిలిపోతున్నది. విధర్మములందు మనస్సులు లగించి, ఆచారవేషభాషలూ, చిత్తవృత్తులూ క్రొత్తవై పోయినవి. అట్టి ప్రజ నుద్దేశించి కవిత్వరచనం చేసే కవీ, ఆతని కావ్యాలూకూడా మారక తప్పదు.

ప్రజలలో కలిగే ఈ మార్పులన్నీ కవికి సమ్మతం కానక్కర లేదు. తి॥ వేం॥ కవుల కివి యన్నీ సమ్మతం కావు కూడాను. మన

స్సులో మాట నిర్భయంగా చెప్పగలిగే స్వభావం మొదటినుంచీ ఉన్నది కనుక ఈ వస్తున్న మార్పు లన్నిటినీ వారు బహుముఖాల ఖండిస్తూనే వచ్చారు. "సకలమ్ముగా గౌరిగించుకొందు రకటా! సన్యాసులా? కారు; బొట్టొక యింతేనియు ఫాలమం దిడ రదేమో! ముండలా? కారు" అనీ, "మను సుద్యోగులు లేరొ? వారలు ధనమ్ముగా గూర్పరో? స్వీయవర్తనలగా మానిరె? పూనిరే మలినమౌ ధర్మమ్ము?" అనీ అనేకవిధాల కామేశ్వరీశతకంలో నూతనాచారాలను ఖండించారు.

ఈ క్రొత్త ఆచారాలూ, సంస్కారాలే కాదు; వీటి కన్నిటికీ మూలమైన ఆంగ్లభాష అంటేనే గిట్టదు వారికి.

"జననాభావ మనుగ్రహింపు, మది నీ శక్యమ్ము కాదేని పై
జనన మ్మందును నా కొసంగు మెటులో సంగీతసాహిత్యముల్
పనిలే దీ యుదరంపు పోషణకునై భాషాంతరమ్ముల్."

జన్మజన్మములకు నా కాంగ్లేయభాష వల దన్నారు. లోకమంతా ఇంగ్లీషుచదువుల్లో పడి కొట్టుకుపోతున్న ఈ రోజుల్లో వేంకటశాస్త్రిగారు తమ కుమారులకు ఇంగ్లీషుచదువు చెప్పించారు కారు. 'పూర్వ విద్యా నాగరకత' అనే పేరుతో మన పూర్వుల చదువులకు, నేటి మనచదువులకు ఉన్న భేదం చెపుతూ "మీ విద్దెల్ ధనమిచ్చి కొన్న యవి" అని యీసడించారు.

కాని నేటి లోకప్రవృత్తిని ఈసడించాలన్నా, మన్నించాలన్నా ఆ లోకముతో నేకదా చెప్పుకోవాలి. అప్రియమైనా రుచించేటట్లు చెప్పవలెనుగదా. అందువల్ల నేటికవులు వాడే భాష మనకు అర్థమూ కావాలి; అది కావ్యం గనుక ఇంపుగానూ ఉండాలి. అయితే, లోకాన్ని మరమ్మతుచేయాలని కోరే గ్రంథాల కిట్టిది ఆవశ్యకం కావచ్చునుగాని రమణీయార్థములతో శాశ్వతమైన కావ్యసృష్టి చేసేవారు ప్రకృతలోకమును పాటించనక్కరలే దని కొందరు చెప్పవచ్చు. నిజమేకాని కాలంతోపాటు మన రుచులూ, వాటితో పాటు రమణీయభావనలుకూడా మారిపోవటం న్యాయం. పూర్వం సుందరాంగులు హస్తములయందు లీలాకమలములు ధరించటం విలాసంగా ఉండే దని మన కావ్యాల్లో వర్ణించారు. నేడు నాగరస్త్రీలు చిన్నచిన్న సంచులను హస్తములందు విలాసార్థం ధరిస్తున్నారు. పూర్వం పసపు, పారాణీ పాదముల కలంకరించుకొన్న యువతులు నడచిపోతూ ఉంటే హంసీయాన లనేవారు. నేడు ఎత్తుమడమల ముచ్చెలు తొడుక్కు నడవటం అందంగా ఎంచుకుంటున్నారు. పూర్వం రాజులు వేటకు వెళ్లటం, అక్కడ ఏ వనంలోనో కథానాయికను కలిసికోవటం ఉండేది. నేడు నాయికానాయకులు సినీమామందిరాల్లో కలిసికోవచ్చు. ఈ విధంగా మన రుచులూ, మన విభావానుభావాలూ మారిపోతున్నవి.

కనుక ఈకాలపు టితివృత్తం గ్రహించి కావ్యరచన చేసేటప్పుడు కనుల యెదుట నున్న విషయభాలాన్నీ, ప్రజల మనస్సులలో మెదలుతున్న అభిరుచులను వర్జించి, కేవలం కల్పితజగత్తులో విహరించట మెలాగు? నందనవనమూ, మందాకినీనదీ, సువర్ణకమలాలూ చక్రవాకపక్షులూ ఉండే ఆ లోకం వేఱు. తి॥ వేం॥ కవులు ఆ లోకాన్నీ వర్ణించారు. ఆ సుందరస్వర్గలోకాన్ని వదలిపెట్టకుండానే, ఒక కాలు ప్రకృత దేశకాలములం దుంచి, మనల నీ లోకంలో త్రిప్పుతున్నట్లే త్రిప్పి, మనకు తెలియకుండానే ఆ సుందరస్వప్నసీమలలోకి ఎత్తుకుపోయినారు.

శ్రవణానంద పాణిగృహీతలు ప్రకృతకాలపు టితివృత్తమును గ్రహించి, మనకు పరిచితమైన లోకాన్నే రమణీయంగా ప్రదర్శించినవి. మహాప్రబంధలక్షణా లన్నీ వాటికి పట్టించాలంటే కుదరవు. మన కావ్యాలలో కనుపించే ఉత్ప్రేక్షాదులు లేవు. ఉద్దీపనార్థం చేసిన ఋతువర్ణనలు గూడా మన లోకంలోనివే. అచటి నదులూ, సరోవరాలూ మన మెరిగినవే. సూర్యాస్తమయాది వర్ణనలలో గూడా మందేహాదుల ప్రసక్తి అంతగా ఉండదు. చూడండి! సాయంసంధ్యవేళ నదీతీరాన్ని వర్ణిస్తున్నారు.

"ద్రాఘ్న దీతరణ తంద్రాళుపాంథాహూత
నావికప్రతివచోరావకమ్ము
ఆనీయమానమీనాకులీభవద నే
కానాయకరథీవరాకులమ్ము
అంతరీపాగతానంతగోగోపాల
కాయప్రవద్వారికణగణమ్ము
అపరరోధోవిహారాగతాసమాన
హూణమిథునావలోకనాహూయమాన
హాలికానోన్యభాషణవ్యాకులమ్ము
చేతము గరంచు నొక్క ధునీతటమ్ము."

ప్రొద్దుగ్రుంకకుండానే ఏరు దాటాలని తొందరపడుతూ 'రానియ్యి, పడవ రానియ్యి' మని కేకలు వేసే బాటసారులూ, జాలరుల చేతులలోని పుట్టికలనుండి మిట్టిపడే చేపలూ, ఏరుదాటి ఒడ్డెక్కిన గోగోపాలకుల ఒడళ్లనుండి జారిపడే నీటిబిందువులూ—వీటి నన్నిటినీ కళ్లకు గట్టినట్లు వర్ణించి, మన మెరిగియున్న ఏటి రేవునే అందంగా చూపెట్టా రిందులో. ఇంతవఱకు సర్వకాలములందలి, సర్వనదీతీరాలకూ వర్తించేవే. అంతటితో ఆగక, ఏనామములోనో, ధవళేశ్వరంలోనో వాహ్యాళికి రాగా తాము చూచియుండిన తెల్ల దొరనూ, దొరసానినీ గూడా ఈ నదీ [illegible] గప్పించటంవల్ల అది ఈ కాలపు నది [illegible] కథలో [illegible] ప్రదేశంలో కావల [illegible] సిన ఉద్దీపన సా [illegible] సంస్కృత [illegible] సమాసఘటితం [illegible] కు అతి [illegible] సన్నిహిత మైన [illegible]

ఇలా పండ [illegible] ఒక [illegible] కన్నూ ఊరచి, పూ [illegible] పల

మార్గాలకూ దూరం గాకుండానే నవ భావుకహృదయాలను దగ్గరకు తీసుకుంటూ "ప్రాతక్రొత్తల మేలి కలయికను" సాధించారు తి॥ వేం॥ కవులు. నన్నయ మొదలుకొని తమ వరకూ ఉన్న మహాకవుల కవితా నిధాన మంతా పైతృకంగా వాడుకుంటూ, తమ కవితాసంపదను నవీనులకు సంచిమొదలుగా, దారిబత్తెంగా సమర్పించారు. వెనుక ఎవరో అన్నారు "తి॥ వేం॥ కవుల కవిత్వము ప్రాతపద్ధతికి భరత వాక్యమూ, నవ్యసాహిత్యానికి నాందీపాఠమూ" అని. ఆ మాట సత్యమే.

శతాధికంగా ఉన్న వారి గ్రంథా లన్నిటినిగూర్చి పరామృశించుట కిట చోటు చాలదు. వారి పాండవనాటకాల కవిత్వపు పోలిక చాలిక లన్నీ భారతకవిత్వానివే. సంస్కృతనాటకాలకు వారు చేసిన ఆంధ్రీకరణం మూలాన్ని మఱపిస్తూ ఉంటుంది. విక్రమాంకదేవచరిత్ర మనే సంస్కృతకావ్యాన్ని వారు తెలుగువచనం లోకి పోసిన పోత చూస్తే పరమాశ్చర్యం కలుగుతుంది. వారి దేవీ భాగవతం ఆంధ్రభారతాన్ని మేలుబంతిగా పెట్టుకొని నడచింది. ముఖ్యంగా అందులో శుకజనకసంవాదంవంటి ఘట్టాలు ఆంధ్ర సాహిత్యంలో కనిపించే మేలి రత్నముల శ్రేణిలోవి. ఇక గీరతం గుంటూరుసీమలలో వెల్లివోడిచిన వారి కవితాధార నయాగరాజల పాతమే. మఱి, వారి బుద్ధచరితంమాట చెప్పే దేమిటి? ఆంధ్ర సరస్వతి కే నాటికీ చెడని అలంకార మది.

ఇరవయ్యో శతాబ్దపు ఆంధ్రసాహిత్యాన్ని ఇలా పాత బాటల నుంచి తప్పించి, కొత్తదారులను పట్టించే సాహసమూ, ఉపజ్ఞా— పాతసంప్రదాయంలో పుట్టిపెరిగిన తిరుపతి వేంకటకవుల కెలా లభించింది? నవ్యాంధ్రసాహిత్యానికి స్పష్టమైన రూపరేఖలు దిద్దిన వీరేశలింగం, అప్పారావు, రామమూర్తిపంతుళ్ల వలె తి॥ వేం॥ కవులు ఆంగ్లవిద్యాప్రవిష్టులు కారు. నూతనభారత ధర్మోజ్జీవనానికి కారణభూతులైన రామమోహనరాయలవంటి సంస్కర్త లారంభించిన మహోద్యమాలతో, ఈ పంతుళ్లకువలె, తి॥ వేం॥ కవులకు సంబంధమూ లేదు, ఆ యుద్యమాలపట్ల ఆదరమూ లేదు. కాని, ఆ ముగ్గురు పంతుళ్లకంటె గూడా కొన్నికొన్ని విషయాలలో వీరు ముందు అడుగు వేయటం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

కావ్యరచనాపద్ధతిలో [illegible]గా, సులభసుందరమైన కావ్య భాషా శైలి అవలంబించటంలో, [illegible]త్తదన మలా ఉండగా, లక్షణం కంటె లక్ష్యాన్నే ఎ[illegible] [illegible]వింపటం, లక్షణాలోపాలను ఎత్తి చూపటం అ[illegible] సాహ[illegible] [illegible]వేం॥ కవులే ప్రథములు. "బళీ! తిరుపతి వే[illegible] [illegible]స్మను" లన్నారు రామ మూర్తిం[illegible] [illegible]కోరే భాషాస్వాతం త్ర్యానికి [illegible] [illegible]రు కన్యాశుల్కాన్ని రచిం[illegible] [illegible] కన్యాశుల్కంవంటి వచననాటకాన్ని, అంతకు ఒకటిరెండేళ్లు వెనుకగానో ముందుగానో వేంకటశాస్త్రిగారూ రచించారు. అదే పల్లెటూళ్ల పట్టుదల లనే గ్రంథం. కావ్యత్వగౌరవంలో 'పల్లెటూళ్ల పట్టుదలలు' కన్యాశుల్కానికి తీసిపోతే పోవచ్చుగాని రెంటిలోనూ కావ్యవస్తు వొకజాతిదే కావటం విశేషం. తి॥ వేం॥ కవులు నవీనుల శుష్కసంస్కారాలను, ఆచారాలనూ—ఇతరత్ర ఖండించినట్లే—పూర్వాచారం పేర చెల్లుబడి అయ్యే మాఢ్యాన్నీ, మూర్ఖతనూ పల్లెటూళ్ల పట్టుదల లనే ఈగ్రంథంలో ఖండించారు. బ్రాహ్మణశాఖలందు ప్రవేశించిన మూఢాచారాలపై కత్తిగట్టిన గ్రంథ మది.

ప్రహసనప్రాయమైన ఈ వచననాటకంలో అప్పారావు పంతులుతోపాటు శిష్టవ్యవహారభాష నవలంబించుటే కాక, ఆ శిష్ట వ్యవహారానికే ఇంచుమించైన భాషకు పద్యకావ్యములలోగూడా ప్రవేశ మిచ్చి, ఈ మార్పు శిష్టసమ్మతమే నని వీరు రుజువు చేసిరి. కాబట్టి గిడుగుపంతులుగారికే గాక, అతినవీనుల 'ప్రజాభ్యుదయ సాహిత్యాలకు' గూడా తి॥ వేం॥ కవుల శ్రవణానందాది కావ్యాలు ఒకవిధంగా 'మార్గదర్శకము' లయ్యె నని చెప్పవచ్చును. కనుకనే గురుజాడపంతులుగారు తి॥ వేం॥ కవులను "మీ ప్రతిభ ప్రాచీనకవుల ప్రతిభవంటిది. మీ పద్యముల సొంపుసొంపులు ఆధునికులలో గానము. యుద్ధములో ద్రాము అర్జునులే" అని ప్రశంసించిరి.

తి॥ వేం॥ కవులలో ప్రాతక్రొత్తలు రెండూ అద్భుతంగా మేళవించినవి. వారి నవీనత శిష్ట సంప్రదాయాన్ని విడిచిపెట్టదు. సంప్రదాయాన్నే పట్టుకొని నవీనతకు వారు పెదమోము పెట్టరు. కాగా, నవీన సంప్రదాయాలకు వారిది ఆచార్యపీఠం. చూడండి: స్వీయచరిత్రలు వ్రాసే ఆచారం మనకు క్రొత్త. దీనిని పాశ్చాత్యుల నుండి నేర్చుకొన్నాము. వీరేశలింగంపంతులుతో ఈ స్వీయచరిత్ర రచన మనలో ఆరంభించిం దనుకొంటున్నాము. కాని, వేంకటశాస్త్రిగారు ౨౦ ఏళ్లక్రితమే స్వీయచరిత్ర వ్రాయటం మొదలు పెట్టినారు. పాశ్చాత్యులలో ఈయాచార మున్న దనికూడా వారప్పటి కెరుగరు. ఆ స్వీయచరిత్రకు జాతకచర్య అని పేరుపెట్టి, పద్యాత్మకంగా రచించారు. స్వీయచరిత్ర అనేదానిలో కొంత అహంకారం స్ఫురించకమానదు. తనచరిత్ర లోకానికి పనికివస్తుం దనేభావన లేకపోతే స్వీయచరిత్రలు రచించనక్కరే లేదు. కాని, గాంధిజీ స్వీయచరిత్రకు అహంకారనిరాసకంగా సత్యాన్వేషణ మని పేరుపెట్టినట్లే వేం॥ శా॥ గారు తమచరిత్రకు జాతకచర్య అనేపేరు పెట్టిరి. తన జీవితంలో ఏదైనా విశేష ముంటే అది యంతా గ్రహబలమేకాని ఇతరం కాదని వారి తాత్పర్యం. జ్యోతిశ్శాస్త్రానికి టీకాప్రాయమైన లక్ష్యంగా తమ జీవితాన్ని వా గాగ్రంథంలో చిత్రించారు. 'అనఘు కవిగ్రహమ్ములు, గ్రహమ్ములు గవ్వనుజేయు వజ్రముగ్' అంటూ వారే మరొకచోట చెప్పినట్లు, జననకాలమందలి గ్రహసంపద తమజీవితమును ఎలా నడిపిందో

చూపెట్టుతూ తాము తటస్థులై వ్యాఖ్యానిస్తున్న ట్లుంటుంది జాతకచర్యాగ్రంథం.

వేంకటశాస్త్రిగారి స్వతంత్రప్రవృత్తి వారు చేసిన కృత్యాది రచనలలో మరీ స్పష్టంగా కనిపిస్తుంది. ఒక్కొక్క గ్రంథంలో ఒక్కొక్కవిధంగా ఉంటుంది వారు చేసే కృత్యాది. కొన్నింట నదికృత్యంత మవుతుంది. ఆశ్వాస ఆద్యంత పద్యాలలో గూడా వారెన్నో క్రొత్త త్రోవలు త్రొక్కినారు. కావ్యానికి లాంఛనప్రాయములైన ఈ భాగాలలో మన ప్రబంధకర్తలు తమ తమ పాండిత్యాలూ, కవితాశక్తులూ చూపిస్తూరావటంవల్ల వీటికి వల్లమాలిన ప్రాధాన్యం వచ్చింది. బాహ్యవేషాడంబర మంటేనూ, శుష్కలాంఛనా లంటేనూ బొత్తిగా గిట్టవు వేంకటశాస్త్రిగారికి. "ఆశ్వాసాంతపద్యాలు వ్రాయటం నా కెన్నడూ చేతకాదు" అంటూ ఉంటారు వారు. ఇంకొక విచిత్ర మేమిటంటే-పాండవరాజసూయ మనేగ్రంథాన్ని శ్రవ్యకావ్యంగా ఆరంభించి, మధ్యలో నాందీ పాఠంతో దానిని దృశ్యకావ్యంగా నడుపుతారు. అది అపురూపమైన సృష్టి.

'కాశీయాత్ర' అనే రచనతో ఆరంభించి ఇప్పటికి పదియేనేళ్లనుంచీ బళ్లకెత్తుతున్న శాస్త్రిగారి వచన రచనలు శిష్టవ్యవహారానికి మేలుబంతు లని వేరే చెప్పనక్కరలేదు. శాస్త్రిగారు చిన్ననాటి పదకవిత్వాలు అసంఖ్యాకంగా చేసి రని మున్నే చెప్పితిని. ఇంకా తుమ్మెదపాటలు, బొబ్బిలికథల మార్గంలో వారు చేసిన రచనలుగూడా ఉన్నవి.

తోడివడుగులై, శతావధానాలలో, కావ్యనిర్మాణంలో భాగస్వాములై, ముప్పది సంవత్సరాలకాలం తిరుపతి వేంకటేశ్వరులు నెఱపిన మైత్రి ఆంధ్రసారస్వత చరిత్రాని కపూర్వాలంకారము వంటిది. నన్నయ నారాయణభట్టుల నాటినుండి ఆంధ్రసారస్వతంలో ఇట్టి స్నేహాలు అప్పుడప్పుడు కానవస్తున్నా, తిరుపతి వేంకటేశ్వరులకు బూర్వమందు కాని, పరమందు గాని ఇంచుకైనా పొరపొచ్చెములు లేకుండా, అంతకాలం ఏకరీతిగా నడచిన సాహిత్యభాగస్వామ్యం మఱి కనిపించదు. భిన్నశాఖీయులైన వీ రిద్దరూ బ్రహ్మయ్యశాస్త్రిగారి వద్ద గురుకులవాసం చేయటం, శాస్త్రాభ్యాసం చేసేటప్పుడు స్పర్థతో చెరోజట్టూ కట్టుతున్నప్పటికీ తుదకా గురుదేవుల ఆజ్ఞచొప్పున ఇద్దరూ కలిసి కాకినాడశతావధానానికి బయలుదేరటం, అదిమొదలు తిరుపతిశాస్త్రిగారి మరణపర్యంతం నీరక్షీరములవలె మెలగుతూ అనేకముఖాలూ, అపారమూ నైన సాహిత్యసృష్టి చేయటం తలచుకొంటే, ఇట్టి స్నేహా లుంటవా అనిపిస్తుంది. వట్టి స్నేహమే కాక, చిరకాలం వేంకటశాస్త్రిగా రనపత్యులై యుండి, మరి సంతానం కలగదని నిరాశ చెంది, తిరుపతిశాస్త్రిగారి కుమారులలో ఒకరిని దత్తునిగా స్వీకరించవలె ననుకోవటంకూడా జరిగిందంటే మరి ఆ మైత్రి నే మనవలెను! ఇరువురూ కలిసి కావ్యసంసారం నడపటంకూడా దాంపత్యంవంటిదే అని చెప్పాలి. కాదు, దాంపత్యం కంటె అధికమైనది కూడాను. దంపతులకు తమ కన్న సంతానమందు ప్రకృతిసిద్ధమైన భాగస్వామ్య ముంటుంది. జంటకవుల కట్టిది లేక పోవచ్చునుగూడా. ఎవరికి వారు స్వతంత్రంగా చేసినరచనలకు ఉభయులూ కర్తృత్వ మంగీకరించటం సులభమైన పని గాదు. ఎందువల్లనంటే కావ్యంలో గుణాలూ, దోషాలూ రెండూ ఉంటున్నప్పుడు గుణాలనువలె దోషాలనుకూడా పంచుకోవటం కష్టంకదా! తిరుపతిశాస్త్రిగారు మరణించి ముప్పదేండ్లు కావస్తున్నా నేటికి, ఏటేటా తిరుపతి వేంకటకవుల కొత్తరచనలు వస్తూనే ఉండటం చూస్తే, "వేంకటేశ్వరయాపమ్మన నున్న తండ్రికి నమోవాకమ్ము లర్పించెదర్" అని తిరుపతిశాస్త్రిగారి కుమారు డన్న పలుకులే సత్య మనీ, ఆమైత్రి అమర మనీ చేయెత్తి చెప్పవచ్చును.

౬

మనస్సులతోపాటు పాలూ నీరూ వలె కలిసిపోయిన తిరుపతి వేంకటకవుల కవిత్వసృష్టిని వేరు చేసి విమర్శించటాన్ని లోకము హర్షించకపోవట మలా ఉండగా నాకు గూడా ఆ పని సమ్మతం కాదు. ఇంతవఱకు వ్రాసిన దానిలో అచ్చటచ్చటా వీ రుభయులలో ఒక్కొకరినే పేరు గ్రుచ్చి ఎందుకు వ్రాసినావూ అంటే అందుకు దగిన ఆధారములు వారి గ్రంథాలలోనే ఉన్నవి గనుకా, తిరుపతిశాస్త్రిగారి అనంతరం జరిగిన గ్రంథరచనం లోక మెఱిగినదే గనకాను. నాకు అనభిమతమైనా, ఈ పృథక్కరణం ఎలాగూ జరగనే జరిగింది గనుక ఇంకొక్క విషయంగూడా చెప్పి మరీ ముగిస్తాను దీనిని.

ప్రాతసంప్రదాయాలలో పుట్టిపెరిగిన తిరుపతి వేంకటకవులకు కొత్తదారులు త్రొక్కే సాహసమూ, ఉపజ్ఞా ఎలా కలిగినవీ అనే ప్రశ్న ఒకటి లేవదీసి వదిలా నింతకుముందే. ఆ ప్రశ్నకుగూడా నాకు తోచిన సమాధానం చెప్పితేగాని చారిత్రకదృష్ట్యా మొదలుపెట్టిన ఈ పరామర్శ పూర్తి కాదనుకొంటాను.

తిరుపతిశాస్త్రిగారు వేదాధ్యయనతత్పరమూ, వైదికకర్మనిరతమూ నైన శ్రోత్రియకుటుంబంలో జన్మించి సాహిత్యవిద్యలోకి వచ్చారు. వచ్చినందుకు సంస్కృతసాహిత్యమూ, పాణినీయమూ అభ్యసించటం బాగానే ఉంది. అందుకు తగినట్లుగా వారు సంస్కృతకావ్యాలే రచిస్తూ ఉండవలసినవారు వేంకటశాస్త్రిగారివల్ల తెలుగులోకి రావటం తటస్థించింది.

వేంకటశాస్త్రిగారి యింట [illegible] వాసన ఉం దేగని యీవరకే చెప్పాను. వారి యింట క [illegible] గాని, [illegible]దాధ్యయనం గాని అంతగా ఉన్నట్లు [illegible] గారు సత్యనిరతుడైన సామాన్య [illegible] గారు. శాస్త్రిగారికి చిన్నతనం [illegible] ంలో కృషి చేయాలని బుద్ధిపు [illegible] తెలిదం డ్రుల కంతగా ఇష్టం [illegible]

కౌన్యనాటకాదు లభ్యసించి, తుదకు బ్రహ్మయ్యశాస్త్రిగారి చెంతకు జేరి శాస్త్రపారంగతులుగూడా అయినారు.

ఇలా తి॥ శా॥ గారు సంస్కృతంలోనుంచి తెలుగులోకి వస్తే వేం॥ శా॥ గారు తెలుగుల్లోనుంచి సంస్కృతంలోకి వెళ్లారు. శ్రోత్రియత్వంనుంచి సాహిత్యంలోకి వచ్చినవారు తి॥ శా॥ గారూ, మొదటినుంచీ సాహిత్యాన్నే అంటిపెట్టుకున్నవారు వేం॥ శా॥ గారూను. అంతేగాక మొదటినుంచీ ఏనాంవంటి పట్నవాసాల కలవాటు కావటం, స్వతంత్రించి విద్యావ్యసనంచేత కాశీ వెళ్లటం మొదలైన కారణాలవల్ల వేం॥ శా॥ గారికి దేశాటనంవల్ల కలిగే లోకజ్ఞతా, స్వతంత్రవృత్తివల్ల కలిగే ప్రయోజకత్వంగూడా లభించినవి. కొంత నూతన వికాసమూ, సంస్కారమూ కలిగి, జన్మతః ఉన్న కవితాశక్తికి కవి పోషకము లైనవి.

చిన్నతనంనుంచీ కొంచెం గాలిపాట అలవాటు కావటమూ, నాటకాల్లో వేషాలు వేయటందాకా రావటం, బస్తీవాసంవల్ల తాంబూలచర్వణం మొదలైన నాగరికాలు అభ్యాసం కావటం, ఇవన్నీ చూస్తే, తలిదండ్రుల చాటున భయభక్తులతో పెరిగే బాలురకు సుదుర్లభము లైన గడుసుదనమూ, స్వప్రయోజకత్వమూ వేం॥ శా॥ గారికి మొదటినుంచీ అలవడినట్లు కనుపిస్తుంది. కనుకనే వారు గురుకులవాసం చేసే రోజుల్లో గణపతినవరాత్రాలకు సంచారం బయలుదేరినప్పుడు పురాణం చెప్పి, సభారంజనం చేసి పాఠశాలకు వార్షికాలు సంపాదించగలిగేవారు. కొంచెం రాగవరసగా పద్యం చదవటం, పద్యాలు గిలకటం మొదలైన శక్తులుండటంవల్ల సాటివిద్యార్థులలో, 'అల్లురలో మల్లు పెద్ద'అన్నట్లుగా ఉండేవాడ నని శాస్త్రిగారే చెప్పినారు.

కనుక తిరుపతివేంకటకవుల కిద్దరికీ శాస్త్రపాండిత్యాదులు సమానమే అయినా కవికి కావలసిన ఇతరసామగ్రీ, సభారంజనానికి కావలసిన చిల్లర శక్తులూ, స్వతంత్రవ్యక్తీ వేం॥ శా॥ గారికి అధికంగా ఉన్నట్లు కనిపిస్తుంది. బుద్ధిజాతివిషయంలో తి॥ శా॥ గారిది అసాధారణ మైనది.

> "గురుడు బ్రహ్మయశాస్త్రి కొనియాడు నెవని క
> ర్ణాటసీతారాముసాటిజేసి
> ఒరుని మెచ్చని నాదు గరువమ్ము గుదియింప
> జాలె నెవ్వని మనీషాబలమ్ము."

అంటూ తి॥ శా॥ గా [illegible] వరణసమయాన [illegible] వేం॥ శా॥ గారు తలపోసి దుఃఖి చారు [illegible] గాలి గనుకనే తి॥ శా॥ గారు అనతికాలం [illegible] రహ[illegible]స్యాదులు గ్రహించుటే కాక సా[illegible] శ[illegible]క్తి [illegible] పాతికేండ్ల పాటు [illegible]

[illegible] ంబంలో పుట్టి, [illegible] గారు. "చదువక లే దొక విద్యకేనియు యదృచ్ఛాలాభమేగాని" అంటూ వేం॥ శా॥ గారు చెప్పనే చెప్పారు, తమ చదువెట్టిదో. గాలిపాటుగా, క్షణశః కణశః అన్నట్టుగా నేర్చిన విద్యలు వారివి. "మొదట పాఠం వినేటప్పుడు ఎంత వంట పట్టేదో అంతే తప్ప మళ్లా గ్రంథం విప్పటం, గట్టి చేసుకోవటం అంటూ ఉండేది కా"దనికూడా వారే చెపుతూ ఉంటారు. వ్యాసంగలోప మిట్టిది కొంతవరకు ఉన్నప్పటికీ వేం॥ శా॥ గారి బుద్ధిజాతి ప్రత్యుత్పన్నమూ, నవనవోన్మేషమూ, ఉపజ్ఞాసహితమూ కావటంనుంచి సభావిజయములం దధికంగా తోడ్పడేది. అవధానాదులలో వేం॥ శా॥ గారి ధారణ యెటువంటిదోగూడా చెప్పనే చెప్పాను. అలవోకగా గ్రహించి, మనసులో నిలుపుటేగాని దీక్షాపూర్వకంగా పట్టుబట్టి ధారణ చేయటం ఎరుగరు వారు.

స్వభావంచేత, శిక్షచేత ఈవిధంగా తయారైన వీ రిరువురు ఏకీభవించటంవల్ల — సంప్రదాయమూ స్వతంత్రమూ, సుశిక్షిత బుద్ధి పాటవమూ ఉపజ్ఞా, రెండూ ఏకత్ర మేళవించినట్లయింది. నలిగిన పాత బాటలనే నడవజూచే సంప్రదాయమూ, కొత్త త్రోవలు త్రొక్కజూచే ఉపజ్ఞా — ఈ రెంటిలో, మొదటిదానికి సంయమమూ ఉదాత్తతా స్వభావమైతే, రెండవదైన ఉపజ్ఞకు, శుష్కనియమోల్లంఘనం జేయజూచే స్వతంత్రమూ, లోకమంతటినీ ఆకళించి, తనది చేసికొనే ఔదార్యమూ అలవడుతవి. శిష్టాచారానికి స్వయంగానే గౌరవ ముంటుంది. నవీనాచారం స్వయంకృషిచే గౌరవాన్నీ, లోకామోదాన్నీ సాధించుకొంటుంది. పరంపరగా వచ్చే ధర్మాల కభిముఖంగా నడిచే దొకటీ, కొత్తగా తన కనుకూలమైన బాటలు వేసికొని లోకాన్ని తనదారికి త్రిప్పికొనజూచే దొకటీ. అదివరకే ఉరకట్టిన క్షేత్రాలలో పంట పండించుకొంటూ సుఖజీవనం చేస్తుంది సంప్రదాయం. బీటినేలలు భేదించి సాగు క్రిందికి తెస్తుంది స్వాతంత్ర్యప్రియమైన ఉపజ్ఞ. మొదటిది శ్రమ లేని సుఖజీవనం కోరితే రెండోది స్వతంత్రవ్యక్తియందు లభించే ఆయాసమందే సుఖోపలబ్ధిని పొందుతుంది.

ఈ రెండు ప్రకృతులు మేళవించటంవల్ల ఒక క్రొత్త సంప్రదాయానికి మార్గ మేర్పడింది. పాండిత్యప్రకర్ష దానికి గౌరవాన్ని సంపాదించింది. సభారంజకత్వం దానికి లోకానుమోదాన్ని సమకూర్చింది. ఉభయులూ ప్రతిభావంతులు కావటంవల్ల, ఒకరి సుగుణా లొకరికి సులభంగా సంక్రమించి, దాంపత్యంవంటి స్నేహబంధమునుండి ఒక్కరూపే తాల్చిన కావ్యసృష్టిగా పరిణమించినవి. తిరుపతిశాస్త్రిగారి ఉదారభావ బంధురమైన రీతికి వేంకటశాస్త్రిగారి ప్రసన్నగంభీరమైన సౌలభ్యం తోడు కావటంవల్ల కైశికీవృత్తిప్రధాన మైన కవితాపాకం ఆవిర్భవించింది. పరస్పరం పెనవేసుకుపోయిన ఈ గుణాలు క్షీర నీరన్యాయం పొంది, వేరు చేసి చూడగోరే వారిబుద్ధి కందకుండా సరససమ్మేళనాన్ని భజించినవి. [illegible]ంతన మంచు కనుముక్కుతీరులలో, న[illegible]కలో, స్వభావంలో, తలిదండ్రులలో ఒకొక్కరి పోలికలు వేరుగా కొంతవరకు గోచరించినప్పు

టికి, విడదీయరాని ఉభయగుణసామంజస్య మేదో కనిపిస్తూ ఉండనే ఉంటుందిగదా!

ఈ యితరేతర గుణసంక్రమణం కవిత్వాలయందే గాక స్వభావములయందుగూడ వారికి ప్రాప్తించుట చూస్తే 'ఆరు నెలల సహవాసం చేస్తే వారు వీరవుతా'రనే సామెత స్మృతికి వస్తుంది. శిష్టకుటుంబంలో పుట్టి, భయభక్తులతో పెరిగిన తిరుపతిశాస్త్రి గారికి రేపటి రోజుమీది దృష్టీ, వెనుకముందుల ఆలోచనా లేని జీవన మలవడటమూ, గాలిగా, స్వతంత్ర్యశక్తితో పెరిగిన వేంకటశాస్త్రి గారికి నియమపూర్వకమూ, దూరదృష్టికలితమూ అయిన జీవనక్రమంగా పరిపాటి కావడమూ చూస్తే వింతగా ఉంటుంది. కాగితం దగ్గరనుంచీ ఎంతో పొదుపుగా వాడుకొనే వేం॥ శా॥ గారికి (ఈ కాగితపు పొదుపు వేం॥ శా॥ గారు డాక్టరు పట్టాభిగారివల్ల నేర్చుకొన్నది కాదుసుమండీ! ఒక్క కాగితాన్ని డాక్టరుగారు రెండుసార్లు వాడితే శాస్త్రిగారు నాలుగుసార్లు వాడుతారు.) కవిత్వంలో దూబరాతనం కనిపిస్తుంది. బ్రదుకును దూబరా చేసికొనే తి॥ శా॥ గారి కవిత్వంలో పొదుపరితనం కనిపిస్తుంది. మన సత్త్వశాస్త్రవేత్తలిది న్యాయమే నంటారు. మనం అణచిపెట్టిన గుణాలు ఎలాగో బహిర్గత మవుతవని చెపుతుంది వారి మతం.

అయితే, మన స్వభావాలు మనం చేసే కర్మలయందు వ్యక్త మవుత వంటారు. తి॥ వేం॥ కవులకవిత్వాలు చూస్తే ఆమాటా నిజమే ననిపిస్తుంది. వేం॥ శా॥ గారిది ఆడంబర మెరుగని సరళస్వభావం. వారి వేష భాషలుగూడా అటువంటివే. ప్రభాకరశాస్త్రిగారు చెప్పినట్లు—వారికి 'కొల్లాయిగుడ్డలు వాడవేడుకా, లొల్లాయి పదములు పాడవేడుకా'. తి॥ శా॥ గారి వేషభాషలలోనూ, వర్తనంలోనూ కొంత ఠీవీ, దర్పమూ ఉండేవి. ఈ గుణాలు వారి కవితాశైలులందుకూడా కనిపిస్తవి.

"హరిదశ్వపూజాపరాయణత్వ ప్రసం
గమువాడు తండ్రి వేంకటవధాని
ఆజన్మధర్మవిధ్యధ్యాపకత్వ మిం
పగువాడు గురువు బ్రహ్మయ్యశాస్త్రి
గోచిపెట్టకమున్న కోమల కవిత చె
ప్పిన వాడు సహపాఠి వేంకటకవి.
లలితగుణనిధి వేంకటలక్ష్మి పత్ని
కలితకవితావిలాసిని వలపుసాని
ఉండుగ్రామమ్ము జల్లిలో నెండగండి
పేరు తిరుపతి పండితులార నాకు." (తి॥ శా॥)

"పెద్దకవీంద్రుడై పేరు చెందినవాడు
పిన్నముత్తాత నరసన్నగారు
ప్రతిలేని సంపత్తి పరిఢవిల్లినవాడు
తాత వెంకన్న విఖ్యాతికరుడు
....
తండ్రి కామయ్య సత్యనిరతుండు
తదనుగుణ ప్రవర్తన కల్గి వర్తించు
సాధ్వి చంద్రమ్మ మజ్జనని, ఏను
వేంకటేశుండ, లక్ష్మి నా వెలది, కులవి
ధమ్ము వెల్లను పిన్నముత్తాత తనదు
గ్రంథముల విస్తరించె నా కన్న, ఇంటి
పే రెరుగజెప్పెదను చెళ్లపిళ్లవారు" (వేం॥ శా॥)

ఈరెండు పద్యాలూ వారిద్దరి స్వభావాలకూ అద్దముల వంటివి. ఉన్న సత్యాన్నే శైలితో రంగరించి ఠీవిగా, అందంగా చెపుతుంది మొదటి పద్యం. ఉన్న దున్నట్లుగా సత్యాన్ని చెప్పేది రెండోది. తలిదండ్రుల పేర్లు మున్న గునవి చెప్పటానికి ఠీవి యెందుకు అన్నట్లుగా ఉంది. పైగా సీసపాదాలలో చివరదానిలో చివరి గణం దగ్గర 'ఏను' అనే విరుపు చూడండి. వచనంలో చెప్పవలసింది పద్యంలో చెప్పాను అన్నట్లుగా.

శైలీప్రధానంగా, ఠీవిగా చెప్పినప్పుడుగూడా వేం॥ శా॥ గారు పదా లాట్టే ఏరుకోకుండా, చేతికి వచ్చినట్లు చెప్పివేస్తారు. చూడండి:

"శాంతింపంగదవోయి! దుస్సల తనూజాతుండు మున్ క్రీడివి
క్రాంతిన్ దా విని యేమి చేసె? కురువీరవ్రాతమున్ గాంచుపై
గంతుల్ మానడె యుత్తరుం డటులె కంగారైన యివ్వారిపై
కంతుద్వేషి శిరస్సరద్వరఝురీకల్లోలముల్ నింపెదే!"

దీనికి తిరుపతిశాస్త్రిగారి జవాబు చూడండి. పద్యాన్ని వారెలా తీర్చి దిద్దుతారో!

"శాంతింపంగదవోయి యంచు గడు వా
త్సల్యమ్ము పెంపార మీ
యంతశ్శాంతి వచించెగాక కలరే!
ద్యావాపృథివ్యంతరా
శాంత వ్యాపకసుప్రసిద్ధగురుశి
ష్యన్యాయవిచ్ఛేదివా
గంతేవాసికృతాపరాధసహన
వ్యాపార పారాయణుల్."

వేం॥ శా॥ గారి ఆవేశం పదాలు వెతుక్కునే తెరపి నివ్వక గట్లు తెంచుకొని వచ్చేస్తుంది. తి॥ శా॥ గారి ఆవేశంలో కొంత సంయమ ముంటుంది. 'అంతేవాసికృ[illegible] సహనవ్యాపారపారాయణుల్' అనే చివరి పాదం [illegible]రికి [illegible] హుత్కరించి, పిదప పద్యం ఆరంభ మయిన[illegible] [illegible]॥ గారి [illegible] పనితనమూ, సాపుసంతనలూ ఉంటే, [illegible] వేగమూ, ధారాళత[illegible]ల్ల వచ్చే అంద[illegible] [illegible]ంగా, వారి స్వభావాల [illegible]రూపలకు [illegible] కాని అంతటా ఇలా వేరువేర[illegible] కవి

త్వంలో. వేరువేరు పేర్లతో ఉన్న పద్యాలు గనుక ఇవి, వాటిలోనే నెరిగియున్న వారి స్వభావాలు కనిపిస్తున్నట్లుగా వ్యాఖ్యానించాను, అంతే.

ఇంతవఱకు వ్రాసినదానిలో పొరపాట్లుంటేనూ, హద్దుమీరినట్లూ, అవినయంగా ఉన్నట్లూ ఉంటేనూ శ్రీ మా గురుపాదులు మన్నింపగలరు. వారి ఔదార్యమూ, వాత్సల్యమూ ఎరిగినవాణ్ణి గనుక సాహసించి ఇంతదూరం తోచిన ముక్కలు వ్రాశాను. మా గురువు లనే అభిమానమూ, పక్షపాతమూ లేకుండా నాకు తోచిన సత్యాన్ని చెప్పాలనే ప్రయత్నం తప్ప ఇతరము లేదిందులో. ఇంకా, పద్యం చదవటంలో వేం॥ శా॥ గారు పెట్టిన నూతనమార్గమూ, శ్రోతల నెన్నాళ్లయినా ముగ్ధులను చేసి కూర్చో పెట్టే శాస్త్రిగారి సరస ప్రసంగ చాతుర్యమూ—

"ప్రతిఘటించిన ఎంతవాడైన లక్షింప
మనుకూలుడగువాని కణగియుందు"

మన్నట్లు ప్రతిపక్షభయంకరమూ, ఆశ్రిత సులభమూ అయిన వారి స్వభావమూ—వీటి యన్నిటినిగూర్చి వివరించుట కిట చోటు చాలదు. ముఖ్యంగా వారి సత్యప్రియత్వమునుగూర్చి, ఆ సత్యం కొఱకై వారికి సంఘటిల్లే కలహములనుగూర్చి ఇచట ప్రస్తావించ లేకపోతి నని విచారిస్తున్నాను. ఎందుచేతనంటే—శాస్త్రిగారు కలహప్రియు లనీ, కోపిష్ఠు లనీ లోకం అనుకోవటం కద్దు. ఇంతకంటే అపప్రథ మరియొకటి యుండదు. సత్యంకొఱకు, స్వీయ యశోరక్షణంకొఱకు వారు చేసిన పరిశ్రమను లోక మేనాటికైనా గుర్తించక పోదు.

శాస్త్రిగారి విద్యాకుటుంబం చాల పెద్దది. ఆంధ్రసాహిత్యలోకంలో కృతప్రతిష్ఠులైన ప్రత్యక్షశిష్యు లలా ఉండగా, ఏకలవ్యప్రాయమైన శిష్యగణ మాంధ్రదేశ మంతటా ఆవరించి యున్నది. నేటి కవికుల మంతటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వారి గురుతాముద్ర అంతో యింతో ఉండే యుంటుంది. 'నాకు పుస్తకపు బుత్రులు'అని మాత్రమే చిరకాలం చెప్పికొని సంతోషపడుతూ వచ్చిన శాస్త్రిగారు సంతానవంతులై, మనుమలనూ మనుమరాండ్రనూ ఎత్తికొన్నారు. పరుల ఋణం తమమీద ఉంచుకోకుండా తమకు చేతనైన కవితాప్రతిఫలం ముట్టజెప్పుతూ, ఉన్నంతలో తుష్టి జెందుతూ, అయిదేండ్ల క్రిందటివరకు—కడియంలో ఉన్నన్నాళ్లూ, ఆ గ[illegible] తమ్ము విడిచి[illegible]యేగే వర[illegible]—అతిథి అభ్యాగతుల నాదరి[illegible] పూర్ణకాములు వారు.

అరవై యేళ్లకు పూర్వమే పట్టిన కలం—ఎనుబదేండ్ల వయసున గూడా దించకుండా, ధారణాశక్తీ, వాదకౌశలం, వక్రోక్తి చాతుర్యం ఏమాత్రమూ తగ్గని రచనలు చేస్తూ 'కవనార్థ మ్మునయించితిక' అన్న పలుకు సార్థకం చేసుకొంటున్నారు. శల్యమాత్రావశిష్టమై, మంచంమీదినుంచి దిగుటకుగూడా ఓపిక లేని స్థితిలో ఉన్న ఆ బడుగు దేహంలో ఇంకా సారస్వతజ్యోతి వెలుగుతూనే ఉండటం చూస్తే ఆశ్చర్యం కల్గుతుంది. 'వడివడిగ ముత్యముల రీతి వ్రాయ నేర్చు' అని చిన్ననాడు చెప్పినమాట తథ్యంగా, నేటికీ ఆ మంచంమీద పండుకొనియే, ఒక్క అక్షరం తప్పు పోకుండా, సన్నగా, విడివిడిగా, తమరచనలతో కాగితాలు నింపుతూ 'రచన చేయని దినం నాకు దుర్దిన' మని పలుకుతూ, యశోరక్షణంకొఱకు విక్రమిస్తూనే ఉన్నా రా కవిభీష్ములు.

చైనాలోయుద్ధం, రష్యాలో కమ్యూనిజం, హరిజనుల ఆలయప్రవేశం, రజాకార్ల దుండగాలూ, ఒక టేమిటి—లోకవృత్త మంతటినీ ఆకళిస్తూ ప్రతివిషయాన్ని గూర్చీ తమకు తోచిన మాటలు వచనంలోనో, పద్యంలోనో నిబద్ధిస్తూ, లోకంలో తమకు గాని దేమీ లే దన్నట్లుగా, అన్నిటినీగూర్చి తమ అభిప్రాయం చెప్పవలసి యున్న దన్నట్లుగా, నేటికీ వారు పరితాపపడడం చూస్తే కవి జగత్కుటుంబకు డనేమాట నిక్కమని తోస్తుంది.

మిత్రులు కృష్ణశాస్త్రిగారు వెనుక నొక చక్కని మాట చెప్పారు. పదియేళ్లక్రిత మొకసారి శాస్త్రిగారు కాకినాడలో కృష్ణశాస్త్రిగా రింట అతిథులుగా నున్నారట. శాస్త్రిగా రలా తమ యింటిలో ఉంటే, నన్నయ మొదలుకొని తమ బాబయ్యలవఱకు ఉన్న మహాకవు లంతా అచట విజయంచేసి ఉన్నట్లుగా ఉన్న దన్నారు కృష్ణశాస్త్రిగారు. దుర్గాక్షేత్రమైన విజయవాడను తమ ఉనికిచే సారస్వతక్షేత్రం చేస్తున్న శాస్త్రిగారి నిటీవల కృష్ణశాస్త్రిగారూ, నేనూ దర్శించబోయినాము. మద్రాసుప్రభుత్వం ఆస్థానకవిపట్టంతో ఎవరినో గౌరవించబోతున్న దని మేము ప్రస్తావన చేశాము. శాస్త్రిగా రంతట చిరునవ్వు నవ్వి, తాము పండుకొన్న మడతమంచం వైపు చేయి చూపెట్టుతూ "ఇదిగో నా కవితాపీఠ" మన్నారు. అవును. వారు ఆర్జించుకొన్న కవితాపీఠం వా రెక్కడుంటే అక్కడే భద్రంగా ఉంటుంది.

ఆంధ్రబృందావనీవీథులందు మొరసె
మురళియై నీదు కంఠమాధురులు, నీదు
శాసనము తెల్గునుడి శిరసా వహించె
ఆంధ్రకవిపరమేష్ఠి! నీ కగుత జయము.

కమండలువు

శ్రీ బెళ్లారి శ్రీనివాసమూర్తి

తపము చాలింపుమోయీ
    ఏకాంతవాసివై
యీ యరణ్యములోన
ఏకాగ్రతను జెంది
యెంత కాలము గడచె
తపము చాలింపుమోయీ
    నీకోర్కె
సఫలతను జెందె కనుమోయీ

2

తపము చాలింపు మోయీ.
    వాసంత కోకిలము
కూసె మధురమ్ముగా
నీ సుధానమయాన
నీ సుకృతి ఫలియించె
తపము చాలింపుమోయీ

3

నీ తపోవేళలో
నీకు సహవాసినై
    నీ సేవ యొనరించె
    నీ కమండలువులో
నెగసె నమృతప్రభలు
తపము చాలింపుమోయీ
    నీ కింత
దప్పి దలగిన దాత్మ తలచి కనవోయీ!

అలనాటి

తెలుగులు - తెలుగు ఉద్యమాలు

శ్రీ కపిల కాశీపతి

తూర్పుపడమరలుగా విశాఖపట్నం మొదలు వికారాబాదు వరకూ, ఉత్తరదక్షిణాలుగా పెన్గంగ మొదలు పెన్న జన్మ తీర్థంవరకూ ప్రచారంలో వున్న భాష తెలుగు, లేక తెనుగు. ఈ దేశాన్ని ఆంధ్రదేశమనీ, దేశాన్ని బట్టి భాషకూడా ఆంధ్రభాష అనీ వాడుకున్నారు. మంత్రశాస్త్రప్రకారం "ఆంధ్ర" "తెనుగు" అనడం ప్రశస్తం అంటారు శ్రీ భావరాజు వేంకటకృష్ణారావుగారు. చివరికి ఏమన్నా ఈ 'ఆంధ్ర' శబ్దపరీక్ష ప్రారంభిస్తే గ్రంథం పెరగడంతప్ప పర్యవసానం ఏమీ తేలదు. ఒక్క విషయం మాత్రం రూఢిగా తెలుస్తుంది. ఆంధ్రులు ఎప్పుడూ తెనుగే మాట్లాడలేదు.

ఋగ్వేదంలో చెప్పబడిన ఆంధ్రులు, రామాయణంలో పేర్కొన్న ఆంధ్రులు, యుధిష్ఠిరచక్రవర్తిపట్టాభిషేకానికి ఇంద్రప్రస్థం తర్లివెళ్లిన ఆంధ్రరాజు—వీరంతా విశ్వామిత్రసంతతివారని ఒక మతం. భాగవతఆధారప్రకారం సుతపుడి వంశీయుడైన బలి కుమాళ్లు అంగ, వంగ, కళింగ, సింహళ, పుళింద, ఆంధ్రులలో ఆఖరివాడు పరిపాలించిన దేశం గనుక ఆంధ్రదేశమైనది. ఈ భాష అంధకారశబ్దంలోంచి వచ్చిందని మరికొందరు. ఆంధ్రభాషలో సూర్యభగవానుణ్ణి ఆరాధించి, పోయిన కళ్లు తెచ్చుకుని, అంధకారంలోంచి ప్రకాశంలోకి వచ్చిన వోరాజుగారి మూలంగా ఈ పేరు వచ్చిందని మరో కథ.

తెలుగు, తెనుగు శబ్దాలకికూడా ఇటువంటి వాదప్రతివాదనలు వున్నవి. ఎన్ని వాదాలు పెంచినా ఈ ఆంధ్రులు తెనుగు మాట్లాడడం, వ్రాయడం ఎప్పుడు ప్రారంభించారో తెలియదు. భాషాతత్వవేత్తలు ఈ భాష పుట్టుపూర్వోత్తరాల విషయంలోగాని, స్వరూప నిర్ణయంలోగాని ఒక నిశ్చితాభిప్రాయానికి ఇంకా రాలేదు. బిందుజనితమైన లిపిస్వరూపం చూస్తే బౌద్ధయుగంలో, ఆంధ్రులు దేశాంతరసామ్రాజ్యని- [illegible] లో ఇది ప్రచారంలోకి వచ్చివుండాలి. [illegible], బర్మాభాష, మరికొన్ని తూర్పుఆశి[illegible] [illegible]పమే కలిగివున్నవి. ఒక నా[illegible] [illegible] సంస్కృతితో విలసిల్లినది. ఆ[illegible] [illegible]లు. కర్ణాటాంధ్రభాషలూ,

స్థూలంగా ఒక్క విషయంమాత్రం తెలుస్తుంది. అటు ఆర్యులికీ, ఇటు ద్రావిడులకీ మధ్య వున్న జాతిగనుక తెనుగుజాతి ఆర్య-ద్రావిడజాతి అని. భాషకూడా ఆర్యద్రావిడసమ్మేళనం. ద్రావిడంలో పుట్టింది. సంస్కృతంలో పెరిగింది. పెంచిన ప్రేమే పెంచుకుంది. తెనుగుపిల్ల షోకులాడి. సంస్కారాభిలాషిణి. దేశదేశాలూ తిరిగి కొత్త షోకడలు నేర్చినది. అరేబియానించి అత్తరులు, పారశీకంనించి గులాబులు, పాశ్చాత్యదేశాల్నించి పన్నీరు తెనుగు రాజులు తెనుగుపిల్లకు కానుకలుగా తెచ్చారు.

పాకపద్ధతిలో తెనుగువారి పోపు, లేక తాళింపు, విశిష్టమైనది. ఇన్ని వస్తువు లెవరూ వాడరు. మొదట్లో ఇంత ఘాటూ, తర్వాత ఇంత సువాసనా, ఆఖరికి ఇంత కమ్మదనంకూడా మరి దేనికీ లేవు. అల్లాగే భాషాపరిణామంలోకూడా తెనుగుభాషకి వో విశిష్టత వున్నది. భాషాభాండారం తూర్పారబడితే వట్టి పోపుల పెట్టె. కలిపి తాళిస్తే కమ్మని వంటకం. భాషలాగే జాతీ, దేశమూనూ. అన్నీ అరలు. రాజకీయంగా ఒకటిరెండు శతాబ్దాల క్రితమే మూడు చెక్కలైనా ఆ ప్రత్యేకత నిల్చిపోయినది. ఇవన్నీ కలిపి తాళించగలిగిన పాకశాసనుణ్ణి తల్చుకుంటే నోరూరుతుంది.

ఈ తెలుగుల తత్వం ఏమిటి? వ్యక్తిత్వం ఏమిటి? ఉద్యమాలేవి? వాటి కేవి లక్ష్యాలు? లభించిన సిద్ధు లేవి?

ఆంధ్రులలోంచే తెలుగులు వచ్చారు గనుక, ఈ చర్చలో ఆంధ్రుల్ని విడిచిపెట్టడానికి వీలులేదు. ఆంధ్రశబ్దోత్పత్తి విషయం పుట్టిన కథలన్నిటిలోనూ వుండే వ్యక్తుల విషయం మనకి అంతగా తెలియదు. ఒక వాదనప్రకారం మూలపురుషు డనే విశ్వామిత్రుడి సంగతి కొంత తెలుసును. పురాణవ్యక్తులలో విశిష్టుడైనవాడూ, విచిత్రమైనవాడూ విశ్వామిత్రుడు. వో తల్లి సహజస్వార్థంవల్ల, కూతురు త్యాగబుద్ధివల్ల, మొత్తానికి ఇద్దరూ కలిసి చేసిన పొరబాటువల్ల, క్షేత్రభ్రష్టమైన మహాబీజోద్భవుడు విశ్వామిత్రుడు. ఆ పొరబాటు పర్యవసానమే పరశురాముడుకూడాను. ఇద్దరూ విపరీత వ్యక్తులే.

విశ్వామిత్రుడికి తన కులగురువైన వశిష్ఠుడిమీద విపరీతమైన గౌరవం. అంతవాణ్ణి కావాలని మహదాశయం. ఆశయసిద్ధికోసం

ఉత్కృష్టమైన దీక్ష. అందాకా కక్ష సాధించి బ్రహ్మర్షి ననిపించుకున్నాడు. బ్రహ్మసృష్టికి ప్రతిసృష్టిచేసినాడు. వంకాయ, గోంగూర మొదలైనవి ఈయనసృష్టిలో వని గోదావరీతీరబ్రాహ్మణులు ఈ కాయగూరలు పితృదినాలలో వుపయోగించరు. ఇవి రెండూ తెనుగువారికి ఇష్టమైన వస్తువులు. విశ్వామిత్రుడు ప్రథమ అబ్రాహ్మణోద్యమసంస్థాపకుడు. బ్రహ్మజ్ఞానం సాధించి లోకానికి గాయత్రీమంత్రం ప్రసాదించినాడు. తెనుగుబ్రాహ్మణేతరోద్యమంకూడా ఈ పంథాలోనే నడుస్తోంది. దాక్షిణాత్యోద్యమంలా బ్రాహ్మణదూషణకి పాలుబడక బ్రహ్మజ్ఞానసాధన ప్రారంభించి యజ్ఞోపవీతం ధరించినది. తెనుగు వ్యక్తిత్వంలో విశ్వామిత్రం చాలా వున్నది. తెనుగువారికి ఆయనదీక్ష అంతగా రాకపోయినా ఆయనకక్షమాత్రం మిగిలిపోయింది. ఫలం విశ్వామిత్రసృష్టిలోదే; త్రిశంకుస్వర్గం.

పురాణయుగంలో విశ్వామిత్రుడితర్వాత పరిశీలించవలసిన వారు అంధ్రదేశవాసులైన వ్యక్తులు. "రామాయణములో వానరులు ఆంధ్రులా" అనే పాతశీర్షిక జ్ఞాపకం వస్తున్నది. కిష్కింధ అంధ్రదేశభాగం గనక ఈ విషయం ఆలోచించవలసినదే. కిష్కింధాపురీవాసుల కున్న గుణాలు కొన్ని మనకు లేకపోలేదు. వీరిలో ముఖ్యులు వాలిసుగ్రీవులు. వారి బంటు హనుమంతుడు. వాలిసుగ్రీవులు స్త్రీవిషయంలో తగాదాపడ్డారు. బలవంతులు. అన్నదమ్ముల కక్షలు సాధించుకున్నారు.

హనుమంతుడు పంచభూతాలలో వాయుపుత్రుడు. బ్రహ్మచారి. చిరంజీవి. ఈయన ఆంధ్రుల అభిమానదేవుడు. మన దేశంలో వున్నన్ని ఆంజనేయదండకాలు మరెక్కడా లేవు. ఇంత విరివిగా ఆంజనేయపూజకూడా లేదు. తమిళులు సుబ్రహ్మణ్యస్వామిభక్తులు. మళయాళదేశస్థులు అనంతపద్మనాభస్వామిని కొలుస్తారు. పురాణయుగంలో విషయాలు చర్చించేప్పుడు పురాణాలే మనకి ఆధారం, అధికారం. అది వ్రాతగాని, పుక్కిటిపురాణంగాని. వాయుపుత్రభక్తులైన అంధ్రులికి వాయుభూతభాగం ఎక్కువగా సంక్రమించడం సహజం. హనుమంతుడు శ్రీరామభక్తుడు. నమ్మిన బంటు. వెట్టి చాకిరీ చెయ్యడంలో సాటిలేనివాడు. తన స్వామికిమల్లేనే ఆయనకూడా తనవిషయం ఎప్పుడూ చూసుకోలేదు. ఇవన్నీ తెలుగు లక్షణాలే. తెనుగువారు నమ్మిన బంట్లుమాత్రం కారేమో ననే సందేహం తోచవచ్చును. కొన్ని గుణాలు వికటించడంకూడా తెనుగుతనమే.

ఇక విలక్షణాలు. చూసి రమ్మంటే కాల్చిరావడం; కొమ్మ తెమ్మంటే కొండ మోసుకురావడం; అవసరానికి ఆలస్యంగా రావడం. ఈ ఆఖరి అవగుణమే హనుమంతుడికి లేకపోతే, అంధ్రదేశమే భారతదేశంలో ముఖ్యభాగమై, స్వతంత్రభారతకేంద్రం గోదావరీతీరాన్నో, గోస్తనీతీరాన్నో వుండేది. రాజమహేంద్రవరం, ఆ నగరమహాప్రజలు హనుమంతుడి వుసురుపోసుకుని అణగారిపోవడం తెలిసిన విషయమే. నిజానికి హనుమంతుడు శ్రీ రాముడిఅభిలాషప్రకారం తెల్లవారకముందు కోటిలింగాలూ తీసుకొస్తే కాశీక్షేత్రం గోదావరీతీరాన్నే వెలిసివుండేది. అల్లా ఎందుకు చేస్తాడు? తొంభైతొమ్మిదిలక్షల, తొంభైతొమ్మిదివేల, తొమ్మిదివొందల, తొంభైతొమ్మిది లింగాలు తెచ్చి వూరుకుంటాడు. అందుచేత కోటిలింగక్షేత్రం అని పేరుతప్ప ప్రభావం ఏది? ఫరవాలేదు, ఆఖరి లింగం వీరేశలింగం అన్నారు ఒకరు. నిజమే కూడాను. ఒక్క రాజమహేంద్రవరాని కేమిటి, అంధ్రక్షేత్రానికే ఆయన ఆఖరిలింగం.

రామాయణకాలంలోనే పేరుపొందిన అంధ్రవ్యక్తి శబరి. ఆమె తెనుగుతల్లి. అభ్యాగతి అయిన శ్రీరామచంద్రమూర్తికి అతిథ్యం ఇచ్చింది. శ్రీరాముడికి పూర్వం ఆ దారిని వచ్చినవారికి చాలా మందికి ఆమె భోజనం పెట్టివుంటుంది. ఆ విషయం గ్రంథస్థం మాత్రం కాలేదు. తెనుగుస్త్రీలకి భోజనం పెట్టడం అంటే చాలా సరదా. పేరుకి కాశీలో వెలిసిందిగాని అన్నపూర్ణమ్మ అసలు తెలుగుతల్లి. తెనుగమ్మలికి సంతర్పణ అంటే సంతోషం. పది మందికి వడ్డించాలి. రేషను వున్నా సరే లేకపోయినా సరే. అన్నపూర్ణమ్మపేరు మన దేశంలో వాడినంత విరివిగా మరే దేశంలోనూ వాడరు. డొక్కా సీతమ్మగారు, మంగళగిరి బాలాంబగారు లోకప్రసిద్ధులు. ఈ లక్షణం శబరిలో ఆనాడే కనబడింది.

భారతయుగంలో అంధ్రులికి అట్టే ప్రాముఖ్యం లేదు. అందుకనే కాబోలు అంధ్రులికి భారతంమీద అంత అభిమానం. ఇతర రాష్ట్రాలలో రామాయణానికే ఎక్కువ గౌరవం. భారతకథ జరిగిన దేశంలోకూడా ప్రజాజీవనంలో భారతగాథ ఎక్కలేదు. కర్ణుడిలో తెనుగుఛాయలు వున్నాయి, కాని ఆయన తెనుగువాడు కాడు.

చరిత్రయుగంలో అంధ్రులు ఆదినించీ బౌద్ధులు. గౌతమబుద్ధుడుకూడా బ్రాహ్మణేతరోద్యమసంస్థాపకుడే. బౌద్ధమహాయుగంలో అంధ్రులు భారతదేశంలోనే కాదు, యావత్తు ప్రపంచంలోనూ గొప్పవారు. ఈ యుగంలోనే బహుశః తెనుగుభాషకూడా అవతరించివుంటుంది. ఈ యుగంలో గొప్ప అంధ్రవ్యక్తి నాగార్జునుడు. ఈయన అపరబుద్ధుడు. హీనయానబౌద్ధానికి ప్రతిగా మహాయానబౌద్ధం స్థాపించిన ప్రసక్త. తెనుగువారు సంస్కారులు. వారికి కొత్త వింత, పాత రోత అయినా, పాతకొత్తల మేలుకలయికకోసం పాటుపడ్డవారు. ఏ ఉద్యమంగాని, వస్తువుగాని సంస్కరించి ఉపయోగిస్తారు. బౌద్ధంకూడా సంస్క[illegible] ప్రచార[illegible] చేశారు. నాగార్జునుడు జగత్ప్రఖ్యాతి గాంచిన [illegible] ఆయుర్వేదాచార్యుడు. తెనుగువారు శ్రీ[illegible]

బౌద్ధయుగంలోనే కృ[illegible] గా[illegible] స్న
ప్రాంతంనించీ, తూర్పుఖండా[illegible] ధ
బౌద్ధులు మతప్రచారం చేశా[illegible]

రాజ్యాలు స్థాపించారు, అంతర్జాతీయవ్యాపారం చేశారు, విద్యా విజ్ఞానవ్యాపకం చేశారు, లోకాద్భుతకరమైన శిల్పసృష్టి చేశారు. ఆనాడు ఆంధ్రదేశం ఆశియాఖండానికి శిరోమణి. బర్మా, సయాం, ఇండోనీసియా, చీనా, జపాను దేశాలలో బౌద్ధధర్మసంస్థాపన చేసినవా రంధ్రులు. బర్మాలో తైలంగసామ్రాజ్యనిర్మాణం చేసినవా రంధ్రులు. సుమత్రా, జావా, బోర్నియోద్వీపావళిలో వలసరాజ్యం ఏర్పాటుచేసినవా రంధ్రులు. తూర్పున చీనాతో వ్యాపారంచేసి చీనిచీనాంబరాలు తెచ్చినారు. పశ్చిమాన ఈజిప్టు రోమకసామ్రాజ్యాలతో నౌకావ్యాపారం చేసి తెనుగువస్త్రాలు పాశ్చాత్యరాణులకి కట్టబెట్టినారు. బౌద్ధధర్మం శిలాక్షరాలతో లిఖించడానికి అజంతా, అమరావతి, నాగార్జునకొండ, సాంచిక్షేత్రాలలో అపూర్వకళానైపుణ్యంతో శిల్పసృష్టి చేసినారు. ధాన్యకటకవిద్యాలయం తెనుగుతీర్థం. ఆనాడు తెనుగుభూమి వజ్రభూమి. కోహినూరు తెనుగువజ్రం. అసలు ప్రపంచంలో గొప్ప వజ్రాలు చాలావరకు తెనుగువే. దక్షిణాఫ్రికావజ్రగనులు రాకపూర్వం అంతర్జాతీయ వజ్రవాణిజ్యానికి కేంద్రం తెనుగుదేశంలో గోలకొండ.

దేశదేశాంతరాలలో ప్రజాసామాన్యంఆదరం, ప్రభువుల పోషణ సాధించిన బౌద్ధమతప్రాబల్యంముందు వేదమతం పోషణ లేక క్షీణించినది. ఆ సమయంలో గోదావరీతీరవేదబ్రాహ్మణకుటుంబాలు కొన్ని పశ్చిమతీరానికి వలసపోయినవి. వీరే నంబూద్రీ బ్రాహ్మణులైనారు. శంకరాచార్యుడు నంబూద్రీ.

కాలక్రమేణా ఆనాటి బౌద్ధానికి తెనుగువాసన పట్టి తేజం తగ్గిపోయింది. బౌద్ధానికి శాక్తేయం కలిసి పంచమకారాలు ప్రచారంలోకి రాగానే, మహాముద్రదీక్షలో విహారాలలో స్వేచ్ఛావిహారం, ఆరామాలలో రామావిలాసం ప్రబలినవి. తెనుగువారి సుగుణాలు రసం, రాగం బౌద్ధసన్యాసుల్ని ఆవేశించినవి. తలలు బోడులే గాని తలపులు బోడులు కాలేదు. అవి చిగిర్చినవి. పుష్పించి ఫలించినవి—చివరికి పాపం పండినది.

ఈ దుర్దశ చూసి తెనుగుజాతి తనకు తానే అసహ్యించుకున్నది. అప్పుడు పశ్చిమతీరానికి వలసపోయిన బ్రాహ్మణులికి వేదమతం పునరుద్ధరించడానికి సదవకాశం కలిగినది. ఆ అవకాశం ఉపయోగించడానికి అవతరించినవాడే శ్రీ శంకరాచార్యుడు. వేదాలకి భాష్యాలు వ్రాసి, ఆసేతుహిమాచలపర్యంతం సంచారంచేసి, దిగ్విజయాలు సాధించి, పీఠాలు స్థాపించి, ముప్ఫైరెండు సంవత్సరాల అల్పవయస్సులో లోకోత్తరమైన మతసంస్కారం చేసిన మహామేధావి.

...చార్యుడు. కర్మ జ్ఞానమార్గాలు

లోకానికి

బ్రాహ్మణమతం పునరుద్ధరించి

నాడు.

...తువు. ఒక నిర్మాణం మరో

ముందు బౌద్ధనిర్మాణం కూలి

పోయింది. ఎంత ఆవేశంతో, ఎంత దీక్షతో, ఎంత చాతుర్యంతో తెనుగునాట బౌద్ధసంస్కృతి నిర్మించారో, అంత ఆవేశంతోనూ, అంత దీక్షతోనూ, అంత చాతుర్యంతోనూ ఆసంస్కృతి నాశనం చేసినారు మనవారు. వూరూ పేరూ లేకుండా, సున్నంలోకి ఎముక లేకుండా, ఆఖరికి ఆ మహాయుగానికి సంబంధించిన అక్షరం లేకుండా సర్వనాశనం చేశారు. కాలదేవతకరుకుదనాన్ని మించిన కాఠిన్యంతో బౌద్ధసంస్కృతి భగ్నంపాడు చేశారు. ఆ బీభత్స చిహ్నాలు నేటి వూళ్ల పేర్లు, నరుకుళ్లపాడు, పెంటపాడు మిగిలినవి పాటిదిబ్బలు, లంజదిబ్బలు. వాటిమీద వెలిసిన శైవ, వైష్ణవ క్షేత్రాలు.

ఆదురంతాలముందు పాంచాలనవకాళీమతావేశం చిన్నపిల్లల ఆట; చేతకాని చచ్చుపెద్దమ్మల ఉబలాటం. శిలలకి వులితో ప్రాణంపోసిన తెనుగుచేతులే వురితో బౌద్ధుల ప్రాణాలు తీసినవి; తిలలు పోసి నూనె ఆడిన గానుగలలో శిరస్సులు నలిగి రక్తం స్రవించినది. పెళ్లి అయిదోరోజుని నాకబలి చేసినంత ఉత్సాహంతో మనవారు ఆ మహాబలి చేసినారు. బౌద్ధుల రక్తంతో వసంతాలాడినారు. ఆనాడు శివమెత్తి ప్రళయకాలరుద్రుడు తెలుగునాట తాండవించినాడు. అశోకచక్రవర్తి ప్రారంభించిన శిలాక్షరప్రచార చిహ్నాలు లేకపోతే, దేశదేశాంతరాలనించి వచ్చిన బౌద్ధయాత్రికుల పొగడ్తలు అన్యభాషలలో లేకపోతే, నిర్జనారణ్యాలలో గుహాంతర్భాగాలలో శిథిలమైపోయిన శిల్పకళ లేకపోతే, ఒకనాడు బౌద్ధం, జైనం తెనుగుసీమలో వెల్లివిరిసిన సాక్ష్యమే వుండేది కాదు. అందుకనే నన్నయకుపూర్వం తెనుగుకవిత్వం వున్నదా లేదా అనే సందేహం కలగడం, ఆంధ్రమహాభారతం ప్రథమాంధ్రకావ్యం కావడం, తూర్పుచాళుక్యులు నూతనసామ్రాజ్యనిర్మాతలు కావడం.

దేశంలో బౌద్ధం క్షీణించినతర్వాత ఆంధ్రుల అంతర్జాతీయ ప్రాబల్యంకూడా క్షీణించినది. పాత లక్ష్యం పోయింది. కొత్త లక్ష్యం దొరకలేదు. ప్రజాసామాన్యానికి పారమార్థికచింత పోయి దుర్దశ సంభవించినది. శంకరుడి సందేశం జనసామాన్యానికి దురవగాహనమైనది. కర్మాధికారం లేని బ్రాహ్మణేతరులికి అది చెందలేదు. అజ్ఞానులైన మూఢుల్ని పొందలేదు. మతగ్రంథాలన్నీ సంస్కృతంలో వున్నవి. ఆ భాష జనసామాన్యానికి రాదు. అందుచేత వేదరహస్యాలు, వేదప్రాశస్త్యం జనబాహుళ్యానికి అందలేదు. అది అందజెయ్యడానికే రాజరాజనరేంద్రుడి పోషణలో వున్న నన్నయభట్టు నారాయణభట్టుసహాయంతో పంచమవేదమైన భారతసంహిత తెనిగించడం ప్రారంభించాడు. ఈ భారతసంహిత ప్రచారం చేసి, ప్రజాసామాన్యంలో వేదమతం పునస్స్థాపన చెయ్యడమే ఉద్దేశం. పండితులికి మాన్యాలిచ్చి, పురాణాలు చెప్పించి, సనాతనమతం దేశీయభాషలో పామరజనానికి అందజెయ్యాలని ప్రయత్నం. భాష తెనుగైనా పద్ధతి సంస్కృతపద్ధతి. భాషాకూడా తత్సమం,

తద్భవం. దీన్నే మార్గపద్ధతి అన్నారు. మతంలో, సంఘంలో, భాషలో, కవితలో సంస్కృతపద్ధతిలో నడిచే ఈ మార్గానికీ, దేశీయ పద్ధతులికీ సరిపడలేదు. సంస్కృతానికి తెనుక్కీ ఈ యుద్ధం జరుగుగుతూనే వచ్చింది. అందుకనే భారతాంధ్రీకరణం రెండువందల ఏభైసంవత్సరాలు పట్టింది. ఈ ఉద్యమం శీఘ్రంగా కొనసాగకపోవడానికి కారణం తెనుగుప్రజల జాతీయత, ఆ జాతీయత రేకెత్తించిన శైవమతం.

బౌద్ధంతర్వాత తెనుగుదేశంలో ప్రజానీకంలో ప్రబలిన మతం శైవం. నిజానికి శైవమే తెనుగుమతం అనాలి. తెలుగు అనే శబ్దమే త్రిలింగలోంచి వచ్చిన దనడానికి మూలాధారం శైవమే. శ్రీశైలం, కాళేశ్వరం, దాక్షారామ అనే త్రిలింగక్షేత్రంతో కూడిన దేశమే త్రిలింగదేశం అన్నారు. ఆ దేశభాష త్రిలింగ భాష. త్రిలింగ తెలుంగు అయినది. అరవ లింకా తెలుంగు అంటారు. తెలుంగు, తెలుగు, తెనుగు అయినది.

శైవం భక్తిప్రధానమైన మతం. సామాన్యజనులకోసం పుట్టినది. నన్నెచోడమహారాజు కాలంలో ఈమతానికి సంబంధించిన వాఙ్మయం తెనుగులో పుట్టినది. ఆయనే కుమారసంభవం సులభశైలిలో తెనుగున రచించినాడు. ఈయనకాలంలోనే వీరశైవమత సంస్థాపకుడు బసవేశ్వరుడు అవతరించినాడు. ఈయనజన్మభూమి కర్ణాటదేశం. కర్ణాటశబ్దం ఆంధ్రరాజులైన శాతకర్ణివంశస్థుల పరంగా వచ్చిన దని ఒక మతం. కర్ణినాడు కర్ణాటకమైనది. బసవేశ్వరుడు బ్రాహ్మణుడు. వృత్తి మంత్రాంగం. ఉనికి కల్యాణకటకం. సాహిత్యసంగీతశాస్త్రజ్ఞుడు. కులతత్వాలతో కుళ్ళిపోయిన వేదమతాన్ని తోసిరా జని, జాతి, కుల, మత వివక్షలు లేని సంఘం సృష్టించదలుచుకున్నాడు. ఆ నిశ్చయఫలితమే వీరశైవం. సంగీతం సాహిత్యానికి సంధించి, దేశీయభాషలో తన సందేశం ప్రజాలోకంలో ప్రచారంచేసి, రాజాశ్రయంతో దానికి బలం చేకూర్చినాడు.

బసవరాజుమతం కర్ణాటకదేశంలో పూర్తిగానూ, తెనుగుదేశంలో కొంతవరకూ పాకింది గాని, తెలుగులు వేదమతాభిమానం విడిచిపెట్టలేకపోయారు. అందుచేత తమ సంప్రదాయానుసారం వీరశైవంకూడా సంస్కరించా లన్నారు. వేదాలకి విరుద్ధమైన వీరశైవం సవైదికం చేస్తేనేగాని వీలులేకపోయినది. ఆర్యద్రావిడ సమ్మేళనం ఎప్పుడూ ఆంధ్రుల కర్తవ్యం. ఈ కర్తవ్యం నెరవేర్చడానికి దాక్షారామలో మల్లికార్జునపండితుడు అవతరించినాడు. వీరశైవమతం వైదికకర్మానుసారంగా సంస్కరించి తెనుగుతత్వానికి అనుకూలంగా చేసినాడు. సంస్కరించబడిన వీరశైవం ఆరాధ్యమైనది. సంస్కారి పండితారాధ్యుడైనాడు. తత్కారణం వల్లనే ఇతరప్రాంతాలలో వీరశైవమైన లింగాయతుమతం నిల్చివున్నా ఆంధ్రదేశంలో ఆరాధ్యం వ్యాపించినది.

ఈ రెండుమతాల్నీ, జాతీయసాహిత్యంద్వారా దేశంలో ప్రచారం చేసినవాడు బసవపురాణకర్త పాల్కురికి సోమనాథుడు; దేశికవితకి మూలపురుషుడు. సంస్కృతం విసర్జించి తెనుగే వాడడం శివకవుల సంప్రదాయం. ఇటువంటి సంప్రదాయంలోంచి వచ్చినవాడే వేమన. రక్తి నెరిగిన ముక్తుడు. కామిగా మోక్షగామి కాగలిగినవాడు. రసవాదంలో సిద్ధిపొంది అది సాంకేతికంగా ప్రచారం చేసినవాడు. తెలుగుసంఘసంస్కారులలో ఉత్తముడు. తన ఉద్యమానికి కవిత ఆధారంచేసుకున్న యోగిపుంగవుడు.

ఇటువంటి దేశీయాభిమానాన్నే సంస్కృతాభిమానులు "తెనుగు మీరిపోవడం" అన్నారు. ప్రతికక్షులు "తెనుగురాని సంస్కృతానికి తెన్నేమిట్రా?" అన్నారు. తెనుగుభాషాచరిత్రలో నాలుగుసార్లు సంస్కృతంతో యుద్ధం జరిగింది. జరుగుతూనే వుంది. ప్రతియుద్ధంలోనూ తెనుగు గెలుస్తూవుంటుంది. నాలుగుసార్లు యుద్ధావసరం రావడం చూస్తే సంస్కృతంకూడా అన్నిసార్లూ గెల్చిం దన్నమాట. యుద్ధం సంధితో ఆగిపోతుంది. గీర్వాణాంధ్రభాషాసంప్రదాయాలు మేళవించి సాహిత్యవేత్తలు సంధిచేస్తారు. ఇది సాధించినవారు తిక్కన, కృష్ణదేవరాయలు, రఘునాథనాయకుడు, వీరేశలింగం. వీరికి మార్గదర్శకులు నన్నయ, పండితారాధ్యుడు. నన్నయ శివం సంస్కరించి సుందరం మేళవించాడు. పండితారాధ్యుడు శివం సంస్కరించి సత్యం మేళవించాడు. సంస్కారం లేకపోతే తెనుగుతనం శివం మాత్రమే.

కాకతీయసామ్రాజ్యకాలంలోకూడా శివమతానికే ప్రాబల్యం వుండేది. బౌద్ధం, జైనం, వేదమతంకూడా వుండేవి. ఆంధ్రదేశంలో వేదమతంమాత్రం ఎప్పుడూ సర్వనాశనం కాలేదు. అణిగిమణిగి వుండి మళ్లీ ప్రచారంలోకి వస్తూవుండేది. మతానికీ సాహిత్యానికీ మాత్రం ఎప్పుడూ సన్నిహితసంబంధం ఉండేది. ఎప్పుడూ మతానికి సాహిత్యం ఉపకరించేది. శైవం వెర్రితలలు వేసే కాలంలో తిక్కన అవతరించి, అద్వైతమతం పునరుద్ధరించినాడు. యజ్ఞంచేసి సోమయాజి ననిపించుకుని, మార్గదేశికవితాసంప్రదాయాలు సంధించి, దేశీయకవితకి ప్రాముఖ్యం ఇచ్చి, భారతాంధ్రీకరణం చాలావరకు సాగించి ధన్యుడైనాడు. ఇదం బ్రాహ్మం, ఇదం క్షాత్రం అనే విశ్వామిత్రప్రతిభ తిక్కనలోకూడా వుండెను.

మహమ్మదీయదండయాత్రలకి తాళలేక అంతరించిన కాకతీయసామ్రాజ్యంతర్వాత హిందూమతానికే అపాయం వచ్చినది. ఈ శిథిలావస్థలో హిందూసామ్రా[illegible] న్నీ పునరుద్ధరించడానికి అవతరించినవాడు [illegible] కాకతీయ శిథిలాలతో విజయనగరసా[illegible] థంలో తెలుగుల ఏలుబడి నిలబెట్టినా[illegible] విజ[illegible]గర ఘట్టం స్వర్ణయుగం. కృష్ణదే[illegible] ష లంటు తెలుగు లెస్స" అనే [illegible]

త్వానికి పునాది వేసినాడు. కృష్ణరాయలు తుళువవంశీయుడు. అసలు తెనుగువాడు కాడు. పరాయివా డిచ్చిన బిరుదు గనుకనే అమూల్యం. ఆయన పరిపాలించిన "దేశంబు తెలుగు". ఆ బిరుదుతో తెలుగువారికి ఆత్మసాక్షాత్కారం అయినది. అటువంటి బిరుదే తెలుగుభాషకి మరో విదేశీయుడు ప్రసాదించినాడు. ఆయన ఆంగ్లేయుడైన బ్రౌను. తూర్పుఖండపు ఇటలీభాష అన్నాడు. తెలుగులాలిత్యము, మాధుర్యము చూసి ముగ్ధుడై ప్రథమనిఘంటు తయారుచేసినాడు. నిజానికి తెనుగులో కొత్త తోవలు తొక్కినవా రెవరూ తెనుగువారు కారేమో! నన్నయ కర్ణాటు డనే వాదన వున్నది. ఆయన్ను పోషించిన రాజరాజుతల్లి, భార్య ద్రావిడులు. అనువాదానికీ, మార్గకవితకీ ఆయన అంకురార్పణ చేస్తే, తుళువదేశీయుడైన కృష్ణరాయలు ప్రబంధరచనకి పునాది వేసినాడు. మార్గపద్ధతిని ప్రథమవచనరచన చేసిన చిన్నయసూరికి ద్రావిడసంపర్కం ఎక్కువ. తెనుగునాట ఆశుకవితాధారలు కురిపించి, ఆధునికాంధ్ర కవిత్వానికీ, ఇప్పుడు నవ్యవచనరచనకీ మెరుగులు పెడుతున్న శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగా రారామద్రావిడులు. నిజానికి తెనుగునాట పుట్టి, తెలుగునాటనే పెరిగి దేశంలోగాని, దేశాంతరాలలో గాని కీర్తి సాధించినవారు లేరు. రాష్ట్రేతరాంధ్రులు, రాష్ట్రభ్రష్టాంధ్రులు పేరు సంపాదిస్తారు. జగన్నాథపండితుడు ఢిల్లీ దర్బారులో పేరు సాధించినాడు. వల్లభాచార్యుడు రాష్ట్రాంతరంలో తన మతం ప్రచారం చేసినాడు. ఈనాడు రాధాకృష్ణపండితుడు దేశాంతరాలలో కీర్తి సాధించిన తర్వాతనే స్వదేశంలో గౌరవం పొందగలిగినాడు. పట్టాభి బందరు వదిలి ఢిల్లీ చేరితేనేగాని రాష్ట్రపతిత్వం పొందలేకపోయినాడు. అసలు వర్తమానకాలంలో అంతర్జాతీయ కీర్తి సాధించిన తెనుగువారు కోడి రామమూర్తి, సి. కే. నాయుడు, జిడ్డు కృష్ణమూర్తి, సర్వేపల్లి రాధాకృష్ణ మాత్రమే. యల్లంరాజు సుబ్బారావుగారు అమెరికాలో స్వర్గస్థులైనదాకా తెనుగువారికి తెలియనే తెలియదు. రష్యాలో ఇంజనీయరు రావుగా రెవరో వున్నా రంటారు. జర్మనీలో వుండి వచ్చిన జ్ఞానానంద స్వామి విషయంకూడా మనకి అట్టే తెలియదు. నాగేశ్వరరావు పంతులుగారికి బొంబాయిలో మొదట లక్ష్మీప్రసన్నమైనది. అత్త ఆశీర్వచనంతో కోడలికి కొత్త నగలు చేయించినారు. ఈ తెనుగు సంప్రదాయానికి కొంతవరకు విరుద్ధమైనవారు పండితారాధ్యుడు, వీరేశలింగం. ఇద్దరూ ఆంధ్రదేశాంతర్భాగంలోనే పుట్టి, పెరిగి మహానుభావు లైనారు.

శ్రీకృష్ణదేవ[illegible]ంతరం, విజయనగరసామ్రాజ్యం క్రమేణా క్షీణించి, [illegible] నాయకరాజుల ప్రభ బలిసినది. దక్షిణయాత్ర ప్రార[illegible]ంచు ఇద్దరు ప్రత్యేకాంధ్ర వ్యక్తుల సం[illegible] నాథుడు, తెనాలి రామ కృష్ణుడు. [illegible] వున్నవి. కట్టుకథలే కా[illegible] శ్రీనాథుడు సమస్తఐశ్వర్యాలూ అనుభవించి చివరికి అష్టకష్టాలు పడి చచ్చిపోతో ఇక స్వర్గంలో కవుల డొక్క చీలుస్తా నన్నాడు. చావుమంచంమీద కూడా ప్రగల్భాలు కొట్టగలిగినవాడు తెనుగువాడే. తెనుగుచింత చచ్చినా పులుపు చావదు.

తెనాలిరామకృష్ణుడు కాళికాదేవిని ఆరాధించి, ఆమె ప్రత్యక్షమైతే, వరాలు అడగడానికి ముందు, ఆమెఅంగసౌలభ్యం చూసి ఫక్కున నవ్వినాడు. మహాశక్తిప్రత్యక్షంలో, పగలబడి నవ్వగలిగినవాడు తెనుగువా డొక్కడే. మేధస్సు, ప్రతిభ వికటించడం తెనుగుసంప్రదాయం. రామకృష్ణుడు వికటకవి.

విజయనగరసామ్రాజ్యానంతరం ఆంధ్రప్రతిభ నాయకరాజులతోపాటు ద్రావిడదేశం వలసపోయినది. విజయనగరానికి దీటైన ఆంధ్రసంస్కృతి మధుర, తంజావూరునగరాలలో ప్రతిష్ఠించి, సంగీతం, సాహిత్యం, నృత్యం, నాట్యకళ, శాస్త్రం, పరిపాలనా దక్షత, శిల్పచాతుర్యం అన్నీ ద్రావిడదేశానికి అంకితమైనవి. రఘునాథరాయలు, విజయరాఘవరాయలు దక్షిణాంధ్రభోజులు. ఆదిలో తెనుగు వెనుకబడి జింజీ, మధుర, తంజావూరు సంస్థానాల ప్రోద్బలంతో సంస్కృతమే ప్రబలినది, అప్పయ్యదీక్షితులు, రత్నఖేట శ్రీనివాసపండితుడు సంస్కృతం పునరుద్ధరించినవారు. కాని ముఖ్యంగా తంజావూరు, మధుర శ్రీజనప్రోద్బలంవల్ల కాబోలు మళ్లీ తెనుగు పరాయిదేశంలో స్వస్థానం సాధించినది. ఆనాడు దక్షిణదేశం పట్టిన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు నలభై లక్షలమంది ఈనాటికీ ఆ దేశంలో వుండి, ప్రజాయుగంలోకూడా రాజ్యచక్రం తిప్పుతున్నారు. ఆహారవ్యవహారాలలో తమిళులే అయినా భాషమాత్రం ఇంకా విడిచిపెట్టలేదు. ఈ దక్షిణాంధ్రులలో మాతృభాష ప్రచారం చెయ్యడానికి తిరునెల్వేలివాస్తవ్యులు శ్రీ సాధు వరదరాజం పంతులుగారు యావజ్జీవం కృషి చేసినారు.

దక్షిణాంధ్రులందరిలోనూ, అసలు ఆంధ్రులందరిలోనూ త్యాగరాజు విశిష్టుడు. త్యాగరాజుప్రశంస వచ్చినప్పుడు మరి ఇద్దరు రాజుల్ని తల్చుకోక తప్పదు. వారు యుద్ధాలు గెల్చి సామ్రాజ్యాలు ఏలిన రాజులు కారు. ప్రజాహృదయసామ్రాజ్యం పరిపాలించే భక్తరాజులు. బమ్మెర పోతరాజు, కంచెర్ల గోపరాజు. ఆంధ్రదేశం నశించి, ఆంధ్రసంస్కృతి రూపుమాసిపోయినా ఈ ముగ్గురు రాజుల కీర్తిమాత్రం ఆచంద్రతారార్కంగా నిల్చిపోతుం దన్నారు శ్రీ పురాణం సూరిశాస్త్రిగారు. ఈ ముగ్గురురాజుల్దీ ఒక ఉద్యమం. అది భక్తి యోగం. సంగీతసాహిత్యసమన్వితం.

పోతరాజు అసలైన, సిసలైన తెనుగువాడు. తెనుగుకృష్ణుణ్ణి గొప్పగా చేసినవాడైనా, అతని అభిమానపాత్రలు ప్రహ్లాదుడు, బలిచక్రవర్తులేమో! మందారమకరందంలో ఆంధ్రహృదయం అక్షరాలా చిత్రించినాడు. తెనుగుహృదయం భక్తిహృదయం అని నిరూపించినాడు. బలిచక్రవర్తి తానేనేమో! శ్రీమహావిష్ణువు మాయరూపంతో ప్రత్యక్షమై తన సర్వస్వం అపహరించ

డానికి వచ్చినప్పుడు, కులగురువు కోపించి శాప మిచ్చినప్పుడు, మాటలనిలకడకోసం, కీర్తికోసం, "ఆదిక్ శ్రీసతికొప్పుపై, తనువుపై, నంసోత్తరీయంబుపై, పాదాబ్జంబులపై, పాలిండ్లపై నూతనమర్యాదం జెందు కరంబు క్రిందగుట మీదై నాదుకర బుంట మేల్గాదె" అన్నాడు. సత్యశీలంలో, త్యాగదీక్షలో, శృంగార హాస్యం. పోతన్నగారి ంలి ఆంధ్రుడు. ఫలం పాతాళలోకనివాసం. పోతన్నకూడా విశ్వశ్రేయస్సుకోసం సృష్టించిన తన కోమలకావ్య కన్యను రాజుల కిచ్చి పడుపుకూడు తినక, శ్రీరామపాదపద్మాల కంకితమిచ్చినాడు. ఆంధ్రుల ఇలవేల్పు శ్రీరామచంద్రమూర్తి ఆదర్శం లోకానికి లోకాద్భుతంగా పునఃప్రదర్శనంచేసిన మహాను భావుడు. ఆనాడు రాజులు నీచులైనారు. మంత్రులు స్వార్థపరులైనారు. ప్రజలు అవినీతిపరులై లంచాలకు మంచములు వేసినారు. మహమ్మదీయసంపర్కంతో, సంఘర్షణతో హిందూసంఘం నీరసించినది. దేశం అభ్యున్నతికి రావడానికి ఆధ్యాత్మికచింతగాని, పరార్థచింతగాని లేదు. అటువంటి ప్రజని మంచిదారిలో పెట్టడానికి మార్గం, బాపుజీ జీవితాంతంవరకు ఘోషించినట్టు రామ రాజ్యసంస్థాపనమే. అవతారపురుషు లందరిలో శ్రీరాముడు ఆదర్శమైనవాడు. ఆయన తనకోసం ఏమీ చెయ్యలేదు. రాముడు ఆదర్శ ప్రభువు. రామరాజ్యం ఆదర్శరాజ్యం. ఆసందేశం ప్రపంచానికి చాటడమే భాగవతాంధ్రీకరణంకర్తవ్యం. పోతనచేతులో తెనుగు తల్లి రాణించినది. తెనుగువాడు సంగీతాభిలాషి. సాహిత్యాభిలాషి. సహజంగా తెనుగువాడొక్కడే పద్యం పాడతాడు. తక్కినవారు చదువుతారు. అందుకని తెనుగువాఙ్మయం సంగీతసాహిత్యం. భక్తి పారవశ్యంలో తెలుగులు రామభజన చేస్తారు. నృత్యం, సంగీతం, సాహిత్యం అన్నీ మేళవించి ఇలవేల్పుని కొలుస్తారు. పోతరాజు లేఖినిలో తెనుగు తీగలుసాగినది. సహజమాధుర్యం సార్థకం చేసుకున్నది. కాని సహజంగా పోతన్న పాటగాడు కాడు.


ఆపాట సాధించినవాడు కంచెర్ల గోపరాజు. గోదావరీతీరాన, గోలకొండరాజ్యపు సరిహద్దులలో ప్రజలు దుర్నీతిపరులై, అరాజకం ప్రబలి, సుంకాలు చెల్లించకుండా విచ్చలవిడిగా వున్న విషమ సమయంలో రాజ్యపరిపాలన ఆ భాగంలో బలపర్చడానికి తానీషా కంచెర్లగోపన్నగార్ని భద్రాచలంతహశీల్దారుగా నియోగించినాడు. ఆలోచించగా గోపరాజుకి ఒకటే మార్గం కనబడినది. ఆ మార్గం చూపించినవాడు భద్రగిరి రాముడు. ప్రజల్ని భక్తిమార్గంలో పెట్టుమన్నాడు. ఆ భక్తితో వినయం, విద్యా, తదితరసుగుణాలూ అలవడి నాగరికులవుతారు. ప్రజల్ని బాగుచెయ్యాలంటే వారిలో ఉత్సాహం, ఉద్రేకం రేకెత్తించాలి. ఉత్సాహానికి ఏదైనా నిర్మాణకార్యక్రమం వుండాలి. ఉద్రేకంవల్ల వినిర్మాణం సాధించవచ్చు. ప్రజలలో భక్తిఉత్సాహం కలగజెయ్యడానికి గోపరాజు వో నిర్మాణం తలపెట్టినాడు. అది పాడైపోయిన భద్రగిరి శ్రీరామాలయం పునర్నిర్మాణం చెయ్యడం. తురకసంపర్కంవల్ల క్షీణించిన హిందూమతం పునరుద్ధరించడంకూడా అయివుండవచ్చు. ప్రజాబలంతో శ్రీరామాలయం పునర్నిర్మాణం చేస్తే తన ఆశయం నెరవేర్తుంది. కార్యక్రమం ప్రారంభించినాడు. కార్యదీక్షలో తాత్కాలికంగా రాజమర్యాద అతిక్రమించి సర్కారుఖజానాలో సొమ్ము కొంత శ్రీరాముడికి కైంకర్యంచేసివుండవచ్చు. బహుశః మహమ్మదీయోద్యోగులు ఆ విధంగా మసీదులు నిర్మించడం నాటి రివాజై వుండవచ్చు. లేదా ఆనాటి తహశీల్దార్లకి ఈ అధికారం వుండివుండవచ్చు. హిందూమత ప్రచారం చేస్తున్నాడనే భయంవల్ల తోటి మహమ్మదీయఉద్యోగులు నేరారోపణ చేసివుండవచ్చు. ఫలితం ఖైదువాసం. శిక్ష అనుభవించినాడుగాని శ్రీరామచంద్రుడి పాదపద్మములు వదలలేదు. చివరికి ఆ సొమ్ము శ్రీరాముని పేరిట ప్రజలంతా కలిసి చెల్లించారో, సహృదయుడైన తానీషా కలగన్నాడో గోపరాజుఆశయం నెరవేరింది. ఆనాటి నించి ఈనాటివరకూ తురకరాజ్యంలో, సర్కారుసొమ్ముతో ప్రతి యేటా శ్రీరామకల్యాణోత్సవం జరుగుతోంది. శ్రీరాముడి జన్మక్షేత్రం అయోధ్యకంటె, ఆయన వనవాసతీర్థం భద్రగిరి ఈనాడు గొప్ప క్షేత్రం. గోపరాజు తన భక్తిపారవశ్యంలో పాటపాడినాడు. రాముని కీర్తించి కీర్తనలు పాడినాడు. తెనుగువారికిమల్లేనే నిందాస్తుతి కూడా చేసినాడు. సంగీతం సహజంగా వెల్లివిరిసినది. కాని పోతరాజుకి లభించిన కవితాపటిమ దొరకలేదు.

ఈరెంటినీ సమపాళ్లుగా సాధించి చరితార్థుడైనవాడు సంగీత సాహిత్యబ్రహ్మ, త్యాగబ్రహ్మం.

ఉత్తరదేశంలో మహమ్మదీయమహాయుగం అంతరించినది. దక్షిణాన నాయకరాజులు, మహారాష్ట్రులు క్షీణించినారు, పాశ్చాత్యులు భారతదేశంలో ప్రవేశించి ప్రబలుతున్నారు. పూర్వసంప్రదాయాలు నశించినవి. అవినీతి పెరిగినది. చదువుకున్నవారు స్త్రీలోలురైనారు. ధనాభిలాషులైనారు. అవినీతిపరులకే రాజాశ్రయం లభించినది. భారతజాతీయత క్షీణించిపోయినది. ఆ క్లిష్ట సమయంలో ప్రజాసామాన్యాన్ని లేవనెత్తడానికి అద్భుతమైన సందేశం, అద్భుతమైన పద్ధతిలో ప్రచారంచేస్తేనే గాని వీలుకాదు. క్రియవల్ల, ఆదర్శజీవితంవల్ల ప్రజకి నీతిమార్గం బోధించాలి. త్యాగరాజు తాను ధనభూషణాదులు త్యజించినాడు. రాజాశ్రయం నిరసించినాడు. శ్రీరాముడే రక్ష అన్నాడు. ఆ శ్రీరామమంత్రం విశ్వశ్రేయస్సుకోసం సంగీతముగా వాడవాడలలో, వీథివీథులలో పాడి, ప్రజాలోకాన్ని రంజింపజేసి, వారి త్యాగబుద్ధి, పారమార్థిక చింతలను అభివృద్ధిచేసినాడు. వారిని తన్మయుల్ని చేసి తాను తన్మయుడైనాడు. వేశ్యాలోకంలో నీచ ... సంగీతకళ నుద్ధరించి సాహిత్యంతో సంధించి పరవే ... చేసినాడు. తన జీవితము ఆదర్శప్రాయముగా నా ... నడిపి, సన్మార్గించి అద్వైతిగా పరమపదించి ... నామ్, సబకో సన్మతి దే భగవాన్ ... ప్రెషై

సంవత్సరాలక్రితమే దక్షిణాపథంలో త్యాగరాజకృతిగా తెనుగున మారుమ్రోగినది.

త్యాగరాజు తెలుగుల కాదర్శపురుషుడు. రామదాసుకికూడా అందని సంగీతం, పోతనసాహిత్యం త్యాగరాజుకి సిద్ధించినవి. తన్మూలంగా సంగీతసాహిత్యం, సాహిత్యసంగీతం ప్రసాదించి తెనుగు భాషను, తెనుగుప్రజనేకాక, దక్షిణాపథమంతా పునీతంచేసినాడు. ఆయనజన్మక్షేత్రం తిరువాయూరు, పంచనదక్షేత్రం. అసలు తెనుగే పంచనదక్షేత్రం. గంగనీరు గోదావరిలో కలపడం తెనుగుయాత్రికుల కర్తవ్యం. మన ఆర్యమతాభిమానం అందులోనే వ్యక్తమవుతుంది. మహాయాత్రికు లెందరో, పుణ్యచరితులు ఆర్యస్రవంతి గంగనీరు ఆంధ్రస్రవంతి గోదావరిలో కలిపినారు. ఈ ఆర్యాంధ్ర తీర్థం దక్షిణాపథంలో తెలుగులు పంచిపెట్టినారు. గోదావరి, కృష్ణ, పెన్న, తుంగభద్ర ఈ నదీతీరాలలో వెలసిన ఆంధ్రసంస్కృతి త్యాగరాజు కాలంలో తిరువాయూరికావేరిలో కలిసి పంచనదక్షేత్రమైనది. తెనుగువారు తాగేవి "మంచినీళ్లు". తాగే నీటికి "మంచినీళ్లు" అనే మాట మరెవ్వరూ ఏదేశంలోనూ వాడరు. ఆంధ్రులు అన్నినీళ్లూ తాగరన్నమాట. నీటిలో మంచినీటినే తాగతారు. తెనుగు భాషకూడా మంచినీరువంటిది. మంచినే స్పృశిస్తుంది. తెనుగుకవిత ఈ తీర్థంలోనే పునీతమైనది. తెనుగువారు మంచినీళ్లప్రాయంగా నిష్కల్మషంగా మాట్లాడతారు. పంచనదక్షేత్రంలో త్యాగరాజు ఈ నీటినే తేర్చి, తేటజేసి తెనుగుతేట సార్థకం చేసినాడు.




సాంచీస్తూపములోని సుందరమైన ఉత్తరద్వారము





సుప్రసిద్ధ సంకీర్తనాచార్యులు-తాళ్లపాక అన్నమాచార్యులు, వారి కుమారులు పెద తిరుమలాచార్యులుగార్లు.

LUND & BLOCKLEY LTD ● LUND & BLOCKLEY LTD



Two Centuries of Experience...


We now offer these additional models for your benefit. Be amongst those whose gifts are ever a pleasant memory, a token of fortitude.



Gents Automatic 10½" Steel Waterproof 17 jewel shock resist movement luminous dial. Centre Sec.
Rs. 160/-



Gents 10½" Steel Waterproof shock resisting 17 jewel. Luminous dial. Centre sec.
Rs. 115/-



Gents 8¾" Steel Waterproof shock resisting 17 jewel movement. Centre sec.
Rs. 130/-

LUND & BLOCKLEY LTD.

150, ESPLANADE ROAD, BOMBAY

Wanted provincial agents in Madras, Be-
Bihar, Orissa, U.P., Assam and East Punjab.

LUND & BLOCKLEY LTD ● LUND & BLOC

కథానిక:

మార్పు

శ్రీ మా. గోఖలే

ఉన్నట్టుండి నాన్న పెద్దవాడై కూచుంటాడని వుద్యోగంలోబడ్డ సత్యానికి వూహించడానికైనా అవకాశం లేకపోయింది. యిన్నాళ్లనుంచీ యింటిపెత్తనం చేస్తున్న నాన్నకు అకస్మాత్తుగా రెండు మోకాళ్ళూ పట్టుకుపోయి గడప దిగటం లేదు. తాలూకాఫీసులో గుమాస్తాగిరి చేస్తున్న సత్యంమీద మరికొన్ని ఫైళ్ళు పడ్డయి యింటి వుద్యోగంకూడా కలిసి వొచ్చేసరికి.

ఏనెలా సత్యం సంపాదించే ఆ నాలుగురాళ్లతో ఎప్పుడూ యిల్లుగడవదుగనుక, అమ్మచేతులు అడ్డాలు పెడ్తున్నా అటుండమంటూ స్వగ్రామంలో - పోయిందిపోగా మిగిలివుంటూ వొచ్చిన - రెండూ ముప్పాతికఎకరంలో రెండెకరాలమాగాణీభూమిని లోగడే యోగ్యత గలవారికి సద్విక్రయం చేశాడు నాన్న.

ఏపని మొదలుబెట్టినా ఆసాంతం చూడంది విడిచే మనిషి కాదు నాన్న. వున్న ముప్పాతిగా వుండి వుద్ధరించే దేవిషి సిస్తు కూలీలు దండగ కాకపోతే - అని మరీ దరిమిలానుంచి ఆలోచనలు పీడగా నెడ్తూంటంవల్ల - మోకాళ్ళుపడ్డమర్నాడే మందులన్నా తిని బతుకుతా రంటూ, ఆముప్పాతికఎకరం విక్రయం సత్యంచేతులకు వొప్పగించాడు నాన్న.

దివాళా ... ...రంల్లో మొహం చూపించేందుకు మనస్సు కంగాళీగా వు... ...మళ్ళీ స్వగ్రామన్ని చూసే అవకాశం దొరికినందుకు ...వయిపు ఆనందం కలగకపోలేదు.

...స్టేష... ...ఆలోచనల్లోబడి నడుస్తూవొచ్చిన సత్యం... ...గ్గిర కొచ్చి వెనకటి ఆనీటి వాసన తగిలేసరికి ఒక్క శ్వాస విడిచి తలెత్తిచూశాడు తన చుట్టు పక్కలా.

ఆ పిల్లకాలవలు మెలికలు మెలికలు తిరుగుతూ దూరపుచేలల్లోకి మాయమవటం, వాటి నీటిపారుదలపైనం, అంచుల్నే మెత్తగా పేరుకున్న ఒండ్రుమా ఒక్కక్షణం - ఆవిధంగా - చూసి, చప్పున రోడ్డుమీద కంకర్రాయి నొకటి దీసి ఒండ్రులోకి "తాప్పున" విసిరేసి, అది మాయంకాగానే చేతులు దులుపుకుంటూ గబగబ ఫది అడుగులు ముందుకు వేసి — టఫీమని బ్రేకు వేసినట్టు ఆగిపోయి వెనక్కు తిరిగిచూశాడు సత్యం. మూడడుగులవెనుక ఆమూల తిరుగుడులోనే వుంది ఆ గానుగచెట్టు. ఆశ్చర్యం, తను దాన్ని గమనించకుండానే ముందుకు పోటం! ఆ గానుగచెట్టుమీద తను కొన్ని జీవితాలకి సరిపొయ్యే కోతి కొమ్మంచులాట లాడాడు.

వెంకయ్య ఏమయినాడో! ఒకరోజు వెంకయ్య కాకమీద తనను కూతతో తాకి ఔటు చేస్తానని శపథంచేసి, "కోతికోజ్జిల్లా" రంటూ కూతపెడ్తూ వొచ్చి చెట్టు గజం ఎక్కేసరికి కట్టుకున్న పంచ వూడి కిందపడ్డది. నిముషంలో వెయ్యోవంతులో వెంకయ్య నిర్ణయించుకోవాలి శపథం ప్రకారం తనను ఔటుచెయటమో, గుక్క అయిపొయ్యేటట్టు పంచకట్టుకుంటూ పంతం చెల్లించుకోలేకపోవటమో. వెంకయ్య మొండిమొలతో, గుక్క ఆపకుండా చెట్టెక్కటం చూసి తనకు గుండె దిగజారి పట్టుదప్పి కిందపడి పరుగెత్తటానికి ప్రయత్నించేలోపల - గభాల్న ఔటుచేసి పంచగట్టుకున్నాడు. మిగతా ఆటగాళ్లు నోళ్లుదెరిచి చూస్తుంటే, పక్కనవ్వు నవ్వుతూ.

ఆదృశ్యాన్ని చెట్టుమీద పోల్చుకుంటానికి అది అంగవికలంగా బోడిదై బీటలుదీసి నుంచుని వుంది. ఆ గానుగచెట్టుకు తను దూర

మయిందీ, తను గానుగచెట్టుకు దూర మయిందీ బోధపడ లేదు సత్యానికి.

అక్కణ్ణుంచే వుత్తరంగా చేలల్లోగుండా స్వగ్రామం కనుపిస్తూంది. పూర్వం తను పరాయివూరు వెళ్లి తిరిగివస్తూ యీమూల నుండే చూసేవాడు రామయ్యగారి ఎఱ్ఱబంగాళా పెంకుల డాబాకు వెనకగా వంటపొగ తెరల్లోంచి తొంగిచూస్తుండే స్వగ్రామాన్ని. ఆ ఎఱ్ఱడాబా కనుపించంగానే ఎంత ఆనందంగా వుండేది వూరు సమీపాన్నను భవిస్తూ! చెట్లు చుట్టూతా దట్టంగా పెరిగి యిప్పుడా ఎఱ్ఱడాబా, ఆదృశ్యం కనుపించకపొయ్యేసరికి ఒక్క క్షణంపాటు సత్యంగుండె బీటు ఆగింది.

ఏమయినా తన కీ గ్రామంమీద ఏమధికారం వుంది ? భూమి మిగల్లేదు. ఫదేళ్లనుంచి శూన్యంగా వున్న యిల్లు - అది ముందు ఏక్షణానయినా యితర్లకు చేర్తుంది. వూళ్లో చుట్టాలుపక్కాల్తో సాను భూతిసంపర్కాలు పంచుకొనే అవకాశం అంతకన్నా లేదు. తనలాగా యిలాంటి స్వగ్రామా లున్న అభాగ్యులు చాలామంది తోడున్నా రనుకొన్నాడు సత్యం. అయినా వూరిపొలిమేరలోకి అడుగు పెట్టినప్పట్నుంచీ తన ఒళ్లు అర్థంగాని వుత్సాహంతో చువ్వవొంగినట్టు వొంగుతున్నది.

గనువులవెంట గొడ్లమందల్ని చూసి నవ్వుకున్నాడు సత్యం, "ఖడే బర్ఖడే" అంటూ కొండెజుసుబ్బాం పరికిణీ ఎగురుకుంటూ పరుగెత్తటం జ్ఞాపకం వొచ్చి.

ఆ వొస్తున్నది పాపయ్యే. అమాషాగా పెద్దవాడయినాడు. దూరాన్నుంచే కళ్లకు చెయి అడ్డంపెట్టుకుని చూస్తూ వొచ్చి, "అంతా బాగుండారుగా ?" మాటవరసకు అడిగినట్లు అడిగి దాటిపోయినాడు పాపయ్య. గొడ్లపిల్ల కాయల్ని కూడా దాటినాక సత్యానికి అనుమానం కలిగింది యీ మనుష్యులకూ తనకూ దూరం ఏర్పడిందని.

వూళ్ళోకి ప్రవేశిస్తూనే భావయ్యగారింటి ముందర దృష్టి ఆగింది సత్యానికి. ఆ పొడుగుపాటిఅరుగుమీద భావయ్యగారు కనుపించకపోవటం శుభశకునం కాదు. వూళ్లోకి ఎవరు ప్రవేశిస్తున్నా ఆయన్ని తప్పించుకోటం కష్టం.

"ఏవూరు ? "

"భలానివూరు "

"ఏంపనిమీద వొచ్చారు ? "

"యిదిగో వెంకటప్పయ్యగారి పొలం బేరానికుందని తెలిసింది-ధరెంతో కనుక్కుపోదామనీ—"

"చాలా ప్రయాసపడి వొచ్చారుగాని మావూళ్ళో చెడిపోయిన వాళ్లేం వున్నట్టు లేదే! మీరు పొరబాట్న దారితప్పి వచ్చినట్టుంది. అబ్బే! యిక్కడ అట్లాంటి వేంలేవు గానీ తమరు వెంటనే తిరిగి వెళ్తే పదకొండుగంటలబండి అందుతుంది, దయచెయ్యండి."

ఆయన భావయ్యగారు. మనిషిసింహా లుంటయ్యని ఎవరికయినా నమ్మకం కుదరకబోతే ఆ ఎత్తాటి గోడలముందర పొడుగాంటి అరుగుమీద కూచున్న భావయ్యగార్ని చూచిన మరుక్షణం నరసింహావతారం భావనలోకి వచ్చి భక్తితో అడుగు వెనక్కు వెయ్యటం కద్దు.

"యీయింట్లో ఎవరూ లేరేం ?" చెరువులాంటి భావయ్యగారిల్లు ఎండిన ట్లుంటం చూసి పక్కగా బెల్లం నాక్కుంటూ తననోకంట కనిపెడ్తున్న ఒడ్డెపిల్లవాణ్ణి చూసి అడిగాడు సత్యం.

"ఓరూ లేరుగా." అన్నా డాపిల్లవాడు సత్యాన్ని యిం కొంచెం ఓరచూపు చూస్తూ.

"అదే అడుగుతున్నా - ఏమయినారు ? "

"బాగాలు పంచుకుని బత్తీలమీనకు బొయ్యారు భావయ్యగోరు సావంగానే—" అని తుర్రున పరుగెత్తాడు ఒడ్డెపిల్లవాడు, గభాల్న బెల్లంగడ్డ నోట్లో వేసుకొని ఎగురుకుంటూ.

భావయ్యగారు చచ్చిపోయినట్లు ఎప్పుడో ఎవరో తనతో చెప్పినట్లు చప్పున సత్యానికి స్ఫురణ కొచ్చింది. అప్పుడు తనా మాట నమ్మినట్టు లేదు.

వూళ్ళోకి పోతూ జరిగిన ఒక్కొక్క మార్పూ సత్యం గమనించాడు. యిన్నాళ్ళూ పొలం అమ్మకంలో నాన్నకు సాయపడ్తూ వొస్తున్న వెంకటప్పయ్యగారికి కనుపించిమాట్లాడి, రంగమ్మగారింట్లో భోజనంచేసి యింకో రెండురోజులకు వారం చెప్పుకున్నాడు. యిల్లు మొహం ఒక్కసారి తొంగిచూసి కొంచెంసేపు ప్రయాణపుబడలిక దీర్చుకొని తిరిగి వూళ్ళోకి వద్దామని బయలుదేరేసరికి సుబ్బులు ఎదురుగా వొచ్చాడు.

తనని చూడంగానే సుబ్బులు కావలించుకుని ఏడ్చినంతపనై, చిన్ననాటి స్నేహాన్ని ప్రకటించినందుకు స్వేచ్ఛగా శ్వాసాట్టం మొదలుపెట్టినా, తనతో చదువుకున్న భావన్నారాయణా, వెంకట్రత్నం, వెంకట్రామయ్యలు తనను చూసీ చూడనట్టు పోవటం కూడా సత్యం గమనించకపోలేదు. సత్యంవెంట పోవటానికి సుబ్బులు సందేహించలేదు.

తాళందీసి యింటి బాహ్యస్వరూపం చూడంగానే కాళ్ల కీళ్లు ఒక్కసారి వూడొచ్చిన ట్లయింది సత్యానికి. అక్కడంతా పచ్చపచ్చటి రంగులు తనని ఆహ్వానిస్తయ్యని సత్యం భావించకపోయినా గోడల్ని నెర్రెలుచేసుకుని పిల్లమర్రివృక్షాలూ, నేలంతా కుండపెంకుల పళ్లాల్లాగా బీటలు తీసివుండటం—ఎదుర్రొమ్ములో ముల్లుకర్ర పొడిచిన ట్టయింది సత్యం హృదయ

మూడుగదులూ, ఒక హాలూ, ·సేలోపల ఒక
గుమ్మడిగింజల త్రాచుపామునూ, రెపోతుపిల్లనూ,
రెండు తండ్రీకొడుకుల ముంగిస తేళ్ళనూ
పొరలు పలుగుల్తో గోడ [illegible] పర

ధ్యాన్నంగా ఉన్న పందికొక్కులు, ఎలకల్ని తూములుసుండా అదిలించి, సాలీడు వ్యూహాల్నుంచి మెల్లిగా—ఆవిరిగక్కుతూ—పంచలో గచ్చరుగుమీదకి వచ్చిచేరారు సత్యం, సుబ్బులు.

"మీయిల్లు ఓ చిన్న చరిత్రను నిర్మించింది" అన్నాడు సుబ్బులు.

"సిగరెట్టు యిందా—కొంచెం మనసు తేరుకుంటుంది."

సిజరు పెట్టె బయటకు తీసి, రెండు సిగరెట్లకూ నిప్పు ముట్టించాడు సత్యం.

"ఇంతకూ యీవూరు నువ్వు ఎందుకు వచ్చినట్టూ ? పోయిన వాళ్ళు ఎందుకురా మళ్లీ యిట్లా వొస్తుంటారు మధ్యమధ్యా ?"

"నాన్న పొలంవ్యవహారాలు తెగిలించాడు" అని దాటేసి "మనవూరు యింత మారిపోయిందేంరా సుబ్బులూ ?" అనడిగాడు. సత్యం.

"మనుషులు మార్తుంటే వూళ్లూ మార్తాయి."

"ఏదో పురాతనశిథిలాల్ని చూస్తున్నట్టుంది."

"నువేదో గ్రాంథికంలో మాట్లాడ్తున్నావేమిటి—గొరిగించిన మొహంలాగా వుందను."

"ఏం జరిగింది యీఫదేళ్లలో ! ఏగడపలోనూ జీవం కనుపించటంలేదు ; లేక గడిచిన రోజులు గొప్పవని వూహ మటుకేనా ?"

"నేను వూళ్లో వుండేవాణ్ణిగనక నీమనస్సులో ఎట్లా అనిపిస్తున్నదీ తెలుసుకోటం కష్టంగాని—మార్పు ఉన్నయిలే."

"బహుశ చిన్నతనపు స్వేచ్ఛ—ఏ యావలు లేకుండా ఆటల్తో గడిపినట్టు వయసుముదుర్తున్నకొద్దీ ఏర్పడే జంకుతనంకూడా యిట్లా భావించటానికి కారణమై వుండొచ్చు. సంపర్కాల విషయంలో యావలు ఎక్కువై మనుష్యుల్లో మార్పు వొచ్చిందనుకున్నా యిళ్ల మొహాల సంగతేమిటి ? పూర్వం దిష్టిగుమ్మడికాయ లున్నా అందంగా వుండేవి."

"అంతదాకా దేనికి, మీయింటి సంగతేమిటో చెప్పవోయ్ ?"

"ఒరేయ్ సుబ్బులూ, స్వగ్రామంలో కన్న పరాయి గ్రామంలో ముట్టెత్తుతున్న దానికి తేడా వుందిలేరా. మాకంటే సరే ముద్రపడింది. కాస్త పచ్చపచ్చగా పాడీ, పంటా వుండే యిక్కడేం చీడపట్టింది అంతా బూజువాసన కొట్టుకుంటూ. కనకయ్య వీథిలో ఒక్క పురుగులేదు. ఆశ్చ[illegible]గా వుంది ! మన చిన్నతనంలో ఆవీథిలో యిరవై నాలుగ[illegible] ఝా వెలుగులేని వ్యవధి నెరుగుదువా నువ్వూ ?"

"ఒరేత[illegible] సంగతులు కొన్ని తెలియవు. వెంక
టేశ్వర్లుగార[illegible] వెంకటసుబ్బయ్య పొలం
అప్పులపా[illegible] [illegible]వుల వెంటే తిరుగుతుంటాడు.
బ్రప[illegible] [illegible]హం వెల్లక బయటికి రాడు.
వెంకయ్యమామ మర్రిచెట్టుక్రింద సోడాకొట్టు పెట్టుకుని అక్కడే నిద్రపోతుంటాడు. యిహ మిగిల్నవాళ్లకు యీగాలి సోకిందోఏమో, ఎప్పుడూ బయిటికీ లోపలికీ తిరుగుతుంటారు. మరి ఎప్పుడు చూసినా ఆ అరుగులమీద కుక్కలు పడుకుని పిచ్చా పాడీ మాట్లాడుకుంటుంటయి. ఒకనాడు నేను స్వయంగా చూశాను, ఒక కుక్క ఆవీథి చివరికి తొందరగా వెళ్లాల్సివొచ్చి ఒక్కొక్క అరుగూ ఎక్కిదిగుతూ గాని ఆవీథి చివరకి చేరలేదు. అసలుసంగతి ఆ దరిద్రపు సూచనలకు మీకుటుంబం యిక్కడనుంచి లేవటం ఒక వుదాహరణేమో !"

నాన్న అప్పుడప్పుడు యిక్కడి సంగతులు టూకీగా చెవిన వేసినా—మనిషిని మనిషి తాకి స్పర్శ ననుభవించినట్టు—స్వయంగా చూసి కలుగుతున్న అనుభవం లాగా లేదప్పుడు.

"వెంకయ్యమామకేం-కాస్త బాగా వున్నవాడుగా ? సోడా షాపుగ తేంబట్టింది ?"

"ఒరే, దౌర్భాగ్యాని కేంరా ? వాతావరణంతో కొట్టుకు వొస్తుంది ! యీ కొంపలన్నిటికీ ఏదోగాకుండా యిట్లా ఏడుస్తుంటయ్యా ! యిదుగో, పుటిక్కన ఎవర్తో నన్నా అనేవు నేచెప్పినట్టు. యీవెంకయ్యమామ పూడో పెళ్ళికి దిగొద్దంటే విన్నాడూ ? వున్నట్టుండి అమ్మగారికి ఆ బ్రహ్మచారిలో బ్రహ్మత్వం కనుపించింది. పోనీ, యీవెంకయ్యమామ ఆ వున్న దేమో వస్తురూపంలో నన్నా వుంచుకున్నాడా ? ఆగదిలో పాతిపెట్టిన సొమ్మంతా పరబ్రహ్మకు నైవేద్యం చేస్తూ రోజూ యి ల్లలికి ముగ్గులు పెట్టేది, వెంకయ్యమామ పనిగట్టటానికి వీల్లేకుండా. ఒకనాడు మంచినక్షత్రం చూసుకుని ఆత్మసంతృప్తికి వెంకయ్యమామ యిట్టే బిందెనుజూసి—మరుఘడియలో సోడాషాపు పెట్టుకుని—అక్కడే నిద్రపోతున్నా డన్నమాట మృచ్ఛకటికంలోమాదిరి."

"ఛా !"

"యిహ నీవొంతు యిప్పుడు చెప్పిందంతా మరిచిపోవటం"

"ఆఁ, ఎవరికి తెలియకుండా వుంటయి యివన్నీ ?"

"తెలుస్తే బ్రహ్మచారి రోజూ మర్రిచెట్టుకింద కెళ్లి సోడా తాగొస్తాటా ?"

"అదొక సరసమేమో !"

"చచ్చుపీనుగ లాక్యాలబ్రా—గడపన్నా తొక్కనిచ్చేవాడు గాదు యీ వెంకయ్య."

"అంతమటుకు అదృష్టమేలే వూరోళ్ళ. అన్నట్టు పెదనాన్న—ఆంజనేయులు పెదనాన్న ఎట్లా వున్నాడు ?"

"యిల్లెక్కి కూస్తున్నాడు."

"ఆఁ—?"

"కనకయ్య వీథిసొమ్మంతా ఆంజనేయం అయిందంటే నమ్ము; మరి ఎప్పుడు జూచినా రామాలయంలోగాని కనిపించడు. వేలిముద్దర్లమీద వ్యవహారం నడిపా డనుకో."

"అంటే ?"

"అంటే ఏముంది ? అప్పుగా వెళ్లిన సొమ్ము రిజిస్ట్రారాఫీసులో వేలిముద్దర్లతో భూమి అవతారం దాల్చి తిరిగివస్తుం దన్న మాట."

"మళ్లీ అంతా దగ్గరబంధువులే !"

"ఘట్టిసొమ్ము గనక పరాయివాళ్లకు దక్కలేదు. యిహ నువ్వూ, నేనూ విచారించటం దేనికి ?"

"అంతా మాయగా వుంది ! యిందాక రంగమ్మత్తయ్య గారింట్లో భోం చేసేటప్పుడు నీళ్లమజ్జిగ పోస్తుంటే—పల్లెటూళ్ళో—అందుట్లో రంగమ్మత్తయ్యగారింట్లో ఎన్నాళ్ళకు గడ్డపెరుగు తింటున్నామా అని ముందుగానే వూహలు—జరం తగిల్నట్టయి నేనుంటే—ఆనీళ్లచుక్కలకే జనం ఎగబడ్తున్నారని ఆవిడ చీమ కుట్టనట్టు అంటుంటే ఎంతాశ్చర్యం వేసిందో నువే ఆలోచించు."

"ఆలోచించే దేమిటి, మనం యిందులో పండిపోతే. యింకా నయం ! నువు అసలు గ్రామరాజకీయాల సంగతే తెలియకుండా పైపైవాట్నిగురించి స్థూలాభిప్రాయా లిస్తున్నావ్. మొ న్నీమధ్య మన రత్తయ్య పెద్దమనిషితరహాకు వుంచుకుంటున్న రంగయ్యభార్య సాగరత్తమ్మ యింట్లోనుంచి అర్ధరాత్రి బ్రాహ్మణయ్య నెత్తిన ముసుగుతో తలుపు తెరుచుకుని బయటికి రాబొయ్యేసమయంలో—అదేవిధానంలో తలుపు గొట్టే ప్రయత్నంలో గుమ్మంలోనే వున్న రత్తయ్య తారసిల్లాట్ట. మర్నాడు బ్రాహ్మణయ్య ఏడి ఏ డని వూరంతా గాలించి, యిట్లా జూస్తే వూరిబయట బందలదొడ్లో రెండు చాకలివాళ్ల గాడిదెలచాటున దిశమొలతో ధ్యాననిద్రలో కూచుని వున్నాట్ట. తెలిసిందా ?"

"నువు చెప్పింది జీర్ణించుకుంటానికి కొంత వ్యవధి పడ్తుంది రా సుబ్బులుతండ్రీ !"

"నాకు కామయ్యతో తొందరపని వుంది. మళ్లీ ఆనక్కకలుసుకుందాం లే. పొయి వస్తా" నంటూ వెళ్లాడు సుబ్బులు.

తన వూరునుగురించి ఒక అభిప్రాయానికి వొచ్చేసరికి సత్యానికి కునుకుపట్టింది ప్రాణి అలిసివుంటంవల్ల.

ఆవిధంగా తను ఎంతసేపు పడుకొన్నాడో—ఎక్కడో లాకులు తెరుచుకుని నీరు ప్రవహిస్తున్నట్టు—"ఏమండోయ్ సత్తిమియ్యగోరూ!" అని ఎవరో తనను పిలుస్తున్న ట్టనిపించింది సత్యానికి. కలలో గొంతులు లాకుల్లోంచి తప్పించుకున్న నీటిలాగా వుంటయి గావాల్ను అనుకుంటూన్న సత్యానికి మళ్లీ "యిదేంది యాలగాని యాల నిదరబోతుండాడూ?" అన్నట్టయి, గభాల్న కళ్లు తెరిచి చూశాడు—ఆమనిషి ఎదూరుగా నుంచునివుంది.

"నేను మాలచ్చిని—" అన్న దామనిషి కడియాలచప్పుడ్తో. సగం నోరు తెరిచి మూసుకున్నాడు సత్యం.

"కొండడు మిమ్మల సెపటాకాడ సూశాడంటా—సెప్పాడు" అన్నది.

ఫదేళ్లకిందట యీయింట్లో పనిజేసేది మహాలక్ష్మి. ఎట్లా పెరిగింది !

"అంతా బాగుండారా—అమ్మా, నానా—యింకా నిదర మైకం వొదల్లే దెట్టా ?"

"ఏం మహాలక్ష్మీ—" నిద్రపొయ్యేవాణ్ణి గబగబ లేపి నీళ్లు పారుతున్న నారుమళ్లమధ్యన కూచోపెట్టిన ట్టయింది సత్యానికి.

"గురు తుండదా ?"

"వుండు, నిద్రపట్టింది—"

"యిదేంది, లెగిసి కూకుని మళ్లీ అట్టంటాడూ !"

"అదిగాదు. నిన్న చప్పున గుర్తుపట్టలేకపోయినా—" అంత పెద్దదయినా మహాలక్ష్మిలో మార్పు లేకుండా అదే విధంగా మాట్లాట్టం చూసి సత్యం కాస్త తికమకలో పడ్డాడు.

"బలే వోరండీ !"

"నుంచున్నావేం కూచో."

"అబ్బో, ఎల్లాలండీ, ఆయ నొచ్చే యాలయింది. అమ్మోళ్లంతా బాగుండారుగా ?"

"ఆ, వున్నారట్లా—నీకు పెళ్లయిందా ?"

"అప్పుడే అయిందిగా !"

"పిల్లలా ?"

"ఆఁ, ఆళ్లుకూడా దేనికి లెండి, మొదులే కూటికి కనా కష్టంగావుంటే!"

"అ దేమిటి—నీమొగు డేం పని చేయడా ?"

"మొగు డొక్కడే ఏం కర్మ! యిద్దరం జేత్తుండా అంతంత మాత్రంగానే వుంది. యిదుగో, ఏవండోవ్, ఎనక మీయింట్లో పని జేసే దినాల్లోనే బాగుండదండీ ! యిప్ప డంతా బొహు దరిద్రం గుండది."

"మరి పెళ్లంటే ఏ మనుకున్నావ్ ?" అని చూశాడు సత్యం.

"ఆయన కేవండోవ్, సానా మంచోడయితే—మీకు తెల వదుగావాల్ను ?—కూలిగింజ లీయ[illegible] పానా ల్దీసుకుతింటున్నా రండీ."

[illegible]

"ఎవరూ ?" డబ్బులకు [illegible]కున్నాడు సత్యం.

"ఎవ రేంది, ఆసాములు కా[illegible]టారూ ? యి[illegible] దేందండి, నా ట్లేసినా, కోతగోసి[illegible]ంజలు కొలవక[illegible] డబ్బిత్తా నంటా రెందండీ ! ఆ[illegible]యనదగ్గిర[illegible] తీసికెళ్లి గింజలు కొలవమం[illegible] పలీ[illegible]

పోమంటున్నాడు. యిదేం అన్యాయమండీ, యిన్నాళ్లా మా గూడెం మడుసులు యిట్టాటివి ఏమన్నా ఎరుగుదురా ?"

"అదే నాకు బోధపడకుండా వుంది !"

"శాకిరి సేసేదంతా మేమూ—గోతాల్లో పోసేది, పొయ్యాక తలికే గింజలు కొన్నాకుండా సేసి ఏడిపిచ్చుకుతింటుండారు. మా కూలోళ్ళను పస్తుపొడుకోబెడ్తే ఆళ్ల కేం లాబం వొచ్చుద్ది మీరే సెప్పండి? మా గూడెంలో మడుసులు ఎట్టుండారో ఓపాలి వొచ్చి చూడండి మీకే తెలుసుద్ది !"

"అన్యాయం !"

"అన్నాయ మేదీ, మొన్నామద్దె మా లచ్మయ్యామటా గింజలు కొలుత్తేగాని యీలు లేదని పేసీ పెడ్తే, లచ్మయ్యా, లచ్మయ్యాకొడుకుని యీపులు పగలగొట్టిచ్చారు—సూశారంటండీ?"

"మరి ఎవరన్నా పెద్దమనుష్యుల్తో చెప్పలా మీరూ ?"

"ఆ మద్ము లెవరో ఎవరూ కొన్నారు !"

"ఏదో సద్దుకుని పోవటం వుండాలిగా మరి."

"యింకా సద్దుకునే దేం వుంపది, పానం నీలుగారిపోతుం టే! సచ్చేది గూడెంలోనే కూకుని సద్దామని ఏ పనికీ పోకుండా అంతా అటనే గూడెంలో కూకుండారు—కడుపు కాలిపోతుండది."

ఇంతలో ఓ పొడుగాంటి చువ్వలాంటి మనిషి కళ్లు మెరిపిస్తూ, తుబుక్కున వుమ్మేసుకుంటూ వొచ్చి మహాలక్ష్మిపక్కన నుంచున్నాడు.

ఆ వొచ్చిన మని షెవరో తననూ, మహాలక్ష్మినీ ఎత్తి సేలకేసి కొడ్తా డనుకున్నాడు సత్యం.

"నేను సుబ్బణ్ణి లెండి" అన్నా డా మనిషి ఒక్కసారిగా నవ్వుతూ.

మహాలక్ష్మి మొహం ఓరగా పెట్టుకుని సుబ్బడి వెనకకు జరుగుతూ నవ్వింది.

"మిమ్మలగురించి సెబ్తావుంటది లెండి—యిహీ !" అని నవ్వాడు సుబ్బడు గిరజాలు వెనక్కి ఎగరేసుకుంటూ.


"కొంచెం పని వుండి వొచ్చా—" యీమనిషి నవ్వందిగాని మాట్లాడ్డుగావాల్ను అనుకుంటున్నాడు సత్యం.

"గూడెంలో కొత్తె పని వుంపది. దొబ్బున ఎల్లాల. రాయే, దొబ్బనెల్దాం—" అంటూ గబగబ యిద్దరూ చేతులు పట్టుకుని వెళ్లిపోయినారు.

ఒక్కసారి ఫిలిం తెగి లైట్లు వెలిగిన ట్టయింది సత్యానికి.

మహాలక్ష్మి ఎంత మారింది! ఎంత మార్పు యీ మనుషులో

తన ఆప్తవర్గంలోని పతనాన్ని వెళ్లబోసిన సుబ్బులూ, తమ గూడెంలోని మనుషుల్తో సమభాగంగా నిలబడి పరుగెత్తుకువెళ్లిన ఆ దంపతులూ—ఆ శూన్యంలో తనముందు నృత్యం చేస్తున్న ట్టనిపించింది సత్యానికి.



సర్వధారి

సాహిత్యసమీక్ష

"రసస్వరూపమును సాక్షాత్కరింపజేసికొనుటకు నేటి సాహిత్యలోకమున జిజ్ఞాస, కృషియుగూడ మున్నెన్నటికన్న గూడ మిన్నగనే యున్నవి...... బాహ్యదృష్టిలో నేటి సాహిత్యస్థితి స్తబ్ధమైయున్నట్లనిపించవచ్చును. కాని ఇది నిస్పృహతో నీరవమై పతనమైయున్న స్తబ్ధత కాదు. సర్వచైతన్యములు ఒకొకి పరస్పర సమన్వయకృషితో, ఏ ఒక్కటియు, అపక్వముగ బైలుపడి నిరుపయోగమై ఛిద్రమైపోకుండ సమతను పొందించుకొనుచు వచ్చు గంభీరము, ఉజ్జ్వలము నగు స్తబ్ధత యిది. తెలుగుసాహిత్యక్షేత్రము ప్రతిభాయుతమగు ఫలములను పండించుటకు అత్యంతోన్ముఖమై యున్నది. విశ్వసాహిత్యమున కలంకారప్రాయములగు కృతులను తెలుగుభారతి అందీయగలదు."

ఈ ఉత్సాహవచనములు రజతోత్సవము చేసుకొన్న 'భారతి' గతపాదశతాబ్దిలో తెనుగుసాహితి పొందిన క్రమపరిణామాన్ని సమీక్షచేసి, రానున్న వికాసాన్ని ఉపలక్షించుకొని పలికిన శుభాశీస్సులు. కడచిన పాతికసంవత్సరాల సాహిత్యసమీక్షకి అనువర్తించు ఈ వాక్యాలే గతసంవత్సరసాహిత్యవిమర్శకి మరింత పరిస్ఫుటంగా అనువర్తింపవచ్చునేమో!

సర్వధారిలో సాహిత్యజిజ్ఞాస, కృషి కొలది కావు; 'మున్నెన్నటికన్న మిన్నగానేయున్నవి'; కాని యథాలాపముగా సమీక్షచేసేవారికి ఇది 'స్తబ్ధత'గా కనిపించవచ్చును. అయితే యీ స్తబ్ధత 'గంభీరము, ఉజ్జ్వలము నైనది'; 'నీరవమై పతన మైనది' కాదు. రానున్న మహోదయమునకు ముందు వచ్చిన మధురసంధ్య.

అనంతకాలవాహినిలో ఒక పాదశతాబ్ది గాని, ఒక వత్సరము గాని అణుమాత్రములు. కాని యీ యణువులోనే, వాహినిలో గల సమస్తపణగణములను సరిపోల్చుకొనుటకు తగిన అవకాశము లున్నవని ఒప్పుకొనకతీరదు.

కాలముతోపాటు అంతస్స్రోతస్వినిగా ప్రవహించునది సాహిత్యము. చెట్టు పుట్ట, కొండ కోన దాటి, ఎండలో వానలో, ఎత్తులో పల్లములో ఎడతెగని వడితో, జలజల, గలగల ప్రవహిస్తూనే ఉంటుంది. ప్రళయఝంఝానిలంతో విప్లవారావమూ చేస్తుంది. ప్రశాంతమలయపవనములతో కలకలగీతికలూ పాడుతుంది. సమయాసమయము లున్నవి; స్థలాస్థలము లున్నవి. అన్నింటను ప్రకేళ్లురుకు చున్న వాహినిమాత్ర మొకటే! ఈ దృక్కోణమునుండి మన సాహిత్యవాహినీదృశ్యాన్ని ఒకసంవత్సర మనే జాలకం తొలగించి పరికించుదాం! సుదూరదర్శితమైన యీ సింహావలోకనంలో మన సాహిత్యదృశ్యం సుందరమై, సుమనోజ్ఞమై, సువిశాలమై గోచరింపక తప్పదు. సూక్ష్మదృష్టితో, సమీపించి సమన్వయపరచుకొనే కొద్దీ నిమ్నోన్నతాలు, నిజలోపాలు వ్యక్తం అవుతాయి.

శ్రీ సత్యనారాయణ శ్రీ 'వాత్సవ'

సాహిత్యం జీవితానికి దర్పణం. దైనందినజీవితంలో పరిణామాలు, పరివర్తనలు, భావానుభవాలు ఇవే సాహిత్యవస్తువులు. జాతీయజీవితంలో ప్రస్ఫుటించిన చైతన్యమే సాహిత్యంలో ప్రతిబింబించుతుంది. సర్వధారిలో అంతక్రితంవత్సరములో గలిగినన్ని ప్రచండవిశేషాలు లేకపోయినా గాని, సంవత్సరమంతా క్షణక్షణ విభ్రాంతులతో గడచింది; అది కాక, సర్వజిత్తుసంవత్సర మొసగిన జాతీయస్వాతంత్ర్యసముత్సాహము, మతకలహదావానలము, మహానాయకుని మరణవియోగము మన జాతీయజీవనముపై విడిచిన గభీరముద్రలు చెరగలేదు. జాతీయజనకుని దివ్యస్మృతి అనంతకోటి హృదయాలలో ప్రతిధ్వనించింది; స్వాతంత్ర్యం పొందిన తొలి సంవత్సరాది ఎన్ని కష్టనష్టాలు కొనివచ్చి మనకి మహాపర్వంగానే గడచింది. అనందదు సంవిభ్రమాలు తోడునీడలై నిలిచాయి; అని ధైర్యంతో ధరించింది సర్వధారి; సార్థక అంధకారమధ్యంలో ఆశాజ్యోతుతి

నొక సమయంలో యుద్ధమేఘాలతో భయకంపితుల్ని చేసిన హైదరాబాదు కాశ్మీరుసమస్యలు మంచుతెరలాగున విడిపోయినవి. ప్రజలలో నూతనధైర్యస్థైర్యాలు, క్రొత్త చైతన్యం కలిగినవి. ఆహారకొటకం, అధికధరలు, అవసరవస్తువినియమం—ఇటువంటి అనర్థాలతో అసంతృప్తిపొందిన జనసామాన్యంలోసైతం సహిష్ణుత, సహానుభూతి కనిపిస్తున్నవి. పరిపాలకులయెడ భయభక్తులు, ఆదరాభిమానాలు అధికమగుచున్నవి. సమ్మెలు, సహాయనిరాకరణాలు లేకుండా, సఖ్యంగా జనం సమన్వయపరచుకొంటున్నారు. భవిష్యత్తులో భాగ్యం సూచించే బ్రహ్మాండమైన నిర్మాణపథకాలకు పునాదులు పడుచున్నవి. నిరుత్సాహంతో, నిరాశతో నిస్తబ్ధులైన ప్రజలకు క్రొత్త ఆశ దూరంగానైనా గోచరిస్తోంది. ఈ వాతావరణంలో సాహిత్యం ఏ వికాసం పొందింది? ఏ రూపం దాల్చింది? ఇవి మనం చూడవలసినవి. అయితే జాతీయజీవనంతోపాటు తెనుగుజాతి ఏ పరివర్తనం పొందిందోకూడ మన సాహిత్యసమీక్షకు అవసరము. సర్వధారి తెనుగుజాతి చిరవాంఛితమైన రాష్ట్రసిద్ధికి ఆశలూ కలిగించింది; వాటిని విఫలమూ చేసింది; ఉత్సాహవంతులలో అమర్ష, ఆగ్రహముకూడ రేకెత్తించింది. దేశములోని ఏకైక జాతీయసంస్థ కాంగ్రెసు అధ్యక్షపదవి ఆంధ్రునకు లభించిన అమందానందమును ఆంధ్రుడనువాడు ప్రతిఒక్కడును పంచుకొని, తన అమర్ష అంతా మరచినాడు. తన అనుగుసోదరులు—తెలంగాణా ఆంధ్రులు పొందిన అష్టకష్టాలు చూచిన తిరిగి తెలంగాణాస్వాతంత్ర్యసిద్ధి పొందినందుకు పరమానందం పొందినాడు.

విజ్ఞానకేంద్రమై సంగీతసాహిత్యములకు చక్కని ఆటపట్టయి విలసిల్లగల ఆధునికయంత్రపరికరం 'రేడియో' ఆంధ్రులయింటసైతం రానున్న కల్పవృక్షమునకు మొక్కదొడిగినది. నిరంతరాయంగా నిర్వహించిన కొలది ఆంధ్రసంస్థలలో ఒక సాహిత్యసంస్థ, ఒక ఆర్థికసంస్థ రజతోత్సవములు చేసుకొన్నవి. ఈ ఉత్సవాలతోబాటు, ఈసంఘటనలతోబాటు ఎన్నో సభలు,సన్మానాలు, సాహిత్యసమావేశములు, కవిసమ్మేళనములు, కృతిసమర్పణోత్సవములు జరిగినవి. ఇవన్నీ సాహిత్యముయెడ ప్రజలకు, ప్రముఖసంస్థలకు గల సమాదరణను ఎరుకపరచినవే గాని, యీ సమావేశముల ఫలితముగా సాహిత్యము పరిపుష్టిపొందినదన్నమాట కల్ల. జాతిలో గల నిరంతర చైతన్యమును ఇవి వ్యక్తపరచాయి.

మొత్తంమీద—తెనుగుసాహిత్యములో ప్రస్తుతం కనిపించే స్తబ్ధతే ప్రపంచసాహిత్యానికికూడా పట్టినదేమో! ఒక ప్రసిద్ధ ఆంగ్లకవి తన నాటకపాత్రచేత చెప్పించినట్లు, 'నేటి' కవిత భావాలతో వ్రాయడం లేదు; మాటలతో వ్రాస్తున్నారు. "*But poetry is not writte[illegible] [illegible] ideas; it is written with words.*" నేటి కవిత [illegible] [illegible]క్తిచమత్కృతి. అందుకే ఇది ఒక్కొక చిన్నపద్య[illegible] [illegible]లాగ పైకి దూసుకొనిపోయి, పంచరంగుల [illegible] [illegible]గేలుమనిపిస్తుంది. చూడండి ఒక

"నువ్వు ఎక్కదలచుకొన్న రైలు
ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు
* * * *
నీఆదర్శాల లగేజి
ఎక్సెసంటాడు టి. ఐ. సి.
నీ ఈప్సితాల ట్రంకుపెట్లు
కలల బ్రేకులో పారెయ్యాలి."

మనకు ఇదివరకు అలవాటులేని క్రొత్తరూపకాలతో చమత్కరించి చప్పున మనదృష్టి నాకర్షిస్తాడు కవి. అంతటితో హర్షించి మరచిపోతాం.

మరొకటి చూడండి:

"ఈ సివిలిజేషన్ డొల్ల
ఇక భవితవ్యము కల్ల"

అన్న వెటకారంతో మనం నాగరికత, మంచి అనుకునేవి తేలికయిన మాటలతో గేలిచేశాడు కవి.

"నేటి అత్యున్నతశిఖరము
రేపు పెన్పల్లము నిఖరము
ఎందుల కీ కొలమానమ్ములు
దండుగ మన ఉపమానమ్ములు."

అని మన విలువలను, రూఢిచేసుకొన్న మన సాహిత్యసంప్రదాయాలను, వస్తువులను తృణీకరిస్తున్నాడు. సంప్రదాయాలకి, లక్షణాలకి విరుద్ధమైన మాటలు, ఉపమానాలు, ఉద్దేశాలు తీసుకొని అగ్గిబరాటాలలాగ మనపైకి విసురుతాడు; అవి మనల్ని చకితుల్ని చేస్తాయి; వాటిని తప్పించుకొంటాం. తాత్కాలికవినోదం కలిగించినా—వీనిలో విశిష్టత ఉండదు; మనం వీని సొగసు ఆస్వాదించలేము. నేటి కవి వికటకవి. ప్రతీదీ అపహాస్యం చేస్తాడు. అది సమాజంపక్షాన, సామాన్యమానవుడితరఫున వకాలత్ పుచ్చుకొని తాను చేస్తా నంటాడు. నేటి ప్రపంచం, నేటి నాగరికత, నేటి శాంతి ప్రయత్నాలు అతనికి హేళనవస్తువులు. ఎక్కడ చూచినా స్వార్థం, దురాశ, ఉమ్మడిదోపిడి కరుడుగట్టిన కల్మషమై ఎదురవుతూ ఉంటాయి. వీటితో నిత్యమూ బాధపడుతూవున్న సామాన్యపౌరుడులాగే కవికూడా గ్రుక్కతిప్పుకోలేడు. ఉద్విగ్నహృదయంతో కేకవేస్తాడు. *W. H. Auden* (డబ్ల్యూ. హెచ్. ఆడెన్) అనే ప్రసిద్ధ కవి తన క్రొత్తకావ్యం '*Age of Anxiety*'లో ఎలా గన్నాడో—

I have watched through a window
a world that is fallen
The mating and malice
of men and beasts
The corporate greed of
quiet vegetation,
And the homesick little obstinate sobs of things
thrown into being."

[ఉత్కంఠయుగం అనే కావ్యంలో—

"పరికించా పరికించా
ప్రక్కను కిటికీనుంచి,
పతితమైన ప్రపంచకం
జతకట్టిన, పగబట్టిన
మనుష్యులను, మృగమ్ములను పరికించా, పరికించా
మానముగా వ్యాపించిన
మొలచుకొన్న పరచుకొన్న మూఢమ్మడిబాబాక్రం
తిలకించా, తిలకించా
హఠాత్తుగా తలయెత్తిన
అవతారపు చిన్నగొంతు
ఎలుగెత్తిన బెంగ యేడ్పు గమనించా గమనించా
ప్రపంచకం పడిపోవుట
ప్రక్కను కిటికీనించి పరికించా పరికించా"]

(గభీరమైన కవిహృదయాన్ని తెనుగులోకి తేవడానికి చేసిన విఫలప్రయత్నం ఇది.)

నేటి పరిస్థితులు ఏదేశంలో ఉన్న కవినైనా ఒకవిధంగానే కలచివేస్తున్నాయి. కాని కలగిన హృదయాలలో మరుగుతున్న భావాలకి రూపం ఇవ్వడంలోనే కవిమథనం కనిపిస్తోంది. ఎక్కడో రేగిన పెనుతుపాను మన తెనుగుకవులలో చిన్న అలలు మాత్రమే రేపింది. మన సాహిత్యంలో వచ్చిన కొత్తకావ్యాలలో ఒకటి కూడా మనల్ని కదిలించలేకపోయింది. ఈ స్తబ్ధత నేటి సంఘపరిస్థితులకి సహజమేమో! ఇటువంటి సన్నివేశాలలోంచే ఒక మహాకావ్యం పుట్టుకొనిరావాలి.

ఒక యిరవైసంవత్సరాలక్రితం యూరపు పరిస్థితులు, జగత్ పరిస్థితులు జ్ఞాపకం చేసుకోండి; నిస్పృహ, నిర్వృత్తి, నిరాశ, నిరుత్సాహం ప్రజల్ని ఆవేశించాయి. ఆర్థికమాంద్యంతో అల్లలాడిపోయారు. యుద్ధానంతర మహామారులు, దేశాల ఉమ్మడిదురాశలు అప్పటివరకు పనిచేశాయి. ఉద్ధతులమధ్య పేదలు నలిగిపోయారు. స్వార్థం, స్పర్ధ మరొక మహాయుద్ధప్రళయానికి అంకురార్పణ చేశాయి. ఇవన్నీ అనుభవించి, ఆకళించుకొన్న మరిరెండు సంవత్సరాలకి ౧౯౨౨లో ఒక మహాకావ్యం వెలువడింది. అది టి. యస్. ఎలియట్ వ్రాసిన '*Waste land*' (మరుభూమి). అది సాహిత్యజగత్తులో ఒక విప్లవం తీసుకొనివచ్చింది. అందులో, సంప్రదాయాల్ని, లక్షణాలని, సంస్థలను భావాలతోనే గాదు – తీక్ష్ణమైన శబ్దాలతో వెక్కిరించాడు. పెనుతుపాను లేవతీశాడు. ఈకవిమహత్తరశక్తి గ్రహించడానికి, ఇతనికి సన్మానం చేయడానికి పదహారుసంవత్సరాలు పట్టింది. ఈ సంవత్సరం యీతనికే సాహిత్యంలో నోబెల్ బహుమతి యిచ్చారు.

నేటి మన సాహిత్యరంగంలో, సరిగా ఆనాటి యూరపులోని భావపరంపరలే కనిపిస్తున్నవి. అయితే ఆ నిస్పృహ, నిరాశ, నిరుద్యోగం మనకి లేవు. కాని ఆశాభంగం, అసహాయత, అశక్తి బాగా అలముకొన్నవి. ఎన్నో కొత్త భావాలు—మన హృదయాలలో ముసురుకొని వస్తున్నవి; వాటికి స్పష్టమైన రూపకల్పన చేయడం మనకు సాధ్యం కాకపోతున్నది. ఈ అల్లకల్లోలంమాట పూర్తిగా విస్మరించి, మళ్లా యుగాలవెనుకకు పోయి, నిరంతర శాంతి నిచ్చే అమ్నాయములను, పురాణములను శరణువేడుకొంటున్నాము. అది కేవలం పలాయనతత్వమే. వాస్తవప్రకృతిని విస్మరించడానికి మనం చేసుకొనే ఆత్మవంచన. అందుకే యీకాలంలో వెలువడుచున్న రామాయణం, దేవీభాగవతం ఇత్యాదిపురాణకావ్యాలతో మన అతిలోకవీరులకు సైతం మానవసహజమైన దౌర్బల్యాలను, హృదయస్పందనములను కల్పించి ఒక విచిత్రసంతుష్టి పొందుతున్నాము. కాని ఇటువంటి కావ్యాలు—ఎంత ప్రౌఢిమ, ఎంతటి లాలిత్యము, ఎంతటి శయ్య కనపరచినాగాని, సాహిత్యపరీక్షలో గీటువేస్తే రెండోరకంలోకే వస్తాయి. ఈ రకం మహాకావ్యాలలో కవిసార్వభౌములు, కవిసామ్రాట్టులు రచించిన రామాయణమహాకావ్యములటుంచి మాధవపెద్దివారి 'శబరి' పేర్కొనదగినది. ఇది చక్కగా చదువుకొని కాలక్షేపంచేసుకొనదగిన మధురకావ్యం.

ఈ పలాయనతత్వంలోనే బయలుదేరిన మరొకరకం కావ్యాలు కథాకావ్యాలు. ఏదోయొక వీరగాథ చరిత్రనుండి తీసుకోవడం ఆ కథలో మన ప్రస్తుతపరిస్థితులు ఇరికించి, వానిమరుగున మన వ్యథితహృదయాలను విప్పుకొంటాము.

శివాజీ, రాణాప్రతాప్ ఈవీరులగూర్చి వెలువడిన కథాకావ్యాలు ఈశ్రేణిలోనివే. బుద్ధునిగూర్చి కరుణశ్రీ రచించిన కథాకావ్యం యీశ్రేణిలో ఉత్తమస్థానం పొందుతుంది. చక్కని శయ్య. మాటలపొందికలో సుకుమారమైన కవిహృదయం తొణికిసలాడుతూ ఉంటుంది; ఒక శిరీషకుసుమాన్ని మెచ్చుకున్నట్టు, యీకావ్యంలోని సౌరభాన్ని ఆస్వాదిస్తాము; విడిచివేస్తాము. ఇంతకంటె బలంగా మనల్ని పట్టుకొనే అడవిమల్లెవంటి మరోకావ్యం – అలుగురాజుగూర్చి శ్రీ ఏటుకూరి వేంకటనరసయ్యగారు రచించిన కథ. పల్నాటిచరిత్రలోని యీ పౌరుషగాథ ప్రతిఆంధ్రుణ్ణీ ఉద్రిక్తపరుస్తుంది. అందుచేత, యీకావ్యం అందరినీ ఆకర్షించిం దనడంలో అతిశయోక్తి లేదు.

ఈ రకంకావ్యాలు అటుంచి, మూడవరకంలోకి వచ్చేవి జరుగుతూన్న చరిత్రగూర్చి, పురమాయింపుప్రకారం వ్రాసినవి. వీనిలో గుణం ఆశించడం అనవసరం. తాత్కాలికంగా, ఒకొక్క విషయంమీద తమకు స్వయంగా తోచినాని మరొకరి బలవంతంమీదగాని రచించిన పద్యాలు. ఇవి ... 'చండాలు
తప్ప కవిత్వం అనిపించుకోవు. ఇలా ... ర్థికభాగం
మహాత్మునిగూర్చి బయలువెడలిన ... సమవర్థం
తికి అనేకకవులు వ్రాసినవి. కొ ...


క్రొత్త సంవత్సరాదిని విని ఆనందించండి!
ఘంటసాల వెంకటేశ్వర రావు
N 28561 { అద్వైత మూర్తి / సాంధ్య శ్రీ
భానుమతి & రజని
N 28563 { వందే మాతరం / తెలుగు తల్లి
'బాల' బృందము (పిల్లల పాటలు)
N 28569 { బుజ బుజ రేకులు / బొమ్మల పెళ్లి
ప్రయాగ & పార్టీ
N.28569 & N.28570
బాలరాజు పదం
4 భాగములు
కె. గంగాదరం &
ప.వి. సరస్వతి
N.28574
టూరింగు సినిమా
కార్డు పదం
తిరువెంగాడు సుబ్రమణియ పిళ్లై
(ఆర్కెస్ట్రాతో నాదస్వరము)
N.18961 { జనగణ మన / వాళుదో మే
"HIS MASTER'S VOICE"
'హిస్ మాస్టర్స్ వాయిస్'

భారత వైదేశిక విధానం

శ్రీ ఆచార్య రంగా

మార్చినెల ౩ వ తారీకున భారతపార్లమెంటులో ప్రధాని పండిత నెహ్రూ భారతవిదేశాంగవిధానంపై చేసిన వుపన్యాసం చదివినతరువాత, ప్రస్తుతం అమెరికా–దాని మిత్రరాజ్యాలకు, సోవియట్ రష్యా–దాని మిత్రకూటమికీ మధ్య అతితీవ్రంగా సాగుతున్న సిద్ధాంతపోరాటమును మన ప్రధాని తీవ్రదృష్టితో చూచుట లేదని వ్యక్తపడుతోంది. ఈ అగ్రరాజ్యద్వయంమధ్య జరుగుతున్న పోరాటంలో ఆర్థికస్థిరత్వం లేని చిన్నచిన్న రాజ్యాలు నలిగిపోతున్నాయి. అటు యుగోస్లావియాకు వెళ్లితే, రష్యా తనకు ఆర్థికంగా ఎట్టి సహాయమూ చేయుట లేదని మార్షల్ టిటో ఫిర్యాదు చేస్తున్నాడు. ఇటు చెకోస్లావాకియాకు వెళ్లితే, అమెరికా తమకు ఎట్టి సహాయమూ చేయుట లేదని వాళ్లంటున్నారు. ఇటు ఆసియాఖండంవైపు చూస్తే, చైనా, బర్మా, యిండోచైనా, మలయా మొదలగు దేశాలలో రష్యా అనుసరిస్తున్న విధానం వారికి గౌరవనీయంగానూ, ప్రపంచశాంతికి దోహదకరంగాను ఏమాత్రం లేదు. ఈ పరస్పరవైరుధ్యవిధానాలకు వెనుక సోవియట్ రష్యా, అమెరికాలు ప్రత్యక్షంగా మనకు కనుపించకపోయినా, వారు తమ తమ ఏజంట్లద్వారా వ్యవహరిస్తున్నారనుటలో సందేహం లేదు.

పై అగ్రరాజ్యద్వయంమధ్య జరుగుతున్న యీ పోరాటం మధ్య, బ్రిటన్, పశ్చిమయిరోపాలో గల దాని మిత్రరాజ్యములు తమ సామ్రాజ్యవాదమును విడలేక విడలేక బాధపడుతున్నాయి. వారు ఆసియాలో తమకు గల వలసప్రాంతాలను నిలబెట్టుకోవాలని గుంజుకలాడుతూ, ఆఫ్రికాలోని కాలనీలను బలపరచుకోచూస్తున్నారు. వారింకా తమ దోపిడీవిధానమునే అనుసరింపజూస్తున్నారు.

ఈనాడు మలయాలో జరుగుతున్న సంఘటనలు ముఖ్యంగా ఆసియాదేశాలకు, భారతదేశానికి తలనొప్పిగా పరిణమించినవి. అచ్చటి కమ్యూనిస్టులు విధ్వంసకవిధానము ననుసరిస్తున్నారు. వారు సాగిస్తున్న హింసాకాండను అణచుటకు, బ్రిటిష్ పరిపాలకులు సైన్యాలనుకూడ ఉపయోగించవలసివస్తున్నది. ఇట్టి సైనికచర్యలను అచ్చట జాతీయప్రభుత్వమే ఉండి తీసికొనియుంటే, మిగత ప్రపంచం హర్షించి [illegible]ండేది. కాని యిట్టి చర్య బ్రిటన్ తీసుకో వలసివచ్చుట [illegible] తత [illegible] బ్రిటన్, బ్రిటిష్ కామన్ వెల్తుతో సంబంధం [illegible] బాధాజన[illegible]గా వున్నది. స్వాతంత్ర్యం కొరకు, [illegible] కాలనీ ప్రజలు సాగిస్తున్న పోరా[illegible] శక్తుల రొద [illegible] నుం[illegible] [illegible]తున్న

పెట్టుకోవలసిన సంబంధాన్ని కామన్ వెల్తులో వుండుటయా, లేదా అన్న సమస్యను మనం పరిష్కరించుకోవలసియున్నది. బ్రిటన్ గనుక తన సామ్రాజ్యతత్వమునకు స్వస్తిచెప్పి, వలసదేశాల ప్రజల స్వాతంత్ర్యమును గుర్తించి, వారి రాజకీయ, ఆర్థిక, సాంఘికపురోభివృద్ధికి దోహద మొసగ సిద్ధపడినగాని, కామన్ వెల్తులో ఇండియా ఉనికి ఏమాత్రం ప్రశంసనీయం కానేరదు. అంతేకాక, ఆశియారాజ్యాలు భారతదేశంపై యింత కాలంగా పెట్టుకున్న ఆశలు అడియాసలై పోవును; మరి భారతదేశంగూడ సామ్రాజ్యవాదుల కూటమిలో ఒకటిగా పరిగణింపబడును.

అమెరికావిధానం సమర్థనీయమా?

అమెరికా తన ప్రజాస్వామికధోరణిని మిగతప్రపంచమును నమ్మమంటున్నది. కాని వారనుసరిస్తున్న విధానం, సంపూర్ణప్రజాస్వామికధోరణిలో ఉన్నదా? మిగతప్రపంచరాజ్యాలను ఏకదృష్టితో చూచి వివిధజాతుల ప్రజల నందరిని ఏకంగా భావించి వారందరియందు సుహృద్భావమును కల్గి వారందరి యభివృద్ధికి తాను నిష్పాక్షికదృష్టితో సహాయం చేయవలసిన బాధ్యత తనపై కల దని గుర్తించి, అందుకు అనుగుణంగా వ్యవహరిస్తున్నదా? వీటికి జవాబులు సందేహాస్పదంగానే వున్నవి. అమెరికా పశ్చిమయిరోపా రాజ్యాలకు విరివిగా సహాయపడుతున్నది. ఎందుకు? యుద్ధంవల్ల ఆ దేశాలు పొందిన అపారనష్టమునుండి తేరుకొని తమ ప్రజలకు సుఖజీవనము కల్గించుకొనుటకే గదా? ఒక ప్రక్కనుంచి శరవేగంతో పొంగువలె వస్తున్న రష్యానియంతృత్వధాటికి పశ్చిమయిరోపా రాజ్యాలు నిలద్రొక్కుకొని, కమ్యూనిస్టుఉద్ధృతాన్ని అరికట్టుటకే గదా? ఈ సోవియట్ నియంతృత్వప్రమాదాన్నుంచి ఆశియా రాజ్యాలను రక్షించవలసిన బాధ్యతను అమెరికా గుర్తించిందా? గుర్తించిఉంటే చైనాలో ప్రస్తుతం అనుసరించిన ధోరణిని ఎందుకు అవలంబించింది? చైనావిషయంలో అమెరికాధోరణి గర్హణీయంగా వున్నది. అమెరికా తన నేదో వుద్ధరించబోతున్నదని ఆశలు పెట్టుకున్న జనరలిస్మొ చాంగ్ కైషేక్ నేడు ఎట్టి స్థితిలో వున్నాడు? చైనాకు పట్టిన గతే ఇండియా, తదితర ఆశియారాజ్యాలకు పట్టవలయు నని అమెరికాఅభిమతమా? ఈ ప్రశ్నలకు అమెరికా జవాబు చెప్పాలి. ఈ విషయములనే మన విదే[illegible]ంగశాఖ ముం[illegible]దుంచుకొని అమెరికాతో వ్యవహరించాలి.

[illegible]ంచం ఒకటని రాజకీయవేత్తలంటున్నారు. కాని నేడు [illegible]స్తున్న దేమి? భోగభాగ్యాలతో తులతూగుతున్న [illegible] కొన్ని, కడుపునిండా తిండి, దేహం నిండా బట్ట లేక [illegible]ంతో బాధపడుతున్న దేశాలు కొన్ని ఈ విధంగా

రేడియోలో ప్రసారంచేశారు; రికార్డులుగా శాశ్వతపరచుకొన్నారు. కాని యిన్నిరచనలలో ఒక్కటి చెప్పుకోదగ్గది లేకపోవడం శోచనీయం. దీనినిబట్టి, మన కవులలో హృదయపూర్వకత, సత్యభావన, వ్యక్తిత్వము ఎంత కొఱవడియున్నవో ఊహించుకోవచ్చును. ఒక్క పాటమాత్రం, విసువుచెందిన సామాన్యమానవుని అంతర్భావాలకి రూపం యిచ్చిందేమో!

మహాత్మునిగురించి యిన్ని ప్రశంసలు చేస్తూవున్న యీ లోకాన్ని తలచుకొని, యీపాట ప్రశ్నించింది.

"ఓ మహాత్మా ఓమహర్షీ
ఏది సత్యం, ఏ దసత్యం?"

అని వేసిన ప్రశ్నకు చివరికి, తానే,

"నిన్న స్వప్నం, నేటి సత్యం
నేటి ఖేదం రేపు రాగం
ఒకే కాంతి, ఒకే శాంతి"

అని సమాధానం చెప్పాడు కవి. మహాత్ముడు దివంగతుడైన మరుసటిసంవత్సరంలోనే యీ మాటలు అక్షరాలా సత్యమైనట్లున్నవి. నిన్న స్వప్నం నేటి సత్యం అయింది. ఆనాటి ఖేదం నేడు రాగం అయింది. ఒకే కాంతి, ఒకే శాంతి—నిస్పృహతో, విరక్తితో పలికిన మాటలుగా వినిపిస్తున్నవి. అసలువిషయం వదలి వ్రాసిన పాటకనక ఇందులో కొంత కవిత ధ్వనించింది. కాని మిగిలిన రచనలు ఎంత పేలవంగా, ఎంత నీరసంగా, ఎంత లౌకికంగా కనిపిస్తవి! ఇలాగే, మన స్వాతంత్ర్యంగూర్చి తెనగుతల్లి, తెనుగు భారతిగూర్చి అనేకకవులు వ్రాసిన పద్యరచనలు సహృదయులందరికీ ఆశాభంగం కలిగించినవి. ఏది లోపం? కవులలో ఉజ్జ్వలమైన భావనాపటిమ లోపించిందా? వారి ఊహలు అవసరమైనంత నిశితధోరణిలో ఎందుచేత ప్రసరించలేకపోవుచున్నవి?

దీనికి కొందరు ఒక సాకు చెప్పుచున్నారు. సమస్తమూ వ్యాపారసరళిలో నడుస్తూవున్న వర్తమానకాలంలో కవిత్వానికి తగిన 'గిరాకీ' లేదని! ఈమాట బాగా పరిశీలిస్తే నిజానికి యీనాడు రచయిత కున్న ఆర్థికప్రతిఫలం, ప్రజాదరణా ఏనాడూ ఏకవికీ లభించలేదేమో! పూర్వం రాజాదరణ ఉన్న మాట నిజమే. అది కొద్దిమంది వ్యక్తులకి, నిర్దిష్టస్థానాలలో, స్వల్పపోషణతో అంతరించిపోయేది. ఆ వ్యక్తులు అంత ప్రసిద్ధులు కాకుండానే అంతరించిపోయేవారు. ఆకాలంలోకూడా, రాజాదరణతో నిమిత్తం లేకుండా, స్వచ్ఛందంగా దైవపరంగా రచించి ధన్యులైన పోతనవంటి కవులున్నారు. ఇటీవల రచనలకు ప్రజాదరణ, పత్రికాదరణ లభిస్తూఉన్నది.
సన్మానాలు, ... విరివిగ అగుచున్నవి. అయినాగాని
కవులలోక ... వీటి అన్నిటికంటె ఆస్థానకవు లనే
ఆకర్షణ ... యాలుదేరినవి. ఎన్ని వచ్చినాగాని
క... లే ఉన్నది.

ఈనాటికీ కవు లంటే పద్యరచయిత లనే పరిపాటి; పద్యరచన ఎంత రసహీనంగా ఉన్నాగాని, దాని కున్న గౌరవం, సన్మానం గద్యరచనకు గోచరించకుండా ఉన్నది. అయితే, యీవిధానం ఎంతోకాలం ఉంటుం దని చెప్పడానికి వీలు లేదు. దేశం స్వాతంత్ర్యం పొందింది. స్త్రీపురుషులలో కొత్తప్రబోధం కలిగి స్వయంవిచారణశక్తి అవగత మవుతూఉన్నది. త్వరలో మైనారిటీ తీరిన ప్రతిమనిషీ తన స్వయంనిర్ణయసూత్రాన్ని అవలంబించి తన హక్కు వినియోగించుకోవలసిఉంటుంది. ఆసమయంలో గద్యరచనలు, వాటిమీద ఆధారపడే పత్రికలూ ప్రబలశక్తులు కాక తప్పదు. అయితే మన దేశంలో చదవగలవారి సంఖ్య ఇంకా తక్కువే. ఈదుస్థితి ఎల్లప్పుడూ ఇలాగే ఉంటుం దనుకోవడానికి వీలులేదు. క్రమశః, నిరక్షరకుక్షులు అక్షరాస్యు లయ్యేవరకు, వారిమీద రేడియోలు కొంతవరకయినా తమ ప్రభావం చూపించి తీరతాయి. ఈసందర్భంలో, 'వ్రాసినమాట'తోపాటు 'చెప్పేమాట' తనశక్తిని ప్రదర్శిస్తుంది. అందుకే మునుముందు గద్యరచనలు ఎక్కువ గణనలోకి వస్తాయి. ప్రస్తుతం మన దేశభాషాపత్రికలకి ఆదరం హెచ్చడం శుభసూచన. మంచో చెడ్డో ప్రజలు చదువుతున్నారు. చదవడం ఒక అలవాటు అయింది. కొద్దిరోజులలో అదొక ఆకలి అవుతుంది. ఆ యాకలి తీర్చడానికి మంచి మేత వెయ్యాలి. మెదడుకు సరియైన మేత వెయ్యడం అంటే, మంచిరచయితలను తయారుచేసుకోవాలి; ఆదరించాలి; వారికి పెద్ద ఆడంబరమైన ప్రచారం చెయ్యాలి. ఇవన్నీ జరుగవలసిఉంది; జరుగుతాయి. ఈలోపున మన పత్రికలు సైతం నిర్మాణావస్థలో ఉన్నవి. ధర్మసంస్థలుగా చేతినష్టంతో నడిచే రోజులలోంచి, స్వయంపోషకమై లాభసాటిసంస్థలుగా మారుతున్నాయి. లాభాలు విపరీతంగా పెరిగి, ఇకకమిటాక్సుగా ఇచ్చే కంటె రచయితలకు పారితోషికాలుగా ఇద్దామనే సంకల్పం అప్పుడే వ్యవస్థాపకుల మనస్సులో ప్రారంభమవుతూ ఉన్నది. ప్రజలలో బయలుదేరవలసిన ఆకలి ప్రస్తుతం పత్రికలలో బయలుదేరింది. ప్రతిపత్రికా (దినపత్రికలు వినా) యీనాడు సీరియల్‌గా నవలలు ప్రకటిస్తూఉంది. విధిగా కథలు ప్రకటిస్తోంది; సాహిత్యవ్యాసాలు, సచిత్రవివరణలు, పుస్తకసమీక్షలు ప్రతిపత్రికకు తీరని అలంకారములైనవి. వీనికి గల వస్తుసంపాదనలో కృషి కనిపిస్తోంది. ముఖ్యంగా పండుగలకి, పర్వాలకి, ఉత్సవాలకి, ఉగాదులకి ప్రకటించే ప్రత్యేకసంచికలకు ఈప్రయత్నం మరింత విరివిగా సాగుచున్నది. ఆ ప్రయత్నానికి తగిన ప్రతిఫలంకూడా ఆ ప్రత్యేకసంచికలలో ప్రస్ఫుటంగా గోచరిస్తూఉన్నది. క్రిందటిసంవత్సరం వచ్చిన ప్రత్యేకసంచికలలో, భారతిరజతోత్సవసంచిక ఉదాహరణగా తీసుకుంటే ఇది వ్యక్తమవుతుంది. అది చూచిన ప్రతిపాఠకుడు పంచభక్ష్యపరమాన్నములతో విందారగించినట్టు సాహిత్యతృప్తి పొందితీరతాడు.

పాతికసంవత్సరాల సాహిత్యసేవలో తాను సృజించిన శతసహస్రసాహిత్యకళాకారుల శ్రేణికి నిదర్శనముగా సాహిత్యక్షేత్ర